# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

శుక్ర వారము, జూలై 2, 2004

12 వ శా. స. I (II) స. వాల్యూం -- III సంబరు -- 3

శక సంవత్సరము - 1926, ఆషాఢం - 11

**FRIDAY, THE 2nd JULY, 2004**

**12 L.A. I (II) S. VOL-- III No. - 3**

11 - Ashada , 1926 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

# ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి<br>శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

( మొదటి సమావేశం కాలంలోని రెండవ సమావేశపు తొమ్మిదవ రోజు )

**శుక్ర వారము, జూలై 2, 2004**

**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

**2-7-2004**

విషయ సూచిక


1. ఎన్నికైన సభ్యుల ప్రమాణము లేక ప్రతిజ్ఞాస్వీకారము
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ
6. ప్రత్యేక ప్రస్తావన

గతంలో విద్యుత్ ఉద్యమంలో బలైపోయిన ముగ్గురు అమర వీరులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడము గురించి

7. సభా సమక్షములో ఉంచిన పత్రము

గతంలో విద్యుత్ ఉద్యమంలో బలైపోయిన ముగ్గురు అమర వీరులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడము గురించి

8. 2004-2005వ సంవత్సరానికిగాను ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) పై చర్చ

---------

## ఎన్నికైన సభ్యుల ప్రమాణము లేక ప్రతిజ్ఞాస్వీకారము

MR. SPEAKER : Oath of Affirmation by Dr. P. Shankar Rao.

(Dr. P. Shankar Rao took Oath of Affirmation in the name of God.)

MR. SPEAKER : Now, Question No. 34. Minister for School Education.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### కరీంనగర్ జిల్లాలో డి.యస్.సి.చే ఎంపికైన అభ్యర్థులు

ప్రశ్న నెం . 71( 34 )

**శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి)**- గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

ఎ) 1998 సంవత్సరం డిఎస్‌సి లో అర్హత పొందిన వారిని ఇప్పటి వరకు కూడా ఉపాధ్యాయులుగా పోస్టింగు ఇవ్వని విషయం వాస్తవమేనా?

బి) కరీంనగర్ జిల్లాలో ఇంతవరకు పోస్టింగు ఇవ్వని అభ్యర్థుల సంఖ్య ఎంత?

సి) 1983-84, 1984-85 సంవత్సరాలలో ఆరు నెలల క్రాష్ కోర్సును పూర్తి చేసిన ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులకు 1996-97 సంవత్సరంలో పోస్టింగులు ఇవ్వని విషయం కూడా వాస్తవమేనా?

డి) అయితే అందుకు గల కారణాలేమిటి?

<u>పాఠశాల విద్యాశాఖా మంత్రి ( శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి) ః</u>

ఎ) లేదండీ. 1998 డిఎస్‌సిలో ప్రకటించిన పదవులను అర్హులైన అభ్యర్థులతో భర్తీ చేయడం జరిగింది.

బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

సి) 1983-84, 1984-85 సంవత్సరాలలో కరీంనగర్ జిల్లాలో 51 మంది ప్రత్యేక టిటిసి అభ్యర్థులు శిక్షణ పొంది టిటిసి పరీక్షలలో ఉత్తీర్ణులైనారు. ఎస్‌జిటి పదవులలో ప్రతిభ ఆధారంగా 1998 డిఎస్‌సి లో వారిని ఎంపిక చేయడం జరిగింది.

డి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కొమిరెడ్డి రాములుః అధ్యక్షా, ఈ డిఎస్‌సిలో క్వాలిఫై అయిన అభ్యర్థులు గౌరవ ముఖ్యమంత్రిగారిని కలిసినపుడు - ఒక కమిటి వేసి ఎగ్జామిన్ చేస్తామని చెప్పి ఒక way out చేసినట్లున్నారు. ఈ విషయంపై కమిటి పరిశీలించిన తర్వాత అందరినీ అబ్జార్బ్ చేస్తామన్నారు. 1983-84 లో శిక్షణ పొందిన చాలా మంది అభ్యర్థులకు ఈవిధంగా కాలయాపన చేయడం వల్ల వారికి వయోపరిమితి మించి పోయింది, వారికిపుడు 44, 45 ఏళ్ల వయసు వచ్చింది. కాబట్టి వారి విషయంలో relaxation ఇచ్చి అబ్జార్బ్ చేసుకోవాలని కోరుతున్నాను. ఎన్నికల ముందు, తర్వాత కూడా ముఖ్యమంత్రిగారు ఈ విషయంపై స్పందించి ఒక మిటి వేసి క్వాలిఫై అయిన డిఎస్‌సి అభ్యర్థులను, అలాగే స్పెషల్ ట్రెయినింగ్ తీసుకున్న వారిని అబ్జార్బ్ చేస్తామన్నారు. కావున కొంత త్వరగా ఎబ్జార్బ్ చేసే ప్రయత్నం చేస్తారా? దయచేసి మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. జీవన్ రెడ్డి(జగిత్యాల)ః అధ్యక్షా, ఈ కరీంనగర్ జిల్లాకు సంబంధించి 1998 డిఎస్‌సి ఎంపికలో లోకల్, నాన్ లోకల్ కోటాను అబ్జర్వ్ చేయకపోవడం వల్ల, రోస్టర్ సిస్టం అబ్జర్వ్ చేయకపోవడం వల్ల జరిగినటువంటి అవకతవకల దృష్ట్యా, అటువంటి పరిస్థితులలో న్యాయస్థానం అందులో ఇంటర్‌ఫియర్ అయింది. ఆ కోర్టు ఉత్తర్వుల మేరకు ఎవరికైతే ముందు ఎంపిక ఉత్తర్వులు అందజేయడం జరిగిందో ఆ నియామక ఉత్తర్వులను రద్దు చేసి మళ్లీ వేరే నియామకాలు ఇవ్వడం జరిగింది. దాని పర్యవసానమే కొన్ని జిల్లాలలో ముందు ఎంపికైన ఉపాధ్యాయులు ఆందోళన చెందడం జరుగుతోంది. ఎప్పుడైతే న్యాయస్థానం జోక్యం చేసుకుని సెలెక్షన్ ను రెక్టిఫై చేసిందో, ఆవిధంగా అవకతవకలు జరగడానికి బాధ్యులైన అధికారులపై ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి? తమకు ఇన్‌జిస్టస్ జరిగిందనే అభిప్రాయం అభ్యర్థుల్లో వుంది. ముందు సెలెక్ట్ అయిన వారి నియామకాలను రద్దు చేసే ఆ స్థానంలో వేరే వాళ్లకు ఇచ్చారు. దాంతో వాళ్లు ఆందోళన చెందుతున్నారు. వాస్తవంగా 1998లో కరీంనగర్ జిల్లాలో జరిగిన ఒర్జినల్ సెలెక్షన్ ఏమిటి? అందులో జరిగిన పొరపాట్లు ఏమిటి? వీటిని ఎగ్జామిన్ చేయడానికి దయచేసి మీరు ఒక ఎంక్వైరీ కమిటి వేయండి, కమిటి వేసి అవకతవకలకు బాధ్యులైన అధికారుల మీద చర్యలు తీసుకోండి. Any how, G.O. Ms.

No. 610 is coming in our way. Observing Local and Non-Local Quota is a very pertinent issue. అక్కడ వున్న అధికారులు లోకల్, నాన్‌లోకల్ కోటాను అబ్జర్వ్ చేయకుండా డీవియేట్ కావడం వల్ల రోస్టర్ సిస్టంను సరిగా పాటించపోవడం వల్ల డిఎస్‌సి ఎంపికలో అవకతవకలు జరిగి అభ్యర్థులు నష్టపోయారు. అలాగే ఉదాహరణకు సెలెక్షన్ కమిటీలో సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్ ఒకరుండాలి, కాని అందులో లేరు. కరీంనగర్ జిల్లాలో ఇది ఒక పెద్ద సమస్య అయి కూర్చుంది. 1998 డిఎస్‌సిలో ముందు ఎంపికైన ఉపాధ్యాయులను మళ్లీ ఉద్యోగాల నుంచి తొలగించారు కాబట్టి వారు ఆందోళన చెందుతున్నారు. కావున వాళ్లకు అవకాశం కల్పించేందుకు వెంటనే ఒక ఎంక్వైరీ కమిటీని వేసి అవకతవకలకు బాధ్యులైన అధికారుల మీద చర్యలు తీసుకోవలసిన అవసరం వుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ జి. దేముడు (చింతపల్లి)ః అధ్యక్షా, జీవన్ రెడ్డి గారు కేవలం వారి కరీంనగర్ జిల్లా గురించి మాత్రమే చెప్పారు. ఇది అన్ని జిల్లాలకు సంబంధించింది. గౌరవ ముఖ్యమంత్రిగారు అపోజిషన్‌లో వున్నపుడు హామి ఇచ్చారు. మా విశాఖపట్నం జిల్లాకు సంబంధించి డిఎస్‌సిలో సెలెక్ట్ అయిన వాళ్లందరూ కలిసి వారికి ఒక మెమోరాండమ్ ఇవ్వడం జరిగింది. విషయాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇచ్చారు. కావున దయచేసి ఈ డిఎస్‌సి పోస్టులను ఎప్పటిలోగా ఫిలప్ చేస్తారో గౌరవ ముఖ్యమంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య (నక్రెకల్)ః అధ్యక్షా, ఈ 1998-99 డిఎస్‌సి కు సంబంధించిన టీచర్ల పరిస్థితి అధ్వాన్నంగా వుంది. ఎలాగూ మీరు డిఎస్‌సి కండక్ట్ చేసి ఎపాయింట్‌మెంట్స్ ఇస్తున్నారు కాబట్టి డిఎస్‌సి లో అర్హులైన వీళ్లను అబ్జార్బ్ చేసి టీచర్ పోస్టులు ఇవ్వడానికి ప్రభుత్వానికి ఏమైనా అవరోధాలున్నాయా? దయచేసి తెలియజేయాలి. ఈవిధంగా ఎబ్జార్బ్ చేసుకుంటే వాళ్లకు కొంత ఉపశమనం కలుగుతుంది. 1998 డిఎస్‌సి కి సంబంధించి కొంత మంది నెలకు రూ. 398 లు తీసుకునే టీచర్స్‌గానే మిగిలిపోయారు. ఇది కనీస వేతనం కూడా కాదు, మూడు రోజుల కూలీ. ఇందులో ఫెయిల్ అయిన వారికి పోస్టులిచ్చారు, అలాగే కోర్టుకు వెళ్లిన వారికి కూడా ఇచ్చారు. అయితే కొంత మంది విషయంలో Records not traced out అని చెప్పి పోస్టింగ్స్ ఇవ్వలేదు. అధ్యక్షా, ఈ విషయం గురించి నేను సెక్రటేరియట్‌కు చెప్పులరిగేలా తిరిగాను . రికార్డులు trace out కాకపోవడానికి మనం కారణం కాదు, ఆ ప్రభుత్వంలో వున్న అధికారులే. Till today, they are in service. ఫెయిల్ అయిన వారికి ఇచ్చారు గాని అర్హులైన వారికి ఇవ్వలేదు. రికార్డులు దొరకలేదని చెప్పి వీళ్ల తప్పును వాళ్ల మీద పెట్టారు. ప్రిన్సిపల్ సెక్రటరీ గారి దగ్గరికి వెళ్లి ఈ విషయంపై రిపీటెడ్‌గా వందసార్లు రెప్రజెంట్ చేశాను. దీంట్లో ప్రభుత్వానికి వచ్చే నష్టం ఏమీ లేదు. ఇది ప్రొసీజర్‌కు వ్యతిరేకం కూడా కాదు. దయచేసి ఈ విషయాలను స్పష్టం చేయాలని మంత్రిగారిని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాజ్యలక్ష్మిః అధ్యక్షా, గౌరవ సభ్యులు కొమిరెడ్డి రాములుగారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగారు ఈ విషయంపై ఒక కమిటి వేస్తామన్నారు, దాని గురించి చెప్పమన్నారు. అలాగే గౌరవ సభ్యులు జీవన్ రెడ్డిగారు, దేముడు గారు ఈ సబ్జెక్ట్ మీద మాట్లాడుతూ ఒక్కొక్క పాయింట్‌ను క్లియర్ చేయమని అడగడం జరిగిది. ఇది అసలు మొదటి నుంచి ఎలా ప్రారంభించబడింది, ఇది ఎలా పరిష్కారానికి నోచుకోకుండా పెండింగులో పడిపోయిందనే మొత్తం విషయాన్ని ఒకటి, రెండు నిముషాలలో చెబుతాను .
ఉ.8.40

డిఎస్‌సి ప్రకటన 1998వ సంవత్సరం మార్చి 15వ తేదిన వెలువడింది. 1998 ఏప్రిల్ 19, 20 వ తేదిలలో పరీక్షలు నిర్వహించడం జరిగింది. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా 37,340 ఉపాధ్యాయపోస్టులు నోటిఫై చేయడం జరిగింది. దానిలో 28,055 పోస్టులను భర్తీ చేయడం జరిగింది. 9,285 పోస్టులు భర్తీ కాలేదు. ఆ పరీక్షకు 85 మార్కులు, ఇంటర్వ్యూకు 15 మార్కులు కేటాయించబడ్డాయి. ఇంటర్వ్యూకు పిలవడానికి అర్హత మార్కులను నిర్దేశించడం జరిగింది. ఒసి క్యాటగిరీ

అభ్యర్థులకు50 మార్కులు, బిసి క్యాటగిరీ అభ్యర్థులకు 45 మార్కులు, ఎస్‌సి, ఎస్‌టి క్యాటగిరీ అభ్యర్థులకు 35 మార్కులు కేటాయించడం జరిగింది. డిఎస్‌సి 98 కి సంబంధించి ఇంటర్వ్యూ అర్హతలో ఐదు మార్కులు తగ్గించడం జరిగింది. ఒసి క్యాటగిరీ అభ్యర్థులకు 45 మార్కులు, బిసి క్యాటగిరీ అభ్యర్థులకు 40 మార్కులు, ఎస్‌సి, ఎస్‌టి క్యాటగిరీ అభ్యర్థులకు 30 మార్కులు నిర్దేశించడం జరిగింది. ఈ మార్కులు టీచర్స్‌ను నియమించడానికి అర్హమైనవి కాదు. కేవలం ఇంటర్వ్యూకు పిలవడానికి మాత్రమే అర్హమైనవి. డిఎస్‌సి 98కి సంబంధించి అర్హులైన అభ్యర్థులను ఫిలప్ చేయడం జరిగింది. 1:3 నిష్పత్తిలో ఇంటర్వ్యూకు పిలిచారు. కరీంనగర్ జిల్లాలో డిఎస్‌సి 98 క్రింద వివిధ క్యాటగిరీలలో 2,333 పోస్టులను నోటిఫై చేయగా 1473 పోస్టులను భర్తీ చేయడం జరిగింది. అర్హత గల వారు దొరకనందున వివిధ క్యాటగిరీలలో 860 పోస్టులు భర్తీ చేయబడలేదు. భర్తీ కాని పోస్టుల గురించి వారు స్ట్రెస్ చేశారు. ఒసి వుమెన్ 89, బిసి-ఎ వుమెన్ 34, బిసి-బి వుమెన్37, బిసి-డి వుమెన్ 4, ఎస్‌సి జనరల్258, ఎస్‌సి వుమెన్191, ఎస్‌టి జనరల్ 138, ఎస్‌టి వుమెన్ 73, పిహెచ్‌సి వుమెన్18, ఎక్స్ సర్వీస్ వుమెన్ 18 మొత్తం 860 పోస్టులు అర్హత లేనందు వల్ల భర్తీ కాలేదు. టీచర్స్ పోస్టుల నియామకాలలో లోకల్, నాన్ లోకల్ అనే సబ్జక్టుగా వచ్చింది. ఆ నిష్పత్తి 70:30గా పాటించడం జరిగింది. రోస్టర్ విధానాన్ని పాటించాము. బిసిలు, వికలాంగులు పరిశీలింపబడతారు.

శ్రీ టి.జీవన్ రెడ్డి: అధ్యక్షా, మంత్రిగారిని స్పెసిఫిక్‌గా అడిగాను. కోర్టు ఇంటర్ఫియర్ కావడంతో సెలెక్ట్ అయిన ఉత్తర్వులు పొందిన అభ్యర్థులు తొలగించబడ్డారు. దాని పర్యవసానంగా ఆందోళన వ్యక్తమయింది. దాని గురించి చెప్పలేదు. లోకల్, నాన్ లోకల్ రేషియో 70 :30 కాకుండా 85:15 రేషియో ఉంటుంది.

శ్రీ కొమిరెడ్డి రాములు: గత ప్రభుత్వంలో జరిగిన మిస్టేక్‌ను ముఖ్యమంత్రిగారు సరిదిద్దుతామని లీడర్ ఆఫ్‌ది అపోజిషన్‌గా గ్రామ గ్రామాలలో వెళ్లినప్పుడు చెప్పడం జరిగింది. వారు వెంటనే స్పందించి కమిటీ వేయడం జరిగింది. మరల కమిటీ వేయడం, ఎంక్వైరీలు వేయడం, కోర్టులు, కచేరీలు అనకుండా త్వరగా చేయాలని కోరుతున్నాను. నిన్న మీ ద్వారా కరీంనగర్ నిజామాబాద్ వయా మెట్‌పల్లి రైలు వేయడానికి చర్యలు తీసుకోవాలని రెక్వెస్ట్ చేస్తే వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రధానమంత్రిగారికి నిన్న సాయంత్రం రిప్రజంటేషన్ ఇచ్చారు. చాలా సంతోషం . పనిచేసే ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాము. ముఖ్యమంత్రిగారు హౌస్‌లో ఉన్నారు కాబట్టి కట్ ఆఫ్ డేట్ చెప్పి, ఆ లోపల అబ్‌సార్బ్ చేయాలని కోరుతున్నాను. వన్స్ ఫర్ ఆల్ దీనిని సాల్వ్ చేయాలని కోరుతున్నాను. ఆ కేసులను బయటకు తీసి లోక్ అదాలత్, చీఫ్ సెక్రటరి, ఎడ్యుకేషన్ వారు, మినిస్టరుగారు టేకప్ చేయాలి. ఈ సమస్యను పరిష్కరించాలని, వీలౌతుందో, కాదో చెప్పాలని డైరెక్ట్ సమాధానం చెప్పాలని కోరుతున్నాము.

శ్రీ ఎన్.రాజ్యలక్ష్మి: గౌరవనీయులు జీవన్ రెడ్డిగారు, కొమిరెడ్డి రాములుగారు అడిగిన ప్రశ్నలకు సంబంధించి ఆ అభ్యర్థుల గురించి వారు పడే ఇబ్బందుల గురించి , నిర్ణయాల గురించి ముఖ్యమంత్రిగారు సందేశం ఇవ్వడం జరిగింది. నా అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసి , న్యాయం చేయాలనే ఆలోచనతో ఉన్నాము. ఆ కమిటీలో ప్రిన్సిపల్ సెక్రటరి, పాఠశాల విద్యాశాఖ, కార్యదర్శి ఆర్థికశాఖ, జిఎడి సర్వీసెస్ సెక్రటరి, జె.ఎస్. విద్యాశాఖ, కమీషనర్ సంచాలకులు విద్యాశాఖ వారు ఈ కమిటీలో ఉన్నారు. వారందరితో జూన్ 23వ తేదిన ప్రథమ సమావేశం జరిగింది. దానిలో కొన్ని సూచనలు చేయడం జరిగింది. దాని మీద తగు నిర్ణయం తీసుకోవడం జరిగింది. మరొక్క సిటింగ్ కూర్చుని డిసైడ్ చేస్తాము. 1998లో స్టార్ట్ చేస్తే 1996, 1989 వ సంవత్సరం వరకు కూడా పోతుంది. చాలా ప్రాబ్లమెటిక్‌గా తయారైంది. వారందరికి తగు న్యాయం చేయాలంటే కూలంకషంగా చర్చించి తగు నిర్ణయం తీసుకుని న్యాయం చేయాలనే ఆలోచనతో ఉన్నామని తెలియ చేస్తున్నాను.

## గిడ్డంగుల సంస్థ ప్రైవేటు గిడ్డంగులను లీజుకు తీసుకొనుట

ప్రశ్న నెం .72(192)

శ్రీ తోట గోపాల కృష్ణ (పెద్దాపురం)– గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియ చేస్తారాః

అ. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ప్రయివేటు గోదాములను కౌలు ప్రాతిపదికపై తీసుకుంటున్న విషయం వాస్తవమేనా?

ఆ. కార్పోరేషన్, తన నిల్వలను వుంచిన ప్రాంతానికి బదులుగా గోదాము సామర్ధ్యం అంతటికీ మొత్తాన్ని చెల్లిస్తున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ. సాధారణంగా రాష్ట్రంలో సదరు చర్య వల్ల ప్రత్యేకంగా పెద్దాపురం నియోజక వర్గంలో ఎంత నష్టం సంభవించింది?

**పంచాయితీశాఖామాత్యులు (శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి)ః**

అ. అవునండీ.

ఆ. అవునండీ.

ఇ. లేదండీ. భారత ఆహార సంస్థ, వాస్తవంగా ఉంచే నిలవతో సంబంధం లేకుండా మొత్తం సామర్థ్యానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థకు స్టోరేజి ఛార్జీలను చెల్లిస్తున్నందున సదరు చర్య వల్ల ఎలాంటి నష్టం రావడం లేదు.

శ్రీ తోట గోపాలకృష్ణః అధ్యక్షా, ఇందులో ఎఫ్‌సిఐ వారు, ఎస్‌డబ్ల్యుసి వారు, బ్యాంకు వారు ఒక అగ్రిమెంట్‌కు వచ్చారు. అది రెండు రూపాయల చొప్పున నిండినా, నిండకపోయినా ఎస్ఎఫ్‌టికి ఇవ్వాలనే ఉద్దేశ్యంతో చేశారు. కాని పాత గోడౌన్సు ఉన్న వారందరికి రు.1.50 పైసల చొప్పున ఇచ్చారు. అందులో 50 పైసలు నష్టం వస్తుందా, లేదా? అదే విధంగా ఎఫ్‌సిఐ వారు మొట్టమొదట ట్రై పార్టేట్ అగ్రిమెంట్‌కు వచ్చారు. ఈ రోజు ఎఫ్‌సిఐ వారు రు.2 ల చొప్పున ఇవ్వడానికి కూడా అంగీకరించారు. ఎస్‌డబ్ల్యుసి వారికి బర్డెన్ అంతా పడుతుంది కాబట్టి నష్టం వస్తుంది. మన కన్‌స్ట్రక్షన్ టైమ్‌లో 75 లక్షలు అవుతుంది. ఒక్కొక్క గోడౌన్‌కు 75 లక్షలలో 25 శాతం సబ్సిడీ ఇచ్చారు. అంటే 18 లక్షలు సబ్సిడీ ఇచ్చారు. దానికి కూడా ఎంత లాస్ వస్తుందో అర్థం చేసుకోండి. మనకు 20 లక్షల మెట్రిక్ టన్స్‌కు పూర్వం గోడౌన్సుకు ఇచ్చేవారు ఈ రోజు ఆ గోడౌన్సు నుండి తీసుకువచ్చి కొత్త గోడౌన్సుకు చేయడం వల్ల పాత గోడౌన్సు మూల పడినాయి. ఏమి చేయాలో తెలియడం లేదు. ప్రభుత్వం వారు నిరుద్యోగులకు అందరికి ఏ విధమైన సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో గోడౌన్సు, కొత్త వర్క్ అయినా ఇవ్వాలని అనుకున్నారు. నిరుద్యోగులకు ఇచ్చే రాయితీ ఇంకొకరికి , ఎవరికైనా ఇచ్చారా? పేర్లు చెప్పగలరా?

శ్రీ కె.సత్యనారాయణ(తాడేపల్లి గూడెం)ః అధ్యక్షా, తాడేపల్లిగూడెం పట్టణంలో స్టేట్ వేర్ హౌసింగ్ కార్పోరేషన్, సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పోరేషన్, ఎఫ్‌సిఐ, ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా కాని సివిల్ సప్లైస్‌కు సంబంధించిన ప్రభుత్వ గోడౌన్సు

సుమారు లక్షాయాభై వేల టన్నుల కెపాసిటీది ఉంది. మా పశ్చిమ గోదావరిలో రైస్ మిల్స్ ఇండస్ట్రీస్ ఎక్కువ. దానికి సంబందించిన ఫుడ్ కార్పోరేషన్ డిస్ట్రిక్ట్ ఆఫీసు తాడేపల్లిగూడెంలో ఉండడం జరిగింది. దానికి సంబందించి స్టోరేజ్ అంతా తాడేపల్లిగూడెంలో నిల్వ చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో , గత ప్రభుత్వం కొత్తగా ప్రయివేటు వారికి 50 వేల టన్నుల వేర్ హౌసింగ్ ఫెసిలిటీస్ ఇవ్వడం జరిగింది.

ఉ 8.50

అధ్యక్షా, ప్రభుత్వానికి సంబంధించిన వేర్ హౌసింగ్ కార్పోరేషన్స్‌లో వందలాది మండి వర్కర్స్ అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. వీటిని ప్రైవేటు వారికి అప్పగించి, కొత్తవారిని నియమించుకున్నందువలన, ఎంతోకాలంగా అక్కడ పనిచేస్తున్న లేబర్ రోడ్డున పడిన పరిస్థితి వచ్చింది. కాబట్టి వారందరినీ ఆదుకోవలసిన అవసరం ప్రభుత్వానికి వుందని మీద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ జే. రంగారెడ్డి (మిర్యాలగుడ): అధ్యక్షా, ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా గోడౌన్స్‌కాని, స్టేట్ వేర్ హౌసింగ్ కార్పోరేషన్ గోడౌన్స్ కాని, సి.యం.యస్. గోడౌన్స్ అనేకం వున్నప్పటికీ వాటన్నింటినీ ఖాళీగా పెట్టి ప్రైవేటు గోడౌన్స్‌లో ఇష్టం వచ్చినట్లుగా స్టాక్ పెడుతున్నారు. దాని వలన కార్మికుల మధ్యనే అనేక చోట్ల ఘర్షణలు జరుగుతున్నాయి. కోట్ల రూపాయలు సబ్సిడీ ఇచ్చి నిర్మించిన గోదాములను ఖాళీగా వుంచి, లక్షల కోట్ల రూపాయల సబ్సిడీ ఇచ్చి ప్రైవేటు వారిని బాగుచేయడానికి ఎందుకు ప్రయత్నం చేస్తున్నారు? దీనిపైన మీరేమైనా ఆలోచిస్తున్నారా,లేదా? దీనిపైన ప్రజలలో,కార్మికులలో తీవ్రమైన అసంతృప్తి వుంది. కార్మికుల మధ్య తగాదాలు జరుగుతున్నాయి. దయచేసి ప్రభుత్వం ఈ విషయాలపై లోతుగా పరిశీలించి అటువంటి పరిస్థితులు లేకుండా చేయడానికి కావలసిన చర్యలు తీసుకుంటున్నారా లేదా అని తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

గౌరవసభ్యుడు : అధ్యక్షా, రాష్ట్రంలో స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పోరేషన్‌కు సుమారు నాలుగు లక్షల హోం కెపాసిటీ కలిగిన గోడౌన్స్ వున్నాయి. ఇవన్నీ వుండగా గత ప్రభుత్వం ఏడు సంవత్సరాల లీజ్ అగ్రిమెంట్ బేసిస్ మీద ఇన్వెస్టర్స్ గోడౌన్స్‌ను నిర్మించడం జరిగింది. దాని వలన సంస్థకు వున్న సొంత గోడౌన్స్ అన్నీ కూడా నిర్వీర్యమై పాడైపోయే స్థితిలో వున్నాయి. ఇవన్నీ కూడా పనికిరాకుండా వున్నాయి. అంతేకాకుండా జీవో నెంబరు 33 ద్వారా ఆ గోడౌన్స్‌ను ప్రైవేటు వ్యక్తులకు అమ్మడానికి గత ప్రభుత్వం నిర్ణయించింది. దాని వలన ఆ సంస్థలో పనిచేస్తున్న ఎంతోమంది ఉద్యోగస్తులు, హమాలీలు రోడ్డున పడే పరిస్థితి వచ్చింది. అదే విధంగా లీజ్ అగ్రిమెంట్ కుదుర్చుకున్న గోడౌన్స్ అన్నీ కూడా తక్కువ సామర్థ్యం కలిగినందువలన పాడైపోయినవి. అందులో పనిచేసే దాదాపు 500 మంది ఉద్యోగస్తులను తొలగించబడడానికి నిర్ణయించడం జరిగింది. మీ ద్వారా మంత్రిగారికి మనవి చేసేదేమిటంటే భారత ఆహార సంస్థ ద్వారా వచ్చే సరుకులకు సొంత గోడౌన్‌లు నిర్మించి ఆ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు భద్రత కల్పించవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, భద్రాచలం నియోజకవర్గములోని దుమ్ముగూడెం, చర్ల మండలాలలోని ధాన్యంను సివిల్ సప్లయి వారు కొనుగోలు చేసినప్పుడు చాలా ఇబ్బంది అవుతుంది. 500,1000 బస్తాలు రాగానే స్థలం లేక, గోడౌన్స్ లేక చాలా ఇబ్బంది అవుతుంది. ఆ సమయంలో సబ్-కలెక్టరు గారిని కాని, జిల్లా కలెక్టరు గారిని కాని సంప్రదిస్తే గోడౌన్స్‌ను ప్రైవేటుకి తీసుకునే పరిస్థితి వుంది. చర్లలో గాని, దుమ్ముగుడెంలో గాని, భద్రాచలంలో గాని గిడ్డంగులను నిర్మించి మిర్చిని, ధాన్యమును నిల్వ చేసుకునేందుకు ప్రభుత్వం దగ్గర ఏమైనా ప్రతిపాదన వుందా లేదా మీద్వారా మంత్రిగారిని అని అడుగుతున్నాను.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి (తుంగతుర్తి): అధ్యక్షా, స్టేట్ వేర్ హౌసింగ్ కార్పోరేషన్ రాష్ట్రంలో వున్న కార్పోరేషన్‌లు అన్నిటికన్నా ఎక్కువ లాభాలు ఆర్జించే సంస్థ. అయితే ఈ కార్పోరేషన్ ఎంత లాభంతో నడుస్తుంది? ఈ కార్పోరేషన్ గతంలో స్పోర్ట్స్ అథారిటీకి రెండు కోట్లు ఇచ్చిన మాట వాస్తవమేనా? ముఖ్యమంత్రి సహాయనిధికి 50 లక్షల రూపాయలు ఇచ్చిన మాట కూడా వాస్తవమేనా? రాష్ట్రంలో ఈ విధంగా లాభాలతో నడుస్తున్న సంస్థ ఇదొక్కటే కాబట్టి ఈ విధంగా ప్రైవేటు వారికి ఇచ్చినందువలన కొంత నష్టం భరించవలసి వస్తున్నందున దానిపైన ఏమైనా చర్యలు తీసుకుంటారా? ఈ విధంగా లాభాలతో నడుస్తున్న కార్పోరేషన్‌ను ఇంకా ఏమైనా చేయదలచుకున్నారా? ఈ విధంగా ప్రతి ఒక్కటీ ధారాదత్తం చేసుకుంటూ పోతే కార్పోరేషన్స్‌కు నష్టాలు వచ్చే అవకాశముంది. కాబట్టి మంత్రిగారిని మీ ద్వారా కోరేదేమిటంటే గత ప్రభుత్వం స్పోర్ట్స్ అథారిటీకి రెండు కోట్ల రూపాయలు ఇచ్చిన మాట, 50 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధికి ఇచ్చినది వాస్తవమేనా? ఈ కార్పోరేషన్ ఎంత లాభాలతో నడుస్తుందో మంత్రిగారు చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి (పంచాయితీ రాజ్ శాఖ) : అధ్యక్షా, వాస్తవానికి 20 లక్షల మెట్రిక్ టన్నులు నిల్వ చేసే గోడౌన్స్ కావాలని ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు అడిగారు. దానిపైన మనం 17.10 లక్షల టన్నులు నిల్వ చేసే గోడౌన్‌లు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. యఫ్.సి.ఐ.వారు ప్రతి మెట్రిక్ టన్నుకు 30 రూపాయలు ఇస్తున్నారు. దానిలో 12 రూపాయలు స్టేట్ వేర్ హౌసింగ్ కార్పోరేషన్‌కు, 12 రూపాయలు ప్రైవేటు వారికి ఇస్తున్నారు. 10 రూపాయలు స్టాఫ్ మెయింటెనెన్స్‌కు, కెమికల్స్‌కు ఖర్చు అవుతుంది. ఒక్కొక్క మెట్రిక్ టన్నుపై 8 రూపాయలు నికర లాభం వుంది. ఇటువంటి పరిస్థితులలో నష్టం అనే మాట ఇక్కడ ఉత్పన్నం కాదు. వాస్తవానికి ఇది లాభాలలో వుంది. లాభాలలో వున్నదానిని మూసివేసే ప్రతిపాదన వుందా అని గౌరవసభ్యులు అడుగుతున్నారు. గత ప్రభుత్వం మాత్రం లాభాలలో వున్న దానిని మూసివేయాలనే నిర్ణయాన్ని తీసుకోవడం జరిగింది. కాని లాభాలలో వున్న సంస్థను కొనసాగించాలనేది ఈ ప్రభుత్వం యొక్క అభిప్రాయం. అదే విధంగా ముఖ్యమంత్రిగారి సహాయనిధికి డబ్బు ఇవ్వడం జరిగిందని కూడా ఈ సందర్భంగా మనవి చేసుకుంటున్నాను. లాభాలలో వున్న సంస్థను మూసివేసే ప్రసక్తి లేదని, దానిని కొనసాగించి తీరుతామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి : అధ్యక్షా, ఇంత లాభాలలో నడుస్తున్న సంస్థను గత ప్రభుత్వం ఎందుకు మూసివేయదలచుకుందో చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా స్పోర్ట్స్ అథారిటీకి మరియు ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎంత డబ్బు ఇచ్చారో తెలియజేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : అధ్యక్షా, చీఫ్ మినిస్టర్ రిలీఫ్ ఫండ్‌కు 50 లక్షల రూపాయలు ఇచ్చిన మాట వాస్తవం. అదే విధంగా నేషనల్ గేమ్స్‌కు ఒక కోటి రూపాయలు, ఆఫ్రో-ఏసియన్ గేమ్స్‌కు ఒక కోటి రూపాయలు ఇవ్వడం జరిగింది.

శ్రీ పి. జనార్ధన రెడ్డి (ఖైరతాబాద్): అధ్యక్షా, దాదాపు మూడు కోట్ల రూపాయలను తీసుకొని బాగా లాభాలను ఆర్జించే ప్రభుత్వ సంస్థను ప్రైవేటు వారికి అప్పజెప్పడం సరికాదు. దీనివలన ఎంతో మంది కార్మికులు నిరుద్యోగులవుతారు. మీరు దీనిపై ఏమైనా ఎంక్వయిరీ చేస్తారా? ప్రైవేటు వారికి ఎందుకు ఇవ్వవలసి వచ్చిందో దీనిపై ఒక హౌస్ కమిటీని వేసి, వివరాలను రాబట్టండి.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : అధ్యక్షా, దీనిలో ముఖ్యమంత్రిగారి రిలీఫ్ ఫండ్‌కు ఒక కోటి రూపాయలు ఇవ్వడం జరిగింది. దీనిని ఏ మాత్రం దుర్వినియోగపరిచే ప్రసక్తి లేదు. అదే విధంగా నేషనల్ గేమ్స్‌కు ఒక కోటి రూపాయలు, ఆఫ్రో-ఆసియన్ గేమ్స్‌కు ఒక కోటి రూపాయలు విరాళం ఇచ్చిన మాట వాస్తవం. గత ప్రభుత్వ ఆదేశాలపై వారు ఈ డబ్బును ఇవ్వడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ : దామోదర్ రెడ్డి గారు దయచేసి కూర్చోండి. ఇది క్వొశ్చన్ అవర్. మీరు అడిగిన ప్రశ్నకు మంత్రిగారు సమాధానం ఇవ్వడం జరిగింది.

ఉ.9.00

మిస్టర్ స్పీకర్: జనార్థన రెడ్డి గారు మీరు అడిగిన దానికి మినిస్టర్ గారు స్పష్టంగా సమాధానం చెప్పారు. కాబట్టి మీరు కూర్చోండి.

శ్రీ పి. జనార్థన రెడ్డి: అధ్యక్షా, ఒక చిన్న రిక్వస్ట్. రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ధారాదత్తం చేయబడ్డాయి. ఆ విధంగా చేయడం వల్ల చాలా మంది నిరుద్యోగులయ్యారు. డైరక్ట్‌గా కాని ఇన్‌డైరక్ట్‌గా కాని సి.యం ఫండ్‌కి ఎంత మంది ఎంతెంత ఇచ్చారు.? దాని మీద హౌస్ కమిటీ వేయండి, బయటపడుతుంది.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు(కుప్పం): అధ్యక్షా, వేర్ హౌజింగ్ కార్పొరేషన్‌లో మన వాట ఎంత, సెంట్రల్ గవర్నమెంట్ వాట ఎంత? గడచిన ఆయిదారు సంవత్సరాలలో ప్రాఫిట్స్ ఎంత వచ్చాయి? ఏషియన్ గేమ్స్‌కి, ఆఫ్రో ఏషియన్ గేమ్స్‌కి, నేషనల్ గేమ్స్‌కి మనం కాకుండా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు చాలా కార్పొరేషన్స్ నుండి ఇప్పించారు, అది వాస్తవమేనా అని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ డి. వెంకటేశ్వరరావు(పర్చూరు): అధ్యక్షా, ఆఫ్రో ఏషియన్ గేమ్స్ అని , నేషనల్ గేమ్స్ అని వాటికి లాభాలలో ఉన్నటువంటి కార్పొరేషన్స్ డబ్బును తీసుకురావడం వల్ల వివిధ రకాల వాటాలను స్పెండ్ చేసిన విధానాన్ని చూశాము. ఈ విధంగా ఒక సంస్కృతిని గత ప్రభుత్వం ప్రవేశపెట్టింది. రాబోయే రోజులలో ఇటువంటి విధానం కొనసాగించబడుతందా? లాభాలలో ఉన్నటువంటి కార్పొరేషన్స్‌ని ప్రైవేట్ పరం చేయాలనే ఉద్దేశ్యం ఏమైనా ఉందా? ఈ విధంగా అనేక మంది కార్మికులు నష్టపోయిన విధానం మనం చూస్తున్నాము.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి: అధ్యక్షా, మొత్తం ఈనాటికి 23 కోట్ల రూపాయలు లాభాలలో ఉంది. ఏ మాత్రం నష్టాలలో లేదు. దీనిలో స్టేట్ గవర్నమెంట్ షేర్ యాభై శాతం అదే విధంగా సి.డబ్ల్యు.సి షేర్ కూడా యాభై శాతం. గత ప్రభుత్వం ఎందుకు ఈ నిర్ణయం తీసుకుందో నాకైతే తెలియదు కాని ఈ ప్రభుత్వం మాత్రం దీనిని క్లోజ్ చేయడం లేదు. గత ప్రభుత్వం వాళ్లు క్లోజ్ చేయమని జి.ఒ కూడా ఇశ్యూ చేసారు. లాభాలలో ఉన్న వాటిని కోజ్ చేయకూడదని మా ప్రభుత్వం వాళ్ళు నిర్ణయం తీసుకున్నారు.

(అంతరాయం)

MR. SPEAKER: We have not closing down the Corporations అని మంత్రి గారు స్పష్టంగా చెప్పారు. Corporations will continue అని మీకు స్పెసిఫిక్‌గా కూడా చెప్పడం జరిగింది.

(అంతరాయం)

క్వశ్చన్ అవర్‌లో కూడా ఈ విధంగా చేస్తే ఎట్లా అండి? ప్లీజ్ కూర్చోండి.

శ్రీ పి. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, నేషనల్ గేమ్స్ కాని ఏషియన్ గేమ్స్ కాని ఆఫ్రో ఏషియన్ గేమ్స్‌ని వారి స్వార్థం కొరకు నడపడం జరిగింది. అవి జరిగినప్పుడు ఈ గవర్నమెంట్ ఎంత తీసుకుంటుది? మా లెక్క ప్రకారం 83 కోట్ల రూపాయలు లాభాం వచ్చింది. మంత్రి గారేమో 23 కోట్ల రూపాయలని చెబుతున్నారు. 23 కోట్ల రూపాయలు లాభం వచ్చిన తరువాత కూడా ఎందుకు కార్పొరేషన్స్‌ను మూసి వేయాలనుకుంటుంది? సెంట్రల్ గవర్నమెంట్ నుండి యాభై శాతం వాటా ఉంది. ఈనాడు ప్రభుత్వం కార్మికులను వెనక్కి తీసుకుంటారా! ఈ విధంగా ఎన్నో సమస్యలు ఉన్నాయి. ముఖ్యమంత్రి గారు కూడా ఇక్కడే ఉన్నారు. లాభాలలో ఉన్న సంస్థలను ప్రైవేట్ వాళ్లకు అప్పచెప్పారు, దీని మీద హౌస్ కమిటీ వేసి ఎంక్వయిరీ చేయించండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, వేర్ హౌజింగ్ కార్పొరేషన్ లాభాలకు సంబంధించి మనది యాభై శాతం సెంట్రల్ గవర్నమెంటుది యాభై శాతం అని చెప్పారు. నేషనల్ గేమ్స్ కాని ఆఫ్రో ఏషియన్ గేమ్స్ పెట్టినందువల్ల మనకు లాభం వచ్చింది. క్లోజ్ చేసిన అన్ని పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్‌ని ఓపెన్ చేస్తే మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు. వారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట, అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట చెబుతున్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటైజ్ చేస్తే రాజీనామా చేస్తామని అన్నారు. మేమేమో ఒక పాలసీ ప్రకారం కార్యక్రమాలను చేసాము. మూసి వేసిన అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ఓపెన్ చేస్తే మాకు అభ్యంతరం లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : అధ్యక్షా, జనార్ధన రెడ్డి గారు అడిగిన ప్రశ్నకు ఈ ప్రభుత్వ సమాధానం ఒక్కటే! లాభాలలో ఉన్నటువంటి వాటిని ఏ పరిస్థితులలో కూడా క్లోజ్ చేయమని మనవి చేస్తున్నాను. కాబట్టి it does not arise. అనవసరంగా సభ్యులు ఆందోళన చెందుతున్నారు.

(అంతరాయం)

అధ్యక్షా, వేరే రూపేణా వస్తే కార్పొరేషన్స్‌లో ఉన్నటువంటి వాళ్లను కొనసాగించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ కూర్చోండి. I am sorry. ఈ ప్రశ్న వేర్ హౌజింగ్‌కు సంబంధించినది . I will not allow anything else. ఈరోజు బడ్జెట్ మీద రిప్లై ఉంది, దాంట్లో చెబుతారు. You cannot insist like this. I called Minister for Finance. జనార్ధన రెడ్డి గారు ప్లీజ్ కూర్చోండి. Nothing is going on record. ఈరోజు బడ్జెట్ మీద రిప్లై ఉంది.
ఉ. 9.10

మిస్టర్ స్పీకర్: ఈ రోజు బడ్జెట్ రిప్లయ్ ఉంటుంది. దానిలో అడగండి. వారు చెబుతారు. జనార్ధన రెడ్డి గారూ కూర్చోండి. మినిస్టర్ ఫర్ ఫైనాన్స్. వేర్ హౌసింగ్‌కు సంబంధించిన ప్రశ్న ఇది. మంత్రిగారు వివరంగా చెప్పారు. మీరు కూర్చోండి.

(ఇంటరప్షన్స్)

మిమ్మల్ని పర్మిట్ చెయ్యలేదు. జనార్ధన రెడ్డి గారూ కూర్చోండి. మినిస్టర్ ఫైనాన్స్. Nothing went on record other than mike.

శ్రీ ఎన్. చంద్ర బాబు నాయుడుః అధ్యక్షా, ఒక్క నిమిషం అవకాశం ఇవ్వండి. ప్రభుత్వానికి ఇంకా పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజెస్ మీద క్లారిటీ ఉన్నట్లు లేదు. మెంబర్స్ డిమాండ్ చేసి అడుగుతున్నప్పుడు, వారికి క్లారిటీ ఇవ్వాలి. వారికి అవగాహన ఉంది కదా? ఆ పాలసీని చెప్పమనండి. అది కూడా చెప్పలేకపోతున్నారంటే ఇంకా అయోమయంలో ఉన్నారనేది స్పష్టం అవుతోంది.

( కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ పి. జనార్ధన రెడ్డి, శ్రీ ఆర్. దామోదర రెడ్డి, శ్రీ గాదె వెంకట రెడ్డి తదితరుల నుండి అభ్యంతరాలు)

మిస్టర్ స్పీకర్ః ఇది స్పెసిఫిక్‌గా వేర్‌హౌసింగ్‌కు సంబంధించిన ప్రశ్న. క్లోజ్ చెయ్యము, కంటిన్యూ చేస్తామని మంత్రిగారు చెప్పారు. కూర్చోండి. మినిస్టర్ ఫర్ ఫైనాన్స్.

(ఇంటరప్షన్స్)

ఈ రోజు బడ్జెట్ రిప్లయ్ ఉంటుంది. మంత్రిగారు సమాధానం చెబుతారు. అప్పుడు అడగండి.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, తమ అనుమతితో సమాధానం చెప్పబోయే ముందు, ప్రతిపక్ష నాయకులు ఒక సందేహం వెలిబుచ్చారు, ఒక్క మాటలో సమాధానం చెబుతాను. కాంగ్రెస్ పార్టీ నేషనల్ లెవెల్‌లో ఈ రిఫార్మ్స్ పేరుతో జరుగుతున్న వ్యవహారాన్ని పునఃపరిశీలన చెయ్యాలి, రిఫార్మ్స్ పేరుతో అమ్మకాలు జరుగుతున్నాయి, దేశానికి నష్టం జరుగుతోంది, అమ్మకాల సందర్భంలో జరిగే తంతు తమకు తెలియనిది కాదు. దానికి స్వస్తి పలికి, పునః పరిశీలన చెయ్యాలని ఉంది. ఈ రాష్ట్రంలో కూడా ఆ పద్ధతిలో నడుస్తుంది.

ప్రశ్నకు సంబంధించి చెబుతాను.

## కొత్త కార్యక్రమాల వలన రాష్ట్ర ఖజానాపై పడే భారం

ప్రశ్న నెం. 73 ( 79)

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు (నందిగామ)– గౌరవనీయులైన ఆర్థిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన క్రొత్త కార్యక్రమాలు, పథకాలను అమలు పరచడానికి రాష్ట్ర ఖజానాపై పడే భారం ఎంత?
ఆ) వాటి కోసం నిధులను సమకూర్చేందుకు ప్రభుత్వం ప్రతిపాదించిన మార్గాలు ఏమిటి?

**ఆర్థిక శాఖ మంత్రి ( శ్రీ కె. రోశయ్య)ః**

అ) శాసన సభలో 23.6.2004 తేదీన ప్రవేశ పెట్టిన 2004-05 బడ్జెటులో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అన్ని పథకాలు, కార్యక్రమాలను నిర్దిష్ట కేటాయింపులతో పేర్కొనడమయింది.
ఆ) కార్యక్రమాలు, పథకాలకు నిధులను సమకూర్చే వనరులను ఇప్పటికే 2004-05 బడ్జెటులో పేర్కొనడమయింది.

బహుశా సభ్యులకు సమాధానం సంతృప్తి కలిగిస్తుందని నేను అనుకోను. వారి ఉద్దేశం, ఏ ఏ పథకాలకు మీరేం చేశారు, ఏం నిర్ణయాలు చేశారు, ఫైనాన్షియల్ కమిట్‌మెంట్ ఏమిటి అని అడుగుతున్నారని నేను ఊహిస్తున్నాను. అది సరైన ప్రశ్న అయితే సమాధానం చెబుతాను. ఫార్మర్స్‌కు ఫ్రీ పవర్ ఎన్నికల ముందు చేసిన వాగ్దానం. ఇది అమలు చేశాము. ఎలక్ట్రిసిటీ బకాయిల రద్దు మరొక ప్రధానమైనది. దీనిని కూడా అమలు చేశాము. మరొకటి, అగ్రికల్చర్ టెక్నాలజీ మిషన్ ఏర్పాటు. దాని గురించి కూడా బడ్జెట్ ప్రసంగంలో చెప్పాము. నామినల్‌గా బడ్జెట్ కేటాయింపు చేశాము. క్లౌడ్ సీడింగ్‌కి రూప కల్పన చేస్తున్నాము. త్వరలో ప్రారంభమవుతుంది. మరొకటి, కంప్లీషన్ ఆఫ్ 26 ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ విత్ ఇన్ టైం షెడ్యూల్. దానికి కూడా స్పష్టమైన నిర్ణయంతో ప్రభుత్వం ప్రజల ముందుకు వస్తున్నది. ఇంట్రస్ట్ సబ్సిడీ ఫర్ కోఆపరేటివ్స్. 3 పర్సంట్ ఇంట్రస్ట్ లోన్స్‌ఫర్ డ్వాక్రా గ్రూప్స్ ఇప్పటి వరకూ తీసుకుని నిర్ణయించాము. ఫ్రీ పవర్‌కి సంబంధించి జి.వొ ఎంఎస్ నెం. 70, ఎనర్జీ, తేదీ 4.6.04 ప్రకారంగా టోటల్ కమిట్‌మెంట్ దానిలో ఉండేవి 14.5.04 నుంచి 31. 3. 05 వరకూ కూడా .......

(ఇంటరప్షన్స్)

శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు: ఆన్సర్‌లో లేదు.

మిస్టర్ స్పీకర్: ఫర్దర్‌గా ఇస్తున్నారు.

శ్రీ కె. రోశయ్య: అవసరం లేదంటే ఆగుతాను. ఆన్సర్ చదివి, వినిపించి, దానికి తోడుగా ఈ సమాధానం ఉందని చెబుతున్నాను. అక్కర లేదు అంటే శుబ్బరం.

శ్రీ నోముల నర్సింహయ్య: మాకు అక్కర ఉంది.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు: కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారంలోకి రావడానికి 14 రంగాలలో 142 హామీలు చేశారు.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి(మలక్‌పేట): 5 సంవత్సరాల టైం ఉంది కాంగ్రెస్ పార్టీకి.

( అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావు: చెప్పేది విను ఏమిటి?

మిస్టర్ స్పీకర్: రంగారెడ్డిగారూ కూర్చోండి. ఉమామహేశ్వర రావు గారూ ప్రశ్న వెయ్యండి.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి: ఏం మాట్లాడుతున్నారండీ? మాట్లాడే విధానమా? సారీ చెప్పాలి.

మిస్టర్ స్పీకర్: నేరుగా మీరూ మీరూ మాట్లాడుకోరాదు. కూర్చోండి.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావుః వృత్తి విద్య, యువజన సంక్షేమానికి నిధులు, పెన్షన్ పెంపు, రిటైర్ అయిన వారికి డి.ఎ చెల్లింపు, ఒక బల్బు గల వినియోగదారులకు ఉచిత విద్యుత్, సెక్యూరిటీ లేకుండా యువతకు రుణాలు ఇచ్చే విషయాలు ఎన్నో ఎన్నికల ప్రచారంలో చెప్పారు. వాటికి బడ్జెటులో కేటాయింపులు చేశారా? ఉచిత విద్యుత్‌కి కానీ, బకాయిల రద్దుకు కానీ రు. 1682 కోట్లు రద్దు చేశారు. బడ్జెటులో ఆ పద్దు గురించి చెప్పలేదు. విద్యుత్ రంగానికి రు. 205 కోట్లు మాత్రమే పెంచడం జరిగింది. ఏ విధంగా చేస్తారు? అల్లావుద్దీన్ అద్భుత దీపం రోశయ్య గారి వద్ద ఉందేమో తెలీదు. బస్సు యాత్రల సమయంలో ఎన్నికల సందర్భంగా నాయకులంతా హామీలిచ్చారు. బడ్జెటుకు వచ్చే సరికి చూపలేదు. బడ్జెటులో లేదు.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః ప్రశ్న అడగండి.

శ్రీ దేవినేని ఉమా మహేశ్వర రావుః డ్వాక్రాకి ఏ పద్దు క్రింద చూపారు? పావలా వడ్డీకి రుణాలన్నారు. పెట్టలేదు. ఇరిగేషన్ రంగానికి రు. 40 వేల కోట్లతో 26 ప్రాజెక్టులు అన్నారు. వాస్తవంగా వారు ఇచ్చింది రు. 3824 కోట్లు. ఏ విధంగా రైతాంగానికి న్యాయం చేస్తామని చెప్పుకుంటున్నారు? ఏ సంస్థల నుంచి నిధులు తెచ్చి రైతాంగాన్ని ఉద్ధరిస్తారు? చెప్పిన హామీలు ఏ విధంగా నెరవేర్చుకుంటారు? మంత్రిగారి సమాధానంలో ఏమీ చెప్పలేదు. ఉపన్యాసం దంచుతున్నారు. నేను అడిగిన వాటికి చెప్పాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు(హరిశ్చంద్రాపురం)ః అధ్యక్షా, మీ ద్వారా స్పష్టంగా అడుగుతున్నాను. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజలకు క్లారిటీ ఇవ్వవలసిన అవసరం ఉంది. ప్రభుత్వానికి బాధ్యత ఉంది.

(ఇంటరప్షన్స్)

గత ఎన్నికలలో చాలా హామీలు ఇబ్బడిముబ్బడిగా ఇచ్చేశారు. రాష్ట్రానికి కేంద్రం నుంచి ఎవరు వచ్చినా, రాష్ట్రంలోని ప్రముఖులు వారి ఇష్టానుసారంగా హామీలు ఇచ్చి, మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారు.

( అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

ఈ రోజు చెప్పవలసిన అవసరం ఉంది. వినండి.

మిస్టర్ స్పీకర్ః ప్రశ్న అడగండి.

శ్రీ కె. అచ్చన్నాయుడుః మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఈ రోజు మీరు ఇచ్చిన హామీలు నెరవేరాలంటే దానికి బడ్జెటులో పొందు పరచవలసిన అవసరం ఉంది. ఈ రోజున మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి సాగు నీరు ప్రాజెక్టులన్నీ కూడా రెండు దశలలో తీసుకున్నారు. కొన్ని ప్రాజెక్టులు రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తామనీ, కొన్ని అయిదు సంవత్సరాలలో పూర్తి చేస్తామనీ అన్నారు. రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తామన్న ప్రాజెక్టులకు బడ్జెటును చాలా తక్కువగా కేటాయింపులు చేశారు. దానికి కావలసిన డబ్బు ఎక్కడ నుంచి తెస్తారు? ముఖ్యమంత్రిగారు ప్రతిపక్ష నాయకులిగా ఉండగా ఈ రాష్ట్రంలో తిరిగినప్పుడు ఆడవారికి అన్యాయం చేశారనే మాటలు చెప్పి, మోసం చేశారు. ముసలి వారు కనిపిస్తే కాంగ్రెస్ పార్టీకి వోటు వెయ్యండి ....

( మైక్ కనెక్షన్ తొలగించబడింది.)

మిస్టర్ స్పీకర్: ఇవి క్వశ్చన్. దాని గురించి చెప్పండి. వైండింగ్ అప్ ఉంది. అప్పుడు మిగతా విషయాలు చెప్పండి.

శ్రీ కె. అచ్చన్నాయుడు: గ్రామ గ్రామాలకు వెళ్లి ముసలి వారికి వృద్ధాప్య పెన్షన్‌ను రు. 75 నుంచీ రు. 225కు పెంచుతామని అన్నారు. అధికారంలోకి రాగానే బడ్జెట్ ప్రసంగంలో ఎక్కడా పొందు పరచలేదు. గవర్నరు ప్రసంగంలో లేదు. దాని మీద సమాధానంకావాలి.

(ఇంటరప్షన్)

ఈ రోజు చాలా మంది మహిళా సంఘాలు, మహిళలు తెలుగు దేశం వైపు ఉన్నారని వారికి కూడా ఆశలు చూపారు. పావలా వడ్డీకి రుణాలిస్తామన్నారు. దానికి కావలసిన రు. 650 కోట్లను బడ్జెటులోచూపలేదు. రు. 60 కోట్లు చూపారు. ఈ డబ్బు ఎక్కడ నుంచి తెస్తారు?

( అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

ఉ. 9.20

మిస్టర్ స్పీకర్: నర్సింహయ్య గారూ మాట్లాడండి.

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, పి.పి.ఎలకు సంబంధించి దివాలా తీసి, విద్యుత్ రంగం అస్తవ్యస్థమయింది. ఉచిత విద్యుత్ అన్నారు. సంతోషం. బకాయిలు రద్దు చేశామన్నారు. సంతోషం. కానీ ఇప్పటి వరకూ ఓవర్ లోడ్ అయిన ట్రాన్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్స్ రెక్టిఫై చెయ్యడానికి, రెగ్యులరైజ్ చెయ్యడానికి, ఉచిత విద్యుత్‌ను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నంత కాలం కొనసాగించడానికి పి.పి.ఎలను రెవ్యూ చేస్తారా? ఆడిట్‌కు సంబంధించి సరైన విధానంలో చేస్తారా, లేదా? కొందరు థర్డ్ పార్టీ పర్చేజెస్ చేస్తున్నారు. దానికి సంబంధించినవి ఆపేసి, విద్యుత్ సంస్థను సరైన లాభాలలోకి జెన్కోను తేవడానికి ఆలోచన ఉందా? అట్లా అయితేనే ఉచిత విద్యుత్ సాధ్యమవుతుంది. దాని మీద ప్రభుత్వం తెలియచెయ్యాలి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా, మొన్న జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ వారు 142 వాగ్దానాలు చేశారు. మొట్టమొదటి సంకీర్ణ ప్రభుత్వం.

( ఇంటరప్షన్స్)

వీరే కాకుండా వీరి పార్ట్‌నర్స్ సెపరేట్‌గా చేశారు. ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి, ప్రజలు గెలిపించారు. కాంగ్రెస్ పార్టీ ఏవయితే మాటలు ఇచ్చిందో దాని ప్రకారం ఈ ఫస్ట్ బడ్జెట్‌లో కేటాయింపులు కనిపించలేదు. అదే విషయాన్ని మీ ముందుకు తెచ్చే ప్రయత్నం చేస్తున్నాము. కనీసం పేదలకు పెన్షన్ ఇస్తామని చెప్పిన దానిలో కూడా కేటాయింపు కనపడలేదు. మా సభ్యులు అడిగారు. గ్రామ గ్రామాలలో హృదయం కరిగేట్లు చెప్పినట్లుగా కనీసం పేదలకు పెన్షన్స్ ఇవ్వడం లేదు. మహిళల కోసం ఎన్నో చెప్పారు. కానీ వాటికి ప్రొవిజన్ పెట్టలేదు. ఇంట్రస్ట్ రిబేట్ మాట్లాడుతున్నారు. కానీ దానికి సరైన మొత్తం కావాలి. బ్యాంక్

ఇంట్రస్ట్‌కు, మనం ఇచ్చె ఇంట్రస్ట్‌కు డిఫరెన్స్ ఉంది. అందుకు సంబంధించిన గ్యాప్ తప్పకుండా బడ్జెటులో పెట్టాలి. డ్వాక్రా మహిళలకు ఇచ్చే దానిలో కానీ, రైతాంగానికి ఇచ్చే దానిలో కానీ ఇంట్రస్ట్ కోసం బడ్జెటులో ప్రొవిజన్ ఏ విధంగా ఉందో అడగదలుచుకున్నాను. 142 వాగ్దానాల లిస్ట్ నా వద్ద ఉంది. ఏ ఏ రంగాలలో చేశారనేది ఉంది. రెండు, మూడు కార్యక్రమాల గురించి చెబుతున్నారు. మిగతా వాటిని ఎప్పటిలోగా చేస్తారు? వాటికి ప్రొవిజన్ పెట్టలేదు. పన్నులు వేస్తారా? ఎలక్షన్స్ అయిపోయాయి కనుక ఇంక పని లేదు, 5 సంవత్సరాల తరువాత చూసుకుందామని అనుకుంటున్నారా? చెప్పాలి.

శ్రీ కె. మోహన్ రెడ్డి(నల్లమడ)ః అధ్యక్షా, శాసన సభలో మొదటి సారిగా మాట్లాడడానికి అవకాశం ఇచ్చారు. ధన్యవాదాలు. ముఖ్యంగా ఈ రోజున ఉమా మహేశ్వర రావు గారు, దేవేందర్ గౌడ్ గారు కానీ మాట్లాడారు. ఇక్కడ వచ్చిన ప్రశ్న వేరు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో 142 వాగ్దానాలు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిక్లేర్ చేసిన వాటి మీద ప్రశ్న వేశారు. కాంగ్రెస్ పార్టీకి ఇంకా 5 సంవత్సరాల సమయం ఉంది. కోటి వరాలు ఆ రోజున ప్రకటించిన వారు తరువాత వెన్ను చూపారు. కానీ మా ప్రభుత్వం చెప్పిన వాటి గురించి ఒక్కొక్కటి చేస్తూ వచ్చింది. వాటి మీద కాకుండా 142 వరాల మీద చెప్పాలని అంటున్నారు. రోశయ్య గారు కరెక్ట్‌గా చెబుతున్నారు. ఉమా మహేశ్వర రావుగారు మట్లాడుతూ ఇవన్నీ ప్రకటించారు, బడ్జెట్ పెట్టారా అంటూ అడిగారు. క్వశ్చన్ ఒకటి, అడిగేది మరొకటిగా ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం 142 వరాలు ఇచ్చింది. ఇంకా 5 సంవత్సరాల సమయం ఉంది. కోటి వరాలుకాదు మేము ప్రకటించింది. మేము ఇచ్చిన వాటిని 5 సంవత్సరాలలో తప్పకుండా నెరవేరుస్తామని తెలియచేస్తున్నాను.

శ్రీమతి పి. అరుణ(గజపతినగరం)ః అధ్యక్షా, నాకు అవకాశం ఇవ్వండి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు చాలా హామీలు ఇచ్చింది. పాద యాత్రలు, బస్సు యాత్రలు చేసినప్పుడు ....

(అధికార పక్ష సభ్యుల నుండి అంతరాయం)

చెప్పనివ్వండి. మహిళలకు అవకాశం ఇస్తామని ప్రస్తుత ముఖ్యమంత్రిగారు, అప్పటి ప్రతిపక్ష నాయకులు చాలా హామీలు గుప్పించారు. మాటలు కోటలు దాటుతాయి, చేతలు గుమ్మం దాటవు అన్నట్లుగా ఉంది. చాలా దురదృష్టం. మహిళలకు అన్ని అవకాశాలు ఇస్తామని చెప్పి బడ్జెటులో మాత్రం మహిళలకు ....

మిస్టర్ స్పీకర్ః బడ్జెట్ ప్రసంగంలో చెప్పండి.

శ్రీమతి పి. అరుణః చెప్పనివ్వండి. మహిళలకు ఏమీ ఇవ్వలేదు. పావలా వడ్డీకి రుణాలిస్తామన్నారు. అంగన్ వాడీ వర్కర్స్ 100 ప్రాజెక్టులలో ఈ రోజు కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్నారు. వారికి జీతాలు సక్రమంగా చెల్లించడం లేదు. ఆందోళన చేస్తున్నారు. 30, 35 రోజులయింది. కనీసం ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. మంత్రిగారు కానీ, కమీషనర్ గారు కానీ ఎవరూ కూడా వారి గోడం వినే పరిస్థితిలో లేరంటే ఇంత కంటే దురదృష్టకర పరిస్థితి లేదు. మహిళలకు ఇస్తామన్న రు. 225 విడో పెన్షన్స్ ఏమీ లేవు. ప్రభుత్వం చాలా కబుర్లు చెబుతోంది.

( మైక్ కనెక్షన్ తొలగించబడింది.)

మిస్టర్ స్పీకర్ః ఇది క్వశ్చన్ అవర్. స్పెసిఫిక్ క్వశ్చన్ అడగాలి. వైండింగ్ అప్ మీరే చేస్తారు కదా? కూర్చోండి. అప్పుడు అడగ వచ్చును. మినిస్టర్ ఫర్ ఫైనాన్స్.

శ్రీ ఇ. దయాకర రావు(వర్థన్నపేట)ః ముఖ్యమంత్రిగారు చెబితే బాగుంటుంది.

శ్రీ కె. రోశయ్యః నేను తమరికి విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు వచ్చిన తరువాత చెప్పుకుందామంటే నేను కూర్చుంటాను, తరువాతి ప్రశ్నకు పోవచ్చును. ఇదేమిటి అధ్యక్షా? సభా సాంప్రదాయం లేదా? డిక్టేట్ చేస్తారా? నేను ప్రశ్నకు పూర్తిగా సమాధానం చెప్పలేదు. ఒక ప్రశ్న వేశారు.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఆర్థిక శాఖ మంత్రి గారు ఒక మాట చెప్పారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నప్పుడు చెప్పవలసి వస్తుంది. మేము అడిగింది, చాలా స్పష్టంగా అడిగాము. ఇచ్చిన హామీలను అమలు చెయ్యబోతున్నారా, డబ్బులు పెట్టారా, ఎంత అవుతుంది అని అడిగాము. ఇప్పుడు వారొక మాట అన్నారు. నేను కూర్చుంటాను, ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత టేకప్ చేద్దామని అన్నారు. మాకు అభ్యంతరం లేదు. వారు ఎప్పుడు వస్తే అప్పుడే టేకప్ చేద్దాము. మా సజెషన్ వినాలి.

శ్రీ కె. రోశయ్యః వారి పార్టీ గౌరవ సభ్యులు అడిగారు. స్పీకర్‌గా తమరు డిసైడ్ చెయ్యాలి. సభ్యులు అడిగిన దానిని దాటేసి, అరుణ గారు, ఉమామహేశ్వర రావుగారు అడిగిన వాటికి సమాధానం చెప్పాలా? .........

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః మంత్రిగా వారు అందరికీ చెప్పాలి. రోశయ్య గారికి వయసు పెరిగే కొద్దీ కోపం వస్తోంది. కోపం తెచ్చుకోకండి. ఆరోగ్యానికి మంచిది కాదు. అంత ఇరిటేషన్ అవసరం లేదు.

శ్రీ కె. రోశయ్యః కోపం లేదు. సప్లిమెంటరీ అడిగే పద్ధతి నేర్చుకోకుండా అడ్డగోలుగా ఉపన్యాసాలు చేస్తుంటే ఆవేదన వస్తోంది. నాకు కోపం లేదు.

**ఉ.9.30**

రోశయ్యగారు ఈ మధ్య మీరు అసెంబ్లీలో లేరు. కాబట్టి మీకు ఐడియా లేదు. వారు ఏమేమి క్వశ్చన్స్ వేశారో స్పీకర్‌గారికి తెలుసు. వారు అలా చేస్తారు. నేను ఒకే ఒకటి మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. మీరు చాలా హామీలు ఇచ్చారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఆరు మాసాల వ్యవధిలో 50 వేల నుండి 70 వేల వరకు ఉద్యోగాలు, ఎస్.సి., ఎస్.టి., బి.సి. బ్యాక్‌లాగ్ పోస్టులనూ భర్తీ చేస్తామని చెప్పారు. రెండు నెలలు అయింది. ఇంకా రాబోయే నాలుగు నెలల్లో వీటిని పూర్తి చేయాలి. దాని గురించి ప్రాసెస్ స్టార్ట్ చేశారా? రోశయ్యగారు చెప్పింది చాలా వాస్తవం . హామీలు ఎవరో ఇచ్చారు, కాని నా దగ్గర మాత్రం డబ్బులు లేవు, నేను సమాధానం చెప్పనని కోప్పడుతున్నారు. ఇరిటేషన్ వస్తున్నది. ఈ ఇరిటేషన్ ప్రారంభం మాత్రమే. ఇంకా చాల ఇరిటేషన్ వస్తుంది. ఎందుకంటే చెప్పిన మాటలు చేయలేనప్పుడు సాధారణంగా కోపం మామూలే. రోశయ్యగారూ, మీ కోపాన్ని నేను అర్థం చేసుకోగలను. ఇది ప్రారంభం మాత్రమే. రాబోయే రోజుల్లో మీ కోపం పతాక స్థాయికి పోయే పరిస్థితి వస్తుంది. రోశయ్యగారు వీటికి సమాధానం చెప్పితే మాకేమాత్రం అబ్జెక్షన్ లేదు. అయితే ముఖ్యమంత్రిగారే వస్తారు, వారే సమాధానం చెపుతారు, వారు వస్తే వారు చెపుతారన్నారు. మాకేమి అబ్జెక్షన్ లేదు. వారినే చెప్పమనండి.....

MR.SPEAKER: I called Minister for Finance.

శ్రీ కె. రోశయ్య : మొట్టమొదటి నాది ఒక అప్పీల్. క్వశ్చన్ అవర్‌లో ఒక క్వశ్చన్‌కు తమరి అనుమతి మేరకు ఒకటి, రెండు సప్లిమెంటరీలు వస్తే, ఏ సప్లిమెంటరీకి ఆ సప్లిమెంటరికీ సంబంధిత మంత్రిగారు సమాధానం చెప్పితే వారికీ తృప్తి కల్గుతుంది,

సమాధానం చెప్పే వారికి జ్ఞాపకం ఉంటుంది. ఇప్పుడు దాదాపు 15 మంది రకరకాల సప్లిమెంటరీలు వేశారు. అనేకమైన పాలసీల గురించి కూడా రేయిజ్ చేయడం జరిగింది.....

శ్రీ ఇ.దయాకర్‌రావు : నల్లగే .....

MR.SPEAKER: Dayakar, this is not correct. మీరు కూర్చోండి. You are not allowed. మినిస్టర్‌గారు anything relevant to the question, చెప్పండి.

శ్రీ కె. రోశయ్య : చంద్రబాబుగారు నాకు కోపం వస్తున్నదన్నారు. కాని ఆయన మనుష్యుల ప్రవర్తనను కొంచెం సర్దుకోమని చెప్పండి. నాకు కోపం రాదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : మీరు కూడా వాస్తవాలు చెపితే పరవాలేదు. ఇప్పుడు 15 మంది మాట్లాడారని చెప్పారు. స్పీకర్‌గారే విన్నారు. రికార్డులు ఇక్కడే ఉన్నాయి. ఎంత మంది మాట్లాడారో స్పీకర్‌గారిని చెప్పమనండి. ఇటువంటి మాటలు మాట్లాడినపుడు ఆటోమ్యాటిక్‌గా కౌంటర్ వస్తుంది. మీరు జాగ్రత్తగా మాట్లాడితే చాలా వరకు సమస్యలు పరిష్కారమవుతాయి.

శ్రీ కె. రోశయ్య : సభలో ఉన్న అందరికీ తెలుసు. ఒకప్పుడు .....

MR.SPEAKER: Let us get to the subject.

శ్రీ కె. రోశయ్య :అధ్యక్షా, రిలవెంట్‌దే చెపుతున్నాను. 15 మంది అని లెక్క చెప్పారన్నారు. వారిని చెప్పమనండి ఎంత మంది మాట్లాడారో. వారిని చెప్పమనండి. సుమారుగా 15 మంది అని అంటే, దానినే పట్టుకుని 15 మంది అని చెప్పారు తప్పు అంటున్నారు. అధ్యక్షా, ఇక్కడ కూర్చొని వారు అభిప్రాయపడుతున్నట్లుగా ఉంది. నేను ఇక్కడ కూర్చొని అబద్ధాలు చెపుతున్నాను అని. సత్యం చెప్పమన్నారు. బహుశా సీటు మహిమ కావచ్చు నాకు తెలియదు. తొమ్మిదేళ్లు ఇక్కడ కూర్చొన్నటువంటి వారు ఏమైన మంత్రం వేసి, ఇక్కడ నుండి సత్యం రాకుండా అన్నీ అబద్ధాలే చెప్పేటట్లు చేశారేమో నాకు తెలియదు.

అధ్యక్షా, అసలు విషయానికి వద్దాం . ఎన్నికల సమయంలో అనేకమైన వాగ్దానాలు కాంగ్రెస్ పార్టీ చేసిన మాట వాస్తవము. కాని ఆ వాగ్దాలన్నింటిని కూడా ఒక నెలా పదిహేను రోజుల్లోనే పూర్తి చేస్తామని కాని, పూర్తి చేస్తారు అని మేము భావించామని అనుకోవడం కాని కరెక్టు కాదు. బహుశా నాకు అనిపిస్తున్నది, మిత్రులు ఉమామహేశ్వరరావుగారు కాని, లేదా అక్కడ నుండి మాట్లాడిన మరొకరు మరొకరు కాని వారికి ధర్మ సందేహం ఉండవచ్చు. మాలా వీరు కూడా జనాన్ని మోసం చేస్తారేమో, ఎన్నికల ముందు కోటి వరాలు పేరుతో ఆంధ్ర దేశాన్ని దగా చేసినట్లుగా ఈ కాంగ్రెస్ వాళ్లు కూడా అదే దారిలో నడుస్తారేమో అనే భయం ఉన్నట్లుగా ఉంది.....

(అధికార పక్షం నుండి హర్షధ్వనాలు )

ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడుగారు పరిపాలన చేసినటువంటి రోజుల్లో జిల్లాల వారీగా ....ఒక జిల్లాను శాంపిల్‌గా పట్టుకుని వచ్చాను. ఒక్క కర్నూలు జిల్లాలోనే 126 వాగ్దానాలు చేస్తే, అమలైనవి 26. అదే విధంగా కడప జిల్లాకు వస్తే.....

MR.SPEAKER: Let us not go into the past.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, ఎట్లాగండీ? వారు అన్ని మాటలు మాట్లాడారు, వాటికి జవాబు చెప్పకుండా ఉంటాసండీ? నో. ....అప్పుడు చంద్రబాబునాయుడుగారు అపోజిషన్ లీడర్ కాదు. బాధ్యతతో ముఖ్యమంత్రిగా పరిపాలన చేస్తున్నటువంటి వారు. అనేక సంవత్సరాలు విశేష పరిపాలనా అనుభవాన్ని గడించిన వారు. అధ్యక్షా, నిన్న చూశారు....మన్మోహన్ సింగ్‌గారులాంటి ఒక గొప్ప మేధావి వారికి కితాబు ఇచ్చారు--మీరు బాగా నడిపారు, మిమ్మల్ని ఎప్పటికీ మరచిపోలేనని. అలాగే యువకుడైన రాహుల్ గాంధీ చంద్రబాబునాయుడుగారిని మెచ్చుకున్నారు. అంత ఖ్యాతి గడించిన చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఇచ్చిన హామీలే అట్లా ఉంటే, ప్రతిపక్షనాయకుడిగా రాజశేఖర్‌రెడ్డిగారు, కాంగ్రెస్ పార్టీ తరఫున హామీలిచ్చారు. నెలా పదిహేను రోజులే అయింది. అప్పుడే ఎందుకు పూర్తి చేయాలేదు, ఇంకా ఎందుకు పూర్తి చేయలేదని ఏవో గావుకేకలు పెడితే ఎట్లా అధ్యక్షా ? మాకు తగిన వ్యవధి కావాలి. ఇంకొక మాట కూడా చెపుతున్నాను. బహుశా ఉమామహేశ్వరరావుగారికి లేదా మరొకరికి ధర్మ సందేహం ఉండవచ్చు --మేము ఏ రీతిగా అయితే 1999 ఎన్నికల సందర్భంలో .... ఈ రాష్ట్రంలో ఏ ఆడపిల్ల అయినా కెవ్వున కేక వేసి పుట్టగానే....నేను టి.వి.లో చూశాను పిల్ల పుట్టగానే చంద్రబాబునాయుడుగారు డ్రాఫ్ట్ పట్టుకుని ఆ అమ్మాయి మంచం ప్రక్కన నిలబడటం. నేను అనుకొనేవాడిని పురిటి తల్లి దగ్గరకు తండ్రో, పెద్ద వాళ్లో ఎవరైనా ముందుగా వెళ్లతారు. వాళ్లను వెళ్లనీయకుండా చంద్రబాబునాయుడే ముందు వెళ్లి డ్రాఫ్ట్ పట్టుకుని ఉంటే ఏమిటి ఇది అనుకున్నాము. అదే విధంగా సంపూర్ణ మద్యనిషేధం పేరుతో ఈ రాష్ట్రం సర్వ నాశనం అయిపోతున్నది, ఈ రాష్ట్రాన్ని ఉద్ధరించడానికి, తన మామగారు తన హెల్త్ గురించి డాక్టర్ పర్మిషన్ ఇచ్చాడని చెప్పినా కూడా వినలేదు, అది పనికి రాదు, రాష్ట్రంలో మద్య నిషేధం విధించవలసిందే అని ఈ హౌజ్‌లో అంటే నేను అనుకున్నాను, మహాత్మగాంధీని చిన్నప్పుడు చూశాను, విన్నాను, ఆ తర్వాత మధ్య కాలంలో ఏ రాజకీయ నాయకుడు కూడా ఇంత నిబద్ధతతో మాట్లాడిన వాడు లేడు, బహుశా చంద్రబాబునాయుడుగారు మహాత్మా గాంధీ మరణించిన తరువాత మరల ఆయన జన్మించి ఉంటాడు అనుకున్నాను. ఎన్నాళ్లు ఉందండీ? వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని బహుశా ఉమామహేశ్వరరావుగారికి సందేహం ఉండి, మనం ఇట్లా చేశాం కదా, అమ్మో కాంగ్రెస్ వాళ్లు కూడా కొంప ముంచేటట్లుగా ఉన్నారు, కాంగ్రెస్ కూడా అట్లాగే చేస్తుందేమోనని. ఆ భయం అక్కర్లేదు. ప్రధానమైన హామీలను ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒక నెల పదిహేను రోజుల్లో చేయనటువంటి విధంగా సంక్లిష్టమైన ఆర్థిక పరిస్థితి ఉన్నప్పటికీ కూడా ప్రధానమైన వాగ్దానాలను పూర్తి చేయడానికి మేము చర్యలు ప్రారంభించాము....

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షాతిరేకం )

ఇది బహుశా ఇదివరలో ఎప్పుడూ కూడా ఇలాంటి సాహసం చేసినటువంటి వారు కాదు. ...

(శ్రీ ఇ.దయాకర్‌రావు నుండి అంతరాయం )

మేము బడ్జెట్‌లో కూడా ఇప్పటివరకు ఏ వాగ్దానాలకు అయితే కార్యరూపం ఇచ్చి అమలుచేసే దానికి ప్రారంభించామో, వాటికి బడ్జెట్‌లో ప్రొవిజన్ చూపించాము. బడ్జెట్ exercise గురించి రామకృష్ణుడుగారికి తెలుసు, మాజీ ముఖ్యమంత్రిగారికి, దేవేందర్‌గౌడ్‌గారికి, అందరు మంత్రులకు తెలుసు . మన దగ్గర ఉన్నటువంటి ....

(ఈ దశలో డా.ఎన్. జనార్దనరెడ్డి సభలోకి ప్రవేశించగానే సభలో నవ్వులు )

వెసులుబాటును దృష్టిలో పెట్టుకొని సంపూర్ణంగా ఆ కార్యక్రమాలకు కావలసిన నిధులను ఉన్న దాంతో సర్దిపెట్టుకుని చేయగల్గితే ఇంప్లిమెంట్ చేస్తాం . లేని పక్షంలో కొంత నామినల్‌గా పెట్టి, టెక్నికల్‌గా పెట్టి, during the course of the year, దానికి కావలసిన .......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

బడ్జెట్ సమాధానం సాయంత్రం ఉంది. నేనూ అప్పుడే చెప్పుదామనుకున్నాను. కాని ఉమామహేశ్వరరావు అడిగిన క్వశ్చన్‌కు సమాధానం చెప్పలేక పారిపోయానంటారు. వాస్తవంగా చెప్పాలంటే, రిప్లయ్‌లో ఇవన్నీ వస్తాయి. నేను అప్పుడే చెప్పదామనుకున్నాను. కాని somehow ఈ క్వశ్చన్ పోస్ట్ అయింది. జవాబు చెప్పలేకపోయారని అనిపించుకోవడం నాకు ఇష్టం లేదు. అందుకే చెపుతున్నాను. ఇది part of the budget reply అన్నా సరిపోతుంది. అధ్యక్షా బడ్జెట్‌లో ప్రొవిజన్ పెట్టాము. మొత్తం అమౌంట్ పెట్టారా, అమౌంట్ పెట్టలేదు అంటే ఎట్లా? ఉన్నటువంటి వెసులుబాటును బట్టి పెడతాం. వారికి కూడా తెలుసు, సప్లిమెంటరీ డిమాండ్స్ పేరు మీద మళ్లీ ప్రభుత్వం రీ-అప్రాప్రియేషన్‌కు వెళ్లవచ్చు. అలాగే మా చిత్తశుద్ధి *ఒకటే మేము ఏ ప్రధానమైన వాగ్దానాలు చేశామో, ఆ వాగ్దాలన్నింటిని పొందుపరిచాము. అన్నీ చేశామని నేను చెప్పడం లేదు. ఇంకా చేయవలసినవి చాలా ఉన్నాయి. ఉదాహరణకు* old age pensions *అన్నారు, దాని* గురించి ఆలోచించమని. ఒక ప్రక్కన గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో అడుగుతున్నాము ......

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్‌గారిని కంప్లీట్ చేయమనండి.

శ్రీ కె. రోశయ్య : బాబుగారూ మీ వాళ్లకు కాస్త చెప్పండి, కేకలు వేస్తున్న మీ యువకులకు చెప్పండి. అధ్యక్షా, కేంద్రప్రభుత్వంతో మాట్లాడుతున్నాము మీరు మోతాదు పెంచండి అని . వారు పెంచితే to that extent మన మీద భారం తగ్గుతుంది. రెండవది, అన్ని వాగ్దానాలు ఒకేసారి చేయడం సాధ్యం కాదు. ఎందుకంటే వారు కూడా చేశారు. ఎన్నికల ముందు కోటి వరాలు పేరుతో. మేము అడిగాము ఏమయ్యా వాటిని పూర్తి చేయకుండా వెళ్లిపోతున్నావు ఏమిటి అని. వెళ్లిపోయారు. ప్రజలు తీర్పు ఇచ్చారు. కనుక ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను కాని, విధానపరమైన ప్రధానమైన వాగ్దానాలను కాని క్రమ క్రమంగా అమలు చేసేందుకు చర్యలు ప్రారంభించాము. వాటికి కావలసిన నిధుల కోసం సకల ప్రయత్నాలు చేస్తున్నాము. రామకృష్ణుడుగారికి ఆర్థిక శాఖ మంత్రిగా అనుభవం ఉంది. వారిలాగా జీరో బేస్డ్ బడ్జెట్ అని, ప్రజలే బడ్జెట్ వ్రాసుకుంటారని ఆ రకంగా ఎక్సిపరిమెంట్స్ చేసే వాడిని కాదు. నేను కన్జర్వేటివ్ టైప్. నేను మామూలు ఎలిమెంటరీ పాఠశాలలో పెద్ద బాలశిక్ష చదువుకుని వచ్చిన వాడిని. ఈ కొత్త చదువులు , హై టెక్ టెక్నాలజీ నాకు తెలియదు. కంప్యూటర్లు అంటే కూడా నాకు తెలియదు. ఈ నిమిషం వరకు సెల్ ఫోన్‌లో కాదు కదా, మామూలు టెలిఫోన్‌లో ఒక నంబరు అయినా తిప్పి ఉంటే మీరు ఏ శిక్ష అయినా విధించండి. అది నా అజ్ఞానం అనుకోండి, చేతకాని తనమైనా అనుకోండి. .....

మిస్టర్ స్పీకర్ : కంప్యూటర్ క్లాసెస్ పెడుతున్నాము...

శ్రీ కె. రోశయ్య : ఇవన్నీ కూడా ఒక రోజులోనే చేస్తామని చెప్పలేదు. అయిదు సంవత్సరాలు పాలించమని ప్రజలు మాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసే దానికి, ప్రజల విశ్వాసం చూరగొనేటట్లుగా చేసే దానికి మేము ప్రయత్నం చేస్తాము. గతంలో ఎవరెవరు ఏ దగాకోరు పనులు చేశారో, ఆ దగాకోరు విధానాలతో వెళ్లాలనుకోవడం లేదు. మమ్మల్ని విశ్వాసంలోకి తీసుకోండి. ఇంకా ఏదైనా ఉంటే బడ్జెట్ రిప్లయ్‌లో చెపుతాను.

ఉ.9.40

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సార్, మేము స్పెసిఫిక్‌గా క్వశ్చన్ అడిగాము. రోశయ్యగారు ఒక బాధ్యత గల మంత్రి . ఎన్నికలు అయిపోయాక, you have taken over the Government. మీరు బాధ్యతలు తీసుకున్నారు. ప్రజలు ఎక్స్‌పెక్ట్ చేస్తారు ప్రభుత్వం ఏమి చేయబోతున్నదని. మేము అడిగింది కూడా 142 ప్రామిసెస్ మీరు చేశారు కదా, అందులో ఎన్నింటిని మీరు ఫుల్‌ఫిల్ చేశారు, మిగతా వాటిని ఎప్పటిలోగా చేస్తారు అనే దానిని తెలుసుకోవడానికి అడుగుతున్నాము. అదే విధంగా మీ టి.ఆర్.ఎస్. మిత్రులు ఏదో చెపుతున్నారు, ప్రామిస్ చేశారు, నిజాం నగలను అమ్మి ప్రాజెక్టులు కడతామన్నారు. అది ఏమైంది? నిజాం నగలు అమ్మడానికి మీరేమి చర్యలు తీసుకుంటున్నారు? ఆ డబ్బు తీసుకుని వస్తే వచ్చిన డబ్బుతో ఎన్ని ప్రాజెక్టులు కట్టబోతున్నారు? అయితే బాధ్యత గల ఫైనాన్స్ మినిస్టర్ ఇవ్వవలసిన జవాబు కాదు అది. మీరు చేసేది అంతా యాక్టింగ్ . అట్లా మాట్లాడవచ్చు, చేయవచ్చు, ఏదో మాటలు చెప్పి గారడీ చేయవచ్చు తప్ప, ప్రజలకు ఏమి చేస్తున్నారు? What you are going to do? That is what we wanted to know. అసలు మేము మాట్లాడదలచుకుంటే, సమయం అంతా మాకు ఇవ్వండి, ఎవరెవరు ఏమి చేశారు, ఎవరు ఎన్ని మోసాలు చేస్తున్నారు అన్నీ చెప్పగల్గుతాము. మేము స్పెసిఫిక్‌గా అడిగాము. మీరు 142 ప్రామిస్‌లు చేశారు. అవి చెప్పి ఎన్నికల్లో గెలిచి వచ్చి అక్కడ కూర్చొన్నారు. ఆ సీటులో ఏదైనా మహిమ ఉంటే, సీటు మార్చుకోండి, ఇంకొక సీటు వేయించుకోండి, లేదా కింద కూర్చోండి, పైన కూర్చోండి మాకేమి అభ్యంతరం లేదు. But you fulfil them. మీరు చేసిన ప్రామిస్‌ల్లో ఎన్నింటికి బడ్జెట్‌లో ప్రొవిజన్ పెట్టారు? మిగిలిన ప్రామిస్‌లను ఎప్పటిలోగా చేయదలచుకున్నారు? ఇవీ మేము స్పెసిఫిక్‌గా అడుగుతున్నాము వారిని. ఉగ్గుపాలు పోశారు, సర్టిఫికేట్లు పట్టుకున్నారు అని ఈ విధంగా చెప్పి చెప్పే కదా మీరు అక్కడ కూర్చొన్నారు . ప్రజల్ని తప్పుదోవ పట్టించారని మా యొక్క అభియోగము. మీరు కరెక్టు దారిలోకి వెళ్లడానికి మీరు చేస్తున్న ప్రయత్నం ఏమిటి?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, రోశయ్యగారయితే చాల డ్రమటిక్‌గా ఆయనకు ఉండే చాకచక్యం అంతా ఉపయోగించాడు. ప్రొహిబిషన్ విషయంలో ఆ రోజే మేము చాల స్పష్టంగా డిబేట్ చేశాము, డిస్కస్ చేశాము. ఒక నిర్ణయం తీసుకున్నాను. ఈ రోజున మీరు మళ్లీ ఎన్నికల్లో చెప్పారు. మొత్తం బెల్ట్ షాపులు తీసేస్తామన్నారు. ఫేజ్డ్ మ్యానర్‌లో ప్రొహిబిషన్ ఇంప్లిమెంట్ చేస్తామని చెప్పారు. ఆ మాటకు మీరు కట్టుబడి ఉంటారా? అదే మాదిరిగా ఈ సంవత్సరం మీరు 500 కోట్ల రూ.లు ఎక్స్‌పెక్ట్ చేశారు. ఆ విధంగా మీరు చెప్పిన దానికి, చేసే దానికి పొంతన లేకుండా ఎలా ఉందో ఆలోచించుకోండి. ఒక ప్రక్క బెల్ట్ షాపులు తీసేస్తామని, ఇంకొక ప్రక్క ప్రొహిబిషన్ పెడతామంటూ, ఏ విధంగా అదనంగా మీరు 500 కోట్ల రూ.లు ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు. దానికి తెలివైన రోశయ్యగారు విన్నవిస్తే, మేము కూడా నేర్చుకుంటాము. అది కూడ చెప్పవలసిన అవసరం ఉంది. అదే విధంగా గర్ల్ చైల్డ్ ప్రొటెక్షన్ గురించి చెప్పారు. నేను చాలా స్పష్టంగా చెప్పాను ఎవరయితే ఫ్యామిలీ ప్లానింగ్ ఇంప్లిమెంట్ చేశారో వారందరికీ ఇవ్వమని. పోయిన సంవత్సరం అందరికీ 5000 రూ.లు డిపాజిట్ చేసే విధంగా ....

( ఎక్కడా ఇవ్వలేదని కాంగ్రెస్,టి.ఆర్.ఎస్.కు చెందిన సభ్యులు అన్నారు )

మీరు రికార్డులు చూడండి. మీరు తెప్పించుకుని యాక్షన్ తీసుకోవచ్చు. రోశయ్యగారు కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ మ్యానిఫెస్టో ఇచ్చారు. మీ ముఖ్యమంత్రిగారు అపోజిషన్‌లో ఉండి వారూ హామీలిచ్చారు. పి.సి.సి. ప్రెసిడెంట్‌గా ఊరూరా తిరిగి వారూ హామీలిచ్చారు. ఎఐసిసి ప్రతినిధిగా గులాం నబీ ఆజాద్ ఇచ్చారు. అందరూ కూడా వందలాది హామిలు ఇచ్చారు. వారందరూ ఇచ్చిన దానిపైన కోప్పడిపోయి, ఇర్రిటేట్ అయిపోయి కోపం అంతా మా మీద చూపిస్తున్నట్లుగా ఉన్నారు. అది మంచి పద్ధతి కాదు. మీరు ఇప్పుడు కోయలేషన్ గవర్నమెంట్‌లో ఉన్నారు. టి.ఆర్.ఎస్. వాళ్లకు మూడు ఎకరాల భూమి ఇస్తామని చెప్పారు. అవన్నీ కూడా మీరు ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. నేను ఒక్కటే అడిగాను. ఇందులో తప్పు లేదు. వారు కొన్ని టైమ్

బౌండ్ ప్రోగ్రామ్స్ కూడా పెట్టారు. గవర్నమెంట్ వచ్చి 50 రోజులయింది. ఈ రోజైనా మీకు ఒక అవగాహన ఉండి ఈ కార్యక్రమాలను ఇప్పుడు చేస్తాము, ఈ కార్యక్రమాలను ఫేజ్డ్ మ్యానర్‌లో చేస్తామని మీరు చెప్పండి. మాకేమి అబ్జెక్షన్ లేదు. రోశయ్యగారిని చూస్తుంటే అనిపిస్తున్నది--అన్నీ తెలిసిన వారికి చెప్పగల్గుతాము, తెలియని వ్యక్తులకు చెప్పితే వింటారు, తెలిసీ తెలియని వ్యక్తులకు చెప్పాలంటే .... ఆ సామెతను నేను చెప్పనక్కర్లేదు ... ఆ పరిస్థితులో మీరు ఉన్నారు. ప్రతి రోజూ యాక్ట్ చేస్తున్నారు. మీరేమి దెప్పిపొడవలసిన అవసరం లేదు. మీరు ఏవయితే హామీలు ఇచ్చారో, అపోజిషన్‌లో ఉండి ఏవయితే మాటాలు మాట్లాడారో వాటికి సమాధానం చెప్పాలి తప్ప, ఏదో కావాలని ప్రతి రోజూ చూస్తున్నాను, మీరు బాగా చదువుకున్న వారు, నాకేమి తెలియదు అంటే ఈ కాంగ్రెస్ పార్టీ ఏమి తెలియని రోశయ్యగారిని, అక్షరాలు కూడా రాని రోశయ్యగారిని, కనీసం సెల్ ఫోన్‌లో కాదు కదా టెలిఫోన్‌లో కూడా మాట్లాడలేనటువంటి రోశయ్యగారిని, కనీసం నడవలేని రోశయ్యగారిని ఆలాంటి వ్యక్తిని పెట్టుకొని సమర్థంగా ఆర్థిక వ్యవస్థను రన్ చేయాలనుకొంటున్నారా అని అడుగుతున్నాను....

(అంతరాయం )

మీరు గౌరవ ఆర్థిక మంత్రిగా ఉన్నారు. ఒక బాధ్యత మీపైన ఉంది. నాకేమి తెలియదు మీకే అన్ని తెలసు అని చెప్పడం మంచిది కాదు. మీ బాధ్యతల నుండి మీరు తప్పించుకోలేరు. అతి తెలివిగా మాట్లాడి లేని పోని సమస్యలు సృష్టించుకోవద్దని రోశయ్యగారిని మీ ద్వారా కోరుతున్నాను.

(టి.ఆర్.ఎస్. కాంగ్రెస్ సభ్యులు తమకు అవకాశం ఇవ్వవలసిందిగా గౌరవ సభాపతిని కోరసాగారు )

మిస్టర్ స్పీకర్ : ఈ క్వశ్చన్ పార్టీలకు సంబంధించినది కాదు. ప్రభుత్వ పాలసీల పైన అడిగారు. మీరు కూర్చోండి. ఎలక్షన్ మ్యానిఫెస్టోకు సంబంధించిన ప్రశ్న కాదండీ. ప్రభుత్వ అనౌన్స్‌మెంట్ గురించి ఉంది. మినిస్టర్ ఫర్ ఫైనాన్స్ .
ఉ. 9.50

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, గౌరవనీయులైన దేవేందర్ గౌడ్ గారు ఒక మాటన్నారు. మీరు ఎన్ని హామీలు అమలు చేశారు, ఎన్ని చేస్తారు, ఎప్పుడు చేస్తారూ అని. వారికి పంపిస్తాను. 7 పేజీల నోట్ ఉంది. ఏ హామీకి ఎంత ఖర్చు అవుతుంది, ఇప్పుడు పెట్టిన బడ్జెట్ ఏమిటి, రిసోర్సెస్ ఎట్లా మొబిలైజ్ చేయాలి అన్నది, బడ్జెటులో ప్రావిజన్సు అన్ని వివరాలూ ఉన్నాయి. మొదలు పెట్టి వివరాలిచ్చే దానికి ప్రయత్నం చేస్తే అసలు ప్రశ్న లోనే సమాధానం లేదని, ఇదేమిటని, వద్దని ఉమా మహేశ్వరరావు గారంటే కూర్చున్నాను. నేను వివరాలు చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. దానిలో ఇవ్వలేదు. నేను మొదట్లోనే చెప్పాను, ప్రశ్నకు సమాధానం చాలదని, నేనే సప్లిమెంటు చేస్తానని, అదనపు సమాచారం ఇస్తానని స్పష్టంగా చెప్పి మొదలు పెట్టాను. యువకులు కాబట్టి అంతవరకూ వినే ఓపిక లేకపోవచ్చు.

అధ్యక్షా, ఎన్నికలలో ఇచ్చిన హామీలు అన్నింటినీ 45, 50 రోజుల్లోనో, ఏడాది కాలంలోనో పూర్తి చేస్తామని మేమెప్పుడూ చెప్పలేదు. మేమే కాదు, ఏ పొలిటికల్ పార్టీ కూడా ప్రజలు అవకాశం ఇస్తే రాబోయే 5 ఏళ్ల కాలంలో పూర్తి చేస్తామని, ఈ కార్యక్రమాలు ప్రయారిటీ ప్రకారం వరుసలో పూర్తి చేస్తామని చెబుతారే తప్ప అన్నీ ఒకసారే చేస్తామని చెప్పరు. రోశయ్య గారి వద్ద అల్లావుద్దీన్ అద్భుత దీపం ఉందా అని ఇందాకా ఎవరో అన్నారు. నా వద్ద లేదు. ఉందని ఎప్పుడూ చెప్పలేదు. నా వద్దనే కాదు నాకు తెలిసి ఎవరి వద్దా లేదు. మీరు గవర్నమెంటులో ఉన్న రోజులలో మీ వద్ద కూడా అల్లావుద్దీన్ అద్భుత దీపం ఉందని మేము భ్రమ పడలేదు. ఇది గవర్నమెంటు ఎక్సర్‌సైజ్. ఈ స్కీమ్సు గురించి మొత్తం చెప్పాలంటే it will take another half-an-hour. బడ్జెట్ స్పీచిలో ఇవన్నీ వస్తాయని క్లుప్తంగా సమాధానం చెప్పాను.

నాకు దేవేందర్ గౌడు గారు మంచి స్నేహితుడు. దీనిలో రహస్యం ఏదీ లేదు. ఇది గవర్నమెంటు డాక్యుమెంట్. వారికి ఇస్తాను. మొత్తం చూడండి. ఆనక సందేహం ఉంటే అడగండి. చంద్రబాబు నాయుడు గారు నాకు మంచి మిత్రుడు. ఆయన హితవు కోరే వాడిని. విరోధిని కాదు. వారికీ నాకూ గట్టు తగాదా లేదు. గనువు తగాదా లేదు. ఇచ్చిపుచ్చుకునే తగాదా లేదు. కాని వారు – రోశయ్య అమాయకులు, నడవలేడని అన్నారు. అధ్యక్షా, వాస్తవమే. 71 సంవత్సరాలలో నేను చంద్రబాబు లాగా పరిగెట్ట గలనా? రెండవది, నేను ఎందుకు ఈ బాధ్యతను ఒప్పుకున్నానంటే ఈ బాధ్యత నిర్వహణలో తప్పులు చేయకుండా, జనం వెంటబడితే పారిపోవాల్సిన అవసరం లేని ముసలివాడిని కాబట్టి, మెల్లగా నడుస్తాను. కాని చంద్రబాబు గారి పరిస్థితి అది కాదు. అధికారాన్ని పుచ్చుకోవడమే చతురతతో పుచ్చుకున్నాడు. వారి మామ గారు, అనగా పిల్ల నిచ్చిన మామ గారు, తండ్రితో సమానమైన వారు – వారు మీ గురించి చేసిన కామెంట్ నేను చెబితే బాగుంటుందా? చెప్పమంటారా? న్యాయమా అది? కనుక ఎందు కివన్నీ? నా ముసలి వయసుతో వారికేం పని? నేను ఎప్పుడూ చెప్పలేదు.

(అంతరాయం)

అధ్యక్షా, నేను అన్నీ వివరిస్తూ,నేను లేచి సాదాసీదాగా ఇలా వెళ్లాలి. కాని చంద్రబాబు నాయుడు గారు జనం మధ్య నుంచి పడి, పరిగెట్ట వలసిన పరిస్థితి తప్ప, ఇక్కడ కూర్చోడానికి లేదు. నేను ఆ జోలికి వెళ్లడం లేదు. వారు ప్రతిపక్ష నాయకులు. నేను ఆర్థిక శాఖా మంత్రిని. ' లెగండి, లెగండి' అని చెబుతున్నాడు. చూడండి. ఇదాండీ వాళ్ల ట్రైనింగు?

వాళ్లు ప్రశ్న వేయడానికి ఒక విధానం ఉంటుంది. నేను సమాధానం చెప్పడానికి అంతకంటే నమ్రతగా, జవాబుదారీగా బాధ్యతగా చెప్పాలి. మీరు మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎలా?

ఇందాకా చంద్రబాబు నాయుడు గారు అడిగేరు. ఎక్సైజు విధానంలో రూ.500 కోట్లు ఎక్కువ అవుతోంది, దీనిని ఎలా సమకూర్చుకుంటారని. సింపుల్.

శ్రీ ఇ. దయాకర రావు : అది చెప్పొచ్చుగా, ఈ కత లన్నీ ఎందుకు?

శ్రీ కె. రోశయ్య : మీరు వేసిన ప్రశ్నకు సమాధానం చెప్పవద్దని అంటున్నాడు మీ సభ్యుడు. ఇదెక్కడి గోల?

MR.SPEAKER: I have a suggestion. బడ్జెటులో ఎక్సైజు గురించి, we will get back to the subject.

శ్రీ కె. రోశయ్య : వారు రెయిజ్ చేసిన దానికి నేను సమాధానం చెప్పలేకపోయానని చంద్రబాబు గారో మరొకరో అనడానికి ఆస్కారం ఇవ్వకూడదని గాని, బడ్జెటులో మాట్లాడుకుందామని అంటే, ఓకే. నాకు అభ్యంతరం లేదు. ఎట్లా వస్తుంది, అంటే సింపుల్. ఎక్సైజు డిపార్టుమెంటులో పెద్ద ఎత్తున వందలలో కాదు, వేల కోట్ల రూపాయలు దారి మళ్లి పక్కకు పోతున్నాయి. దానిని కట్టేసి, లోపలకు తెద్దామని. ఇంతకంటే సింపుల్ ఏముంటుంది?

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు(సిరిసిల్ల): అధ్యక్షా, అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ : బడ్జెటులో వస్తుంది. వైండింగ్ అప్ ఎలాగూ చేస్తారు. Kindly take your seats.

## శంషాబాదులో అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకొనుట

ప్రశ్న నెం. 74 ( 290)

సర్వశ్రీ టి. జీవన్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, సామినేని ఉదయభాను(జగ్గయ్యపేట), వట్టి వసంత్ కుమార్ (ఉంగుటూరు) – గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

ఎ. రంగారెడ్డి జిల్లా, శంషాబాద్‌లోని సాయి గార్డెన్ ఫామ్ హౌసులో అక్రమ మద్యాన్ని తయారు చేసి, చీప్ లిక్కర్ బాటిళ్లపై అధిక ధర గల మద్యం బ్రాండ్ లేబుళ్లను అతికిస్తున్న విషయం వాస్తవమేనా?

బి. టాస్క్‌ఫోర్సు సదరు ఫామ్ హౌస్ పై దాడి చేసి, సామగ్రిని స్వాధీనం చేసుకున్న విషయం కూడా వాస్తవమేనా?

సి. అయితే, ఈ విషయంలో ప్రమేయం గల వ్యక్తుల పేర్లు ఏమిటి? వారిపై తీసుకున్న చర్య ఏమిటి?

**వ్యవసాయ శాఖా మంత్రి ( శ్రీ ఎన్. రఘువీరారెడ్డి) :**

ఎ. ఎక్సైజు అధికారులు 2-3-2003 తేదీన నిర్వహించిన దాడులలో సుంకాన్ని చెల్లించకుండా గోవా రాష్ట్రంలోని పానాజీ నుండి అక్రమంగా రవాణా అయిన 300 కార్టన్ల ఇంపీరియల్ బ్లూ విస్కీనిబ్బును కనుగొని స్వాధీనం చేసుకోవడమయింది. 10,580 నకిలీ ఎక్సైజ్ అడ్‌హెసివ్ లేబుళ్లను, 3026 బ్రాండు లేబుళ్లను కూడా కనుగొనడమయింది. అక్రమ మద్యం తయారు చేసే పరికరాలు వేటినీ కనుగొన లేదు.

బి. అవునండీ.

సి. ఇందులో ప్రమేయం గల నిందితుల పేర్లు ఈ క్రింది విధంగా ఉన్నాయి :

1. తూముకుంట మాధవ రెడ్డి
2. నరజాల్ కొండల్‌రావు
3. బాసబోయిన రమేష్
4. సారికొండ శ్రీనివాస రాజు
5. మేకల వెంకట రెడ్డి
6. సంగిరెడ్డి వెంకట రెడ్డి
7. రవీందర్
8. జోసఫ్

1 నుండి 6 వరకూ గల నిందితులను అరెస్టు చేయడం జరిగింది. 7వ నిందితుడు కోర్టులో లొంగిపోయి బెయిల్‌పై విడుదల అయ్యాడు. 8వ నిందితుడు గోవా రాష్ట్రంలోని పానాజీ నివాసితుడు. ఈయనపై నాన్ బెయిలబుల్ వారంట్‌ను జారీ చేయడం జరిగింది.

శ్రీ టి. జీవన్‌రెడ్డి : గత ప్రభుత్వ కాలంలో ప్రభుత్వం ద్వారా సరఫరా చేసే మద్యం సరిపోదని అక్రమ మద్యాన్ని తయారు చేయడానికి ప్రోత్సాహం లభించిందని ఈ ప్రశ్న చూస్తే తెలుస్తుంది. అధికార పార్టీ మాజీ మంత్రి సోదరుడికి ఇందులో ఇన్‌వాల్వుమెంటు ఉందని పత్రికలలో రాయడం జరిగింది. ఇన్‌కం టాక్సు అధికారి యాదగిరి గారి ఇంటిలో అక్రమ మద్యం లేబుల్సు, నిబ్బు రికవరీ చేయడం జరిగింది. సాధారణంగా నేరం చేయడానికి తోడ్పడే వారిని కూడా ఆ నేరంతో ఇన్‌వాల్వు

చేయడం జరుగుతుంది. ఆ ప్రిమిసెస్ ఇన్‌కం టాక్సు అధికారిది. దీనిలో మీరు అక్రమ మద్యం లేబుళ్లను కనుక్కున్నపుడు ఎందుకు అతనిని ఇన్వాల్వు చేయలేదు?

ఉ 10 .00

దీనితోపాటు ఆయన కుమారుడు రవీందర్ మీద కూడా అభియోగం చేయవలసి ఉండగా ఆయన కోర్టులో లొంగిపోయారు . జోసెఫ్ అనే ఆయన కూడా కోర్టుకు సరెండర్ అయ్యారు . ఇంత నిర్లక్ష్యంగా విచార ణ కొనసాగితే అక్రమమద్యం సరఫరా నివారణ అరికట్టడం జరుగుతుందా ? ప్రభుత్వం పేదప్రజల సంక్షేమానికి అనేక నూతన కార్యక్రమాలు చేపడుతున్నది . అబ్కారీ ఆదాయాన్ని రు 500 కోట్లకు పెంచడానికి ప్రయత్నం చేస్తున్నది అనే విషయాన్ని కూడా మనవి చేస్తున్నాను . దీని సరఫరాను అరికట్టడానికి ప్రత్యేకించి తీసుకోబోయే చర్యలు ఏమిటి ? ఈ కేసు విచారణ ఎప్పటిలోగా పూర్తిచేస్తారు ?

శ్రీ ఎన్ రఘువీరా రెడ్డి : గౌరవసభ్యులు జీవన్ రెడ్డిగారు పేర్కొన్నవిధంగా సంబంధిత కేసులో శాతరాయి గ్రామం, శంషాబాదు మండలం, రంగారెడ్డి జిల్లాలో సాయి గార్డెన్స్‌ను సీజ్ చేయడం జరిగింది . ఈ గార్డెన్ యజమాని రవీందర్, ఇతని తండ్రి యాదగిరి, రవీందర్ గారి పేరున గార్డెన్ ఉండడం వలన ఆయన మీద కేసు పెట్టడం జరిగింది . ఇందులో 300 బ్లూ విస్కీ నిబ్స్, 14,400 బాటిల్స్, 10,580 ఎగ్రెసివ్ లేబుల్స్, 3026 బ్రాండ్ లేబుల్స్‌ను సీజ్ చేశారు . ఇది కూడా మహబూబాబాద్‌లో ఎక్సయిజ్ దాడులు జరిగినప్పుడు అక్కడ దొరికితే దానిని ఆధారం చేసుకుని ఫాంహౌస్‌ను సీజ్ చేయడం జరిగింది . ఇంతకుముందు నేను చెప్పినట్లుగా 6 మందిని అరెస్ట్ చేయడం జరిగింది . ఒకరు లొంగిపోయిన రవీందర్ . 8వ ముద్దాయి జోసెఫ్ గోవా రాష్ట్రంలో వున్నారు . ఇక్కడి ఎక్సయిజ్ అధికారులు వెళ్లి అతనిని అరెస్ట్ చేయడానికి ప్రయత్నించగా, ఆ రాష్ట్ర పోలీసు సహకరించనందున తిరిగి వచ్చారు . మళ్లీ ఆ ప్రభుత్వ అధికారులతో మాట్లాడి ప్రభుత్వం వీలయినంత త్వరగా అతనిని అరెస్ట్ చేయడానికి అన్నిచర్యలు తీసుకుంటుంది . ఇటువంటి నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ కర్ణాటక నుండి, మధ్యప్రదేశ్ నుండి, గోవా నుండి వస్తూన్నదానిని ఆపడం ద్వారా మన రాష్ట్ర ఖజానాకు గండి పడకుండా ఆపడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను .

## గుంటూరు జిల్లాలోని పల్నాడు ప్రాంత అభివృద్ధి

L.A.Q.No.75(197)

Sri Dhulipala Narendra Kumar (Ponnur) - Will the Minister for Panchayat Raj be pleased to state:

a) Whether any special scheme is proposed for the development of Palnadu, a backward area in Guntur district, and
b) If so, the steps to be taken in this regard.

**MINISTER FOR RURAL DEVELOPMENT (SRI D.SRINIVAS):**

Sir, it is a joint answer for A and B.

a & b. No special schemes have been taken up/proposed for development of Palnadu. However, works under Soil and Moisture Conservation programmes, Watershed Developmenmt programmes and Velugu programmes have been taken up for development of Palnadu area of Guntur district.

శ్రీ డి నరేంద్రకుమార్ ః స్పీకర్ సర్, గుంటూరు జిల్లాలో ఈ పల్నాడు ప్రాంతం ముఖ్యంగా మాచర్ల, గురజాల, నర్సరావు పేట నియోజకవర్గాలలో చాలా గ్రామాలు వెనుకబడి వున్న పరిస్థితిని ఒకసారి గుర్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను . ఆ ప్రాంతంలో కొన్ని గ్రామాల నుండి కృష్ణానది వెళుతున్నా అక్కడి రైతాంగానికి సాగునీరు లేని పరిస్థితి చూస్తున్నాము . ఈ ప్రాంతం ఆ జిల్లాలో బాగా వెనుకబడిన ప్రాంతం . కాబట్టి ఏమిటంటే, ఈ నదీ పరివాహక ప్రాంతం కాబట్టి రైతులకు మేలు జరిగేవిధంగా కృష్ణానదిపై లిఫ్ట్ ఇరిగేషన్ చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను . గత మూడు సంవత్సరాల నుండి వర్షాభావ పరిస్థితుల వలన ఆ గ్రామాలలో ప్రజానీకం సరైన ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉంది . తినడానికి తిండిలేని పరిస్థితి ఉంది కాబట్టి వెనుకబడిన ప్రాంతం అయిన పల్నాడు గ్రామీణ ప్రాంతాలలో ప్రజానీకానికి ఉపాధి కల్పించడానికి ప్రత్యేకమైనచర్యలు తీసుకునే ఆలోచన ప్రభుత్వానికి ఉందా ? మంత్రిగారి సమాధానంలో వాటర్ షెడ్ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని అన్నారు . కానీ అక్కడక్కడ చూస్తున్నాము . ముఖ్యంగా ఈ పల్నాడు ప్రాంతంలో చాలా చెరువులు వున్నాయి . దాదాపు 7, 10 గ్రామాలు సాగునీరు, త్రాగునీటికి ఈ చెరువుల మీదనే ఆధారపడ్డారు . ప్రభుత్వ విధానాలు గురించి మాట్లాడినప్పుడు ఈ నీరు మీరు, వాటర్ షెడ్ కార్యక్రమాలు నిలిపివేస్తారనే అపోహ ఆ ప్రాంత ప్రజలలో ఉంది . గ్రామాలలో ప్రజలకు అవసరమైన చెరువులు, వీటికి వాటర్‌షెడ్ కార్యక్రమానికి తగిన నిధులు ఇచ్చేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా ?

శ్రీ డి శ్రీనివాస్ ః అధ్యక్షా, సోదరుడు నరేంద్రకుమార్ గారితో పల్నాడు ప్రాంతం యొక్క బ్యాక్‌వర్డ్‌నెస్ గురించి నేను ఏకీభవిస్తున్నాను, అంగీకరిస్తున్నాను . వారు అడిగిన సప్లిమెంటరీలు వివిధ శాఖలకు సంబంధించి ఉంది . నాకు సంబంధించినంతవరకు ప్రశ్న కూడా ఓవరాల్ డెవలప్‌మెంట్ గురించి ఉంది . వెలుగు, వాటర్‌షెడ్ కార్యక్రమాల గురించి చెప్పాలంటే చాలా ఉంది. I will pass on the information to him, through you. వాటర్‌షెడ్ గురించి ప్రభుత్వం ఈ పథకాన్ని నీరుకార్చే విధంగా ఉందని వారు ఏదయితే భావిస్తున్నారో అటువంటి సమస్య లేదు . వాటర్‌షెడ్‌కు చేయూత ఇచ్చేదానికి బడ్జెట్ ఎలొకేషన్ లో స్టేట్ గవర్నమెంట్ నుండి మాత్రమే కాకుండా ఇటీవల జరిగిన రూరల్ డెవలప్‌మెంట్ కాన్ఫరెన్స్‌లో కూడా ముఖ్యమంత్రిగారు దీనిపై ప్రత్యేక దృష్టిపెట్టారు . ఇరిగేషన్, రోడ్లు విషయాలు నాకు సంబంధించింది కాదు కాబట్టి వారితో ఏకీభవిస్తూ, ఆ ఏరియాకు సంబంధించిన సమాచారం పాసాన్ చేస్తాను .

**ఉ.10.10**

## ఆలియా, మెహబూబియా పాఠశాల, కళాశాలలను ప్రైవేటు పార్టీకి అప్పగించుట

ప్రశ్న నెం. 76(270)

సర్వశ్రీ పి.జనార్ధన రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడి, మర్రి శశిధర్ రెడ్డి(సనత్‌నగర్), ఎం.ముఖేష్ (మహరాజ్‌గంజ్)– గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా ః

ఎ) హైదరాబాదు పట్టణం మధ్యలో వున్న ఆలియా ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, మహబూబియ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలల యాజమాన్యాన్ని అమలులో వున్న నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేటు పార్టీకి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా ?

బి) అయితే, అందుకు గల కారణాలేమిటి ?

**పాఠశాల విద్యాశాఖా మంత్రి ( శ్రీమతి ఎస్.రాజ్యలక్ష్మి )ః**

ఎ) లేదండి

బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు

శ్రీ పి.జనార్ధన రెడ్డి : అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్. '' హైదరాబాదు పట్టణం మధ్యలో వున్న ఆలియా ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, మహబూబియ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలల యాజమాన్యాన్ని అమలులో వున్న నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేటు పార్టీకి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా ? '' అంటే మంత్రిగారు 'లేదు, లేదు' అని చెప్పడం జరిగింది. నా దగ్గర గవర్నమెంట్ ప్రొసీడింగ్స్ వున్నాయి. అప్పుడు వున్న ముఖ్యమంత్రిగారు జూబిలీ హాలులో అనౌన్స్‌మెంట్ చేయడం జరిగింది. It is on 29-2-2002. Sir, I will read the proceedings. " The Hon'ble Chief Minister while addressing the AFMI meeting at Jubilee Hall, Hyderabad on 29th December, 2002 had stated that he will be happy to handover the management of two Government Education Institutions, namely, Aliya High School and Junior College and Mahabubai Girls School and Junior College to the Siasat Daily for transforming these schools into centres of educational excellence." దాని మీద గవర్నమెంట్ ఒక మెమోను కూడా ఇష్యూ చేయడం జరిగింది. Memo No. 3629/IEI/2003-1, dt. 16-4-2004. ఇవన్నీ కూడా కొన్ని వందల కోట్ల రూపాయల విలువైన స్కూల్ బిల్డింగ్స్. కొన్ని వందల కోట్ల రూపాయల విలువైన బిల్డింగ్స్‌ను ఆనాటి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎందుకు హాండోవర్ చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది ? అంతే కాకుండా 'రిడ్జ్ హొటల్' ను కూడా హాండోవర్ చేసారు. అదే విధంగా విజయనగరంలో ఆటో బిల్డింగ్ వుంది. ఇట్లా గవర్నమెంట్ ఆస్తులన్నిటినీ హాండోవర్ చేసుకుంటూ పోతే ప్రభుత్వ పరిస్థితి ఏమిటి ? ఇది నిజమా, కాదా తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి : అధ్యక్షా, ఈ ప్రశ్న చాలా ప్రాముఖ్యత కలిగిందని భావించి, చాలా మంది దీని మీద అనుమానాలు వ్యక్తం చేసి సమాధానం రాబట్టాలని ఆలోచన చేసారు. ఆ ఇంపార్టెన్స్‌ను గుర్తించి నేను కొంచం విపులంగానే నా సమాధానాన్ని చెబుతాను.

హైదరాబాదు పట్టణం మధ్యలో వున్న ఆలియా ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, మరియు మహబూబియ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలను సియాసత్ ఉర్దూ దినపత్రిక యాజమాన్యానికి హాండోవర్ చేయవలసిందిగా హైదరాబాదుకు చెందిన ఫయజ్ అహ్మద్, ఫయజ్ మెమోరియల్ ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్‌కు చెందిన శ్రీ జిలానీ గారు అప్పటి రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. జిలానీ గారి వినతిపత్రాన్ని పరిశీలించి, దీనిపైన ఒక నివేదిక పంపించాల్సిందిగా పాఠశాల విద్యా కమీషనర్ మరియు సంచాలకులకు వ్రాయగా, వారు డి.ఇ.ఓ. గారిని కోరడం జరిగింది.

ఆలియా మరియు మహబూబియా పాఠశాలలు రెండూ కూడా ప్రభుత్వ యాజమాన్య నిర్వహణలో వున్నాయని తమ నివేదికలో పేర్కొన్నారు. ఈ రెండు పాఠశాలల యాజమాన్యాన్ని ఎవరికీ బదిలీ చేయడం జరగలేదు. అదే విధంగా ఆలియా జూనియర్ కళాశాలలు కాని, మహబూబియా ( బాలికల ) జూనియర్ కళాశాలలు కాని ఇప్పటికీ ప్రభుత్వ నిర్వహణలోనే వున్నాయి. ఈ రెండు కళాశాలల యాజమాన్యాన్ని ప్రైవేటు సంస్థ అయిన 'సియాసత్' యాజమాన్యానికి అప్పగించే విషయంలో ఇప్పటివరకూ ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. కళాశాలల వ్యవహారం పాఠశాల విద్యా శాఖకు సంబంధించింది కాదు. కాని ఇంటర్మీడియట్ బోర్డ్ సంచాలకుల వారి నుంచి సేకరించిన సమాచారాన్ని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

ఆలియా మరియు మహబూబియా విద్యా సంస్థలను సియాసత్ ఉర్దూ దిన పత్రిక యాజమాన్యానికి బదిలీ చేయాలనే ప్రతిపాదనపై అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి 2002, డిసెంబర్ 29వ తారీఖున జూబ్లీ హాల్‌లో జరిగిన ఎ.ఎఫ్.ఎం.ఐ. సమావేశంలో ఒక ప్రకటన చేయడం జరిగింది. " ఆలియా ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల, మహబూబియ బాలికల ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలకు చెందిన రెండు ప్రభుత్వ యాజమాన్య సంస్థలను అత్యున్నత విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దడానికి సియాసత్ యాజమాన్యం వారికి ఆధీనం చేయడానికి ప్రభుత్వం ఎంతో సంతోషిస్తుందని " ఆ రోజు ముఖ్యమంత్రి గారు ప్రకటించడం జరిగింది.

ఆ తరువాత ఆ విద్యాసంస్థల యాజమాన్య నిర్వహణ ఏ విధంగా వుండాలి, ఎలా బదిలీ చేయాలనే విషయాలపై కొన్ని ప్రతిపాదనలు చేసారు కాని, వీటి మీద ఎటువంటి విధాన నిర్ణయం తీసుకోవడం జరగలేదు. పై రెండు విద్యా సంస్థల యాజమాన్యాలను ప్రైవెటు యాజమాన్యాలకు అప్పగించాలనే ప్రతిపాదనపై వాటి బోధన, బోధనేతర సిబ్బంది కూడా వ్యతిరేకించడం జరిగింది. అట్లాగే కొన్ని రాజకీయ పార్టీలవారు కూడా యాజమాన్య మార్పిడిని వ్యతిరేకిస్తూ ధర్నాలు, ర్యాలీలు నిర్వహించడం జరిగింది. మొత్తం మీద యాజమాన్య మార్పిడి మీద ఎటువంటి నిర్ణయం తీసుకోవడం జరగలేదు. ప్రస్తుతం ప్రభుత్వ యాజమాన్యంలోనే ఆ రెండు విద్యా సంస్థలూ పనిచేస్తున్నాయి.

అప్పటి ముఖ్యమంత్రిగారి ప్రకటన తరువాత సియాసత్ పత్రిక వారు ఈ విద్యా సంస్థలను తీసుకోవడానికి కొన్ని తీర్మానాలను ప్రభుత్వానికి పంపించడం జరిగింది. వీటి మీద కొన్ని ముసాయిదా విధి విధానాలను కూడా రూపొందించారు కాని వాటి మీద ఎటువంటి నిర్ణయం ఇంతవరకూ ఈ ప్రభుత్వం తీసుకోలేదని మీ ద్వారా గౌరవ సభ్యులకు, సభకు తెలియజేస్తున్నాను.

శ్రీ పి.జనార్ధన రెడ్డి : అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ ఇస్యూ. వందలాది కోట్ల రూపాయల విలువైన స్థలాలు, బిల్డింగ్స్‌కు సంబంధించింది. ఆ విద్యార్థుల అదృష్టం కొద్దీ, ప్రజల అదృష్టం కొద్దీ గవర్నమెంట్ మారింది. ప్రభుత్వం మారి వుండకపోయినట్లయితే ఈపాటికి ప్రైవేటు యాజమాన్యం వారికి పాత ముఖ్యమంత్రిగారు అప్పజెప్పేసేవారే. నేదురుమల్లి జనార్ధన రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వుండగా మెడికల్ కాలేజీలను, ఇంజనీరింగ్ కాలేజీలను మంజూరు చేసినపుడు 'సరస్వతీ దేవిని నడిబజారులో అమ్ముతున్నార'ని చెప్పారు. వీరు సరస్వతీ దేవిని, ఆమె వుండే ఆలయాన్ని కూడా అమ్మేస్తున్నారు. దీని మీద మంత్రిగారు చెప్పిన దానికీ, నేను చెప్పిన దానికీ కొంత కాంట్రావర్సీగా వుంది. అందువల్ల దీని మీద ఒక హౌజ్ కమిటీని వేయమని కోరుతున్నాను. ఎందుకంటే ఇటువంటివి చాలా బిల్డింగ్స్ వున్నాయి. స్కూల్ బిల్డింగ్స్, గవర్నమెంట్ బిల్డింగ్స్ అన్నిటినీ ప్రైవేటు వారికి అప్పగించడం జరుగుతోంది. అందువల్ల ఈ విషయాలు అన్నిటినీ పరిశీలించడానికి గాను ఒక హౌజ్ కమిటీని వేయాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్.రాజ్యలక్ష్మి : అధ్యక్షా, వారి ప్రశ్నకు నేను సూటిగా సమాధానం చెప్పడం జరిగింది. ఇక్కడ ఇచ్చిన ప్రశ్న ఆలియా ఉన్నత పాఠశాల, మహబూబియా పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాన్ని ప్రైవేటు వ్యక్తులకు దత్తత చేయడం జరగలేదని స్పష్టంగా చెప్పడం జరిగింది.

MR. SPEAKER : Question Nos. 79, 78 and 79 are postponed at the request of the Members. Now, question No.173.

### పెట్రోలు బంకులకు ప్రభుత్వ భూమిని కేటాయించుట

**LAQ NO.** 80(173**.)**

SRI A. PRABHAKARA REDDY(Sarvepalli) - Will the Minister for Revenue be pleased to state :

a) Whether the Government have allotted any land to newly established petrol bunks; and
b) If so, the cities and districts in which these allotments were made ?

MINISTER FOR REVENUE(SRI D. PRASADA RAO) :

Sir, answer to

a) Yes Sir and answer to
b) b) The allotments were made in Hyderabad, Visakhapatnam, Warangal and Rangareddy Districts.

శ్రీ ఆదాల ప్రభాకర రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో అన్ని పట్టణాల గురించి చెప్పారు. ఏ ఏ పట్టణాలలో స్థలాలను కేటాయించిందీ చెప్పారు. ఈ పట్టణాలను చూసినట్లయితే, ఆంధ్రప్రదేశ్‌లో కార్పొరేషన్స్ అయిన పట్టణాలు ఎక్కువగా వున్నాయి. అయితే ఆనాటి ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు ప్రభుత్వ స్థలాలను కేటాయించవలసిన అవసరం ఏమొచ్చింది ? దాని గురించి తెలియజేయవలసిన అవసరం వుంది.

అది కూడా కోట్లాది రూపాయల విలువైన భూములను లక్షలలో ఇవ్వడం జరిగింది. ఇది చాలా అన్యాయం. దీని మీద ఎంక్వైరీ చేయవలసిన అవసరం వుంది. అందులో ఒక్కొక్క పట్టణంలో ఎన్ని స్థలాలను ఇచ్చిందనే వివరాలను కూడా మంత్రిగారు తెలియజేయాలి. వాటి విలువ ఇప్పుడు ఎంత వుంది, ఇచ్చిన రోజు విలువ ఎంత వుంది, ఎవరెవరికి కేటాయించారు, వారికి అయిన వారికి కేటాయించారా, వారికి అనుకూలమైన పార్టీలకు కేటాయించారా అనే వివరాలన్నీ కూడా తెలుసుకోవలసిన అవసరం ఈ రాష్ట్ర ప్రజలకు వుంది.
ఉ.10.20

దీని మీద ఒక హౌజ్ కమిటి వేసినట్లయితే, పూర్తిగా విచారించి ఏమేమి జరిగిందో ప్రజలకు తెలియచేయవలసిన అవసరం ఉంది.కాబట్టి తమ ద్వారా మంత్రిగారిని దీని మీద ఒక హౌజ్ కమిటిని వేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు: భారతదేశంలో ఉండే ఈ ఆయిల్ కంపెనీలు కొంత మంది వ్యక్తులకు డీలర్‌షిప్స్ కమీషన్ ప్రాతిపదికన ఇచ్చినప్పుడు ప్రభుత్వానికి లీజు ఇవ్వమనీ, కొంత ల్యాండ్ కేటాయించమని విజ్ఞప్తులు వచ్చాయి. నేను చెప్పిన పట్టణాలలో ల్యాండ్ ఇవ్వడం జరిగింది. వ్యకులకు నేరుగా ఇవ్వడం అనేది ప్రభుత్వం దృష్టికి ఎక్కడా రాలేదు. ఎక్కడయినా స్పెసిఫిక్‌గా ఒక వ్యక్తికి ఇచ్చారనేది తెలిస్తే ప్రభుత్వం గతంలో ఒక క్యాబినెట్ సబ్ కమిటి ప్రభుత్వం కేటాయించిన భూముల్లో ఉన్నటువంటి వాటిని దర్యాప్తు చేసే కార్యక్రమం, పరిశీలన చేసే కార్యక్రమం చేస్తోంది, స్పెసిఫిక్‌గా చెప్పినట్లయితే ఆ కమిటికి రెఫర్ చేస్తాము. దానిని పరిశీలించి నిబంధనలకు విరుద్ధంగా ఉంటే సభ దృష్టికి తీసుకురావడం జరుగుతుంది.

శ్రీ ఎ. ప్రభాకరరెడ్డి: మంత్రిగారు ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వడం జరగలేదని అన్నారు. ఆ నాడు పేపర్లలో కూడా రావడం జరిగింది. ఆ రోజు బి.జె.పి పక్షనేత ఇంద్రసేనారెడ్డిగారి సతీమణికి ఇచ్చినట్లు అనేక పత్రికలలో చదివాము. ఎవరెవరికి ఇచ్చారనేది మంత్రిగారు తెలియచేస్తే బాగుంటుంది. ఇప్పుడు సమాచారం లేకుంటే తరువాత అయినా తెలియచేస్తే బాగుంటుంది. ఎన్ని ఎకరాలు, ఎన్ని గజాలు, ఏ ఏ పట్టణాలలో ఎవరెవరికి ఇచ్చారో తెలియచేయాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః చెప్పాలంటే చాలా పెద్దదిగా ఉంది. హైదరాబాదులో టోలిచౌక్‌లో 1,698 స్క్వేర్ మీటర్స్ సర్‌ప్లస్ ల్యాండ్ ఐఒసికి అలాట్ చేయడం జరిగింది. అప్పుడు అర్బన్ ల్యాండ్ సీలింగ్‌లో ఎక్సెస్‌అని స్పెషల్ ఆఫీసర్ నిర్ణయించిన తరువాత ఇవి ఇవ్వడం జరిగింది. పండరీనాథ్ అనే అతను దీని మీద కోర్టుకి వెళ్లారు. కేసు జరుగుతోంది. విశాఖపట్టణంలో వెంకోజీపాలెంలో షుమారుగా 21 సెంట్లు హెచ్.పి.సి.ఎల్‌కి 25 సంవత్సరాలు లీజుకి ఇవ్వడం జరిగింది. దీని ధర రు.6,70,824లుగా నిర్ణయించారు. అమౌంట్ కూడా ఇప్పటికి కలెక్ట్ చేశారు. వరంగల్‌లోమత్వాడలో ఒక స్థలం ఇచ్చారు. దాదాపు 1,155 చదరపు గజాలు. రు.2,500 ఒక్క చదరపు గజం చొప్పున ఫిక్స్ చేశారు. ఇది కూడా ఐ.ఓ.సికి అలాట్ చేశారు. ఆ అమౌంట్ కూడా కలెక్ట్ చేశారు. హనుమకొండ పట్టణానికి ఆనుకొని ఉన్న రంగంపేటలో 1,111 చ.గజాలు ఐఒసికి అలాట్ చేశారు. భీమవరంలో హసన్‌పర్తి మండలంలో 2,500 చ.గజాలు ఐఒసికి ఇచ్చారు. ఏదయినా స్పెసిఫిక్‌గా ఉంటే చెబితే దానికి సంబంధించి ఆనాడు ప్రభుత్వం తీసుకున్న ఏ ప్రతిపాదన ఉందో సదరు వివరాలు సభ్యులకి పాసాన్ చేస్తాము. చాలా వివరాలు ఉన్నాయి. ఒక్కోక్కటీ చెబితే సమయం పడుతుంది స్పెసిఫిక్ ఇన్సిడెంట్ చెబితే చెప్పడం జరుగుతుంది.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

## టి.టి.డి. వారిచే దుకాణాల కేటాయింపులో ఎస్.సి., ఎస్.టి., బి.సి. లకు ప్రత్యేకింపు

ప్రశ్న నెంః **80-ఎ( 81-N)**

sri M. Venkataramana (Tirupathi),Gali Muddu Krishnama Naidu(Putturu),K. Narayana Swamy(Satyavedu) - Will the Minister for Endowments be pleased to state :

a) Whether it is a fact that Tirumala Tirupathi Devasthanams has constructed shopping complexes at Tirumala and Tirupati ; and
b) If so, whether there is any quota fixed for SC, ST and BCs in the allotment.

**MINISTER FOR ENDOWMENTS (M. SATYANARAYANA RAO) :**

Answer to
a) Yes Sir and answer to
b) No Sir.

శ్రీ ఎం. వెంకటరమణః తిరుమల తిరుపతి దేవస్థానంవారు కొండపైనున్న వారికి దాదాపు 300 షాప్స్ క్రింద తిరుపతిలో నిర్మించారు. వాటిలో దాదాపు 170 షాప్స్ కొండ మీద నివాసం కోల్పోయిన వారికి మాత్రమే ఇవ్వడం జరిగింది. ఇంకా 100 షాప్స్ ఉన్నాయి. అవి ఎస్.సి,ఎస్.టి, బి.సివారికి కేటాయించవలసిన అవసరం ఉంది. చేతి వృత్తులు, చర్మపు వృత్తులు, బుట్టలల్లేవారు ఎస్.టిలు మొదలైనవారికి ఉపాధి అవకాశాలు కల్పించే నిమిత్తం వారికి తగు న్యాయం కల్పించవలసిందిగా కోరుతూ, తగు ఆదేశాలు జారీ చేయవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడుః తిరుమల తిరుపతి దేవస్థానం వారు తిరుమల, తిరుచానూరు దగ్గర ఉన్న దేవస్థానాలవద్ద షాపింగ్‌కాంప్లెక్స్‌లను కట్టిస్తున్నారు. తిరుమలలో కొత్తగా ఇస్తున్నారు. అలా ఇచ్చేటప్పుడు ఎస్.సి., ఎస్.టి., బి.సి రిజర్వేషన్లను పాటించడంలో అక్కడున్న వారికే ఇస్తున్నారు. మిగిలినవి రిజర్వేషన్ ప్రకారంగా కేటాయిస్తున్నారా? తిరుమలలో ఇళ్లు మాస్టర్ ప్లాన్ ఇంప్లిమెంటేషన్ ప్రకారంగా కొట్టేస్తున్నారు. ఇకనయినా వాటిని నిలుపుదల చేస్తారా? అక్కడంతా రెండు, మూడు వందల సంవత్సరాల నుండి పూర్వీకులు నివాసం ఏర్పరచుకొని ఉంటున్నారు. వారికంతా పట్టాల్యాండ్స్ ఉంటే వారిని బలవంతంగా వెళ్లకొడుతున్నారు. ఇళ్లను పడకొట్టి క్రిందకు పంపుతున్నారి. దారుణంగా పరిస్థితి ఉంది. వారికి రక్షణ కల్పిస్తారా?

శ్రీ కె. నారాయణ స్వామిః తిరుపతిలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి ఎస్.సి.,ఎస్.టి,బి.సిలకు జీవనోపాధి కల్పించవలసిన అవసరం ఉంది. వీరికి రిజర్వేషన్ కోటా క్రింద షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయవలసిందిగా తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ (చంద్రగిరి) ః తిరుమల నుండి చాలా మందిని దాదాపు 400 కుటుంబాలను కిందకు పంపించడం జరిగింది. వారంతా చంద్రగిరి నియోజకవర్గం రూరల్ ఏరియాస్‌లో వెంకటపతి నగరంలో ఉన్నారు. వారికంతా షాప్స్ పెట్టుకోవడానికి అనుమతిని ఇస్తామని చెప్పడం జరిగింది. సదరు కాగితాలు వారి వద్దనే ఉన్నాయి. అందులోచాలా మంది ఎస్.సి., ఎస్.టిలు ఉన్నారు. ఈ రోజు సదరు కాగితాలను వారు తీసుకువెళ్లి అడిగితే దానికి సంబంధించిన ఆర్డర్స్ ఏమీ రాలేదని వారంతా చెబుతున్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో రూరల్ ప్రాంతాలయిన వెంకటపతి నగరం, లక్ష్మీపురంలో నివసిస్తున్నారు. వారికి సరయిన ఉత్తర్వులు జారీ చేసి షాపింగ్ కాంప్లెక్స్‌లు అలాట్ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం(సూళ్లూరుపేట)ః నేను గతంలోతిరుపతి పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నాను. ఎంతో మంది నిరుద్యోగ యువకులు అక్కడ చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ హాకర్స్‌గా ఉన్నారు. గత ప్రభుత్వం వారిపై నిర్దాక్షిణ్యంగా లాఠీఛార్జీ జరిపి వారి వస్తువులను అన్నింటిని ఆ నాడు ఎస్టేట్ ఆఫీసర్, జె.ఇ.వో దౌర్జన్యంచేసి అన్నీ తీయించేసారు. ఎంతో మంది అక్కడ నిరుద్యోగులు హాకర్స్‌గా చిన్న చిన్న పటాలు, దారాలు అమ్ముకుని జీవనం కొనసాగిస్తుండేవారు.
ఉ.10.30

ఈ సందర్భంగా మంత్రి గార్ని కోరేదేమంటే, నిరుద్యోగయువ కులను ముఖ్యంగా తిరుమల మీద ఉండే నిరుద్యోగ యువకులకు, క్రింద కూడా షాపింగ్ కాంప్లెక్స్‌ల్లో చోటు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎమ్. సత్యనారాయణరావు :- అధ్యక్షా, వెంకట రమణ గారు అడిగిన ప్రశ్నకు సమాధానం చెపుతాను. 105 షాప్స్ కట్టాము, వాటన్నిటినీ డిస్‌ప్లేస్డ్ పర్సన్స్ ఏవరైతే ఉన్నారో వారికే ఇవ్వడం జరిగింది. మరో 75 షాప్స్ ఉన్నాయని, వాటి విషయం ఎమిచేశారని అడిగారు. కట్టింది 105 షాప్స్ వాటినే అలాట్ చేయడం జరిగింది. డిస్‌ప్లేస్డ్ పర్సన్స్‌కి అన్యాయం జరిగిందని, వారికి బ్రతుకుదెరువు కల్పించాలన్న ఉద్ధేశ్యంతో 105 షాప్స్ కల కాంప్లెక్‌ని కట్టి ఇవ్వడం జరిగింది. ముద్దు కృష్ణమనాయుడు గారు ఎస్.సి. ఎస్.టి. లకు రిజర్వేషన్ ప్రకారంగా షాప్స్ కేటాయించాలని అన్నారు. ఇప్పటి వరకు అటువంటి ప్రపోజల్ లేదు. ముందుముందు ఏమైనా షాపింగ్ కాంప్లెక్స్ కడితే, తప్పకుండా వారు చెప్పిన విషయాన్ని దృష్టిలో పట్టుకొంటాము. అది చేయాల్సినదే. నేనూ అంగీకరిస్తున్నాను.

గల్లా అరుణ గారు, చంద్రగిరి నియోజకవర్గానికి సంబంధించిన డిస్‌ప్లేస్డ్ పర్సన్ గురించి, ఇంతవరకు ఏమీ చేయలేదని చెప్పారు. ఈ విషయానికి సంబంధించిన సమాచారం ప్రస్తుతం నా దగ్గర లేదు. సంబంధిత విషయాలను తరువాత నా దృష్టికి తీసుకువస్తే, తప్పకుండా సమస్యా పరిష్కారానికి ప్రయత్నం చేస్తానని తెలియజేస్తున్నాను.

సుబ్రహ్మణ్యం గారు ఎం.పి. గా ఉండే వారు. ఆయన కొన్ని విషయాలు చెప్పారు. నేను పి.సి.సి. అధ్యక్షుడిగా ఉన్నప్పుడు నన్ను తీసుకువెళ్లి చూపించారు. నేను వారు చెప్పిన విషయాలతో ఏకీభవిస్తున్నాను. అక్కడ ఉన్న యువతకు అన్యాయం జరిగిందని, ఉద్యోగాలను ఇప్పించాల్సిందిగా అప్పుడు ఉన్న ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్‌గార్కి, అప్పుడు ఉన్న ప్రభుత్వానికి నేను ఆనాడు చెప్పడం జరిగింది. కాబట్టి తప్పకుండా సింపథెటిక్‌గా కన్సిడర్ చేసి ఈ సమస్యని సాల్వ్ చేస్తానని హామీ ఇస్తున్నాను.

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు :- అధ్యక్షా, తిరుమలలో ఇళ్ల డిమాలిషన్‌ను విచక్షణా రహితంగా చేస్తున్నారు. వీటిని ఆపు చేస్తారా? తిరుమలో జె.ఇ.ఓ.లు ఎవరు ఉంటే, వారి ఇష్టం వచ్చినట్లు ఇళ్లను కూల్చివేయడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రోజూ రాస్తా రోకోలు, ధర్నాలు జరుగుతున్నాయి. వీటి విషయమై మంత్రి గారు సమాధానం చెప్పాలి. వీరిని ఏ విధంగా అకామడేట్ చేస్తారు. అగ్రిమెంట్‌కి రాకుండా మాస్టర్ ప్లాన్ అని చెప్పి, ఇష్టం వచ్చినట్లు కూల్చివేయడం, మహా ప్రాకారం కట్టడం, వెయికాళ్ల మండపం కూల్చి వేస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వానికి ఏమైనా ఆలోచనలు ఉన్నాయా. ఈ వేయి కాళ్ల మండపాన్ని ఏమి చేస్తారు. ఈ మహా ప్రాకారాన్ని ఏమి చేస్తారు. పెద్ద కాంపౌండ్ వాల్ కట్టాలని అనుకొన్నారు. దీని విషయంలో ఈ ప్రభుత్వం ఏ చర్యలు తీసుకొంటోందో మంత్రి గారు చెప్పాలి.

శ్రీ ఎమ్. సత్యనారాయణరావు :- అధ్యక్షా, మొన్నటి రోజు ప్రశ్న వచ్చినప్పుడు ఈ అంశాలపై చాలా మంది సభ్యులు ప్రశ్నించారు. నేను వారుచెప్పిన దానితో ఏకీభవిస్తున్నాను. పోయిన ప్రభుత్వం కొన్ని చేశారు. చంద్రబాబునాయుడు గార్కి బాధ కలుగ వద్దు కానీ, ఆయన జిల్లా లో చాలా మంది ఏమి చెపుతున్నారంటే, ' ఇవన్నీ చేశాడు కాబట్టి ప్రతిపక్షంలో కూర్చునే పరిస్థితి వచ్చింది' అని చెపుతున్నారు. నాకు తెలియదు. ఆ దేవుడు కోపానికి వచ్చాడని, అక్కడ మహా ఋషులు ఉంటారని వారికి కోపం వచ్చిందని చెపుతున్నారు. నేను ముద్దు కృష్ణమ నాయుడు చెప్పిన దానితో ఏకీభవిస్తున్నాను. ఈ సమస్య తప్పకుండా పరిశీలిస్తాను. ఎవరికి అన్యాయం జరగదు. వారికి ఏమేమి కావాలో డిస్కస్ చేసి పరిశీలిస్తాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, సత్యనారాయణరావు గారు కొండ పైన పవిత్రత కాపాడడానికి , రాజకీయ పార్టీల యాక్టివిటీ కానీ, యాంటి సోషల్ ఎలిమెంట్స్ ఎవరంటే వారు, బయట వారు రాకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో కొన్ని నిర్ణయాలు తీసుకొన్నామే తప్ప మరొకటి కాదు. చాలా వరకు రిహాబిలిటేట్ చేశాము. వంద శాతం రిహాబిలిటేషన్ చేయాలని స్పష్టంగా చెప్పాము. ఒక మంచి పని చేసిన విషయంలో కూడా సత్యనారాయణ రావు గారి లాంటి వ్యక్తులు ఈ విధంగా మాట్లాడడం మంచిది కాదు. తిరుమల యొక్క పవిత్రతను కాపాడడానికి ఆరోజుల్లో కొన్ని నిర్ణయాలు తీసుకున్నాము. వాటిని భవిష్యత్తులో మీరు కంటిన్యూ చేస్తే మంచిది. దేవుడికి సంబంధించిన విషయాల్లో రాజకీయాల అవసరం లేదు. దేవుడిని ప్రశాంతంగా ఉండనిస్తే మనందరకు మంచిదని మంత్రి గార్కి తెలియజేస్తున్నాను.

శ్రీ ఎమ్. సత్యనారాయణరావు :- అధ్యక్షా, బాబు గార్ని విమర్శించాలని, నిందించాలని నేను చెప్పడం లేదు. నేను ముందే చెప్పాను. కొన్ని డిమాలిషన్స్‌ని మీ కాలంలో జరిగాయి. దాని గురించి ప్రొటెస్ట్ చేస్తున్నారు. ఇటువంటివి జరగకుండా ఉండాల్సిందిగా కొందరు చెప్పారు. నేను అక్కడకు వెళ్లినప్పుడు, నాకుచెప్పిందేమంటే 'ఈ పనులు జరిగాయి కాబట్టే చంద్ర బాబు నాయుడు గారికి నష్టం జరిగిందని' చెప్పారు. ఒక విధంగా నేను సింపతి చూపిస్తున్నాను. ప్రతిపక్షంలో కూర్చొనే పరిస్థితులు కలిగాయని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు :-అధ్యక్షా, నేను ముందే చెప్పాను. చాలా ఇన్‌స్టిట్యూషన్స్‌ని చూస్తే, లాభనష్టాలు, రాజకీయ లబ్ధి కోసం నేను ఆలోచించ లేదు. పవిత్ర నిర్ణయాలకు కట్టుబడి తీసుకొన్నాము. వాస్తు ప్రకారమే, ఎక్కడైతే దేవాలయలు ఉన్నాయో, వాటి ప్రకారమే చేయాలని చెప్పాము. ఒకరిద్దరు తప్పులు చేస్తే మేము స్టాప్ చేశాము. సత్యనారాయణరావు గారు ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి. నేను ఏ కార్యక్రమాలు చేసినా రాష్ట్ర ప్రయోజనాల కోసం, రాష్ట్ర భవిష్యత్తుకోసం చేశాము. సొంత ప్రయోజనాలకో, వ్యక్తిగత ప్రయోజనాలకో చేయలేదు. క్రింద స్థాయి వారు ఒకటి, రెండు తప్పులు చేస్తే నేను ఆ రోజే నిలపమని చెప్పాను. అదే మీరు ఇప్పుడు నిలుపుతున్నారు. అంతకంటే మరొకటి లేదని తెలియజేస్తున్నాను.

## వివిధ నీటిపారుదల ప్రాజెక్టుల క్రింద నిర్వాసితులైన వారికి పునరావాసం

ప్రశ్న నెం. 80 – బి(79–వి)

వి. శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్)– పెద్ద తరహా నీటి పారుదల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా ః

అ) రాష్ట్రంలోని వివిధ నీటి పారుదల ప్రాజెక్టుల క్రింద నిర్వాసితులైన వారికి పునరావాసాన్ని కల్పించే ప్రక్రియ పూర్తి కాని విషయం వాస్తవమేనా ః

ఆ) అయినచో, వారికి వెంటనే పునరావాసం కల్పించడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటోంది ?

**పెద్ద తరహా నీటి పారుదల శాఖ మంత్రి ( శ్రీ పొన్నాల లక్ష్మయ్య )ః**

అ) వాస్తవమే.

ఆ) ఈ పునరావాస కార్యక్రమాలు కల్పించడానికి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికపై చర్యలు చేపడుతోంది.

అధ్యక్షా, ఈ ప్రశ్న వస్తుందనే విషయం తెలియక, ముందే మీ ఛేంబర్‌లోనే ఎస్.ఆర్.ఎస్.పి. కి సంబంధించి పునరావాస కార్యక్రమాలు సమీక్షించాను. ఈ మూడుజిల్లాల శాసనసభ్యులతో సమావేశమై తగిన యాక్షన్, ప్లాన్ టైం బౌన్డ్ ప్రోగ్రామ్ నిర్ణయించడం జరిగింది. అలాగే మెదక్ జిల్లా శాసనసభ్యులతో వారం రోజుల క్రింద సమీక్ష జరిపి అక్కడ రూ.4.70లక్షల కాంపెన్సేషన్ వెంటనే రిలీజ్ చేయడం జరిగింది. మహబూబ్‌నగర్ జిల్లాలోని జూరాల ప్రాజెక్టు క్రింద ప్రతిష్టంబన కొనసాగుతున్నా, ఇంకా పూర్తి కాని విషయాన్ని దృష్టిలోకి తీసుకువచ్చి, సమీక్షించి ఈ నెల 15వ తేదీ లోపు వాస్తవ పరిస్థితులను ప్రభుత్వం దృషికి తీసుకురావడానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అన్ని ప్రాజెక్టుల విషయంలో, ఈ కార్యక్రమాన్ని ముందు రోజుల్లో సమీక్షించి సరైన నిర్ణయాలు తీసుకొని, పునరావాసం కల్పించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి :– అధ్యక్షా, మంత్రి గారి సమాధానం అసంపూర్తిగా ఉంది. పునరావాసం కల్పించే ప్రక్రియ ఎన్ని ప్రాజెక్టుల క్రింద ఉంది. నిర్వాసితులు ఎంత మంది ఉన్నారు. ఎన్ని వేల ఎకరాల భూమిని ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల క్రింద స్థిరీకరించడం జరిగింది. న్యాయస్థానంలో ఎన్ని కేసులు ఉన్నాయి. 20 సంవత్సరాల నుండి కూడా నిర్వాశితులకు నష్టపరిహారం చెల్లించకుండా ఇబ్బంది పెడుతున్నారు. ఆ విషయాల గురించి చెప్పాల్సిన అవసరం ఉంది. పూర్తైన ప్రాజెక్టుల క్రింద ఎంత మంది ఉన్నారు. ఇంకా నిర్మాణం జరుగుతున్న ప్రాజెక్టుల క్రింద నిర్వాసితులు ఎంత మంది ఉన్నారో మంత్రి గారు చెప్పాలి.
ఉ.10.40

ఈ రోజు నూతన ప్రభుత్వం మన రాష్ట్రంలో రాజశేఖర్ రెడ్డి గారి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు సంవత్సరాలలో 8 ప్రాజెక్టులు పూర్తి చేస్తాము, 5 సంవత్సరాలలో 26 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని ఇటీవల జరిగిన కలెక్టర్స్ సమావేశంలో ముఖ్యమంత్రి గారు 3 నెలలలోగా ఈ భూసేకరణ పూర్తి చేయాలని చెప్పడం జరిగింది. అందుకోసం ఏ విధమైన యాక్షన్ ప్లాన్ ఏర్పాటు చేయబోతున్నారు? ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే ఖర్చులో సుమారు 15 శాతం వరకు ఈ భూ సేకరణకు చెల్లించవలసి వస్తుందన్న విషయం వాస్తవమేనా? అదే విధంగా భూ సేకరణ కోసం ఒక స్పెషల్ డైరెక్టరేట్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్న విషయం గురించి ఆలోచిస్తున్నదా? అదే విధంగా ఈ స్పెషల్ డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేసినంత

మాత్రాన ఈ రైతులకు , నిర్వాసితులకు సంబంధించిన పునరావాస కార్యక్రమం పూర్తిగా జరిగే అవకాశం ఉందా? 20 సంవత్సరాల నుంచి జరుగుతున్న కేసులు కూడా ఇంతవరకు పూర్తి కాలేదు. అదే విధంగా ఎల్ అండ్ టి ప్రాజెక్టు కింద 20 సంవత్సరాల నుంచి కేసులు జరుగుతున్నాయి. రైతులకు ఇంత వరకు న్యాయం జరగలేదు. కాబట్టి ఈ విషయమై ఆలోచన చేసి ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం దీనికి రైతులకు సంబంధించి న్యాయం జరగడం కోసం ఏమైనా ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేస్తుందా? భూ సేకరణకు సంబంధించిన అనేక పెండింగు ప్రాజెక్టులు ఉన్నాయి. లేదా, సాగునీటి ప్రాజెక్టులు ఉన్నాయి. నిర్మాణం పూర్తి అయిన, పూర్తి చేయబడుతున్న, నిర్మాణం చేపట్టవలసిన ప్రాజెక్టులలో వేలాది కేసులు ఉన్నాయి. కాబట్టి ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేసే విషయమై ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. కలెక్టర్లు, జిల్లా కార్యాలయాలలో జాయింట్ కలెక్టర్సు ఉంటున్నారు. అనేక చోట్ల జాయింట్ కలెక్టర్సు కూడా లేరు. ప్రభుత్వ పరంగా రైతు ఒక వేళ నాకు న్యాయం జరగలేదని చెప్పి కోర్టులో కేసు వేస్తే ఈ రోజు ప్రభుత్వ పరంగా అనేక సంవత్సరాల తరబడి ప్రభుత్వం తరఫున వాదన న్యాయస్థానాలలో వినిపించడం లేదు. ఆ విధంగా రైతులకు చాలా అన్యాయం జరుగుతున్నది.

తండ్రులు ఉన్నపుడు భూసేకరణ చేస్తే వాళ్ల కొడుకులు వచ్చారు. ఆ తర్వాత కొడుకు ఇంకో కొడుకు వచ్చినా ఆ భూసేకరణ జరగలేదు. వాళ్లకు న్యాయం జరగలేదు. రైతు రాజ్యం అని చెబుతున్న మన ప్రభుత్వం రైతులకు మేలు జరిగే విధంగా తక్షణ చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పొన్నాల. లక్ష్మయ్య : అధ్యక్షా, సమీక్షలో మీరు చూశారు. ఈ రాష్ట్రంలో చాలా ప్రాజెక్టుల కింద, పూర్తి కాబడిన ప్రాజెక్టుల కింద, ఇప్పుడు పూర్తి చేయవలసిన ప్రాజెక్టుల కింద కూడా భూసేకరణ కార్యక్రమం నిర్వాసితులకు పునరావా స కార్యక్రమాలు పూర్తి చేయవలసి ఉవా. దానికి అనుగుణంగా ఈ డైరెక్టరేట్ అవసరాన్ని వారు ప్రస్తావించారు. ఇది పరిశీలిస్తాము. కానీ ఇప్పటికి ఏ ఏ జిల్లాలలో భూసేకరణ యుద్ధ ప్రాతిపదికన చేయవలసి ఉందో గమనించి ఆయా జిల్లాలో కలెక్టర్లకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇంకా కొన్ని చోట్ల గతంలో ఉన్న ఈ స్పెషల్ కలెక్టరేట్ ల్యాండ్ అక్విజేషన్ వారిని రెవ్యూ చేయమన్నాము. అది రెవ్యూ చేస్తున్నది. దానికి అనుగుణంగా ప్రాజెక్టుల కార్యాచరణకు , పథకానికి అనుగుణంగా భూసేకరణజ కార్యక్రమం , ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు కలెక్టర్స్ కాన్ఫరెన్సు చేసిన మేరకు ఇవి చేపట్టడానికి మేము సంసిద్ధంగా ఉన్నాము. దానికి కార్యక్రమం రూపొందిస్తున్నాము.

శ్రీ జి. కిషన్ రెడ్డి : స్పష్టంగా నేను సప్లిమెంటరీ అడిగాను. ఈ రోజు పునరావాసాన్ని కల్పించే ప్రక్రియ ఎన్ని ప్రాజెక్టుల కింద పూర్తి చేయవలసి ఉంది? అదే విధంగా ఎన్ని వేల ఎకరాల భూమిని సేకరించడం జరిగింది? ఇంకా న్యాయం జరగనటువంటి నిర్వాసితులు ఎంతమంది ఉన్నారు? అదే విధంగా న్యాయస్థానంలో ఎన్ని కేసులు ఉన్నాయి? పూర్తయిన ప్రాజెక్టుల కింద ఎందరు ఉన్నారు? ఎన్ని సంవత్సరాల నుంచి ఉన్నారు? ఇంకా ఆన్ గోయింగ్ ప్రాజెక్టులలో ఎంతమంది ఉన్నారు? ఇంకా క్లారిటీ ఇవ్వవలసి ఉంది. నేను ముందే చెప్పాను. ఈ రోజు ప్రభుత్వ పరంగా చాలా కేసులు ఉన్నాయి. న్యాయస్థానాలలో ఉన్నటువంటి లోపాల కారణంగా చాలా కేసులు పెండింగులో ఉన్నాయి? వాటికి ఏదైనా స్పెషల్ కోర్టులు వేయడానికి అవకాశం ఉందా? దానిని గురించి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : వారు ప్రతి ప్రాజెక్టు కింద ఎన్నెన్ని కేసులు ఉన్నాయో తెలుపవలసిందిగా వివరాలు అడుగుతున్నారు. Do you have the entire information? Other wise, you get back at a later date with more information. ఎందుకంటే హౌస్ మూడ్ అంతా కూడా చాలా ప్రాజెక్టుల గురించి అడగాలనే ఉంది.

శ్రీ పొన్నాల. లక్ష్మయ్య : అధ్యక్షా, చాలా ప్రాజెక్టులు ఉన్నాయి. వివరాలను గురించి నిన్న సాయంకాలమే మేము ఆ శాఖలో ప్రస్తావన చేయడం జరిగింది. అందుచేత మావద్ద ఇప్పుడు వివరాలు పూర్తిగా లేవు. కానీ పూర్తి వివరాలతో మరి ప్రాజెక్టుల వారీగా గానీ, లేకర జిల్లాల వారీగా గానీ శాసన సభ్యులకు ఇక్కడ హౌస్‌లో పెట్టడానికి నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. మీరు సమయం ఇస్తే తప్పనిసరిగా వివరాలు ఇస్తాను.

MR. SPEAKER: (Addressing the Minister for Major Irrigation) You can come back with more information. మళ్లీ మినిష్టరు గారు ప్రాజెక్టు వారీగా జిల్లాల వారీగా సమాచారం తీసుకు వస్తామని అన్నారు. కాబట్టి అందరి ఉద్దేశ్యం కూడా అదే ఉంది.

శ్రీ కళా వెంకట్ రావు (ఉనుకూరు): అధ్యక్షా.....

మిష్టర్ స్పీకర్ : వెంకట్రావు గారూ దీనిలో మినిష్టరు గారు చెప్పారు. మేజర్ ప్రాజెక్టులకు సంబంధం ఉన్న రిలీఫ్ అండ్ రీహాబిలిటేషన్ వివరాలన్నీ షార్ట్ నోటీసు క్వశ్చన్‌ను నిన్ననే డిపార్ట్‌మెంట్‌కు పంపడం జరిగింది. పూర్తిగా సమాచార సేకరణ కావాలంటే సమయం పడుతుంది. సమయం ఇవ్వండి నేను మళ్లీ ఇన్ఫర్మేషనుతో హౌస్‌కు వస్తామని వారంటున్నారు.

శ్రీ కళా వెంకట్రావు : అధ్యక్షా, ఇప్పుడు కొన్ని ప్రాజెక్టులు పూర్తి అయ్యాయి, కొన్ని పూర్తవుతున్నాయి. ఎఫ్ .ఆర్. ఎల్ లెవెల్ పెంచుకుంటూ పోయినప్పుడు కొన్ని గ్రామాలు మునిగిపోతే వారికి పరిహారం ఇవ్వాలి. అటువంటివి కొన్ని ఉన్నాయి. మేము ఇన్ఫర్మేషన్ ఇస్తామని దాని ద్వారా మాకు క్లారిఫికేషన్ కావాలని కోరుతున్నాను. నిన్ననే కలెక్టర్స్ కాన్ఫరెన్స్‌లో అన్ని ప్రాజెక్టులకు షార్ట్ టైం రెండు సంవత్సరాలు, 5 సంవత్సరాలు అని చెప్పారు. మొత్తం 26 లేక 27 ప్రాజెక్టులు పెట్టారు. వాటికి మేము తోటపల్లి , విజయనగరం జిల్లాలో ఉన్న వాటిని తీసుకుంటే మూడు మాసాలలో రూ. 150 కోట్లు కావాలి బడ్జెట్ ప్రపోజల్స్‌లో మొత్తం రూ. 50 కోట్లు పెట్టారు. మొత్తం 27 ప్రాజెక్టులకు మూడు మాసాలలో రూ. 4 వేల పై చిలుకు నిధులు కావాలి. దానికి దేనిలో నుంచి ప్రొవిజను ఇస్తారు? ఏమి చేస్తారని తమ ద్వారా స్పెసిఫిక్ గా నేను అడుగుతున్నాను. నా సొంత జిల్లాలో, నా నియోజక వర్గంలో ' మద్ది వలస ప్రాజెక్టు ' ఉంది దానికి నష్టపరిహారం ఇచ్చారు. 65 అప్పరల్‌కు వచ్చేసరికి ఇంకా రూ. 16 కోట్లు కావాలని కలెక్టర్స్ వారం రోజుల క్రితం పంపించారు. దాని గురించి మంత్రి గారు తెలియజేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ పొన్నాల. లక్ష్మయ్య : అధ్యక్షా ఈ వివరాలన్నింటితో తప్పని సరిగా హౌస్ ముందు పెట్టడం జరుగుతుంది. కానీ భూ సేకరణకు కావలసిన డబ్బు ప్రాజెక్టు కాస్ట్‌లో ఇమిడి ఉంది. కాబట్టి ఈ ఇది ఉత్పన్నం కాదు. కానీ తప్పనిసరిగా ప్రొవైడ్ చేస్తాము. ముఖ్యంగా ఎఫ్ఆర్ఎల్ పెంచడం, ముందుకు పోయి పునరావాసం కల్పించడం ఏర్పాటు చేయడం జరుగుతుంది. వారు చెప్పిన విషయలను పరిగణన లోకి తీసుకుంటాము.

## ప్రకటన

MR. SPEAKER: I am to announce to the House that working lunch has been arranged for the Members today in the inner lobby of Assembly Buildings from 1.00 p.m. The Members are requested to participate in the lunch. The press is also invited for the lunch provided behind the Committee Hall No.1 of New Assembly Buildings.

# జీరో అవర్

శ్రీ కె. అచ్చన్నాయుడు : అధ్యక్షా, ఇది అత్యంత ప్రాధాన్యంతో కూడుకున్న విషయం . అవసరం అయితే దీనిని షార్ట్ డిస్కషన్ కింద తీసుకు రావలసినంత ప్రాధాన్యం ఉన్న విషయమని మీ దృష్టికి తెస్తున్నాను. మన దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన విద్యా సంస్థ ' బిట్స్ పిలానీ ' . ఈ సంస్థలో ప్రతి సంవత్సరం కూడా అడ్మిషన్స్ ఇంటర్మీడియట్ మార్కులు, లేక 10 + 2 లలో వచ్చిన మార్కుల ఆధారంగా తీసుకుని సీట్లు కేటాయించే వారు. అయితే ఈ ఇంటర్మీడియట్ మార్కులు, 10 + 2 మార్కులు ప్రాధాన్యంగా తీసుకుంటే మన రాష్ట్రానికి చెందిన విద్యార్థులకు ఈ ' బిట్స్ పిలానీ ' విద్యా సంస్థలో పెద్ద సంఖ్యలో సీట్లు వచ్చేవి. అయితే ఈ సంవత్సరం కూడా ఆ సంస్థ వారు నోటిఫికేషన్ ఇచ్చారు. మన రాష్ట్రంలో చాలా మంది విద్యార్థులు దీనికి దరఖాస్తులు చేసుకోవడం జరిగింది. అయితే ఈ మధ్య కాలంలో అకస్మాత్తుగా అడ్మిషన్స్ జరుగుతున్న సమయంలో వారు కొత్తగా ఆల్ ఇండియా కాంపిటీషన్ టెస్ట్‌ను పెట్టి, దాని ఆధారంగా తీసుకుని అందులో పాస్ అయిన వారికి మాత్రమే ఇందులో సీట్లు ఇస్తామన్న నిర్ణయం ఈ మధ్య తీసుకోవడం జరిగింది. దీని వలన మన రాష్ట్రంలో ఇంటర్మీడియట్‌లో, 10 + 2 పరీక్షలలో 980 మార్కులు సంపాదించుకున్న వారు కూడా సంస్థలో అడ్మిషన్స్‌కు తిరస్కరించబడ్డారు.
ఉ.10.50

అద్యక్షా, ఒక విషయాన్ని సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఈ మార్చినటువంటి విధానం ఎప్పటి నుంచి తీసుకున్నారు అంటే అడ్మిషన్సు జరుగుతున్న సమయంలో తీసుకోవడంవల్ల మన రాష్ట్రంలో చాలా మంది విద్యార్దులు ఇంటర్‌మీడియట్ మార్క్సు ఆధారంగా తీసుకుంటున్నారు, కాబట్టి ఆల్ ఇండియా కాంపిటేషన్ ఎగ్జామినేషన్‌కి అప్లయి చేసుకొనే పరిస్థితి లేకపోయింది. ఈ రోజు వాళ్లు తీసుకున్న నిర్ణయం నోటిఫికేషన్ ఇచ్చినప్పుడు కూడా విద్యార్దులకు తెలియనటువంటి పరిస్థితి ఏర్పడింది. దీనివలన అత్యంత ప్రతిష్టాత్మకమైనటువంటి ఈ సంస్థలో మన రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యార్దులకు చదువుకొనే అవకాశం పూర్తిగా కోల్పోతున్నారు. మన రాష్ట్రంలో విద్యార్ది విద్యార్దునులయొక్క తల్లిదండ్రులు ఈ నిర్ణయంపైన తీవ్రమైన ఆంధోళనకు లోనుఅవుతున్నారు. విద్యార్దులయొక్క ఆవేదనను , తల్లిదండ్రులయొక్క ఆంధోళన మన రాష్ట్రంలో విద్యార్దులకు జరిగిన నష్టాన్ని ప్రముఖ పత్రికలు ఈ రోజు మనకు తెలియచేశాయి. అది కూడా మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను. ప్రభుత్వం తక్షణమే స్పందించవలసిన అవసరం వున్నది, అవసరం అయితే సుప్రీం కోర్టుకు వెళ్లి విద్యార్దులకు న్యాయం చేయవలసిన అవసరం వుందని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. అన్నీ రాజకీయ పార్టీలు కూడా రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యార్దులయొక్క భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఈ అసెంబ్లీ కూడా ఒక తీర్మానాన్ని ఆమోదించి కేంద్ర ప్రభుత్వంపైన ఒత్తిడి తీసుకురావలసిన అవసరం ఎంతైనా వున్నది. ఈ సంవత్సరం రాష్ట్రంలో మెడ్సిన్ చదువుకొనే విద్యార్దులు సుమారు 1029 మంది సీట్లు కోల్పోతున్నారని ప్రముఖ పత్రికల్లో చూశాము. ఇది జరిగితే మరి ఇంకా నష్టం విద్యార్దులకు జరిగే అవకాశం వున్నది. కాబట్టి ప్రభుత్వం దీనిపైన ఒక నిర్ణయం తీసుకొని బిట్సుపిలానీలో గతంలో అదే ఇంటర్‌మీడియట్ మార్క్సుని ఆధారం చేసుకొని అడ్మిషన్సు ఇచ్చారు. దానికి మనం కృషి చేసి కేంద్ర ప్రభుత్వంపైన ఒత్తిడి తెచ్చి విద్యార్దులకు న్యాయం చేయాలి. విద్యార్దులు నష్టపోకుండా తగు జాగ్రత్తలు తీసుకుని న్యాయం చేయాలని చెప్పి మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను.

శ్రీ జె.రాంమోహనరావు: అధ్యక్షా, నోట్ చేసుకున్నాము.

మిస్టర్ స్పీకర్: మీరు బాగా చెప్పారు, మంత్రిగారు నోట్ చేసుకున్నారు. మీరు చెప్పిన ఇస్యూపైన మినిష్టర్‌గారు నోటు చేసుకున్నారు, ఇది జిరో అవర్ అండీ, మీరు అడిగారు, జిరో అవర్లో నోటు చేసుకున్నారు. అచ్చంనాయుడుగారు మీకు తెలుసు, జిరో అవర్లో మీరు అడిగారు, దానికి ప్రభుత్వం నుంచి నోట్ చేసుకున్నామని చెప్పారు. నేను నిన్న కూడా చెప్పాను, ఈ రోజు

కూడా చెబుతున్నాను, జిరో అవర్లో జవాబు రాదండి. Government has taken note of it. ఇది ఎట్లా అండీ మీరు, నిన్న చెప్పాము కదా మీకు, notice this procedure. మీ ఇష్యూ మీరు మాట్లాడింది వారు నోట్ చేసుకున్నారు. నోట్‌చేసుకొని they will come back. మీ అర్జెన్సీ వుంది కాబట్టి నేను చెప్పాను. It would be very difficult. It is not the procedure. I have been very clear. Every day the same procedure is going on. మళ్లా ఎట్లా డైలీ this is not the way. You come in a different form. దీని మీద చర్చ కావాలంటే మీరు వేరే ఫార్మ్‌లో రండి, జిరో అవర్లో రైజ్ చేసిన ఇష్యూకి ప్రభుత్వం నోట్ చేసుకుంటుంది, నోట్ చేసుకొని 3రోజుల్లో జవాబు పంపుతుంది. This is the procedure. If you feel that there is some thing more, you can come in a different form. Every day I am explaining the procedure.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మరొకసారి ప్రొసీజర్ కోసం ముఖ్యమైన సమస్యలు, ఇవి అన్నీ క్యాజువాలిటి కావడం కరెక్టు కాదు. అందుకే ముఖ్యమంత్రిగారు ఇక్కడ ఉన్నారు. టెక్నికల్ ఎడ్యుకేషన్ మినిష్టర్‌గారు లేరు. ఆర్ అండ్ బి మినిష్టర్‌గారు నోట్ చేసుకున్నామని అంటున్నారు. ఇది చాలా ప్రాముఖ్యత కల్గిన విషయం,దాని కోసం వారి దృష్టికి తీసుకొనివస్తున్నాను. ఒకటి రెండు నిముషములు వింటే వారు స్పందిస్తారని నా అభిప్రాయం . బిట్సుపిలానీలో మన రాష్ట్రం నుంచి తమిళనాడు నుంచి ఎక్కువ మంది స్టూడెంట్సు పోయేవారు. ఆ విధంగా 400 సీట్లు మనకు వచ్చాయి. అది ఆల్ ఇండియా కాకుండా ఈ రెండు, మూడు రాష్ట్రాలకు పరిమితమైనది. నార్త్ ఇండియాలో అందరిలో కూడా అసూయ వచ్చింది. ఆ విధంగా ఇంటర్‌మీడియట్ మార్క్సు బేస్ చేసుకుని అక్కడ అడ్మిషన్సు ఇచ్చారు. మ్యాగ్జిమమ్ సీట్సు మనకే వచ్చాయి. మొన్న కూడా మీరు చూస్తే ఐఐటిలో మ్యాగ్జిమమ్ మనకే సీట్లు వచ్చాయి. ఆ విధంగా మన పిల్లలు బాగా చదువుకుంటున్నారు. ఆల్ ఇండియా కాంపిటేషన్‌లో పోస్టు గ్రాడ్యుయేట్సు, ఇంజనీరింగ్‌లో మనకు సీట్సు వస్తున్నాయి. ఇది అంతా మనకు గర్వకారణం . ఈ అసూయతో ఏమి చేశారంటే, నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కావాలని మార్చాలని ఆల్ ఇండియా ఎంట్రన్సులో ఇన్‌క్లూడ్ చేసే ప్రయత్నం చేశారు. ఆ రోజు నేను ఫైట్ చేసి కొంతవరకు దానిని కంట్రోల్ చేయగల్గాము. రాజస్థాన్‌లో కొంతమంది హై కోర్టుకు వెళ్లి ఒక డైరక్షన్ తీసుకొని వచ్చారు. ఆ డైరక్షన్ ప్రకారం ఈ సంవత్సరం ఇంటర్ మీడియట్ ఎగ్జామ్స్ మార్క్సు కాకుండా వాళ్లు తీసుకున్నది చూస్తే ఆల్ ఇండియా ఇంజనీరింగ్ ఎంట్రన్సు ఎగ్జామినేషన్ మార్కులు తీసుకొని ఆ విధంగా అడ్మిషన్స్ చేయమని చెప్పి ఆర్డర్సు ఇష్యూ చేశారు. దానిని ఆ వైస్ చైర్మన్ కండెమ్ చేశారు. ఎందుకంటే మా అటానమీ పోతుంది ఇది కరెక్టు కాదు, దీనికి మేము ఒప్పుకోము అంటూ వారు కూడా కోర్టుకుపోయే పరిస్థితి వుంది. అవసరం అయితే మనం ఒక తీర్మానం పాస్ చేసి గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు పంపిద్దాము. సిద్దిపేటకు చెందిన సి. అప్పన్న అనే అమ్మాయి నిన్న నాకు ఒక లెటరు పంపించింది. 1000 మార్కులకి 976 మార్కులు వచ్చాయని, జులై మొదటి తారీఖు అప్లికేషన్సు పంపించారు, ఇప్పుడు ఒన్లీ సబ్జెక్ట్సు ఇవ్వడం తప్ప మిగతావి అన్ని ఫైనలైజ్ అయినాయి. ఈ పరిస్థితులో ముఖ్యమంత్రిగారు ఉన్నారు స్పందించమని అడుగుతున్నాను. మేము స్పందించను అంటే నేను కూర్చొంటున్నాను నాకు బాధలేదు. నేను వారు వినలేదని ఉద్దేశ్యంతో వారి దృష్టికి తీసుకొనివస్తున్నాను. ఈ హౌస్ కూడా అటెన్షన్‌లో లేదనే ఉద్దేశ్యంతో నేను హౌస్ దృష్టికి తీసుకొనివస్తున్నాను. ఎందుకంటే ఇది మిస్ అయితే 500 మంది ప్రతిభకల్గిన స్టూడెంట్సు బిట్సుపిలానీలో పూర్తిగా నష్టపోతారు. ఒక వేళ వారు మార్చుకోవాలంటే సంవత్సరం ముందు నుంచే మార్చాలి కాని చివర మూమెంటులో మార్చడంవల్ల వేరే చోట ఎక్కడ చేరకుండా చేసే విధంగా ఇప్పుడు అడ్మిషన్సు ఇవ్వడం కరెక్టుకాదు. గవర్నమెంటు ఆఫ్ ఇండియాను వెంటనే మనం కాంటాక్టు చేయడం . అవసరం అయితే ఈ హౌస్‌లో తీర్మానం చేయడం, ఇంకా అవసరం అయితే సుప్రీం కోర్టుకు వెళ్లి ఈ సంవత్సరం పాత ప్రొసీజర్ ప్రకారం పోయేటట్లు గా చేయవలసిన అవసరం వున్నది. అందుకే ముఖ్యమంత్రిగారిని డిమాండ్‌చేస్తున్నాను. దయచేసి ఇది వెంటనే టేకప్ చేస్తే బాగుంటుదని అది ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ జె. రాంమోహనరావు: అధ్యక్షా, గతంలో ఆయన ముఖ్యమంత్రిగా ఉండగా జిరో అవర్లో ఎన్ని ఆన్సర్ చేశారో ఒకసారి ఆలోచన చేయాలి. జిరో అవర్ విషయంలో సమాధానాలు వెంటనే ఇవ్వాలని ప్రెస్ చేయడం సమంజసం కాదు. వేరే ఫార్మ్‌లో

ప్రతిపక్షనాయకులకు చాలా అవకాశాలు ఉన్నాయి, వేరే ఫార్మంలో రమ్మనమనండి, జిరో అవర్లో ఇన్ని పార్టీలను సాటిస్ఫై చేయాలంటే ఎన్నో ప్రశ్నలు తెలుసుకోవాలి, ప్రతి చిన్న విషయానికి, మేము గతంలో నేతులు తాగేవాళ్లం మా మూతులు చాలా వాసనలువచ్చాయి అంటే, నేను ముఖ్యమంత్రిగా ఉండగా ఇలా జరిగింది. మీరు ముఖ్యమంత్రిగా ఉండగా ఎన్ని జిరో అవర్లో మాకు చాన్సు ఇచ్చారో ఎగ్జాంపుల్ చెప్పమనండి ఒక్కటి దయచేసి మూడు రోజులల్లోగా సమాధానం పంపిస్తాము.

ఉ.11.00

మిస్టర్ స్పీకర్: అపోజిషన్ లీడర్‌గారు సజెషన్స్, కొంత ఇన్ఫర్మేషన్ ఇచ్చారు. వారి రిక్వెస్ట్ ఏమంటే ఇమ్మీడియెట్‌గా దీనిని పరిశీలించమని కోరితున్నారు. You please get the matter examined and get back to the Leader of the Opposition.

శ్రీ జె. రంగారెడ్డి: అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా కొంతమంది లెక్చరర్స్‌గా, పార్ట్‌టైమ్ లెక్చరర్స్‌గా ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల్లో పనిచేయటం జరుగుతోంది. 1988 నుండి 120 మంది పార్ట్‌టైమ్ లెక్చరర్స్‌గా ప్రభుత్వ కళాశాలల్లో పనిచేస్తున్నారు. ఈ 120 మందిలో 23 మందికి అన్ని అర్హతలు ఉన్నాయని పంపించినప్పటికీ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియెట్‌వారు పేచీపెట్టి వాటిని ఆపటం జరిగింది. డిగ్రీ కళాశాలల్లో 80 మంది కాంట్రాక్ట్, పార్ట్‌టైమ్ లెక్చరర్స్‌గా పనిచేస్తున్నారు. వారందరు కూడా అన్ని అర్హతలు ఉన్నవారు. వారందరినీ రెగ్యులరైజ్ చేయాలని అనేకమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నప్పటికీ ఎవరినీ తీసుకోకపోవటంవల్ల 1988 నుండి ఈ 120 మంది, మరో 60 మంది చాలా ఇబ్బందులుపడుతున్నారు. వారందరినీ రెగ్యులరైజ్ చేయటానికి ప్రభుత్వం ప్రయత్నించాలని కోరుతున్నాను. డిగ్రీ కళాశాలలో, జూనియర్ కళాశాలల్లో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2,500 మంది కాంట్రాక్ట్ లెక్చరర్స్‌గా పనిచేయటం జరుగుతోంది. వారందరు కూడా అన్ని అర్హతలు ఉన్నవారు. వారితో ప్రతి సంవత్సరం 6 మాసాలో, 8 మాసాలో పనిచేయించుకుని తరువాత తీసివేయటం జరుగుతోంది. కావున ప్రతి సంవత్సరం వారు రెన్యువల్ చేసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అన్ని అర్హతలు ఉన్నవారు కాబట్టి వీరిని రెగ్యులరైజ్ చేయటానికి ప్రయత్నించాలి. వీరికి నామినల్‌గా జీతాలు ఇస్తున్నారు. చట్టపరం గా వారికి రావలసినవి ఇవ్వకుండా వారితో వెట్టి చాకిరీ చేయించుకోవటం జరుగుతోంది. బాగా చదువుకున్నప్పటికీ వీరు నిరుద్యోగులుగానే మిగిలిపోతున్నారు. కాంట్రాక్ట్ సిస్టమ్‌లో పనిచేస్తున్న అటువంటి ఈ 2500 మందిని రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నాను. వారంతా మొన్ననే పెద్దయెత్తున ఇక్కడకు వచ్చి మెమొరాండం ఇచ్చారు. కనుక ప్రభుత్వం ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వారందరికీ న్యాయం జరిగేవిధంగా వ్యవరించాలని, వారి ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జె. రామ్మోహనరావు: అధ్యక్షా, గౌరవసభ్యులు ప్రస్తావించిన అంశం నోట్ చేసుకున్నాను. మూడు రోజులలోపు కరెక్ట్ ఆన్సర్ పంపిస్తాము.

జి. దేముడు: అధ్యక్షా, మొన్న ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. వేరే ఫామ్‌లో రమ్మన్నారు. క్వశ్చన్ వేశాము, అది ఇంకా రాలేదు. ముఖ్యమంత్రిగారు ఈ అంశం వినాలి. వేలాదిమంది స్టూడెంట్స్ , వారి తల్లిదండ్రులు రోడ్ల మీద పడి స్కూల్స్ చుట్టూ తిరుగుతున్నారు. గిరిజనుల కోసం ప్రత్యేకంగా ఆశ్రమ పాఠశాలల కట్టించారు. వాటిలో పిల్లల్ని జాయిన్ చేయాలి. ఇప్పుడు కొత్తగా ఒక ప్రాబ్లమ్ వచ్చి పడింది. ఆశ్రమ స్కూల్స్, ఎలిమెంటరీ స్కూల్స్, హైస్కూల్స్ ఉన్నాయి. ఎలిమెంటరీ స్కూల్లో 5వ తరగతి పాసై 6వ తరగతిలో జాయిన్ కావటానికి వెళితే వారు జాయిన్ చేసుకోలేదు. మైదాన ప్రాంతాల్లో, ఏజన్సీ ప్రాంతాల్లో ఇదే ప్రాబ్లం ఉంది. యు.పి. స్కూల్‌లో 7వ తరగతి పాసైన వారు 8వ తరగతిలో జాయిన్ అవ్వటానికి హైస్కూల్‌కు వెళితే అక్కడ వారు జాయిన్ చేసుకోవటంలేదు. యు.పి. స్కూల్‌నుండి వచ్చిన వారిని హైస్కూల్‌లో, ఎలిమెంటరీ స్కూల్‌నుండి వచ్చిన వారిని యు.పి. స్కూల్‌లో జాయిన్ చేసుకోవటంలేదు. పిల్లలు, తల్లితండ్రులు అంతా కలిసి ఆశ్రమ పాఠశాలల చుట్టూ తిరుగుతున్నారు. మైదాన ప్రాంతాలలో ఉన్న కొద్దిపాటి ఆశ్రమ స్కూల్స్‌లో కూడా ఇదే ప్రాబ్లం వచ్చింది. అక్కడ ఉన్న ఎమ్.ఎల్.ఎ.లను చుట్టుముట్టి

గట్టిగా డిమాండ్‌చేసి అడుగుతున్నారు. అనివార్య కారణాలవల్ల కొంతమంది స్కూల్స్ మానేశారు. ఇప్పుడు జాయిన్ అవ్వాలని చూస్తున్నారు. ఆశ్రమ పాఠశాలలతోపాటు హాస్టల్స్‌లో కూడా ఇదే పరిస్థితి ఉంది. ప్రభుత్వం వెంటనే స్పందించి వారందరినీ ఆశ్రమ పాఠశాలల్లో, హాస్టల్స్‌లో జాయిన్ చేసుకోవాలని తమరిద్వారా మంత్రిగారికి మనవిచేస్తున్నాను.

శ్రీ జె. రామ్మోహనరావు: అధ్యక్షా, గౌరవసభ్యులు ప్రస్తావించిన అంశం నోట్ చేసుకున్నాను. తొందరలోనే ఆన్సర్ పంపిస్తాము.

جناب محمد مقتدا خاں - ٹی ٹی سی اور ڈائیٹ کیلئے گورنمنٹ کالجس میں 20 سیٹوں کا اضافہ کیا گیا ہے لیکن اردو میڈیم ٹی ٹی سی اور ڈائیٹ کالجس کیلئے ایک سیٹ کا بھی اضافہ نہیں کیا گیا - اردو میڈیم کالجس کی طرف کوئی توجہ نہیں دی جا رہی ہے - جبکہ اردو میڈیم میں 13 ٹی ٹی سی اور ڈائیٹ کے کالجس چل رہے ہیں - ان کالجس میں ایک سیٹ کا بھی اضافہ نہیں کیا گیا - میں حکومت سے مطالبہ کرتا ہوں کہ کم از کم 20 سیٹوں کا اضافہ کیا جائے -

శ్రీ పి. వెంకటేశ్వరరావు: అధ్యక్షా, గౌరవసభ్యులు ప్రస్తావించిన అంశం నోట్ చేసుకున్నాను, తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ ఇ. రవీంద్రారెడ్డి (ఎల్లారెడ్డి ): అధ్యక్షా, గత రెండు, మూడు రోజులనుండి మా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని పోచారం ఆయకట్టు రైతులు ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. పోచారం ఆయకట్టునుండి మంచినీరు దొమ్మాట నియోజకవర్గానికి మళ్లించటంగురించి రైతులు ఆందోళన చేస్తున్నారు. వాస్తవానికి గత 10 సంవత్సరాలనుండి ఆయకట్టు చివరి భూములకు నీరు అందటంలేదు. రైతులు చాలా ఇబ్బందులుపడుతున్నారు. ఈ స్కీమ్‌క్రింద తీసుకోవటానికి ఫీజిబులిటి లేదని చెప్పిన తరువాత కూడా గత ప్రభుత్వ హయాంలరో పంచాయితీరాజ్ సెక్రటరి అయిన నాగిరెడ్డిగారు జి.ఓ. ఇష్యూ చేశారు. పోచారం నుండి దొమ్మాటకు 90 కిలోమీటర్ల దూరం ఉంది. ఎల్.ఎమ్.డి.నుండి 60, 70 కిలోమీటర్ల దూరం ఉండటం మూలంగా తక్కువ ఖర్చుతో వారికి మంచినీరు అందించవచ్చు. దయచేసి పోచారం నుండి కాకుండా ఎల్.ఎమ్.డి. నుండి వారికి మంచినీరు అందించి మా రైతులకు కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు పాదయాత్ర సందర్భంగా వచ్చినప్పుడు అక్కడి రైతులు విన్నవించుకోవటం జరిగింది. 56 కిలోమీటర్ల లైనింగ్‌కు నిధులు ఇచ్చి ఆయకట్టు చివరి భూములకు కూడా నీరు అందించినట్లయితే మా రైతులు సంతోషంగా ఉంటారని కోరటం జరిగింది.

శ్రీ జె. రామ్మోహనరావు: అధ్యక్షా, గౌరవసభ్యులు ప్రస్తావించిన అంశం సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకువెళతాము. తొందరలోనే ఆన్సర్ పంపిస్తాము. తగిన చర్యలు తీసుకుంటాను.

శ్రీ జె. కృష్ణారావు(కొల్లాపూర్): శ్రీశైలం ప్రాజెక్ట్ క్రింద, గడచిన 20 సంవత్సరాలలో ముంపుకు గురైన కుటుంబాలకు ల్యాండ్ కాంపెన్‌సేషన్ ఇప్పటికి కూడా చెల్లించలేదు. లోకాయుక్తవారు జడ్జిమెంట్ ఇచ్చి 9 సంవత్సరాలు గడచినప్పటికీ ఆ డబ్బు ఇప్పటివరకు ఇవ్వలేదు. అటువ ఉద్యోగం లేక, భూమి ముంపులో పోవటంవల్ల దానిపై ఆధారపడి బ్రతికేవారికి తినటానికి తిండి కూడా లేక దారుణమైన పరిస్థితి ఏర్పడింది. కేవలం రూ.5 కోట్లు కేటాయిస్తే కొన్ని వందల కుటుంబాలకు పునరావాసం కల్పించవచ్చని భారీనీటిపారుదలశాఖామంత్రిగారికి తెలియచేస్తున్నాను. లోకాయుక్త నిర్ణయించినట్లుగా రూ.5 కోట్లు కేటాయించి కొల్లాపూర్ మరియు వనపర్తి నియోజకవర్గాల పరిధిలోకి వచ్చే ఈ 500 కుటుంబాలనుఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జె. రామ్మోహన్‌రావు: అధ్యక్షా, గౌరవసభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాము, ఆన్సర్ పంపిస్తాము.

శ్రీమతి డి.కె. అరుణ(గద్వాల్): రైతులనుండి క్రొత్త ట్రాన్స్‌ఫార్మర్స్ కోసం డి.డి.లు స్వీకరించటానికి నిరాకరిస్తున్న విషయానికి సంబంధించినది. ఓవర్‌లోడ్ ఉన్నచోట క్రొత్త ట్రాన్స్‌ఫార్మర్ కోసం రైతులు ఎస్టిమేట్ వేయించుకుని డి.డి.లు కట్టటానికి వెళితే స్వీకరించటంలేదు. ఓవర్‌లోడ్ ఉన్నచోట డి.డి.లు స్వీకరించి క్రొత్త ట్రాన్స్‌ఫార్మర్స్‌ను ఏర్పాటుచేయాలని కోరుతున్నాము.

శ్రీ జె. రామ్మోహనరావు: అధ్యక్షా, గౌరవసభ్యులు ప్రస్తావించిన విషయాన్ని నోట్ చేసుకున్నాము, తొందరలోనే ఆన్సర్ ఇస్తాము.

ఉ. 11.10

శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డి(కోవూరు): అధ్యక్షా, గత దశాబ్ద కాలంగా మన రాష్ట్రంలోని రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.ఈ రోజున మన దేశ ప్రధానిగా ఒక రైతు కుంటుంబం నుంచి వచ్చిన వ్యక్తి వున్నారు. అదే విధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా రైతు బాంధవుడుగా పేరు పొందిన డాక్టర్ వై. ఎస్. రాజశేఖర రెడ్డి గారున్నారు. ముఖ్యంగా నేను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చేదేంటంటే మా నెల్లూరు జిల్లాలో పుట్టి వడ్లకు ప్రభుత్వ మద్ధతు ధర కేవలం రు. 5300/లుగా నిర్ణయించారు. పుట్టి వడ్లు అంటే 85 క్వింటాళ్ళు. రైతులు ఈ ధరే తక్కువగా వుందనుకుంటుంటూ తమ వడ్లను అమ్మకుండా తమ పొలాల్లోనే స్టాక్ పెట్టుకుని వుండగా మధ్య దళారులు రైతుల వద్దకు వచ్చి కేవలం రు.4600 నుండి రు. 4700 మాత్రమే ఇస్తామంటున్నారు. ప్రస్తుతం సభలో ముఖ్యమంత్రిగారు కూడా వున్నారు కాబట్టిదేశానికేఅన్నదాతలుగా ప్రసిద్ధి పొందిన మన రాష్ట్రంలోని అన్నదాతలకు తగిన మద్ధతు ధర ఇవ్వాలని , అదేవిధంగా మా జిల్లాలో పుట్టి వడ్లకు మద్దతు ధర కనీసం రు.6000/లుగా నిర్ణయించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. వారికి తగిన జవాబు పంపించడం జరుగుతుంది.

శ్రీమతి బి. సత్యవతి(ఆముదాలవలస): అధ్యక్షా కొత్తగా ఎన్నికైన నాకు మాట్లాడడానికి అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. అధ్యక్షా ప్రభుత్వ పాఠశాలల్లో అనేక ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా వున్నాయి. ముఖ్యంగా జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఖాళీ అయిన టీచర్ పోస్టులను భర్తీ చేస్తున్నారు. కాని పురపాలక సంఘాల పరిధిలోని స్కూళ్లలో రిటైర్‌మెంట్ మరియు డెత్ వేకెన్సీలను భర్తీ చేయకపోవడం వల్ల ఆయా స్కూళ్లలో విద్యాప్రమాణాలు తగ్గిపోవడం వల్ల ఆస్కూళ్లలో విద్యార్థులను చదివించడానికిపేద, మధ్య తరగతికి చెందిన తలిదండ్రులు ముందుకురావడం లేదు. ఉన్నతస్థాయికి చెందిన తలిదండ్రులు ప్రయివేట్ స్కూళ్లలో తమ పిల్లలను చదివించడానికి సిద్ధపడుతున్నారు. గతంలో ఎంతో పేరుపొందిన ఆముదాలవలస పురపాలక సంఘం పరిధిలోని స్కూళ్లలో గత నవంబర్, 2003 నాటికిమొత్తం 32 పోస్టులు ఖాళీగా వున్నాయి. అందులోఒక హెచ్ ఎమ్ పోస్టు, B. Ed(Natural Science) -2పోస్టులు, B.Ed.(Social Studies) -2పోస్టులు, S.G.T.-12పోస్టులు, Craft Teacher-1పోస్టు, Upgraded B.Ed.Assistant(English) - 5పోస్టులు, (Physical Science) - 5పోస్టులు, S.G.(Telugu Pandit) -2పోస్టులు,S.G.(Hindi Pandit) -2పోస్టులు ఖాళీగా వున్నాయి. అంతే కాకుండా 2004 సంవత్సరంలో ఇప్పటివరకు ఏడు పోస్టులు ఖాళీ అవబోతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో సరియైన టీచర్లు లేక అవి వెలవెలబోతున్నాయి. వాటిని వెంటనే భర్తీ చేయాలని నేను వినతిపత్రం కూడా ఇవ్వడం జరిగింది. అందువల్ల ప్రభుత్వం ఈ విషయంలో తగిన చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మిః అధ్యక్షా, గౌ.సభ్యురాలు చెప్పింది నోట్ చేసుకున్నాను. పరిశీలించి తగు చర్య వెంటనే తీసుకోవడం జరుగుతుంది.

## అర్జీ సమర్పణ

శ్రీ కె. సుబ్బారాయుడు(నరసాపూర్): అధ్యక్షా, నా నియోజక వర్గంలో కట్టా ముత్యాల రావు అనే యువకుడు ఎక్సైజ్ దాడిలో అన్యాయంగా మరణించడం జరిగింది. ప్రభుత్వ పరంగా అతని కుటుంబాన్ని ఆదుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతూ, సమర్పించిన పిటీషన్‌ను మీ ద్వారా పంపిస్తున్నాను.

(పిటీషన్ గౌ. సభాపతికి సమర్పించారు)

## ప్రత్యేక ప్రస్తావన

## గతంలో విద్యుత్ ఉద్యమంలో బలైపోయిన ముగ్గురు అమర వీరులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడము గురించి

శ్రీ నోముల నర్శింహయ్య: అధ్యక్షా, తమరి ద్వారా ప్రస్తావించే అంశం ఏమిటంటే,గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా సభలో ఉన్నారు కాబట్టి వారి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తున్నాను. వారు తప్పకుండా ఈ విషయాలన్నిటిని పరిశీలిస్తారని కోరుతున్నాను. గతంలో మన రాష్ట్రంలో జరిగిన విద్యుత్ ఉద్యమంలో బలైపోయిన ముగ్గురు అమర వీరులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వడానికి గత ప్రభుత్వం అప్పుడు ముందుకు రాలేదు. నేడు వారి కుటుంబాలు వీధులపాలైపోయాయి. ఆనాడు వారు చేసిన త్యాగం వట్టిగా పోలేదు. దాని ఫలితంగా ఈనాడు రైతులకు అనేక లాభాలు చేకూరాయి. కాబట్టి వారికి ఇప్పటికైనా కనీసం ఈ ప్రభుత్వమైనా ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరుతున్నాను. అదే విధంగా ఆ ఉద్యమంలో 72 మందికి బులెట్ గాయాలై వికలాంగులయ్యారు. వారికి కూడా ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరుతున్నాను. అదేవిధంగా ఆ ఉద్యమంలో పెట్టిన కేసులను కూడా ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను. అదే విధంగా అప్పుడు బషీర్‌బాగ్‌లో ప్రభుత్వం జరిపిన ధమనకాండలో మరణించిన అమరవీరులకు స్మృతి చిహ్నంగా ఒక స్తూపాన్ని నిర్మించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, నోముల నర్శింహయ్య గారు చెప్పిన విషయాలు ప్రభుత్వ కన్సిడరేషన్‌లో ఉన్నాయి. మరణించిన ముగ్గురు అమరవీరులకు తప్పకుండా ఎక్స్‌గ్రేషియా ఇచ్చే ఏర్పాటు చేస్తాము.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

అట్లాగే, ఆ సంఘటనలో అంగవైకల్యం చెందిన వారు ఎంత మంది ఉన్నారో వారు ప్రభుత్వానికి అప్లికేషన్ పెట్టుకుంటే ప్రభుత్వం తప్పకుండా పరిశీలించి వారి అంగవైకల్య స్థాయినిబట్టి తగిన పరిహారం చెల్లించడానికి ఒక నిర్ణయం తీసుకుంటుంది. అదే విధంగా ఆ సంఘటనలో కొన్ని వేల మంది పైన కేసులు పెట్టడం జరిగింది. ఆఖరికి సురవరం సుధాకర రెడ్డి గారి పైనకూడా కేసులు పెట్టారు. ఆ ఉద్యమంలో పనిచేసిన వారందరి గురించి ప్రభుత్వం రెవ్యూ చేస్తుంది. ఎవరిపై అయితే అన్యాయంగా కేసులు పెట్టారో, వాటినన్నిటిని తప్పకుండా ఉపసంహరించడానికి తగిన చర్యలు తీసుకుంటుంది. ఇక నాల్గవది స్తూపం గురించి అడిగారు. అక్కడ బషీర్‌బాగ్‌లో ఎటువంటి ట్రాఫిక్ ప్రాబ్లమ్ లేనట్లయితే తప్పకుండా అక్కడ స్తూపం నిర్మించడానికి ఏర్పాట్లు చేస్తాము.

MR. SPEAKER: 304 matters postponed.

All the papers are deemed to have been laid on the table of House.

## సభా సమక్షములో ఉంచిన పత్రము

A copy of the 82nd Annual Report of the Singareni Colleries Company Limited for the year 2002-2003, as required under Section 619-A of the Companies Act, 1956.

Now, tea break for ten minutes.

(The House then adjourned at 11.18 AM for tea)

(టీ విరామం అనంతరం సభ ఉదయం 11.36 గంటలకు సమావేశమైనది.)
(శ్రీ బి. వేదవ్యాస్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

## 2004-2005వ సంవత్సరానికిగాను ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) పై చర్చ

*శ్రీమతి ఎం . పద్మా దేవేందర్ రెడ్డి(రామాయంపేట్)ః అధ్యక్షా, గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారి ప్రజా సంక్షేమ ఆలో చనలకు అనుగుణంగా, సుదీర్ఘ రాజకీయ చరిత్ర గల ఆర్థిక శాఖా మంత్రివర్యులు రోశయ్య గారు వారి అనుభవాన్నంతా క్రోడీకరించి ప్రవేశపెట్టిన ఈ బడ్జెటును ప్రజారంజక బడ్జెటుగా అభివర్ణిస్తూ .............

శ్రీ పాటూరి రామయ్య (గిద్దలూరు)ః అధ్యక్షా, నాన్ అఫీషియల్ బిజినెస్ గురించి ఏమి చేశారు?

ఛైర్మన్ః చివర్లో ఎలా చేయడం జరుగుతుంది.

శ్రీ ఎం . రంగారెడ్డిః అధ్యక్షా, ఇక్కడున్న 294 మంది సభ్యులలో చాలా మంది కొత్త వాళ్లున్నారు. ఇక్కడ అన వసరంగా మాట్లాడడం, ఈ హౌస్‌లో రౌడీయిజం, గూండాయిజం చేయాలనుకోవడం కరెక్ట్ కాదు. కొంతమంది సభ్యులు అక్కడ నుంచి మాట్లాడారు. ఇది శాసనసభ, ఇదేదో నందిగామా నియోజకవర్గమో, మరొకటో కాదు. సభ్యులను గౌరవించ వలసిన అవసరమున్న ప్లేస్ ఇది. మమ్ములను రక్షించవలసిన బాధ్యత స్పీకర్‌గారి వుంది. ఇక్కడ రౌడీల్లాగా మాట్లాడితే ఇది హౌస్ అను కుంటున్నారా లేక ఏమనుకుంటున్నారు? మాట్లాడేటప్పుడు మంచి భాషను ఉపయోగించమని ఆదేశాలు ఇవ్వండి. రికా ర్డులు, వీడియోలను పరిశీలించండి, వారు ఏవిధంగా మాట్లాడారో తెలుస్తుంది.

ఛైర్మన్ః అటువంటిది ఏదైనా అన్‌పార్లమెంటరీ పదజాలం ఉంటే వాటిని రికార్డుల నుంచి expunge చేయడం జరుగు తుంది, nothing will go into records.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు ః అధ్యక్షా, ఉదయం ప్రశ్నోత్తరాల సమయంలో కొంతమంది బాధ్యత లేకుండా మాట్లాడం వల్ల, రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించడం వల్ల దాన్ని ప్రస్తావించాం , ఎవరు వీధి రౌడీలలా ప్రవర్తిస్తున్నారో సభ్యులందరికీ తెలుసు . నందిగామా నియోజకవర్గ ప్రజలకు గాని, శాసనసభ్యునిగా నాకు గాని ఆవిధంగా వ్యవహరించ వలసిన అవసరం లేదు. ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామ్యబద్ధంగానే ఎన్నికై ఇక్కడికి వచ్చాం ...........................

ఉ.11.40

ఛైర్మన్ః ఏ సభ్యులైనా అన్‌పార్లమెంటరీ మాట్లాడితే వాటిని ఎక్స్‌పంజ్ చేయడం అవుతుంది.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డిః ఎందుకంటున్నానంటే బాధ్యత గల శాసనసభలో ప్రజలతో ఎన్నుకోబడిన శాసనసభ్యులు అన్‌పార్లమెంటరీగా మాట్లాడడానికి అసెంబ్లీ అక్కరలేదు. బయటకు వెళ్లి మాట్లాడుకోవాలి కాని అసెంబ్లీలో ఏమిటి? వారు కొత్త సభ్యులు మాట్లాడుతుంటే మార్నింగ్ విని నాకు చాలా బాధ వేసింది. యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉన్నాను రండి అంటే బాగుండదు. రక్షించవలసిన బాధ్యత మీ మీద ఉంది.

శ్రీమతి పద్మదేవేందర్ రెడ్డిః అధ్యక్షా, మంత్రి వర్యులు రోశయ్యగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌ను ప్రజానురంజక బడ్జెట్‌గా అభివర్ణిస్తున్నాను. ఒక దశాబ్ద కాలంపాటు స్థబ్దతలో కొనసాగి, గత పాలకుల అనాలోచిత నిర్ణయాల వల్ల కళ్లలో చెమ్మ ఎండిపోయిన రైతన్నల ఆకాంక్షలకు అనుగుణంగా ఒక నిర్దిష్ట ప్రక్రియగా ఈ బడ్జెట్‌ను అభివర్ణించవచ్చు. ప్రభుత్వం ఒక యజ్ఞాన్ని ప్రారంభించవలసిన సమయం ఇది. నెర్రెలు బారిన నేలలో పారవలసిన నీటి గురించి కాకుండా కేవలం ఐటి కిరీటాన్ని నెత్తిన పెట్టుకొని బొక్కబోర్లా పడిన ఓ ప్రభుత్వం పై కసితీర్చుకున్న రైతన్నల ఆశయ సాధనకు బాటలు వేసిన నిర్దిష్ట ప్రక్రియగా

* An asterisk before the name indicates confirmation by the Member.

బడ్జెట్‌ను అభివర్ణించవచ్చు. ఆంధ్రప్రదేశ్ ఒకప్పుడు అన్నపూర్ణగా భాసిల్లింది. రైతన్నల చెమటను అపహాస్యం చేసి వారి ఆయువుపట్టులాంటి ఆనకట్టలను బూజు పట్టించిన ప్రభుత్వాన్ని పునాదులతో సహా పెకిలించిన రైతన్నలకు ఒక నజరానాగా ఈ బడ్జెట్‌ను అభివర్ణించవచ్చు. ప్రపంచబ్యాంకు పెట్టిన అర్థం పర్థం లేని చర్యలకు తలొగ్గి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ప్రపంచ బ్యాంకు చెప్పు చేతల్లోకి నెట్టి , వారు చెప్పింది చేస్తే తప్ప గత్యంతరం లేదన్నట్లు. ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేశారు. ఏ శాఖ పరిస్థితి చూసిన ఏమున్నది గర్వ కారణం . గత ప్రభుత్వం చరిత్ర అంతా అనుత్పాద వ్యయాల మయం . వాటి గురించి చెప్పాలంటే ఈ బడ్జెట్ సమావేశం కాదు, మొత్తం సెషన్ అంతా చెప్పినా సరిపోదు. అటువంటి అనుత్పాద వ్యయాల మీద వారు ఖర్చు పెట్టారు. ఇంత క్లిష్ట పరిస్థితి నుండి ...........

(అంతరాయం)

కొత్త సభ్యులకు అవకాశం వచ్చింది. అందరూ ఆదర్శప్రాయంగా ఉండాలి. ఇంతటి క్లిష్టపరిస్థితి నుండి రాష్ట్రాన్ని కాపాడాలంటే కొంత సమయం పడుతుంది. ముఖ్యమంత్రిగారు, ఆర్థికశాఖామాత్యులు పరిస్థితిని పూర్తిగా ఆకళింపు చేసుకొని ప్రాధాన్యతా క్రమాన్ని పట్టి బడ్జెట్‌లో చేసిన కేటాయింపులు చాలా అర్థవంతంగా ఉన్నాయి. రైతులకు ఉచిత విద్యుత్‌ను ఇస్తామని చెప్పి ప్రకటించిన తమ హామీని నిలబెట్టుకొంటూ రు.437.59కోట్ల కేటాయింపులు జరపడమే కాకుండా రు.1240కోట్లు పాత బకాయిలను ఈ ప్రభుత్వం చేతల ద్వారా నిరూపించి రైతులను ఊబి నుండి బయటకు లాగినట్లు అయింది. రాష్ట్రాన్ని పట్టి కుదిపివేస్తున్న నక్సలిజమ్ ను చర్చల ద్వారా పరిష్కరించాలని మా అధ్యక్షులు కె.చంద్రశేఖర్ గారు గారు చాలా సార్లు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఆయన విజ్ఞప్తిని పెడచెవిన పెట్టి నక్సలిజంపైన రెఫరెండంగా భావించాలని ఎన్నికలకు పోయి, అర్థం పర్థం లేని ప్రచారాలతో మూల్యాన్ని చెల్లించుకుంది గత ప్రభుత్వం . నక్సలిజమ్‌ను ఆర్థిక సామాజిక సమస్యగా గుర్తించిన కాంగ్రెసు ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించి చారిత్రక అడుగువేసింది. ఈ ప్రక్రియను ఇలాగే కొనసాగించి సమస్యను మూలం నుండి తొలగించబడేల ప్రభుత్వం కృషి చేయాలి.. దీనిలో ప్రతిపక్షం కూడా తమ వంతు పాత్రను పోషించాలి. పోలీసు శాఖకు కూడా బడ్జెట్‌లో తగిన ప్రాధాన్యతతో అధిక కేటాయింపులు జరిపింది. పోలీసు శాఖలో ఉన్న లోపాలను సరిదిద్దవలసిన అవసరం ఉందని విజ్ఞప్తి చేస్తున్నాను. గత ప్రభుత్వం నోడల్ వ్యవస్థను నియమించి పంచాయితీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసింది. ఈ ప్రభుత్వం నోడల్ వ్యవస్థను రద్దు చేసి పంచాయితీరాజ్ వ్యవస్థకు ఒక పునర్జన్మను ఇచ్చింది. 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం అప్పగించవలసిన అధికారాలను అప్పగించడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. రెండవ ఆర్థిక సంఘం సిఫారసులను అనుసరించి జిల్లాపరిషత్ వారికి రు.200కోట్లు బదిలీ చేయడానికి ప్రభుత్వం సుముఖంగా ఉందని సంతోషాన్ని వ్యక్తపరుస్తున్నాను. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే గత ప్రభుత్వం చేసినవన్నీ బయటకు వస్తాయి. ఆంధ్ర ప్రదేశ్ 70 శాతం ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు. గత ప్రభుత్వం కొన్ని లక్షల హెక్టార్లకు ఆయకట్టును స్థిరీకరించడం అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తామని ఎన్నోసార్లు చెప్పడం జరిగింది. ఆ విధంగా జరగలేదని ఎకనామిక్ సర్వే రిపోర్ట్సు చెబుతున్నాయి. సర్వే షైజ్ నెట్ ఏరియా 1994-95లో 16.59 లక్షల హెక్టార్లకు, 2002-03వ సంవత్సరంలో 12.09 లక్షాల హెక్టార్లు మాత్రమే కాలువ ద్వారా ఇరిగేట్ చేయబడ్డాయి. అంటే నాలుగు లక్షల యాభై వేల హెక్టార్లను పూర్తిగా నిర్వీర్యం చేసి ఇరిగేట్ చేయకుండా వదలిపెట్టారు. అదే విధంగా ట్యాంక్సు ద్వారా 1994-95లో 692,000 హెక్టార్లకు, 2002-03 సంవత్సరానికి 4,25,000 హెక్టార్లకు మాత్రమే ఇరిగేషన్ పరిమితమైంది. ఈ విధంగా ఏ సోర్సు ద్వారా తీసుకున్నా గ్రాస్ ఏరియా, నెట్ ఏరియా తీసుకున్నా ప్రభుత్వం రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందనడానికి నిదర్శనం . 1994-95 సంవత్సరంలో 39,59,000 హెక్టార్లు, 2002-03లో 36,14,000 హెక్టార్లు మాత్రమే ఆరిగేట్ చేయబడ్డాయి. ఆహార ధాన్యాల ఉత్పతి తగ్గిపోయింది. 1994-95లో ఆహారధాన్యాలు 117.8 లక్షల టన్నులు, 2002-03లో 106.5 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి చేశారు. ఎరువులు కూడా తక్కువ వాడుకోవలసి వచ్చింది. ఇవన్నీ ఒకదానికొకటి లింకు ఉంటాయి. ఇరిగేషన్, ఎరువుల వాడకం, ఆహారధాన్యాల ఉత్పత్తి తగ్గిపోయింది. చాలా ఎకరాల వరకు ఆయకట్టును స్థిరీకరిస్తామని గత ప్రభుత్వం చెప్పడం జరిగింది. ఒక్కొక్క శాఖను

తీసుకుంటే అన్ని విధాల నిర్వీర్యం అయ్యాయి. యువజన శాఖను తీసుకుంటే ఉద్యోగావకాశాలు కల్పించే దృష్టితో ఈ ప్రభుత్వం రు.79.35కోట్లు కేటాయించడం జరిగింది. గత ప్రభుత్వం యువజన శాఖకు చేసింది ఏమి లేదు. యువతకు చేపలు పట్టడంనేర్పించాలి. చేపలు పట్టిస్తాము, చేపలు పట్టిస్తాము అని గత ప్రభుత్వం చెప్పడం జరిగింది. చేపలు పట్టడం కాదు, చేపల వాసన కూడా వారి దగ్గర నుండి రాలేదు. చేపలు పట్టుకోవడం నేర్పాలి. యువతకు స్థిరమైన ఉద్యోగావకాశాలను కల్పిస్తూ , వారు ముందంజ వేసే విధంగా చర్య తీసుకోవాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.
ఉ.11.50

గత ప్రభుత్వం ఎన్నికల ప్రచారంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, రేషన్ కార్డులను, డ్వాక్రా గ్రూపులను రద్దు చేస్తామని అన్నారు. దానికి భిన్నంగా ఈ ప్రభుత్వం 80 కోట్లు అదనంగా ఈ ప్రజా పంపిణీ వ్యవస్థకు కేటాయించడం జరిగింది. పేదలను, మధ్య తరగతి కుటుంబాలను ఆదుకోవడానికి ఈ ప్రభుత్వం ఎంతోపాటుపడుతుందని కోరుతున్నాను. ఒక్కసారి రోశయ్యగారు గ త ప్రభుత్వం చేసిన విధానాలను చూడాలని కోరుతున్నాను. గత ప్రభుత్వం కొత్తగా ఇచ్చిన రేషన్ కార్డ్స్35.40 లక్షలు వాటితోబాటు కలిపి 1,29,11,029 కార్డులు ఉన్నాయి. వీటితోబాటు అంత్యోదయ, అన్నయోజన క్రింద జారీ చేసినవి 9,34,500 కార్డులు ఉన్నాయి. ఈ అంత్యోదయ, అన్న యోజన అన్నీ కలిపి జారీ చేసినవి 1,38,46,429 కార్డులు. అంటే సరాసరి ఒక కుటుంబంలో 4.5 గురు సభ్యులుంటే ఈ రేషన్ కార్డులనుబట్టి హెచిస్తే, 5,90,00,000 రేషన్ కార్డులు కలిగి, ప్రజలు లబ్ధిపొందుతున్నారు. మన జనాభా 7,50,00,000 ఉంటే 80 శాతం ప్రజలు దాదాపు దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్నారు. ఆ విధంగా ఈలెక్కలు చూపిస్తున్నాయి. ప్రభుత్వం ఏమి చెబుతోందంటే, మేము చాలా అభివృద్ధి చేశాము, రాష్ట్రాన్ని అభివృద్ధి చేశాము, రాష్ట్రంలో కొనుగోలు శాతం పెంచాము, ప్రజల జీవన ప్రమాణాలు, ఉపాధి అవకాశాలు పెంచాము. చాలా మంది అభివృ ద్ధి దిశ లో ఉన్నారని గత ప్రభుత్వం చెబుతూ వస్తోంది. గత ప్రభుత్వం, తాము అనవసరంగా రేషన్ కార్డులను ఇష్యూ చేసామని అయినా ఒప్పుకోవాలి, లేదా అభివృద్ధి చేయలేదని అయినా ఒప్పుకోవాలి. ఇప్పుడు కూడా అసంఖ్యాక ప్రజలు రేషన్ కార్డుల నిమిత్తం రిప్రజెంటేషన్స్ ఇస్తున్నారు. ఈ ప్రభుత్వం వాటిని పరిగణనలోకి తీసుకోవాలి. ఎక్కువ కేటాయింపులు చేయాలి. రేషన్ కార్డ్స్ ఇచ్చి పేదలకు సరయిన చర్యలు చేపట్టిగత ప్రభుత్వం ఏమి చేసిందో ఆ విధంగా కాకుండా, అంటే నాలుగు బిల్డింగ్స్ ఉన్నవారికి నాలుగు రేషన్‌కార్డ్స్ , పశువులకొట్టాలు, సెరీ కల్చర్ మొదలైన వ్యాపారాలు చేసుకునేవారికి ఒక్కొక్కరికీ నాలుగైదు రేషన్‌కార్డులు ఇచ్చారు. అనర్హులైనవారికి రేషన్‌కార్డులు ఇచ్చినట్లుగా గత ప్రభుత్వం చేసినట్లు చేయకుండా అర్హులైన వారికి రేషన్‌కార్డులు పంపిణీ చేయాలని కోరుతున్నాను.

పేదవర్గాల వారికి ఉచిత వైద్యం అందించేందుకు వీలుగా ప్రభుత్వం యూజర్ ఛార్జీలు రద్దు చేయడం జరిగింది. గృహ నిర్మాణం తీసుకున్నట్లయితే, రు.775.81 కోట్లు ఎక్కువగా కేటాయించడం జరిగింది. గత ప్రభుత్వం రు.535.07 కోట్లు మాత్రమే కేటాయించింది. గృహ నిర్మాణం విషయంలోచూస్తే, ఎక్కువ కేటాయించినందువల్ల లబ్ధిదారులు కూడా పెరుగుతారు. గత ప్రభుత్వం చేసినట్లుగా అంటే ఒక్కరికే నాలుగు ఇళ్లు కేటాయించడం, పెద్దవారికీ, ధనవంతులకు ఇళ్లు ఇవ్వడం, పశువుల కొట్టాలకిగాను నాలుగు ఇళ్లు ఇవ్వడం, సెరీ కల్చర్ షెడ్‌కిగాను నాలుగు ఇళ్లు ఇవ్వడం అలా చేయవద్దు. పేదవారికి ఇవ్వవలసిన గృ హ నిర్మాణం పూర్తిగా అస్తవ్యస్థం చేసి అనర్హులైన వారికి కేటాయించడం జరిగింది. కాబట్టి ఇప్పుడు అర్హులైన వారికి పేదవారికి గృ హ నిర్మాణ పథకం అమలు చేయాలని తమ ద్వారా ప్రభుత్వానికి కోరుతున్నాను.

ఇక ప్రాజెక్టుల విషయానికి వచ్చినట్లయితే, 5 సంవత్సరాల కాలంలో పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తామని ముందుకు వచ్చింది ఈ ప్రభుత్వం. సేద్యపు నీటి రం గానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, రు.6,053.19 కోట్లు కేటాయించి ముందుకు పోతోంది. శాశ్వత పరిష్కార దిశగా ప్రభుత్వం తీసుకునే నిర్ణయం రైతాంగానికి కొంత ఊరట కలిగిస్తోంది. రాబోయే కాలంలో 26 ప్రాజెక్టులు పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. ఇది కార్యరూపం దాలిస్తే ప్రజల హృదయాలలో ఈ

ప్రభుత్వం నిలచిపోతుంది. ఈ క్రింది రెండు ప్రాజెక్టులను ఈ జాబితాలో అత్యవసరంగా చేర్చాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 1) నాగార్జునసాగర్ టెయిల్ పాయింట్ డ్యామ్. 100 మెగావాట్లను ఉత్పత్తి చేసే హైడ్రో ఎలక్ట్రిసిటి ప్రాజెక్ట్. వృధాగా పోయే నీటిని వినియోగించే విధంగా చేస్తే ఖమ్మం, నల్గొండ ఈ రెండు జిల్లాలకు సాగునీరు కోసం ఉపయోగపడుతుంది. ఈ డ్యామ్‌ని మొన్న ప్రవేశపెట్టిన పెండింగ్ ప్రాజెక్టులలో చేర్చాలని మనవి చేస్తున్నాను. 2) శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ద్వారా నీటిని పంపిణీ చేసే విధానం 30 సంవత్సరాలుగా సాంకేతిక నిపుణులు వివరిస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదు. 7 లక్షల ఎకరాలకు ఆయకట్టు స్థిరీకరించే విధంగా ఉంది కాబట్టి దీనికి ఈ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

మెదక్ జిల్లా విషయంలో ఏకైక ప్రాజెక్ట్ సింగూరు. మంజీరా నది మీద కట్టారు. హైదరాబాద్‌కి 4 టి.యం.సి., త్రాగునీరుకోసం నిర్మించారు. అక్కడ ఎప్పుడైతే ప్రాజెక్ట్ నిర్మించారో 69 గ్రామాలు ముంపుకు గురయినాయి. అన్నదాతలుగా వెలసిల్లిన రైతన్నలు తమ భూములను ఈ సింగూరు ప్రాజెక్ట్‌లో కోల్పోయారు. వారికి ఇంతవరకూ నష్టపరిహారం చెల్లించలేదు. కోర్ట్ ద్వారా రు.30 కోట్లు అవార్డ్ కూడా పాస్ కావడం జరిగింది. అయినా ఇంతవరకూ ఎటువంటి కాంపెన్‌సేషన్ గత ప్రభుత్వం ఇవ్వలేదు. ఈ విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. రైతన్నలు ఇప్పుడు హైదరాబాదు పట్టణ పరిసరాల్లో వలసవచ్చి చెటుకుబండ్లు పెట్టుకొని, కూలీనాలీ చేసుకొని అస్తవ్యస్థమైన దీనావస్థలో కష్టాలు పడుతున్నారు. కాబట్టి వారికి తక్షణమే రు.30 కోట్లు కాంపెన్‌సేషన్ చెల్లించవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సింగూరు ప్రాజెక్ట్‌కి సంబంధించి జి.వో.నెం:455 ప్రకారంగా 40,000 ఎకరాలకు సాగునీరు మెదక్ జిల్లాకి కేటాయించాలి. ఉత్తర్వు ఉన్నా ఒక్కఎకరానికి కూడా ఇంతవరకూ నీరు ఇవ్వకుండా , నిర్మించవలసిన కాలువలు నిర్మించకుండా ఉత్తర్వును తుంగలోతొక్కారు. కాబట్టి కాలువ నిర్మాణ పనులు చేపట్టవలసిందిగా కోరుతున్నాను. మెదక్ జిల్లా చాలా కరువు పీడిత ప్రాంతం. త్రాగు నీటి సౌకర్యం నిమిత్తం మెదక్ జిల్లా వాసులకు సింగూరు ద్వారా అందించే నిర్ణయం చేయాలని ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరుతున్నాను.

పర్యావరణ విషయం గురించి చూసినట్లయితే, ఇందిరాగాంధిగారి హయాంలో పరిశ్రమలవాడ నిర్మించవలసి వచ్చింది. పటాన్‌చెఱువు మెదక్ జిల్లాలో ఉంది. ఘోర పరిస్థితులవల్ల అక్కడి ప్రజలంతా అవస్థ పడుతున్నారు. చాలా పరిశ్రమలు అక్కడ నెలకొని ఉన్నందువల్ల వాతావరణ కాలుష్యం ఏర్పడి ఒడి. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ పొట్ట కొట్టే బోర్డ్‌గా మారింది. పొల్యూషన్ కంట్రోల్ చేసే విధానం లేదు. ఈవిషయంలో సుప్రీం కోర్ట్‌కి వెళితే ఒక జడ్జ్‌తో కమిటీ వేశారు. అందులో ఉన్న ఒక ఉద్యోగి ఎంక్వయిరీ గురించి అన్ని ఫ్యాక్టరీలకు వెళ్లడం జరిగింది. కలుషితమయిన వాతావరణం ఉన్నందున మొఖం మీద పొక్కులు వచ్చి 10 సంవత్సరాల నుండి డాక్టర్ల దగ్గరకు వెళ్లినా తగ్గే పరిస్థితి లేదు. ఆ ఉద్యోగే చెప్పడం జరిగింది. ఆ విధంగా కలుషితమయిన వాతావరణానాకి సంబంధించిన దానికిగాను ప్రత్యేక ప్యాకేజ్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఇది మెదక్ జిల్లాకే కాకుండా రాష్ట్రంలో ఇంకెక్కడయినా ఆ విధంగా ఉంటే, ఈ పర్యావరణానికి సంబంధించి ఓజోన్‌పొర దెబ్బతినే అవకాశం ఉంది, కాబట్టి పర్యావరణ పరిరక్షణ గురించి ప్రత్యేక ప్యాకేజ్ కేటాయించాలని ప్రభుత్వానికి తమద్వారా కోరుతున్నాను.
మ.12.00

గవర్నర్ గారి ప్రసంగంలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యత, రాష్ట్రాభివృద్ధిలోసమతౌల్యత కొనసాగిస్తామని చెప్పారు. ఈ సమస్యకు సంబంధించి ప్రాంతీయతను ఆపాదించకుండా , వెనుకబడినతనానికి చిరునామా అయిన తెలంగాణా అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా ప్రత్యేకనిధులు కేటాయించవలసిందిగా కోరుతున్నాను. తెలంగాణా ప్రాంతపు రైతుసమస్యలకు, ఇతర ప్రాంతాల రైతు సమస్యలకు చాలా వ్యత్యాసం వుంటుంది. పెండింగ్ ప్రాజెక్ట్‌లు పూర్తి అయ్యేంతవరకు ఈ ప్రాంత రైతులను ఆదుకోవలసిందిగాను, ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, తెలంగాణా ప్రాంత రైతులకు ప్రత్యేక ప్యాకేజ్ యివ్వవలసిందిగాను కోరుతున్నాను.

చైర్మన్: త్వరగా ముగించండి.

శ్రీమతి యం . పద్మ దేవేందర్‌రెడ్డి: తెలంగాణా మేనిఫెస్టోకి సంబంధించి కొందరు పెద్దలు సందేహాలను వ్యక్తం చేశారు. '' తెలంగాణా ఏర్పడిన తరువాత పేదలకు మూడు ఎకరాల భూమి చొప్పున యిస్తామన్నారు కదా. ఏవిధంగా యిస్తారు'' అంటూ కొందరు సందేహాలను వ్యక్తం చేశారు. ఇంతకుముందున్న ప్రభుత్వం అనుత్పాదక వ్యయం ఎక్కువగా చేసింది . ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం వచ్చిన తరువాత పేదలకు మూడు ఎకరాల చొప్పున భూమి యిస్తామని అన్నాము. గత ప్రభుత్వం కారు రేసులకు, గోల్ఫ్ కోర్ట్‌లకు హైదరాబాదు నగర పరిసరాలలోని భూమిని రెండువందల ఎకరాలో, మూడు వందల ఎకరాలో కేటాయిస్తామని చెప్పింది. అది తెలంగాణా ప్రాంత ప్రజల భూమి . ఆ భూమిని అమ్మి తెలంగాణా ప్రాంత పేద ప్రజలకు యిస్తాము.

( టిఆర్‌యస్ పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

ఇది ఉత్పాదక రంగం . ఉత్పాదకత వల్ల రైతులు బాగుపడతారు. కార్ రేస్ కోర్టుల వల్ల, గోల్ఫ్ కోర్టులవల్ల ఏమి ప్రయోజనం? ప్రత్యేక తెలంగాణా వస్తే మేము చేయబోయే విధానం అది. ప్రత్యేక తెలంగాణా పట్ల మీ వైఖరి ఏమిటి అని ప్రతిపక్ష నేతలను మీ ద్వారా అడుగుతున్నాను. అనుత్పాదకతకు సంబంధించి ఒక ఉదాహరణ చెప్పి మీ నుండి సెలవు తీసుకుంటాను. గత ప్రభుత్వం ' రాష్ట్రం వెలిగిపోతోంది, అభివృద్ధిచెందింది' అని చెప్పడం జరిగింది. వెనుకటికి ఎవరో ఒకాయన గేదెను చెరువులో వుంచి, కొమ్ములు మాత్రం చూపించి బేరం పెట్టాడట. బర్రె ఎలా వుందో తెలియదు. కొమ్ములు బలంగా కనబడతాయి కనుక కొమ్ములు మాత్రం చూపించి బేరం చేసిన చందంగా, వారు హైదరాబాదు నగరాన్ని మాత్రం చూపించి డెవలప్ చేశామని చెబుతున్నారు అధ్యక్షా. రాష్ట్రం వెలిగిపోతోంది, అభివృద్ధి చేశాము అని చెబుతున్నారు. వెలిగిన మాట మాత్రం వాస్తవం . అభివృద్ధి పథకాలతో, జీవన ప్రమాణాల మెరుగుదలతో రైతుల బ్రతుకులు వెలగలేదు. నిరుద్యోగం తీరలేదు. కరువుతో ఆత్మహత్యలు చేసుకున్న రైతుల కాష్టాలు వెలిగిపోయాయి. ప్రధాన రహదార్లలో ఏర్పాటు చేసిన చంద్రబాబునాయుడు గారి కటౌట్లు హాలోజెన్ లైట్ల వెలుగుల్లో వెలిగిపోతున్నాయి. కూడు, గూడు, గుడ్డకు నోచుకోని జనాలతో కుగ్రామాలు మగ్గుతూ వుంటే, అర్థం పర్థంలేని పథకాలకు సంబంధించి చంద్రబాబునాయుడు గారి కటౌట్లతో వున్న హోర్డింగ్స్ వెలిగిపోతున్నాయి. ఆ పథకాలేవీ ప్రజలవద్దకు చేరలేదు. అమలుకు నోచుకున్న ఆ పార్టీ కార్యకర్తల మొహాలు వెలిగిపోయాయి అధ్యక్షా. పథకాల వెలుగుజిలుగులు, లైట్ల వెలుగులను కాదని ప్రజలు వారిని చీకట్లోకి నెట్టివేశారు అధ్యక్షా. వారు ఇటు అధికారపక్షం నుండి, అటు ప్రతిపక్షంలోకి వచ్చారు అధ్యక్షా. జన్మభూమి మొదలగు వివిధ పథకాలతో జనులను మోసం చేస్తూ వచ్చారు అధ్యక్షా. ఈ పథకాలను గురించి మరొక్క ఉదాహరణ చెబుతాను. వెనుకటికి ఒక దేవుడు, దేవత దేశం సుభిక్షంగా వుందో, లేదో, ప్రజలు ఎలా వున్నారో , వారి సమస్యలు ఏమిటో చూడడం కోసం లోక సంచారం చేస్తున్నారట. దారి మధ్యలో వారికి ఒక దయ్యం కనబడి నేనూ వస్తాను, సమస్యలు నేనూ తీరుస్తాను అంటూ వెంటబడిందట. దేవుడు ఆ దయ్యానికి ఒక క్లిష్ట సమస్యను యిస్తే ఎలా తీరుస్తుందో చూడాలనుకొని, ఆకాశంలో వున్న నక్షత్రాలన్నింటినీ లెక్కపెట్టమన్నాడట. వెంటనే లెక్కపెట్టి దయ్యం వచ్చిందట. భూమి మీద వున్న యిసుక రేణువులన్నింటినీ లెక్కపెట్టమని దేవుడు ఆదేశించగా, ఆదయ్యం వెంటనే లెక్కకట్టి చెప్పిందట. చివరకు దేవుడికి ఏమి చేయాలో తోచక చంద్రబాబునాయుడు గారు ప్రవేశపెట్టిన పథకాలను లెక్కపెట్టి రమ్మని ఆర్డర్ వేశారట. పాపం, యిప్పటివరకు ఆదయ్యం తిరిగి దేవుడి దగ్గరకు రాలేదట. ఇంకా లెక్కపెడుతూనే వుందట. వారు ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను మోసం చేశారు. మెదక్ జిల్లాకు సంబంధించి గత ప్రభుత్వం లాభాలలో వున్న పరిశ్రమలను మూతవేయించింది. మా ప్రాంతంలోని ఏకైక డిస్టిలరీకి అనుసంధానంగా వున్న షుగర్ ఫ్యాక్టరీలు అమ్మబడ్డాయి. డిస్టిలరీ లాభాలతో నడుస్తున్నందున ప్రైవేటీకరణ చేయవద్దని రిక్వెస్ట్ చేయగా , ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు వెంటనే స్పందించి తప్పకుండా డిస్టిలరీ యూనిట్‌ను కొనసాగిద్దామని హామీ యిచ్చారు. మెదక్ జిల్లా వాసుల తరపున తమద్వారా, ఈ శాసనసభ ద్వారా వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

ఈ యొక్క ప్రజారంజకమైన బడ్జెట్‌ను పూర్తిగా సమర్థిస్తూ, అవకాశం యిచ్చిన స్పీకర్ గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, రైతు సంక్షేమ బడ్జెట్‌ను అందరూ బలపరచాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

SRI AKBARUDDIN OWAISI(Chandrayanagutta): Speaker Sir, this is the first Budget presented by the new Government. Before going on to the Budget, I would like to say that the Hon'ble Minister for Finance is a senior man and a learned man well-known for his vast knowledge in matters relating to finance being an expert in that field. But still I would say that he is a very brave and courageous man and it was a brave and couragous effort to present this Budget because the previous Government has left the State in a real debt trap.

Sir, at the very outset I would like to point out that it was a pleasent surprise for me to hear the Leader of the Opposition saying that there are insufficient allocations in the Budget for the minorities. One poet has rightly said

سب کچھ لٹا کے ہوش میں آئے تو کیا
دن میں چراغ جلائے تو کیا

But at the same time I would also like to say that I was not at all surprised to see the Budget allocations for the minorities made by the Finance Minister because we all know by seeing the Congress regime for the last fifty years about their sayings and doings. It is not a surprise where we do not have real Budget allocation by the Congress Government. But at the same time I would like to give a piece of advice to the Leader of the Opposition that at least now he should follow the advice given to him by the former Prime Minister, Sri V.P.Singh.

మ.12.10

Sir, I am now going on to the Budget. The budget as expected enhanced the allocations for agriculture, irrigation and the Finance Minister had also said that there was going to be no levy of new taxes. Sir, the Finance Minister, during the end of this year, had inherited an insignificant deposit of Rs.49.91 crores including a carry over of Rs.19.52 crores from the last year. My question is, how the State's outstanding public debt has arisen to the present extent? During the year 1996 it was Rs.15,164.25 crores and now it has reached a staggering level of Rs.66,392.47 crores. This does not include Rs.20,133.44 crores loan which has been taken by the Central Government. It includes loans taken from the open market to the tune of Rs.19,771.60 and Rs.7,530.16 crores from autonomous bodies and also Rs.18,957.27 crores taken in the form of special security loan. Sir, the debt servicing charges alone contribute to the extent of 21.87% of Government Expenses.

Sir, one more thing. The budget added Rs.8804 crores debt burden from 2003-2004, taking the total to Rs.66.392.47 crores. This means that the interest payment and servicing of the debt will take away Rs.7470 crores during the year as against Rs.6919 crores of last year. Sir, if we look into this whole thing, one can say that it is no doubt that development strategy and economic priorities are alright, but what is important is how are these things are going to be implemented or fulfilled ?

This time, the new Finance Minister has to do this job keeping amidst major financial constraints that he had inherited from the previous government. Sir, the Finance Minister is blaming the previous Telugu Desam Party Government for taking so many unproductive and unviable schemes and policies, thus pushing the State into a debt trap. Sir, the present Government can not escape its responsibility by harping on the shortcomings of the previous regime. Sir, already three months have been passed, with the result, the budgeting has to be done for the left over nine moths of the financial year. The new Government has to perform within this short time and see that it should restore the fiscal health of the State and fulfill the poll promises given by it to the people of our State. It has to implement people friendly policies.

Sir, the Hon'ble Finance Minister had not clarified one thing. Sir, through you, I would like to ask the Finance Minister as to what are those unproductive and unviable schemes that were persuaded by the previous Government which were failed to help rural masses? Is it Neeru-Meeru, Janmaboomi or Clean and Green? The Finance Minister has to spell out those things.

Sir, the Finance Minister had stated that there is going to be no new taxes and on the other hand, he speaks about augmentation of additional revenue. In this connection, he had mentioned that he is waiting for the Final Report of Mr. E.A. Sharma. Sir, before getting into that Final Report, I would like to know from the Finance Minister as to what the Interim Report of Mr. E.A. Sharma says? Through you, I would like to ask the Government to kindly speak about the findings of that report. Sir, it says that in future we are going to have a new levy of taxes. That means additional burdens are going to fall on the people of Andhra Pradesh.

Sir, so far as reforms are concerned, the new Government has mentioned that it would implement the reforms with human face. But it is unfortunate that the Finance Minister deliberately avoids human face while implementing the reforms. Sir, the new Government has focussed on agriculture, irrigation, infrastructure implementation, health, housing, education and poverty alleviation. Sir, if we see at irrigation allocation, it has been nearly doubled from Rs.2,178.92 crores last year to Rs.4,245.72 crores during the present year. Even then it is not adequate to complete the present ongoing pending projects. If the present Congress Government wants to fulfill its poll promise of completing all the pending projects within 5 years, it requires an additional sum of Rs.40,000 crores. My doubt is, how the Finance Minister can generate these Rs.40,000 crores. If these Rs.40,000 crores distributed on each year, the present Government is supposed to spend Rs.8,000 crores every year. As per the promise made by them, they have to complete 26 major and medium irrigation projects in the next 5 years. 8 of these projects are to be completed within the next 2 years, out of which 3 from Telangana region. Sir, but these are not enough for the upliftment of Telangana region. We are told that Srisailam Left Bank Canal, Sriramsagar Stage-2 Flood Flow Canal and Projects on River Krishna

and Godavari will be completed within 5 years. Sir, this is nothing but a wishful thinking, may be after the formation of Telegana State.

మ.12.20

Sir, next I will come to farming sector. We would also agree that our farmers truly need a healing touch. Apart from providing free power and waiving of power arrears, the Government has announced a special package like bringing a bill in this august house for a moratorium on agricultural debts and establishing help lines etc. Sir, it is unfortunate that farmers suicides are still continuing and if we have to go by the records more than 340 farmers have committed suicide after the new Government has taken charge. Moreover, the bill which was introduced is also not going to be very helpful as it suffers from defects on six counts, namely, 1) it does not cover loans from commercial and co-operative banks, 2) it does not cover other loans taken by farmers, 3) it has a limited period of six months, 4) it does not provide penal provision for money lenders who refuse to abide by the law, 5) it does not cover share croppers and tenant farmers and 6) it also does not apply to the cases pending in the court. Sir, during the previous Government's regime an NTPC power project has been sanctioned. I request the present Government to kindly take necessary steps and revive the said project, so as to cope with the existing power demand.

Sir, I would like to draw the attention of the present Government through you, to the false cases, which have been booked on the people of old city, and they are hanging like domicile sword on their heads. In addition to that, many cases were also booked on the people who have participated in power tariff hike agitation. The previous Government has harassed day-in and day-out such of those people. This harassment practice should be put an end to. Thousands of cases were booked on innocent agitators and those cases should also be withdrawn, because people are still being harassed in connection with those cases.

Sir, regarding rural development and poverty alleviation, our party welcomes the abolition of Janmabhoomi. There is need to implement the Food for Work Programme and Sampoorna Gramina Rojgar Yojana, without allowing the malpractices, which took place during the previous Government's regime.

Sir, regarding the development of old city, the Finance Minister and the Chief Minister have given assurances and promises when the delegation led by our party president met them. Sir, we are not asking for the development of old city in one or two aspects but we are asking for the development of old city in all aspects of life i.e., in the field of education, in the field of recreation and in the field of creating job opportunities by establishing more small scale industries in old city. But it is unfortunate,

that even though promises were given, nothing has been mentioned with regard to development of old city in the budget or a special package has been announced for the development of old city.

Sir, there is one Kuli Kutubshah Development Board in old city which looks after the development of old city. The previous Government has given Rs.10 crores and whenever a request has been made, the previous Government used to give more funds. Rs.10 crores were allotted in the budget, again Rs.10 crores were released and again when another request was made Rs.5 more crores were released by the previous Government. Instead of making similar allocation of Rs.10 crores, the present Government has reduced the allocation to Rs.5 crores. One can very well imagine as to how the development of old would take place with these meagre funds ? There is every need to allocate more funds in this direction.

Sir, if we look at the city of Hyderabad, for the past few years the Hyderabad city have flyovers and city looks as if nothing is old here and everything is new. Sir, we have so many sports events hosted in the city of Hyderabad, such as National Games and Afro-Asian Games. But it is unfortunate that old city has not given a chance to host any of these games. Not to speak of National and Afro Asian Games, in Old City we are unable to hold even a Kabaddi event. Sir, this is the state of affairs in old city. Sir, in the name of development, crores of rupees have been spent, such as construction of Gatchibowli Stadium, but unfortunately, nothing was done for the development of old city. I, therefore, request the present government through you to come before this House with a special package for the development of old city, not only in the field of sports but also in every other field, in the field of recreation, in the field of sanitation and in the field of creating job opportunities.

Sir, with regard to Municipal Corporation of Hyderabad, an amount of Rs.50 crores has been reduced in the allocation made towards plan and non-plan grants on properties and buildings. This Rs.50 crores were allocated against Rs.60 crores and with regard to Professional Tax Rs.35 crores were allocated as against Rs.60 crores, which directly affect the Municipal Corporation of Hyderabad' s functioning. How does the Corporation function if the Government imposes such a huge cut. How can it develop old city which is lacking so many facilities? In this instance, I would like to remind the Hon'ble Finance Minister through you that our party and Congress party together are ruling Muncipal Corporation of Hyderabad and if more funds are made available, we can do more for the development of Hyderabad city. Through you, I therefore request the Government to kindly look into the matter and at least allot the amount equivalent to previous allocation so that development plans will not get affected. Sir, under the Netherlands Assistance Programme, HUDA has been originally allotted Rs.40 crores and it was now enhanced to Rs.75 crores. Through you Sir, I would like to request the present Government to spend a large part of this amount for the development of old city.

Sir, I am surprised that the finance Minister had not even made a mention about Phase-II of Krishna Water Scheme. As we are aware that Hyderabad city, at present, is facing a severe drinking water problem. The Telugu Desam Party Government have initiated this scheme in response to repeated agitations and Krishna Water came to the city of Hyderabad. But only 45 MGD water came to the city where as the original requirement was found to be 90 MGD. But it is unfortunate that no funds have been earmarked for Phase-II of Krishna water scheme. Sir, we do not have infrastructure, we do not have other needed facilities for getting this water to the city of Hyderabad. Therefore, through you, I would like to request the Finance Minister to allocate sufficient funds to bring 90 MGD Krishna water to Hyderabad city, to solve the severe drinking water problem. Sir, there is acute water shortage in areas like Santoshnagar, Darul Safaha, Pattarghatti, Riyasathnagar, Kazipura, Fathimanagar etc.

Sir, I would like to know as to when the Musi Project will be started ? In every budget, we will see allocations for this project, but still it is not yet started. Sir, the city of Hyderabad is facing severe Mosquito menace and in fact, Hyderabad has become the city of mosquitoes. Let it be Banjara Hills or Jubilee Hills, old city or slum areas, no place in Hyderabad city is free from mosquitoes. We do not know as to when this Musi Project is going to be started and when it is going to be completed.

Sir, with regard to housing, the Government is considering of constructing six lakh houses and my request is in that at least one lakh houses should be given to the people belonging to minority community. Sir, I say this because on Page-105 of Economic Survey for the year 2001-2002, prepared by the Planning Department, Government have issued orders stating that houses to the extent of 20% in urban areas and 7% in rural areas may be allotted to people belonging to minority community. Such of the orders were given to district collectors. But it is unfortunate that the entire paragraph has been omitted. I would like to know from the Government as to why that paragraph has been conveniently omitted. I think the reasons are best known to the Government itself. But in the Economic Survey the Government has categorically admitted that a lot should be done to minorities, because a majority of them are living below poverty line, hence, economic support will be given to them as against population proportion.

Sir, with regard to the orders issued for 10% representation for minorities vide economic support scheme, the figures are found to be not satisfactory. Sir, on page 210 of the Economic Survey for the year 2003-2004, it was stated that a total of 45,90,039 houses were constructed in urban and rural areas. The share with regard to Urban housing was found to be 42,32,236 and the rural housing represents 3,57,803. If we go by the said order which says that minorities should be given a share of 2,56,256.52 in urban housing and 71,560 in rural housing, which together accounts for 3,67,817.12. But I am told that minorities could not get even 1% of the houses. Recently the Finance Minister is kind enough to state that the Government is going to construct six lakh houses for the weaker sections.

We request the Government to sincerely implement the prescribed percentage while allotting houses to minorities and also take necessary steps to rectify the earlier deficiencies.

Sir, regarding Urdu language, it is with deep anguish I would like to say that even though Urdu has been given its rightful status as the Second Official Language of the State in 12 districts, one can hardly find Urdu knowing people in the administration. Suppose, if any representation is given in Urdu, nobody is there either to read it or to understand it.

మ.12.30

If a petition in Urdu is given, it has to go to the translation department for the sake of getting translation. Until the translated version comes, no action will be initiated. I request the government to take action for the appointment of Urdu Translators in all the departments so that Urdu applications could be understood and taken up seriously. Even in Old City, where there is Urdu speaking population, most of the police stations are lacking Urdu speaking staff, leave alone who can read and write Urdu. Coming to schools, there are so many vacant posts of Urdu teachers. I request that the vacant posts of Urdu teachers should be filled up and if the vacancies are filled up, I think Urdu language can improve a lot. There should be an official language commission for Urdu on the lines of official language commission for Telugu. If it is difficult to create a separate commission, please include this responsibility to the present official language commission with Urdu knowing officials to ensure implementation of Urdu as second official language. At present in fifteen districts of Andhra Pradesh Urdu is recognized as the second official language. However, there are no facilities or infrastructure in the districts and no funds are allotted to monitor the implementation of Urdu as second official language.

Regarding the budget allocation for the minorities, scheduled castes, scheduled tribes, backward classes it is raised to Rs.1198 crores, which is higher than the previous year and including the non plan allocation the total for scheduled castes, scheduled tribes, backward classes and minorities comes to Rs.1712 crores. For minorities an amount of Rs.39 crores have been given under plan and non plan. According to the Finance Minister, the minorities' population in Andhra Pradesh is eighty-four lakhs. Infact, the previous government had allocated more funds for the minorities. In the previous government, the budget allocation for the minorities was Rs.39 crores initially and later it was enhanced by Rs.21 crores totaling to Rs.60 crores. After taking over the administration by the congress

party -- I would like to ask the government, is this ….

آپکا ساتھ دینے کا کیایہی انعام ہمکو دیا گیا ہے۔ ریاست کے سارے مسلمانوں نے آپ کے حق میں ووٹ دیا' آپکو اقتدار دلایا کیا یہی اسکا انعام ہے ۔ اسمیں شک نہیں ہیکہ تلگو دیشم نے بی۔جے۔پی کے ساتھ تھی اس لئے ہمیں تلگو دیشم سےاختلاف تھا ۔ ہم نے اٹوٹ ہوکر آپکو چاہا اور اٹوٹ ہوکر آپکے حق میں ووٹ دیتے ہوئے ہم نے ہمارا حق ادا کردیا ۔ آپ نے ہمارے ساتھ کیاکیا۔ پہلے ہی بجٹ میں اقلیتوں کے بجٹ کو آدھا کم کردیااور آپ پھر ہم سے یہ کہتے ہیں کہ ہم اقلیتوں کے دوست ہیں' اقلیتوں کے تعلق سے سنجیدگی رکھتے ہیں۔ اب صرف زبانی جمع خرچ سے چلنے والانہیں ہے۔ ہم نے 50 سال سے دیکھا ہے' سنا ہے لیکن عمل کرتےہوئے نہیں دیکھا۔ ہم نے کانگریس کو اقتدار تو دلا دیا اور ہم یہ سمجھ رہے تھے کے کانگریس مسلمانوں کا ساتھ دے گی اور مسلمانوں سے ہمدردی رکھے گی اور ہمارے ساتھ انصاف کرے گی ۔ حکومت کی تبدیلی کےساتھ مسلمانوں کےساتھ انصاف ہوگا لیکن حکومت تبدیل ہونے کےبعد بھی زندگی کے ہر شعبہ میں مسلمانوں کے ساتھ ناانصافی کا سلسلہ جاری ہے۔ میونسپل کارپوریشن آف حیدآباد کے بجٹ میں کمی کردی گئی ' اردو کے فروغ کیلئے جو بجٹ مختص کیا جاتا ہے اسمیں کمی کردی گئی ہے' قلی قطب شاہ اربن ڈیولپمنٹ اتھاریٹی کے بجٹ میں کمی کردی گئی ' بیناریٹیز فینانس کارپوریشن کے بجٹ میں کمی کر دی گئی۔بیناریٹیز فینانس کارپوریشن کے ذریعہ راست قرض دینے کا وعدہ کیاگیا اسکو کب پورا کیا جائے گا۔ اقلیتی کارپوریشن مسلمانوں کو مارجنل منی جاری کرنے کےبعد بھی مسلم نوجوان نیشنل بینکس کے دھکے کھا رہے ہیں ' انہیں کوئی لون نہیں دیاجارہا ہے' حکومت کوچاہیے کہ ان کو راست لون جاری کرے۔ہاوزنگ اسکیم میں مسلمانوں کےساتھ ناانصافی ہورہی ہے۔ میں امید کرتا ہوں کہ فینانس منسٹر صاحب ہاوزنگ اسکیم کے بجٹ میں اضافہ کریں گے ۔ تلگو دیشم حکومت یہ کہتی ہیکہ وہ وقف پراپرٹی کی حفاظت کی ہے ۔ میں سابقہ حکومت سے یہ پوچھنا چاہتاہوں کہ کہاں پر وقف کی جائیدادوں کی حفاظت ہوئی۔ بیگم پیٹ میں وقف کی جائیداد ہے جس پر پولیس ٹاسک فورس نے زمانہ پہلے قبضہ کر چکی ہے وہ جائیداد نہ وقف بورڈ کے حوالہ کی جارہی ہے اور نہ ہی اسکا کوئی کرایہ دیا جارہاہے۔ تلگو دیشم حکومت بڑے ہی اخلاق اور moral کی باتیں کرتی ہے پھر کیوں چیرمین وقف بورڈ نے آج تک اپنا استعفیٰ کیوں نہیں دیا ؟

The chairmen of various corporations have resigned on moral grounds. I would like to ask the Telugudesam party as to why they are not asking Salim to give resignation to the post of Chairman, Wakf Board.

Hundred rupees have been collected from each haji towards miscellaneous charges. Why they are collecting hundred rupees towards miscellaneous charges? The Central Haj Act says that there is no need for collecting hundred rupees as miscellaneous charges. Last year, the A.P.Haj Committee collected hundred rupees from five thousand applicants and they kept that amount in a fixed deposit. They are now enjoying with that amount. Again, this year also they are collecting hundred rupees from the applicants. The Haj Committee has to be reconstituted and elected members should be made as members of the Haj Committee, where they can look into this issue.

حکومت نے یہ بھی کہا کہ اقلیتوں کیلئے 5% فیصد ریزرویشن دیا جائے گا ۔ ریزرویشن دینے والے ہیں تو کب دینے والے ہیں اور کیسا دینے والے ہیں ۔اقلیتوں کو تحفظات دینے کیلئے بل اسی سیشن میں لا رہے ہیں یا نہیں لارہے ہیں ؟ میں صاف اور واضح الفاظ میں کہنا چاہتا ہوں کہ صرف دیکھاوے کے لئے قانون نہ بنائیں بلکہ ایسا مضبوط قانون بنائیں کہ کوئی بھی کورٹ کو جاکر اس ریزرویشن کے خلاف کوئی آرڈر نہ لائیں ۔ لیکن ہوتا یہی ہے اور اعلان ہوجاتا ہے جیسے وجے۔ بھاسکر ریڈی کے زمانے میں بھی مسلمانوں کو ریزرویشن کا اعلان ہوا کوئی کورٹ چلا گیا اور اس ریزرویشن کے خلاف حکم التواء حاصل کیا اور یہ معاملہ ویسا ہی پڑا رہا ۔ میں آخر میں آپ سے یہ امید کرتا ہوں کہ 5% تحفظات اقلیتوں کو دینگے ۔ میڈیکل اینڈ ہلت کے میدان میں بھی عثمانیہ دواخانہ .....

---

In the budget, an allocation of Rs.1658.85 crores has been given to alternative medicines like Unani, Homeopathy and Ayurveda. I request that separate and specific allocation has to be made for each of this system. In my Chandrayangutta constituency there is a Nizamia Tibbi College, which is besides Charminar. A Government Order was issued in this regard for shifting of Ayurveda College from this premises to Khairtabad. But still that government order has not yet been implemented. Through you, I request the government to look into the matter and unani hospital should get the entire building for unani teaching purpose.

آخر میں لا اینڈ آرڈر کے تعلق سے . . .

---

Coming to law and order, there is an increase of Rs.225 crores in the budget. What are the reasons for such an increase? When the government is going for talks with the peoples war, a seize fire has to be ordered. The seize fire has been ordered. I request the government to lift the ban on people's war. I would like to remind the government that these talks could only be successful when the government comes out with a package for the development of backward areas. This government is treating this as a socio economic problem, which is very right. The government should come out with such a package, which should talk about land reforms, distribution of excess land to the poor, creating employment in rural areas, providing basic amenities in the scheduled tribe hamlets. Then only the talks with the people's war can be successful. Further, the Hon'ble Chief Minister should make a statement in this august House stating that they are holding talks with the people's war.

మ.12.40

As far as the law and order is concerned, the real life drama of cine star Mr.Balakrishna is an eye opener because the rule of law, sections of Indian Penal Code, Criminal Procedure Code are not applicable to rich or to the people of upper castes. The incident of Balakrishna has made the law as laughing stock in the eyes of public. Balakrishna is popularly known as Balaiah.

میرا یہ سوال ہیکہ بالیا صاحب upper cast کے ہیں وہ چھوٹ گئے ۔ اپنی بیگم صاحب کا ریوالور لے لیتے ہیں مارتے ہیں اور اسکے بعد قانون انہیں سزا نہیں دیتا' اگر یہ کوئی پچھڑی ہوئی ذات کا ' پسماندہ ذات کا اگر بالیا ہوتا تو اسکے ساتھ کیا یہ انصاف ہوتا ۔ یہ میرا سوال ہے۔ یا اگر بالیا کی جگہ شیخ بالیا مسلمان ہوتا تو اسکے ساتھ کیا یہی انصاف ملتا ' وہ فزیو تھراپی کروانے کیلئے ضمانت حاصل کرچکا ہے

He is mentally ill , Psychologically also he is ill and he gets bail. What is this ? I am sure , he would have been

اگر وہ شیخ بالیا ہوتا کیا اسے ضمانت پر چھوڑ دیتے ؟

---

I am sure he would have been killed in an encounter and the intelligence department would have claimed it as a major victory stating that they have bursted an ISI racket. I would request the Hon'ble Minister for Home to bring amendments to Indian Penal Code, Criminal Procedure Code so that license to hold a revolver can be given to those who are in depression and those who are suffering mental agony. A provision should be provided that if a person with a broken leg shot at some one then he should not be arrested because he requires physiotherapy at the hospital. The whole incident is a shame on the police department.

میں کہونگا کہ واقعی پولیس کو چلو بھر پانی میں ڈوب کر مرنا چاہیئے کہ ایک طرف تو بالیا کو ضمانت مل جاتی ہے دوسری طرف انیس محی الدین جو ایم۔ایس کی تعلیم لندن سے حاصل کرنے کے بعد حیدرآباد آتا ہے تو اسے بیگم پیٹ ایر پورٹ پر گرفتار کرلیاجاتا ہے اور یہ کہا جاتاہیکہ سائی بابا مندر کے بم بلاسٹ میں شامل تھا ' پھر اسکے بعد کہا جاتا ہیکہ آئی ۔ ایس ۔ آئی سے اس کا تعلق ہے ۔

---

My point is that Anis Mohinuddin was very much in India when the bomb blast at Sai Baba Temple had happened. Before leaving the country he was called, he was interrogated and he was asked whether he is Ayub Ansari or not and they have investigated the case. Coming to the conclusion that he is not Ayub Ansari, the police gave him clearance certificate in the year 2000. He then left to United Kingdom. After two years when he came back to attend his brother's funeral, he stayed here for forty days and went back to United Kingdom. Again when he came back after some time, the police said they are arresting him in bomb blast at Sai Baba Temple's case. I have raised this issue in zero hour. There was an assurance given by the Hon'ble Chief Minister that no POTA case will be booked against this man. I am very grateful to the Minister for Home because he called me for a meeting and gave me an assurance that POTA case will not be put, police will not insist the court for police custody so that he will be remanded for judicial custody and government will not oppose the bail and bail can be obtained easily. The officials sitting in that meeting did not give proper answers to the queries raised by me and they could not justify the illegal detention of this innocent Muslim boy. Inspite of that the Minister for Home gave an assurance stating that the police will not object to the bail in the court. But contrary to that his remand was extended for fifteen more days and POTA was put on him.

کیا یہی انصاف ہے آپ ایوان میں واضح طور پر بھروسہ دیتے ہیں اور اپنے چیمبر میں بلا کر منسٹر صاحب ہمکو یہ تیقن دیتے ہیں کہ اس لڑکے پر پوٹا نہیں لگایا جائے گا اور انہیں ضمانت مل جائے گی ۔ یہ خبر اخبارات میں شائع ہوتی ہے اور آپکے منسٹر محمد علی شبیر صاحب بھی اخبارات میں بیان دیتے ہیں کہ انیس محی الدین کو ضمانت پر چھوڑدیا جائے گا ۔ آج کورٹ کا فیصلہ ہوچکا ہے اور اس بچے کو پندرہ دن کے پولیس اپنے ریمانڈ میں لے لی ہے۔ اگر وہ قصور وار ہے تو ضرور اسے سزا دی جانی چاہیئے ۔

M.I.M., would not support anti social elements, we love this country and this is our country

ہم اس ملک کو چاہتے ہیں ہم اُس کی پشت پناہی کرنا نہیں چاہتے ' ہم اس ملک کے خلاف نہیں ہیں پھر کیوں ہمیں انصاف نہیں مل رہا ہے۔ کیا مسلمانوں کو جینے کا حق نہیں ہے ' آخر کب تک ہمارا خون بہتے رہے گا۔ آپ زبان دینے کے بعد بھی ناانصافی ہو رہی ہے۔ کیا یہی انصاف ہے ؟ تلگو دیشم حکومت کے زمانہ میں مجھے اچھی طرح یاد ہے مسٹر سریش ریڈی صاحب جب کانگریس کے ممبر تھے انہوں نے اپنی تقریر میں کہا تھا کہ ریجنل بورڈ بنانے کی ضرورت ہے ۔ تین ریجن کے لئے بورڈ بنایا جائے آج بھی ہمارا مطالبہ ہیکہ three region کے ڈیولپمنٹ کے لئے three regional board بورڈ بنانے کی ضرورت ہے۔ میرا اس ایوان سے مطالبہ ہے ان تینوں ریجنوں کیلئے ایک بورڈ بنایا جائے۔ آج علحدہ تلنگانہ کی بات کی جاتی ہے میں treasury bench سے سوال کرنا چاہتا ہوں کہ Gental men Agreement لینڈ six point formula کو ہم کیوں بھول گئے ۔ We had such a big debate on 610 G.O. Why is that T.R.S. forgotten that also میرا یہ سوال ہیکہ تلنگانہ جب بھی بنتا ہے بنے گا ' کانگریس یہ کہتی ہیکہ State Re-organisation of the کے حوالہ کیا جائے گا اور T.R.S. یہ کہتی ہیکہ تلنگانہ ریاست کا قیام ڈسمبر میں عمل میں آ جائے گا ۔ ٹھیک ہے جب بھی بنتا ہے بنے گا اس وقت تک تلنگانہ کے عوام کا کیا ہوگا ' کیا تلنگانہ کی عوام کو انصاف ملے گا کیا تلنگانہ کی ترقی کیلئے ایک اسپیشل پیکج دیا جائے گا ۔ تلنگانہ کو مسلسل نظر انداز کر دیا گیا اور کیا تلنگانہ کے ساتھ انصاف ہوگا یا نہیں ہوگا۔ ٹی۔آر۔ایس یہ کہتی ہے کہ تلنگانہ کے عوام کو جو بھی ملیگا وہ ڈسمبر کے بعد ملے گا لیکن ڈسمبر سے پہلے ٹی۔آر۔ایس کو منسٹری تو مل چکی ہے ۔ ٹی۔ آر۔ایس واقعی تلنگانہ کے عوام سے ہمدردی رکھتی ہے اس تعلق سے میرا خیال غلط ہے تو مجھے معاف کیجئے ٹی۔آر۔ایس اقتدار کے پیچھے بھاگ رہی ہے ۔ کم از کم دس سے پندرہ ہزار کروڑ روپیوں کے پیکج کا ڈیمانڈ کرتی اور منسٹری میں نہیں جاتی اگر واقعی میں اسکو تلنگانہ کی ترقی کا خیال ہوتا ۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ تلنگانہ کی ترقی کیلئے بیس ہزار کروڑ روپیوں کا ایک پیکج دیا جائے ۔ میں یہ کہوں گا کہ ٹی۔آر۔ایس کا کردار بھی مشکوک ہوچکا ' آپکا لیڈر نریندر آر۔ایس۔ایس کے ایک اسکول کی meeting attend کرتا ہے اور یہ کہتا ہے کہ مجھے آر۔ایس۔ایس سے دور نہیں کیا جاسکتا۔ آپکی پارٹی کا سیکولر کردار بھی مشکوک ہوچکا ہے۔ کانگریس کو غور کرنا چاہئے ایسے سنگھ پریوار میں رہنے والوں کی تائید نہیں لینا چاہیئے جس کی وجہ سے خود کانگریس کا کردار بھی مشکوک ہو جائے۔ آر۔ایس۔ایس اور ایسے سنگھ پریوار کے لوگوں کو ساتھ رکھنے سے ہمیں کچھ ہونے والا نہیں ہے لیکن حکومت اس تعلق سے اپنا واضح موقف ظاہر کرے ۔ اسپیکر صاحب میں آپکا شکریہ ادا کرتا ہوں جو آپ نے مجھے بات کرنے کا موقع دیا اور میں جو بھی مسائل ایوان میں اٹھایا ہوں اسکا وزیر فنانس جواب دیں ۔

---

You are very learned man and a financial expert. Before concluding my speech, I would like to say that you are very bold and courageous man. No other person could have presented such a budget because the Telugudesam regime has really gave you a real, real mess of finances and real debt trap. We are with you but we want you also be with us. We want you to be with us, we expect justice from

you. We hope that you would give us a special package for the Old City and for the development of minorities. I thank you for giving me this opportunity.

మ.12.50

جناب ٹی۔دیویندر گوڑ ۔ ہماری حکومت نے اقلیتوں کے لئے جو فنڈ دی تھی اتنا ہی فنڈ نئی حکومت کو دینے کیلئے مطالبہ کریں باقی چھوڑ دیں۔ آپ نے سابقہ حکومت نے اقلیتوں کیلئے جو فنڈس دیئے تھے اسکے فیگرس بتلائے ہیں نئی حکومت سے کم از کم اتنے ہی فنڈس فراہم کرنے کا مطالبہ کریں۔

جناب اکبر الدین اویسی ۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ سابقہ حکومت نے جو فنڈس اقلیتوں کے لئے فراہم کئے تھے وہ دیجئے ۔ ساتھ ہی سابقہ حکومت گجرات میں ہماری جلتی ہوئی نعشیں دیئے ' ہماری بہنوں کی عصمت ریزی دیئے 'گولیاں دیئے' اعظم غوری کا قتل دیئے ' انکاونٹر دیئے' تاڈا دیئے اور پوٹا دیئے ' یہ آپ مت دیجئے آپ صرف فنڈ دیجئے۔

శ్రీ ఎ. గోవింద నాయక్ (ఖానాపూర్) : అధ్యక్షా, మా టి.ఆర్.ఎస్. ప్రభుత్వంలో చేరడం ఏదో ప్యాకేజీ కొరకు కాదు. తెలంగాణా సాధించడానికి చేరాము. తెలంగాణా తప్పకుండా సాధిస్తామని, సాధించి చూపిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఆర్థిక శాఖా మంత్రి గౌరవనీయులు రోశయ్య గారు ప్రవేశ పెట్టిన బడ్జెటు ప్రసంగం పూర్తిగా గత ప్రభుత్వాన్ని విమర్శించడానికి, తాము అధికారంలోకి వచ్చిన ఘనకార్యాన్ని చెప్పడానికి మాత్రమే దృష్టిని కేంద్రీకరించారు. పెద్దలు చెప్పినట్లు – ఇది ' ఆత్మ స్తుతి, పర నింద ' లా ఉందని గుర్తు చేస్తున్నాను. ఎన్నికలు అయిపోయాక కూడా రోశయ్య గారు ఎన్నికల ఉపన్యాసం చేశారు.

రాష్ట్రంలో 9 సంవత్సరాల తర్వాత కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ప్రభుత్వం నుంచి ప్రజలు అనేక రకాలుగా ఎక్స్‌పెక్ట్ చేశారు. ప్రభుత్వం బడ్జెటు ప్రవేశ పెడుతోంది అంటే సామాన్య ప్రజానీకం ఎంతో ఆశతో ఎదురు చూసింది. అయితే కోట్లాది మంది మధ్య తరగతి మరియు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రజలకు బడ్జెటు ఏ రకమైన అవకాశమూ కల్పించలేదు. ఈ బడ్జెటును చూసి ప్రజలు తీవ్ర నిరాశను చెందారు. తొమ్మిదేళ్ల పాటు అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెసు పార్టీ ఎన్నికల హామీలను, ఆకర్షణలను నెరవేరుస్తుందన్న ఆశతో వోటు వేస్తే, ఆ ఆశలు నీరుగారిపోయే విధంగా రోశయ్య గారి బడ్జెటు ఉంది. ఎన్నికల హామీలను నెరవేర్చడానికి అవసరమైన ప్రయత్నం ఈ బడ్జెటులో చేయలేదు. గతంలో కాంగ్రెసు పార్టీ అనేక సంవత్సరాలు ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని పరిపాలించింది. గతంలో ఎన్నికలకు ముందు చెప్పి, తర్వాత ప్రజలను మోసం చేసిన తీరు ఈ బడ్జెటులో కూడా కనిపిస్తోంది. కాంగ్రెసు పార్టీ చెప్పేది ఒకటి, చేసేది ఒకటి అని చెప్పడానికి ఇంతకన్న తార్కాణం ఇంకేం కావాలి?

రైతులకు అనేక రకాలైన హామీలు ఇచ్చారు. ఉచిత విద్యుత్తు అని, బకాయిల మాఫీ అని. వాటికి మేము స్వాగతం పలుకుతున్నాము. రైతాంగం గ్రామీణ ప్రాంతాలలో తమ ఉత్పత్తులను అమ్ముకోడానికి కావలసిన మౌలిక సదుపాయాలు, వసతులు కల్పించాల్సిన అవసరం ఉంది. వాటి విషయంలో కొంత నిర్లక్ష్యం వహించారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్యాకేజీ కావాలని అన్ని పార్టీల వారు, మిత్ర పక్షాల వారు కూడా డిమాండు చేస్తే దానికి కావలసిన నిధుల గురించి దీనిలో ఎక్కడా లేదు. నిరుద్యోగులకు ఉపాధి అన్నారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ అన్నారు. స్థానిక సంస్థలకు సంపూర్ణ అధికారం ఇస్తామని అన్నారు. అందమైన రంగుల కలలు ప్రజలు కనేలా చేశారు. ఇప్పటికైనా ఒక నిర్ణయం తీసుకున్నారా? మీరు ఇచ్చిన

నిర్దిష్టమైన హామీలకు, ఇప్పటికే మీరు ప్రకటించిన పథకాలకు బడ్జెటులో డబ్బు కేటాయింపు చేయలేదు. చాలా అంశాలపై ప్రభుత్వానికి నిర్దిష్టమైన విధానం లేదని ఈ బడ్జెటు చూస్తే తెలుస్తుంది. పలు అంశాల మీద అయోమయంగా ఉంది కాంగ్రెసు పార్టీ పరిపాలన. ఒక్కటి చూపించండి. ఖచ్చితమైన, నిర్దిష్టమైన విధానమంటూ లేదు. గత ఎన్నికలలో ప్రధానమైన అంశాలు, తెలంగాణా వంటి వాటి విషయంలో మీ విధానం అయోమయం కాదా? టి.ఆర్.ఎస్., వామ పక్షాలతో రాజకీయ స్నేహం అయోమయంగా ఉంది. రైతుల ఆత్మహత్యలు, ప్రపంచ బ్యాంకు అప్పులు, పంటలకు ఉచిత విద్యుత్, నక్సలైట్లతో చర్చలు, రైతుల అప్పులపై మారటోరియం, రుణాలు, సహకార సంఘాలు స్థానిక సంస్థలకు అధికారాల బదలాయింపు, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖలో పేదలకు గృహాలు, మిగులు జలాలు, పేద వర్గాల సంక్షేమం, రేషన్ కార్డులు, ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ, పుష్కరాల నిర్వహణ – ఇలా చెప్పు కుంటూ అనేక విషయాల మీద స్పష్టమైన విధానాలతో ఈ ప్రభుత్వం పరిపాలన చేయడానికి శ్రీకారం చుట్టడం లేదని నేను అభిప్రాయపడుతున్నాను.

ఈ రోజు ప్రత్యేక తెలంగాణా మా స్వప్నం అని చెబుతున్న టి.ఆర్.ఎస్. మీ ప్రభుత్వంలో ఉంది. ఆ రకంగా చెప్పి పోటీ చేశారు ఎన్నికలలో. తెలంగాణా వెనుకబడిన ప్రాంతాల మీద ప్రత్యేక శ్రద్ధ చూపిస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చారు. ఆ ప్రత్యేక శ్రద్ధ ఏది? బడ్జెటులో తెలంగాణా అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులను కేటాయించలేదు. కేంద్రంలో మా పార్టీ నేతృత్వంలో ఎన్.డి.ఎ. అధికారంలో ఉన్నపుడు ఈ రాష్ట్రానికి ఇతోధిక సహాయాన్ని కేంద్ర ప్రభుత్వం అందించింది. అనేకసార్లు మీరు కేంద్రంలో అధికారంలో ఉన్నారు. ప్రస్తుతం కేంద్రంలో, రాష్ట్రంలో మీ పార్టీ అధికారంలో ఉంది. రాష్ట్రానికి మీరు ఏమి చేయబోతున్నారో చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ రోజు కేంద్రం బీహారుకు ప్రత్యేక ప్యాకేజీ, వెస్టు బెంగాల్‌కు ప్రత్యేక ప్యాకేజీ ఇస్తామని ప్రకటిస్తోంది. మన రాష్ట్రం కూడా ఆ విధంగా కేంద్రం నుంచి సహాయం తీసుకుంటుందా? తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎన్నికల సందర్భంగా పేదలకు కాంగ్రెసు సహాయ హస్తం అందిస్తామని ప్రచారం చేశారు. ఇప్పుడు పేదలకు మొండి చెయ్యి చూపిస్తున్నారు. రేషన్ కార్డులు కావాలని అనేక మంది ఈ రోజు పేద ప్రజలు ఎమ్మార్వో ఆఫీసులు, సివిల్ సప్లయిస్ ఆఫీసుల చుట్టూ తిరుగుతూ వున్నారు. రేషను కార్డులివ్వాలని దరఖాస్తులు పెట్టుకుంటే, ఈ ప్రభుత్వం రేషను కార్డులు రద్దు చేస్తామని అంటున్నారు. దొంగ కార్డులుంటే పరిశీలన చేసి వాటిని రద్దు చేయండి. కాని ఉన్న వాటిని రద్దు చేస్తారని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇది భావ్యం కాదు. పేదలకు ప్రత్యేక పథకాలు ఈ బడ్జెటులో రూపొందించలేదు. కనీసం రేషను కార్డులు ఇవ్వండి. పేదలను బ్రతకనివ్వండి. వారిని ఆత్మహత్యలకు పురికొల్పకండి. ఉపాధి కోసం అనేక రకాలుగా ప్రచారం చేయడం జరిగింది. యువత ఉపాధి కోసం కాంగ్రెసు పార్టీ రూ.500 కోట్ల నిధుల ప్యాకేజీని ఏర్పాటు చేస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చారు. కాంగ్రెసు పార్టీ మ్యానిఫెస్టోలో 28వ పేజీలో స్పష్టంగా చెప్పారు. కొలేటరల్ సెక్యూరిటీ అవసరం లేని నూతన సరళీకృత రుణ నిబంధనల ఆసరాతో యువజనులు ఆదాయ మార్గాలను ఏర్పాటు చేసుకోడానికి అవసరమైన మార్జిన్ మనీ సమకూరుస్తూ కాంగ్రెసు పార్టీ సంస్థాగతమైన మద్దతు అందిస్తుంది. ఇందుకుగాను రూ.500 కోట్లతో ఒక నిధిని ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. ఈ బడ్జెటులో దానిని పొందుపరచ లేదు. ప్రతిపక్షంలో ఉన్నపుడు ఉద్యోగస్తులకు, నిరుద్యోగులకు ఎడాపెడా హామీ లిచ్చారు. వాటిని ఇప్పుడు మరిచిపోవచ్చు. 9 సంవత్సరాల తర్వాత ఎన్నికల ముందు యువకులకు ఇచ్చిన హామీలు మరిచిపోవచ్చు. మీ వద్ద వివరాలు లేకపోవచ్చు. కాని హామీలు తీసుకున్నవారు మరిచిపోరు.

మ 1 .00

ఈ రోజు ముందుగా ఎవరితో అయినా ముప్పు ఉందంటే, ఉద్యోగస్థుల హామీలు నెరవేర్చకపోతే ముప్పు ఉంది . యువకులకు హామీలు ఇచ్చారు, ఆశలు కల్పించారు . వాళ్లతో ముప్పు ఉంది . ఉద్యోగస్థులకు మీరు ఇచ్చిన హామీలు న్యాయంగా పరిష్కరించాలని నిర్మాణాత్మకమైన సూచన చేస్తున్నాను . ఉద్యోగస్థులు ఎదురుచూస్తున్న విధంగా పే రివిజన్ కమీషన్ ఎప్పటిలోగా నియమిస్తారు? చెప్పాలని అడుగుతున్నాను . హామీలు మర్చిపోయే అలవాటు మీకు ఉంది . కానీ రైతులు, పేదలు, యువకులు, నిరుద్యోగులు మర్చిపోరు . వారంతా మీకు ఎన్నికల్లో మద్దతు ఇచ్చారు . ఇచ్చిన హామీలు

అమలుచేయాలని మీ చుట్టూ తిరుగుతున్నారు . అసెంబ్లీ చుట్టూ ప్రతిరోజూ అనేక సంఘాలు, సంస్థలు ఎన్నికలముందు ఇచ్చిన హామీల స్టేట్‌మెంట్లు తీసుకుని వస్తున్నారు . రాజశేఖర రెడ్డిగారు ప్రతిపక్ష నాయకుడుగా ఉండగా మీ సమస్యలు పరిష్కారం చేస్తామని అన్నారు . రోశయ్యగారు ప్రెస్ కాన్ఫరెన్స్‌లో లేకపోతే అసెంబ్లీలో మా గురించి ఏమి చెబుతారో నని ఆశతో అసెంబ్లీ చుట్టూ, సెక్రటేరియట్ చుట్టూ, మంత్రివర్గ సభ్యుల చుట్టూ తిరుగుతున్నారు . మీద్వారా అడిగేది మీరు ఇచ్చిన హామీలు ఆలోచన చేసి సమస్య పర్కిరం చేయాలని సూచిస్తున్నాను . ఇచ్చిన హామీలు అమలుచేయకపోతే ఒకటికి పదిసార్లు తిరిగి, నిరుత్సాహపడి, నిరాశ చెంది ఏమిచేస్తారో ఆలోచించుకోండి, ఊహించుకోండి ఆ తరువాత అనుభవించండి అని మనవి చేస్తున్నాను . రాష్ట్రప్రభుత్వం మహిళల విషయంలో అనేకరకాలుగా చెప్పారు . కానీ బడ్జెట్‌లో మహిళలకు ఎటువంటి కార్యక్రమాలు తీసుకోలేదు . మహిళాచైతన్యం వంటింటికే పరిమితం కాకుండా గత 5, 6 సంవత్సరాలుగా ప్రభుత్వపరంగా, మీడియా పరంగా వచ్చినమార్పుల ఫలితంగా వారంతా చైతన్యవంతం అయ్యారు . దానికి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు తీసుకున్న కార్యక్రమాలు దోహదం చేశాయి . వారిని వంటింటి నుండి బయటకు తెచ్చాము . బయటకు వచ్చిన మహిళలను తిరిగి వంటింటికే పంపుతారా ? వారి ఆశలు, ఆశయాలకు అనుకూలంగా స్పందిస్తారా ? మహిళలు కన్నెర్ర చేస్తే రాజకీయపార్టీలన్నీ ఎక్కడ వుంటాయో మనం ఒక్కసారి ఆలోచన చేసుకోవాలి . ప్రస్తుతం రాష్ట్రం ఎదుర్కొంటున్న ప్రధానమయిన సమస్య నక్సలిజం . అది పరిష్కారం కావాలి . రక్తపాతం, హత్యలు, కౌంటర్లు, ఎన్‌కౌంటర్లు లేని శాంతియుత వాతావరణం కావాలి . రాష్ట్రఅభివృద్ధిని దృష్టిలో వుంచుకుని చర్చలు చిత్తశుద్ధితో అమలుచేయాలని మీకు మనవిచేస్తున్నాను . ఎన్నికల్లో నక్సలైట్ల సహకారం తీసుకున్నాము కాబట్టి వారిని సంతృప్తిపరచడానికి లేకపోతే, తూ తూ మంత్రంగా చర్చలు జరుపకూడదు . రాష్ట్రంలో పోలీసు వైఖరి విషయంలో కూడా ప్రభుత్వం చిత్తశుద్ధతో ఉండాలి . దీనిపై గత రెండు మూడు రోజులుగా చర్చిస్తున్నాము . శాంతిభద్రతల విషయంలో పోలీసులు ప్రముఖపాత్ర వహించవలసి ఉంటుంది . కానీ శాంతిభద్ర తల విషయంలో ప్రభుత్వ వైఖరి అర్థం కాక పోలీసులు ప్రస్తుతం అయోమయంలో వున్నారు . ఇటు నక్సలైట్లు , అటు ప్రభుత్వం ముందు నుయ్యి, వెనుక గొయ్యి మాదిరిగా ఉంది . అడిగితే అత్తకు కోపం, అడగకపోతే కోడలికి కోపం . అటు ప్రభుత్వం, ఇటు నక్సలైట్ల మధ్య నలిగిపోతున్నారు . రాష్ట్రంలో రైతాంగం ఎన్నడూలేని అనిశ్చిత పరిస్థితి లో వరుసగా మూడు నాలుగేండ్లుగా వచ్చిన కరువు, గిట్టుబాటు ధర లేకపోవడం, భూగర్భ జలాలు ఎండిపోవడం వంటి అనేక సమస్యలతో రైతులు అనేకరకాలుగా నష్టపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు . వారి సమస్యలు పరిష్కరించి వారిలో ఆత్మస్థైర్యం నింపి కన్నీటిని తుడిచే ప్రయత్నం చేయాలి . రుణాలపై మారిటోరియం విధింది, సరిపోతుందని ఆపైన మొసలి కన్నీరు కార్చవద్దు . హెల్ప్‌లైన్లు పెట్టి ప్యాకేజీలు ప్రకటించి అనేకచర్యలు తీసుకున్నా రైతు ఆత్మహత్యలు ఆగడంలేదు . నిన్న ప్రధానమంత్రిగారు వచ్చి వారిలో ఆత్మస్థైర్యం నింపడానికి మీరు తీసుకున్న చర్యను స్వాగతిస్తున్నాము . రైతులకు విత్తనాలు దొరకక, ఎరువులు అందక, సాగునీరు లేక, లోవోల్టేజి విద్యుత్ సమస్యలు, గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతు అప్పుల పాలయ్యాడు . కుటుంబాన్ని పోషించుకోలేక, ఆత్మగౌరవాన్ని చంపుకోలేక నిండుప్రాణం బలి చేసుకుంటున్నాడు . దానినే మనం ఆత్మహత్యలు అంటున్నాము . సాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలయినా, రాజకీయపార్టీలు ఎదో సాధించామని ఎని గొప్పలు చెప్పుకున్నా, రైతు ఆత్మహత్యలు మనకు ఒక సవాలు . దీనికి మనమంతా సిగ్గుపడాలి . రైతులు హెల్ప్‌లైన్లకు ఫోన్ చేసి సహాయం చేస్తారా ఆత్మహత్యలు చేసుకోమంటారా అని అడుగుతుంటే, పరిస్థితి తీవ్రత ఎంతగా వుందో మనం అర్థం చేసుకోవాలి . మనం అధికారంలోకి వచ్చాక ఎన్ని జరిగాయనేది ప్రధాన సమస్య కాదు . నేను వాటి జోలికి వెళ్లదలచుకోలేదు . గత ప్రభుత్వ కాలంలో 3 వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు అన్నారు . రైతుల సహాయానికి జోలెలు పట్టాము . సోనియాగాంధీని అనంతపూర్ తెచ్చాము . మీరు అధికారంలోకి వచ్చారు . తెలుగుదేశం పాలనలో చనిపోయిన 3 వేలమంది రైతు ఆత్మహత్యల వివరాలు ప్రకటించడానికి ప్రభుత్వానికి ఎందుకు అభ్యంతరం ? గాంధీభవన్‌కు , సెక్రటరియట్‌కు మధ్య ఆ లిస్ట్ ఎక్కడన్నా పడేసుకున్నామా ? వెదకాలి . వారికి ప్యాకేజి ప్రకటించారు . ఆ మూడు వేలమందికి కూడా ప్రకటించి వారి లిస్ట్ బయటపెట్టాలని కోరుతున్నాను . ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయి నెలరోజులు దాటింది . ఇంతవరకు అనువైన వర్షపాతం నమోదు కాకపోవడం దురదృష్టకరం . దీనితో రైతుకు దిక్కుతోచని పరిస్థితి వుంది . వేసిన విత్తనాలు మట్టిలో కలిసిపోయాయి . మొలకెత్తిన పంట ఎండిపోయింది . ప్రకృతి

అనుకూలించక రైతులు అవస్థ పడుతుంటే, విత్తనాల సమస్యలు, పెట్టుబడిసమస్యలు రైతులను మరింత కృంగదీస్తున్నాయి . దీనితో రైతుల పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు లాగా ఉంది . అధికారంలోకి రాగానే రైతులకు అది ప్రకటించాము, ఇది ప్రకటించాము అని కొన్ని కంటితుడుపు చర్యలు చేశారు . ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మారిటోరియం ప్రైవేటు రుణాలకు కాకుండా మిగతా సహకార బ్యాంకులకు, నేషనల్ బ్యాంకులు అన్నింటికీ వర్తించే విధంగాచర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను . మారిటోరియం బిల్ పుణ్యమా అని రైతులకు గ్రామాలలో రుణం పుట్టని పరిస్థితి ఉంది . విత్తనాల కొరత, నకిలీ విత్తనాలు రైతులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నది . ఇక మిర్చిరైతుల సమస్యలు మీకు తెలుసు . సేద్యపు నీటిరంగంలో ప్రభుత్వానికి భారీ ఆలోచనలు, ఆశయాలు, ఆశారేఖ ఉంది గాని దానికి తగిన ఆచరణ ప్రభుత్వంలో కొరవడింది . ప్రాజెక్టులకు సంబంధించి భాం ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద వున్నా దాని సాధ్యా సాధ్యాలను గురించి ఈ ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లుగా కనిపించడంలేదు . ఆయా ప్రాజెక్టులమౌలికపరమైన అంశాలే సమస్యాత్మకంగా ఉందనే విషయం ఈ ప్రభుత్వం గుర్తించాలి . సేద్యపునీటి రంగానికి ఎక్కువ నిధులు ఇచ్చినా 5 సంవత్సరాలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు పూర్తిచేయాలంటే రు 10 వేల కోట్లు కేటాయించాలి . కాంగ్రెస్‌పార్టీ వారు రెండు సంవత్సరాలలో 8, 5 సంవత్సరాలలో 26 సేద్యపునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని అన్నా వీటికి రు 40 నుండి 50 వేల కోట్లు అవసరం . ఈ బడ్జెట్‌లో రు 6050 కేటాయింపు ఉంటె మీ లక్ష్య సాధన ఏ విధంగానూ పూర్తి కాదు . ఒక్కొక్క బ్యాంకు ఒక్కొక్క సాగునీటి ప్రాజెక్టు కేటాయించామని అన్నారు . మంచి ఆలోచనే . దానిని మేము స్వాగతిస్తున్నాము . రాష్ట్రంలో కరువు, వెనుకబాటు తనం, నిరుద్యోగ సమస్య పరిష్కారం కావాలంటే గ్రామీణప్రాంతాలలో సాగునీరు ఇవ్వాలి . గ్రామీణ ప్రాంతాల నుండి పెద్దఎత్తున పట్టణాలకు వలస వస్తున్నారు, దీనిని ఆపాలంటే గ్రామీణ ప్రాంతాలకు సాగునీరు ఇవ్వాలి . మీ ప్రభుత్వం తీసుకున్న చొరవకు స్వాగతం పలుకుతూ, చిత్తశుద్ధితో, ప్రాక్టికల్‌గా నిధులు కేటాయించాలని సూచిస్తున్నాను . ఇప్పుడు నిర్మించతలపెట్టిన భారీ, మధ్యతరహా ప్రాజెక్టులకు కేంద్ర జల సంఘం నుండి లేక ఇతర ఏజెన్సీల నుండి క్లియరెన్‌లు తెచ్చుకుంటే ఏ ఆర్థిసంస్థయినా అప్పు ఇవ్వవచ్చు . అప్పులు లేకుండా ప్రాజెక్టు పూర్తిచేయలేము . అంతర్రాష్ట్ర జలవివాదాలపై మీరు ఎటువంటి వ్యూహం అనుసరించబోతున్నారు ? మీరు కర్ణాటక, మహారాష్ట్ర, ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్ ప్రభుతాలతో సంప్రదించి జలవివాదాలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలి. 5 సంవత్సరాల కాలంలో 22ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి కావాలంటే కేంద్రజల సంఘం నుండి క్లియరెన్స్ రావాలి .

మ.1.10

మెజారిటీ ప్రాజక్ట్‌ల నిర్మాణానికి నికర జలాలను చూపించకుండా, కేంద్ర జల సంఘం అనుమతి లేకుండా ఏ ఫైనాన్షియల్ ఏజన్సీ మనకు అప్పులు ఇవ్వదని మనవి చేస్తున్నాను. కాబట్టి మీరు నిర్మించ తలపెట్టిన ఈ ప్రాజక్ట్‌లకు ఏ విధంగా నికర జలాలు వస్తున్నాయి ? దానికి సంబంధించి ఒక ప్యాకేజ్‌ను కూడా మనం తయారు చేసుకోవలసిన అవసరం వుంది. అదే విధంగా కృష్ణా పరీవాహక ప్రాంతంలో నిర్మించే ప్రాజక్ట్‌లకు నీరు వుందా లేదా ? గోదావరీ జలాలపైన సమగ్రమైన ప్రణాళికలను రూపొందిస్తామని అన్నారు. బడ్జెట్‌లో దానికి సరియైన విధంగా నిధులను కేటాయించాలి.

బడ్జెట్‌లోని ప్రతిపాదనలు చూసినట్లయితే రాష్ట్రంలో విద్యుత్ రంగం తిరోగమనంలో పయనిస్తోందని మనకు తెలుస్తుంది. రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని అన్నారు, అందుకు ఆదేశాలు ఇచ్చారు. దారిద్ర్యరేఖకు దిగువన వున్న పేద ప్రజలకు ఉచిత బల్బ్ ఇస్తామని అన్నారు – ఆలోచిస్తున్నారు. 15 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ అన్నారు, అదే విధంగా బడుగు, మధ్య తరగతి వర్గాల ప్రజానీకానికి 50 యూనిట్ల వరకూ సబ్సిడీ ఛార్జీలపై విద్యుత్‌ను సరఫరా చేస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చారు. అది కూడా ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. మీరు ఇచ్చిన హామీల గురించి ఆలోచించాలని కోరుతున్నాను.

గత తెలుగుదేశం ప్రభుత్వం విద్యుత్ రంగానికి రు.2096 కోట్లను కేటాయిస్తే, ఈ బడ్జెట్‌లో ఇప్పుడు రు.2300 కోట్లు మాత్రమే కేటాయించారు. అంటే, 9 శాతం మాత్రమే అధికంగా కేటాయించారు. ఒక వైపున 9 శాతం మాత్రమే అధికంగా కేటాయించి, మరొక వైపున విద్యుత్ రంగం వైపు చూసినట్లయితే రు.430 కోట్ల సబ్సిడీ, మరియు రు.1244 కోట్ల పాత బకాయిలు కలిపి మొత్తం రు.1684 కోట్ల అదనపు భారం పడుతున్న పరిస్థితులలో నామ మాత్రపు కేటాయింపులు ఏ విధంగా సరిపోతాయని నేను ప్రశ్నిస్తున్నాను. విద్యుత్ రంగం విషయంలో జాగ్రత్త వహించాలని కోరుతున్నాను.

4500 మె.వా. విద్యుత్‌ను 5 ఏళ్లలో ఉత్పత్తి చేస్తామని అన్నారు. ఏ రకంగా ఉత్పత్తి చేస్తారో పేర్కొనలేదు. గుడిసె వాసులకు ఉచితంగా విద్యుత్ అన్నారు. అది ఎప్పుడు వెలుగుతుందా అని గుడిసెవాసులు ఇంకా చీకట్లో ఎదురు చూస్తున్నారు. అదే విధంగా ప్రైవేటు విద్యుత్ కొనుగోలు ఒప్పందాలను పునఃసమీక్షిస్తామని అన్నారు. అదనపు విద్యుత్ అవసరాలకు సంబంధించిన వివరాలను బడ్జెట్‌లో చూపించలేకపోయారు. రాష్ట్రానికి అవసరమైన విద్యుత్‌ను ఏ రకంగా సమకూర్చుకుంటాము, ప్రైవేటు రంగంలో విద్యుత్ ఉత్పాదనకు సంబంధించి ప్రభుత్వ వైఖరి ఏమిటి అనేది స్పష్టం చేయాలి. ప్రైవేటు విద్యుత్ ఉత్పత్తిదారులపై కక్ష సాధింపు చర్యలు లేకుండా కొత్త వారిని కాని, పాత వారిని కాని, వారి సమస్యలను గురించి ఆలోచించి, ఏ రకంగా మన రాష్ట్రానికి కాని, ప్రభుత్వానికి కాని నష్టం లేకుండా వుంటుందో, ఆ విధంగా ఆలోచన చేయాలి. నిర్మాణాత్మకమైన ఆలోచన చేసి ముందుకు వెళ్లాలని మనవి చేస్తున్నాను.

అదే విధంగా మౌలిక సదుపాయాల కల్పన విషయంలో, ప్రభుత్వం పూర్తిగా ఆ రంగాన్ని చిన్న చూపు చూసింది. మౌలిక సదుపాయాలకు గాను రు.1496 కోట్లు మాత్రమే ఈ బడ్జెట్‌లో కేటాయించారు. ఈ రాష్ట్రాభివృద్ధికి ఆ నిధులు సరిపోవు. రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ఈ ప్రభుత్వం ఇంకా చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది, దృష్టిని కేంద్రీకరించవలసిన అవసరం వుంది, అవసరమైన నిధులను కేటాయించవలసిన అవసరం వుంది.

అదే విధంగా ఎన్.డి.ఎ. ప్రభుత్వం హయాంలో ఈ రాష్ట్రంలో తలపెట్టిన అభివృద్ధి పథకాలను రోశయ్య గారు తమ బడ్జెట్‌లో మెన్షన్ చేసారు. హైదరాబాదు అంతర్జాతీయ విమానాశ్రయం కాని, విశాఖపట్నం విమానాశ్రయ రన్‌వే పెంపు కాని, హైవే రోడ్లు కాని, పోర్ట్‌లు కాని, చేనేత కార్మికులకు సంబంధించిన అపెరల్ పార్క్‌లు కాని, టెక్స్‌టైల్ పార్క్‌లు కాని – ఇలా అనేక రకాలైన పాత పథకాలనే బడ్జెట్‌లో వల్లె వేసారు కాని కొత్త పథకాలను గురించి ఏమీ లేవు. కేంద్రం నుంచి ఏ రకంగా కొత్త పథకాలను తీసుకు రాబోతు న్నారు అనే దాని గురించి బడ్జెట్‌లో ఎటువంటి ఆలోచనా చేయలేదు.

ఈ రోజు ప్రత్యేకమైన మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిన గ్రామీణాభివృద్ధికి కూడా నిధుల కోత తప్పలేదు. గత ప్రభుత్వం బడ్జెట్‌లో 7.7 శాతం నిధులు కేటాయిస్తే, ఈ ప్రభుత్వం 6 శాతం మాత్రమే నిధులను కేటాయించింది. మౌలిక సదుపాయాల కల్పనలో ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు, త్రాగునీరు, విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలు కల్పించే విషయంలో ఏ మాత్రం దృష్టిని ప్రక్కకు మళ్లించినా మధ్య ప్రదేశ్‌లో ఏమి జరిగిందో గుర్తుంచుకోవాలి. మధ్యప్రదేశ్‌లో దిగ్విజయ్ సింగ్, రోడ్ల నిర్మాణం వంటి మౌలిక సదుపాయాల కల్పన విషయంలో కొంచం నిర్లక్ష్యం చేసింది కాబట్టే వారు దాని ఫలితాన్ని చవి చూసారు. అందువల్ల నేను మిమ్మల్ని హెచ్చరించేది, మీరు మౌలిక సదుపాయాల కల్పన విషయంలో బాగా ఆలోచించాలి.

గ్రామీణ ప్రాంతాలలో రోడ్లను నిర్లక్ష్యం చేస్తే, ఈ రోజు మన గౌరవనీయ ముఖ్యమంత్రి గారు చేసిన పాదయాత్రలను గ్రామీణ ప్రాంతాల ప్రజలు చేయాల్సి వస్తుంది. మౌలిక సదుపాయాల కల్పన విషయంలో ప్రజలు బాగా చైతన్యవంతులయ్యారు. గ్రామాలలోని యువకులు మౌలిక సదుపాయాల కల్పన గురించి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. మా ఊరికి ఫలానా సౌకర్యం

కావాలని వారు రాజకీయ పార్టీలను, శాసన సభ్యులను డిమాండ్ చేస్తున్న పరిస్థితిని మీకు జ్ఞాపకం చేస్తున్నాను తప్ప నేను విమర్శించడానికి చెప్పడం లేదు.

అదే విధంగా సంక్షేమ పథకాల గురించి గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం సంక్షేమ పథకాలకు నిధులను చాలా తగ్గించింది. బడ్జెట్ పరిమాణం పెరిగే కొద్దీ, వనరులు పెరిగే కొద్దీ సంక్షేమానికి నిధులను కూడా పెంచవలసిన అవసరం వుంది. ఇక్కడ బడ్జెట్ పరిమాణం పెరుగుతోంది, వనరులు పెరుగుతున్నాయి, కాని పేద ప్రజల సంక్షేమానికి నిధులు తగ్గాయి. ఎస్.సి., / ఎస్.టి., మైనారిటీ వర్గాల సంక్షేమానికి గత ప్రభుత్వం బడ్జెట్‌లో 9.19 శాతం నిధులు కేటాయిస్తే, ఈ బడ్జెట్‌లో 6.61 శాతానికి మాత్రమే నిధుల కేటాయింపును పరిమితం చేసారు. ఇది తగ్గింపా, పెంపా అనేది ప్రభుత్వం ఆలోచించాలి.

సామాజిక సేవా రంగాలకు గత ప్రభుత్వం 32 శాతం నిధులను కేటాయిస్తే, ఇప్పుడు అది 27 శాతానికి తగ్గింది. విద్య, క్రీడలకు గత బడ్జెట్‌తో పోల్చినట్లయితే 3.43 శాతం నుంచి 2.84 శాతానికి తగ్గించారు. ప్రజారోగ్యానికి సంబంధించి మీ బడ్జెట్‌లో కోత వచ్చింది. గత ప్రభుత్వంలో ఈ రంగానికి 3.85 శాతం కేటాయించగా ప్రస్తుత ప్రభుత్వం దానిని 3.8 శాతానికి తగ్గించారు.

గృహనిర్మాణ రంగానికి గతంలో 3.90 శాతం కేటాయించగా ఇప్పుడు 3.21 శాతానికి తగ్గింది. చిన్న పిల్లలకు ఇచ్చే పౌష్టికాహారం విషయంలో కూడా నిధులను తగ్గించారు. గ్రామాలలో నీరు దొరకడం లేదు, బీరు మాత్రమే దొరుకుతోందని గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రధానంగా ప్రచారం చేసి, తాము అధికారంలోకి వస్తే, బెల్ట్ షాపులను రద్దు చేస్తామని ప్రచారం చేసారు. బెల్ట్ షాపుల విషయం ప్రక్కన పెట్టి అదనంగా ఎక్సైజ్ రంగం ద్వారా రు.500 కోట్లు ఆదాయం తీసుకొస్తామని మీ బడ్జెట్‌లో రూపొందించారు. ఏ రకంగా తెస్తారో ఆలోచించమని కోరుతున్నాను. మద్యం అమ్మకాల ద్వారా గత ప్రభుత్వానికి రు.1920 కోట్ల ఆదాయం రాగా మీ ప్రభుత్వం రు.2477 కోట్ల ఆదాయం లక్ష్యంగా పెట్టుకుంది. అంటే ఆ మేరకు ఆదాయం పెరుగుతుందని ఆశిస్తున్నారన్న మాట. కాంగ్రెస్ మానిఫెస్టోలో చెప్పిన విధంగా మద్య నిషేధాన్ని మీరు డిస్కరేజ్ చేస్తున్నట్లా లేక ప్రోత్సహిస్తున్నట్లా అనేది ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను. ఈ రోజు ఐ.ఎం.ఎఫ్.ఎల్. కాని, బెల్ట్ షాపులు కాని, బార్లు నిర్వహణ కాని నిరుద్యోగులకు ఇవ్వబోతున్నామని చెప్పారు. ఇదేనా యువతకు మీరు చూపించవలసిన ఉపాధి అని అడుగుతున్నాను.

దేశాభివృద్ధిలో భాగస్వామ్యం వహించవలసిన యువతకు బీర్లు, బార్ షాపులు ఓపెన్ చేసి ఉపాధి కల్పిస్తామా, ఆ రకంగా వారి సమస్య పరిష్కరిస్తామా అని నేను ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. ఆ రకంగా నిరుద్యోగ సమస్యను పరిష్కారం చేస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమో ప్రభుత్వం ఆలోచించుకోవలసిన అవసరం వుంది.

ఆడిన మాట తప్పడం కాంగ్రెస్ పార్టీకి కొత్తేమీ కాదు. ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన పలు హామీలకు బడ్జెట్‌లో చోటు లేకపోవడమే అందుకు తాజా నిదర్శనంగా చెప్పుకోవచ్చు. గత ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు నుంచి రుణాలను తెచ్చుకుందని విమర్శించారు. గతంలో తెలుగుదేశం పార్టీ ఇచ్చిన కమిట్‌మెంట్స్ విషయంలో మీరు ఏ రకమైన పంథాను అనుసరించబోతున్నారో చెప్పాలని కోరుతున్నాను. పెరుగుతున్న రుణ భారాన్ని తగ్గించడానికి ఏ రకమైన చర్యలు తీసుకోబోతున్నారనేది కూడా మీరు స్పష్టం చేయాలని కోరుతున్నాను. ఈ ఆర్థిక సంవత్సరం చివరకు ఆ రుణ భారం మరింత పెరిగే ప్రమాదముంది. మన అప్పు గత ప్రభుత్వ హయాంలో రు.57000 కోట్లు అయితే, ఈ ఆర్థిక సంవత్సరాంతానికి అది రు.67000 కోట్లకు పెరుగుతుంది. ఏ రాష్ట్ర అభివృద్ధికైనా నిధుల సమీకరణ అత్యంత ప్రధానమైన విషయం.

ఈ రోజు ఖాయిలా పడిన పరిశ్రమలను పునరుద్ధరించడానికి ప్రభుత్వం ఏ రకమైన చర్యలు తీసుకుంటుందో ఆలోచించాలి. ఈ బడ్జెట్‌లో పన్నులు వేయలేదు. భవిష్యత్తులో పన్నులు వేయబోమని మీరు స్పష్టంగా చెబుతారా అనేది వివరించవలసిన అవసరం వుంది. హైదరాబాదు నగరానికి సంబంధించి, ఎం.సి.హెచ్.కు రావలసిన వృత్తి పన్నులు కాని, ఎంటర్‌టైన్‌మెంట్ పన్నులు కాని, ఆస్థి పన్నులు కాని, ఆస్థి పన్నులలో వాటా కాని ఇచ్చే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కోత విధించింది. ఈ బడ్జెట్‌లో వృత్తి పన్ను, ఆస్థి పన్ను వగైరాకు సంబంధించి, హైదరాబాదు నగరానికి రావలసిన వాటిలో రు.50 కోట్ల మేరకు కోత విధించడం జరిగింది.

ఈ రోజు హైదరాబాదు నగరానికి పెద్దఎత్తున ప్యాకేజ్ ప్రకటించవలసిన అవసరం వుంది. ఎక్కడ చూసినా హైదరాబాదు నగరంలో అపార్ట్‌మెంట్స్ పెరిగిపోతున్నాయి. గ్రామీణ ప్రాంతాల నుంచి హైదరాబాదు నగరానికి వేలాది మంది వస్తున్నారు. హైదరాబాదు నగరాన్ని అభివృద్ధి చేయవలసిన బాధ్యతను మునిసిపల్ కార్పొరేషన్ మీదే ఒదిలివేయకుండా ప్రభుత్వ పరంగా అన్ని రకాలైన సహాయ సహకారాలను ఇవ్వవలసిన అవసరం వుంది.

ఈ రోజు జంట నగరాలలోని 60 లక్షల మంది జనాభాలో 15 లక్షల మంది మురికి వాడలలో నివసిస్తున్నారు. అందులో సుమారు 2000 మురికివాడలు హైదరాబాదులో వున్నాయి. అందులో 810 మురికి వాడలను ప్రభుత్వం గుర్తించింది. అనేకమైన బస్తీలు పేదలు నివసించేటటువంటివి వున్నాయి. హైదరాబాదు నగరంలో 60 లక్షల మంది జనాభా వుండగా, ఈ పరిస్థితులలో పెద్దఎత్తున వలస వస్తున్న ప్రజానీకాన్ని ఆదుకోవడానికి నిధులను పెంచవలసిన అవసరం వుంది. ఎం.సి.హెచ్.కు న్యాయంగా రావలసిన రు.200 గ్రాంట్‌ను ఈ బడ్జెట్‌లో ఇవ్వవలసిన అవసరం వుంది.
మ.1.20

ఈనాడు ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీల గురించి బడ్జెట్‌లో చెప్పారు. మొత్తం 2.50 లక్షల ఖాళీలు ఉన్నాయి. భర్తీ చేస్తామని చెప్పారు. నేను తెచ్చిన వివరాలు చదువుతాను. మొత్తం చూస్తే, 1,10,000 ఎన్.జి.వో పోస్టుల ఖాళీలు ఉన్నాయి. 25,000 గెజిటెడ్, 50,000 నాలుగవ తరగతి ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయి. 19,000 ఉద్యోగాలు ట్రాన్స్‌కో, జన్‌కోకి సంబంధించినవి ఉన్నాయి. 6,400 పోస్టులు నీటిపారుదల శాఖలో ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్‌లో ఖాళీలు ఉన్నాయి. ఈ రోజు విద్యా వాలెంటీర్లకు శిక్షణఇస్తే, 58,000 పోస్టుల వరకూ ఖాళీలు ఉన్నాయి. రెవెన్యూ శాఖలో 19,000 పోస్టులు ఖాళీలు ఉన్నాయి. ఆరోగ్య శాఖలో 12,000 పోస్టులు, శిశు సంక్షేమ శాఖలో 2,500 పోస్టులు, పశు సంవర్ధక శాఖలో 3,000 పోస్టులు, వాణిజ్య పన్నుల శాఖలో 4,000 పోస్టులు, తిరుమల తిరుపతి దేవస్థానంలో 3,000 పోస్టులు, ఆర్.టి.సిలో డ్రైవర్స్ కాకుండా 1,500 పోస్టులు ఖాళీలున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పదవీ విరమణ చేసిన ఉద్యోగుల సర్వీసులను వినియోగించుకోమని చెబుతూ నిన్నటిరోజున డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో ఎక్స్‌టెన్షన్ ఇవ్వడం జరిగింది. రిటైర్ అయిన వ్యక్తి సర్వీసులు ప్రభుత్వ శాఖల్లో వినియోగించుకోమని ప్రకటిస్తూనే నిన్నటిరోజున ఎక్స్‌టెన్షన్ ఇవ్వడం జరిగింది. సదరు ఆర్డర్ కాపీని పంపిస్తున్నాను. ఈనాడు రాష్ట్రంలో మహిళలు చైతన్యవంతులయినారు, వారి హక్కులను పరిరక్షించే బాధ్యత ప్రభుత్వం మీద ఉంది.

ఈనాడు, రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉంది. ఇక్కడి మంత్రులు, కేంద్ర మంత్రులు ఆరు నెలల్లో తెలంగాణా సమస్యని పరిష్కరిస్తామని చెప్పారు. అందుకు సంతోషమే. రోశయ్యగారు ప్రవేశపెట్టిన బడ్జట్ ఇదే ఆఖరని అంటున్నారు. ఇది చాలా విచారకరమయిన విషయం. రోశయ్యగారిపై జాలి కలుగుతోంది. 8 నెలల బడ్జట్ మాత్రమే పెట్టారు. ఇంకొ 6, 8 నెలల్లో తెలంగాణా వస్తుందని, ఇటు రాష్ట్ర మంత్రులు, అటు కేంద్ర మంత్రులు అంటున్నారు. అందుకే అలా మాట్లాడవలసివచ్చింది. ఆ రకంగా అయితే పూర్తి స్థాయిలో బడ్జట్ పెట్టడానికి అవకాశం లేదు. చిన్న బడ్జట్ పెట్టడం జరిగింది, పాపం రోశయ్యగారు. మా మిత్రులు చెప్పినట్లు ప్రత్యేక తెలంగాణా ఎంతో దూరం లేదు. ఒక వేళ రాష్ట్రం విడిపోతే ఆంధ్రప్రదేశ్‌కి

ఎవరు ముఖ్యమంత్రి అవుతారో, రోశయ్యగారు ముఖ్యమంత్రి అవుతారా, లేక ఆయన ఆర్థిక శాఖామంత్రి అవుతారా? అప్పుడు రాజశేఖరరెడ్డిగారు రాయలసీమకే పరిమితం అవుతారా, అది వారికే వదిలివేస్తున్నాము. వారి భవిష్యత్తును వారే ఆలోచించుకోమనండి. ఆ శక్తి వారికి ఉంది. మేము జోక్యం చేసుకోవడం లేదు. వారి మిత్రపక్షాలైన టి.ఆర్.ఎస్, తెలంగాణా రావాలని అనేక రకాలుగా చెబుతున్నారు. తొందరగా వారు ఆలోచన చేయవలసిన అవసరం ఉంది. ఒకవైపు టి.ఆర్.ఎస్‌వారు రక్తపాతం అంటున్నారు , అంతర్‌యుద్ధం వస్తుందని అంటున్నారు, తలలు ఎగిరిపోతాయని అంటున్నారు. ఆ ప్రకటనలు చూసిన తరువాత రక్తపాతం ఏ స్థాయిలో ఉంటుందోనని, అంతర్‌యుద్ధం ఎప్పుడు వస్తుందోఅని, ఎవరి తలలు ఎగిరిపోతాయోనని ఈ రోజు ప్రజలంతా ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ఎదురుచూస్తున్నారు. ఈ రోజు హైదరాబాదులో భూమి ధరలు కూడా పడిపోయాయని అంటున్నారు.

( అంతరాయం )

ఈనాడు ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేకంగా, తెలంగాణా విడిపోయి ప్రత్యేక రాష్ట్రం వస్తే, ఆంధ్రప్రదేశ్ బడ్జట్‌కి సంబంధించి .....

( డా. జి. విజయ రామారావుగారు లేచి సంధర్భోచితంగా మాట్లాడాలిఅని అనసాగారు. )

*శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి: మేము రక్తపాతం చేస్తామని, తలలు ఎగిరిపోతాయని అనలేదు. మా మీద దుర్మార్గమైన ఆరోపణలు వారు చేస్తున్నారు. మూడున్నర సంవత్సరాలుగా తెలంగాణా ఉద్యమంలో లక్షలాది ప్రజలను మేము కదిలించాం. ప్రతి ఒక్కరూ చూశారు, మీరూ చూశారు, వారూ చూశారు. చట్టానికి వ్యతిరేకంగా, ఒక్క ఇన్సిడెంట్ హింసాత్మకమయిన సంఘటన ఎక్కడయినా జరిగిందా?మేము అలా చేయలేదు. తెలంగాణా ఆరు నెలల్లో వస్తుందని అంటున్నారు. బడ్జట్‌లో ఫలానావి చేస్తామంటున్నారు. వారేమో ఎన్నికల ముందు చెప్పినవి ఇది చేయలేదు, అది చేయలేదుఅని అంటున్నారు. నేను ఒకటి చెప్పదలచాను.

‘ ఆడిన మాటను తప్పిన వాడిని
గాడిద కొడకా యని తిట్టగ
వీడా? నా కొడుకని
గాడిద ఏడ్చెన్.

పనికి మాలిన వాన్ని తన కొడుకని తిట్టారని గాడిద బాధ. అంటే ఇది ప్రధన ప్రతిపక్షానికి ప్రధానంగా వర్తిస్తుంది. అప్పుడు వారేమీ మాట్లాడారు? ఎన్ని వాగ్దానాలు చేశారు? ఎన్ని అమలు చేశారు? రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం వచ్చి రెండు నెలలు కూడా పూర్తి కాలేదు. పెళ్లయిన తెల్లారే పిల్లలు పుట్టలేదని అడిగినట్లుంది. పిల్లలు పుట్టడానికి కూడా తొమ్మిదిన్నర నెలల సమయం కావాలి. పిల్లలు పుట్టకపోతే అప్పుడు అడగాలి. అధికారంలోకి వచ్చి రెండు నెలలు కాలేదు. అప్పుడే ఇది కాలేదు, అది కాలేదని అంటే ఎలా?

శ్రీ జి. కిషన్‌రెడ్డి: ఆ సూచన నాకు కాదు, వారి నాయకులకి చెప్పుకోవాలి. 4 నెలలు, 6 నెలలు అడిగారు. వారే చెప్పారు. ప్రసవానికి 9 నెలలు పడుతుంది. ఆ విషయం వారి నాయకులకి చెప్పుకోవాలి. తెలంగాణాఅనేది మేము అనలేదు. వారే అన్నారు. ఈ రోజు హైదరాబాదులో భూమి రేటు పడిపోతోంది.

* An asterisk before the name indicates confirmation by the Member.

( డా. జి. విజయరామారావుగారు లేచి మాట్లాడసాగారు )

లౌకికవాదం నిలబడడం కోసం టిఆర్ఎస్., కాంగ్రెస్, కమ్యూనిష్టు కలిసి రావడంతో మూడు పక్షాలు ఈ సిద్ధాంతాలతో ముందుకు వచ్చారు. లౌకికవాదం రక్షించుకోవడం కోసం కమ్యూనిష్టు వారు ప్రత్యేక తెలంగాణా రావాలని సమర్థిస్తున్నారా? తెలంగాణా రావాలంటే వామపక్షాలు సమర్ధించాలని గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డిగారు అంటున్నారు. అంతా గందరగోళంగా ఉంది. ఈనాడు రాష్ట్ర ప్రజానీకాన్ని మరింత గందరగోళంలో నెట్టేస్తున్నారు. తెలంగాణా కోసం టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు త్యాగం చేయాలని అంటున్నారు.

( అంతరాయం )

విజయరామారావుగారు ఏదో మాట్లాడుతున్నారు. ఆయన మంత్రి అయినారు. తెలంగాణాని తీసుకురమ్మంటున్నాను. ప్రజలు అడుగుతున్నారు. ఆరు నెలల్లో, లేనట్లయితే ప్రజలే చెబుతారు. ఎందుకు వారు తొందర పడుతున్నారో తెలియడం లేదు.

(కాంగ్రెస్ పార్టీ వైపు నుండి తీవ్ర అంతరాయం )

ఈనాడు కాంగ్రెస్‌పార్టీవారు 9 సంవత్సరాలు అధికారంలో లేకపోయినా కూడా ఆ పార్టీ తీరు మారలేదు. అధికారంలోకి రాగానే ఈ పద్ధతులు వస్తున్నాయి. ఆలోచించవలసిన అవసరం ఉంది. తెలుగుదేశం ప్రభుత్వం ప్రపంచబ్యాంక్ చేతుల్లో కీలుబొమ్మఅని వామపక్షాల మిత్రులు అప్పుడు అన్నారు. అయితే ఇప్పుడు పెట్రోలు, డీజిల్, గ్యాస్‌ధరలు పెంచినప్పుడు ఎందుకు విమర్శించడం లేదు. రాజశేఖరరెడ్డిగారు, తెలుగుదేశం బి.జే.పి పార్టీలు ప్రతిపక్షాలనీ మిగిలిన వారంతా తమ పక్షమని వారనుకుంటే చాలా పొరపాటు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, ప్రత్యేకంగా ముఖ్యమంత్రిగారికి టిడిపి.,బిజెపి శత్రువులు కాదు. మేము రాజకీయ ప్రత్యర్థులం. రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వానికి మా పార్టీ నుండి ముప్పు లేదు. వారి వెనక బెంచీల నుండి ఏ రకంగా రోజూ మాట్లాడుతున్నారో, ఏ రకంగా వస్తుందో ఒక్కసారి ఆలోచించాలి. వారు ఐదు సంవత్సరాలు పరిపాలించాలి. వారు పోరాటం చేసి ఈనాడు అధికారంలోకి వచ్చారు. 5 సంవత్సరాలు వారు పరిపాలన చేయాలి. వారి ట్రెజరీ బెంచీల నుండి ఏ రకంగా గుసగుసలు వినపడతాయో ఒక్కసారి చూడమనండి.

57 సంవత్సరాల్లో 42 సంవత్సరాలు కేంద్రంలో, రాష్ట్రంలో వారే అధికారంలో ఉన్నారు. మైనారిటీలపట్ల, వారి సంక్షేమంపట్ల చిత్తశుద్ధితో ఏ రోజూ వారు లేరు. వారిని వోట్‌బ్యాంక్ క్రింద వాడుకున్నారు. ఏ రోజూ అభివృద్ధి కోసం ఈ ప్రభుత్వం ప్రయత్నం చేయలేదు. ఎన్.డి.ఏ ప్రభుత్వంలో వాచ్‌పేయిగారి నాయకత్వంలో 5 సంవత్సరాలు అంటే అహమ్మదాబాద్ సంఘటన తప్ప మత కల్లోలాలు ఎక్కడా జరగలేదని మనవిచేస్తున్నాను. ఇప్పుడు ఎన్నికల అనంతరం రాష్ట్రంలో హింసాకాండలు జరుగుతున్నాయి. ముఖ్యంగా అనంతపురం జిల్లాలో హింసా రాజకీయాల గురించి మొన్ననే మాట్లాడడం జరిగింది. రాజకీయాలకు అతీతంగా మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. ఏ పార్టీ హింస చేస్తున్నప్పటికీ, ఎవరు ప్రోత్సహిస్తున్నప్పటికీ ఆ హింసకు ఫుల్‌స్టాప్ చెప్పవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. హింస కారణంగా ఏమీ సాధించలేము. తెలుగుదేశం కార్యకర్తలు చనిపోతున్నారుఅని బాధ పడుతూ ఉంటే మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. హింసను అరికట్టవలసిన అవసరం ఉంది.

మ.1.30

ఈ రోజు కాంగ్రెస్ వారి ఎన్నికల ప్రణాళికను చూస్తే, ఎస్.సి. ఎస్.టి., బి.సి. మైనారిటీలకు ప్రత్యేకమైన పథకాలను రూపొందిస్తున్నామని అన్నారు. కాని సరైన పద్ధతిలో రూపొందించలేకపోయారు. మహిళా సాధికారత విషయంలో ప్రకటించాము.

ఈ విషయాలపై వారు చెప్పాల్సి ఉంది. తెలంగాణా విషయంలో అయోమయమైన, గందరగోళ పరిస్థితుల్లో మీరు ఉన్నారు. అసలు ఈ ప్రభుత్వ వైఖరి ఏమిటి? రాష్ట్రంలో ఆరుగురు తెలంగాణా రాష్ట్ర సమితి మంత్రులు ఉన్నారు. టి.ఆర్.ఎస్. ఏకైక లక్ష్యం తెలంగాణా రాష్ట్రం సాధించడమే అని చెప్పి ఆంధ్ర ప్రదేశ్‌లో ఉద్యమం ప్రారంభించడం జరిగింది. ఇటువంటి టి.ఆర్.ఎస్. మీ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంది. ముఖ్యమంత్రిగా, ప్రభుత్వాధినేతగా ఉన్న మీరు, తెలంగాణాను 9 మాసాల్లో తీసుకు వస్తారా? ఆలోచన చేయాలని కోరుతున్నాను. పుష్కర నిధులపై మీ ఆలోచన ఏమిటి? ఖాళీగా ఉన్న ఉద్యోగాలపై స్పష్టమైన ఆలోచన చేయాలని కోరుతున్నాను. స్థానిక సంస్థలకు అధికారాల బదలాయింపుపై మీ ఆలోచన ఎమిటి? ఇవన్నీ మీరు చేయడం లేదని నేను అనడం లేదు. మీ వైఖరిని స్పష్టం చేయాలని కోరుతున్నాను. ఎన్నికల ముందు చక్కెర ఫ్యాక్టరీల గురించి ఒక విషయం చెప్పి, నేడు మరో విధంగా చేస్తున్నారు. నక్సలైట్స్‌తో చర్చల విషయంలో స్పష్టత ఉండాల్సిన అవసరం ఉంది. నక్సలైట్స్ విషయంలో ప్రభుత్వం తీసుకొంటున్న అన్ని చర్యలకు మేమూ సహకరిస్తాము. కానీ, నక్సలైట్స్ ఎన్నికల్లో ఎదో, సహాయం చేశారని, అందుకే, ఏదో ప్రయత్నం చేస్తున్నామన్న ధోరణి మంచిది కాదు. చిత్తశుద్ధితో చర్చలు జరపాలని కోరుతున్నాను. ఈనాడు, జిల్లా ప్రణాళికా సంఘాలు అయోమయంలో ఉన్నాయి. రైతుల ఆత్మహత్యలు, బి.సి.ల సంక్షేమం, తదితర అంశాల్లో ప్రభుత్వం అయోమయ స్థితిలో పనిచేస్తోంది. మౌలిక విషయాలపై మీరు ప్రజలను ఎక్కువ రోజులు మోసం చేయలేరు. మౌలిక విషయాల్లో, తెలంగాణా విషయంలో, నక్సలైట్స్ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో చేయాల్సిందిగా కోరుతున్నాను. బడ్జెటులో మార్పు చేయాలనుకొంటే చేయాలని కొరుతున్నాను. మీరు ఇచ్చిన ఈ అవకాశానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

•శ్రీ కొమిరెడ్డి రాములు :- అధ్యక్షా, ప్రజాహిత బడ్జెటును ఆర్థిక మంత్రి శ్రీరోశయ్య గారు, Dr. రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వంలో ప్రవేశ పెట్టినందుకు మద్దతు తెలియజేస్తున్నాను. అన్ని విషయాలు సభ్యులు మాట్లాడారు. నేను ఒక నాలుగు విషయాలు చెపుతాను. కరీంనగర్ నియోజక వర్గం లోక్ సభ సభ్యుడు, కేంద్రమంత్రి అయిన, శ్రీ చంద్రశేఖరరావు గారి ఇంటిలో మా జిల్లా శాసనసభ్యులం, అధికారులం సమావేశం కావడం జరిగింది. కరీంనగర్ జిల్లా లో గత మూడు నాలుగు సంవత్సరాలుగా జరిగిన అభివృద్ధి పనులను రెవ్యూ చేయడం జరిగింది. ఆ రెవ్యూలో నా నియోజకవర్గమైన మెట్‌పల్లిలో కేవలం 5 రోడ్లను మాత్రమే వేయడం జరిగిందని, మిగతా ప్రాంతాల్లో డబుల్ డిజిట్‌లో రోడ్లు వేయడం జరిగిందని తెలియ వచ్చింది. బ్యాక్‌వర్డ్ నియోజకవర్గమైన నా నియోజకవర్గానికి అన్యాయం జరిగిందని ఆ రెవ్యూలో స్పష్టమైంది. ఇక్కడ మాట్లాడిన ప్రతి శాసనసభ్యుడు మా ప్రాంతానికి ఇది కావాలి, ఆ ప్రాంతానికి ఇది జరగాలని చెప్పారు. బడ్జెటు కేటాయింపులు ఎక్కడా తగ్గించవద్దని చెప్పారు. గత ప్రభుత్వంలో నా నియోజక వర్గానికి చాలా అన్యాయం జరిగింది. నేను ఆర్థిక మంత్రి గార్ని కోరేదేమంటే, అలకేషన్స్ చేసేప్పుడు ఒక స్పెషల్ ప్యాకేజీని నా నియోజకవర్గానికి ఇచ్చి అభివృద్ధి చేయాలని విన్నవిస్తున్నాను. గత సంవత్సరం బడ్జెటులో ఎక్కడైతే అన్యాయం జరిగిందో ఆ ప్రాంతాలను చూసి, డబ్బు ఎక్కువగా కేటాయించి అభివృద్ధి పనులు చేయాలని కోరుతున్నాను. పోయిన ప్రభుత్వంలో మనకు కేంద్ర మంత్రి ఉన్నాడు కదా అని , ఆనాడు ఎందుకు అన్యాయం జరిగిందని రత్నాకరరావు గారు వెనక నుండి అంటున్నారు. అన్యాయం జరిగిందని నిన్న కేంద్ర మంత్రి చంద్రశేఖరరావు గారి చంద్రశేఖరరావు గారి దగ్గర జరిగిన సమావేశంలో స్పష్టమైంది. కాబట్టి నా మెట్‌పల్లి నియోజక వర్గానికి న్యాయం చేయాలని కోరుతున్నాను.

మెదక్ జిల్లా , సింగూరు ప్రాజెక్టు నుంచి నీటిని పూర్తి గా జిల్లా సాగు,త్రాగు నీటి కోసం వినియోగించేట్లు చూడాలి. ఈ బడ్జెటులో కొంత ఎక్కువ ప్రొవిజన్ పెట్టి సింగూరు ప్రాజెక్టు నిటిని మెదక్ వారికే సాగు, త్రాగు నీటి కోసం ఇవ్వాలని కోరుతున్నాను.

అక్బరుద్దీన్ ఓవైసి గారు చాలా విషయాలు చెప్పారు. హోం శాఖకి సంబంధించిన అలకేషన్స్‌పై చెప్పారు. హోం అలకేషన్స్‌లో రూ.1568.85 కోట్లు పెట్టారు. పోయిన సంవత్సరం రూ.1343.54 కోట్లు పెట్టారు. నేను ఆర్థిక మంత్రి గార్ని అడిగేదేమంటే, పోయిన ప్రభుత్వంలో మొత్తం తెలంగాణా ప్రాంతం రక్తసిక్తమైపోయింది. ఎన్‌కౌంటర్స్ లో ఎక్కువ మంది

• An asterisk before the name indicates confirmation by the Member.

చనిపోవడం జరిగింది. హింస జరుగుతుంటే పోలీసుల అవసరం ఉండేది. అందుకని బడ్జెటు కూడా ఎక్కువ అవసరం ఉండేది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం, నక్సలైట్స్‌తో చర్చలు జరపడానికి ఇనీషియేటీవ్ తీసుకొన్నారు. ఇంత పెద్ద allocation అవసరం లేదు. పోలీసు వెల్ఫేర్‌పైన, సాలరీస్‌కి ఎక్కువ చేయాలని కోరుతున్నాను. నేడు ఎటువంటి ప్రభుత్వం వచ్చిందంటే, హింసను పూర్తిగా విడనాడి, శాంతియుతంగా సమస్యలను పరిష్కరించి, చర్చల ద్వారా నక్సలైట్ల సమస్యలను పరిష్కరించే ప్రభుత్వం వచ్చింది. ఈ బడ్జెటుని పోలీసు వెల్ఫేర్‌పై, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ పై వినియోగించాలని తెలియజేస్తున్నాను. గత ప్రభుత్వ హయాంలో ప్రొద్దున్నే పేపర్ చూస్తే, నక్సలైట్స్‌తో ఎన్‌కౌంటర్, కొంత మంది నక్సలైట్స్ చనిపోయారు, అలాగే పోలీసు అధికారలు చనిపోయారు అనే వార్తలు వచ్చేవి. అప్పుడు పోలీసుల అవసరం ఉండేది. శాంతి చర్చలు చేసినందుకు ప్రభుత్వాన్ని, నక్సలైట్స్‌ని అందర్ని అభినందిస్తున్నాను. హింసకి స్వస్థి చెప్పాము. కాబట్టి, బడ్జెటు allocation విషయంలో ఆర్థిక మంత్రి గారు ఆలోచించాలని కోరుతున్నాను.

కరీం నగర్ జిల్లాలో 56 సంవత్సరాల నుండి రైల్వే లైన్ లేదు. కరీంనగర్ నుండి నిజామాబాద్ వయా మెట్‌పల్లి రైల్వే లైన్ కావాలని అడిగాము. రోశయ్య గారు నిన్న సాయంత్రం ప్రధాన మంత్రి గారు వస్తే, ఈ ప్యాకేజీ కావాలని ఆల్ పార్టీ డెలిగేట్స్ ద్వారా పెట్టి సాంక్షన్ చేయాలని కోరారు. రోశయ్య గార్ని అభినందిస్తున్నాను. కరీంనగర్ నుండి నిజామాబాద్ వయా మెట్‌పల్లి రైల్వే లైన్‌ని ధృడ సంకల్పంతో పూర్తి చేయాలని మనవి చేస్తున్నాను.

మా నియోజకవర్గానికి అనేక సంవత్సరాల నుండి అన్యాయం జరుగుతూ వచ్చింది. బీహార్‌కి ఇలాగే అన్యాయం జరిగినప్పుడు ఒక ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చి చేశారు. అదే విధంగా ఆర్థిక శాఖ మంత్రి గారు మా మెట్‌పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ఆర్థిక సంవత్సరంలో ఒక మెడికల్, ఒక ఇంజనీరింగ్ కాలేజీలను ఇవ్వాలని కోరుతున్నాను. పోయిన ప్రభుత్వం మెట్‌పల్లి బ్యాక్‌వర్డ్ రీజియన్ అని, నక్సలైట్ ఎఫెక్టెడ్ రీజియన్ అని ఒక ఇంజనీరింగ్ కాలేజీని సాంక్షన్ చేసింది.
మ. 1.40

చేసిన తర్వాత మెట్‌పల్లిలో, తిరుమల ఇంజినీరింగ్ కాలేజీ మొదలైంది. రూరల్ ఏరియాలో పెద్ద ఎత్తున స్టూడెంట్స్ రారని, ఎక్కువ డొనేషన్స్ ఇవ్వలేరని, కాపిటేషన్ ఫీజ్ ఇవ్వలేరన్న దురుద్దేశంతో ఆ కాలేజీని తమకు ఇవ్వవలసిందిగా హైద్రాబాదుకు మార్చవలసిందిగా కోరుతూ ఒకతను వెంటనే చంద్రబాబు నాయుడుగారి వద్దకు వెళితే ఆయన తమ పార్టీకి చెందిన వ్యక్తి అని అతనికి లాభం చేయాలని ఆ కాలేజీని తీసుకు వచ్చి హైదరాబాద్‌కు బదిలీ చేశారు. మెట్పల్లి, కోరుట్ల మధ్యలో ఉన్న ఇంజనీరింగ్ కాలేజ్ , Rural-Naxalite area ప్యాకేజ్‌లో వచ్చిన దానిని ఇక్కడ హైదరాబాద్‌కు మార్చారు. దానిని తిరిగి మెట్పల్లిలో వేయండి. లేదా ఒక కొత్త కాలేజీనయినా సరే మెట్‌పల్లికై అనౌన్స్ చేయవలసిందిగా కోరుతున్నాను.

కరీంనగర్ ప్రాంతంలో యూనివర్శిటీ వస్తుందని , తెస్తామని ప్రతి గవర్నమెంట్ చెబుతూనే ఉంది. ఒక యూనివర్శిటీని ఈ బడ్జెట్‌లో అక్కడ తేవాలని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. అలాగే మెట్‌పల్లిని రెవెన్యూ డివిజినల్ హెడ్ క్వార్టర్‌గా మార్చి ఆర్డీవో ఆఫీసును నెలకొల్పాలని కోరుతున్నాను, తర్వాత ఇక్కడ ఒక సబ్ కోర్టును వేయవలసిందిగా కూడా మీ ద్వారా మనవి చేస్తున్నాను.

అన్నింటికంటే ముఖ్యమైన సమస్య మా ప్రాంతంలో త్రాగు నీటి సమస్య. సిద్దిపేట స్కీం అనే స్కీం ఒకటి ఉంది . చంద్రశేఖర రావు గారు ఎమ్ఎల్ఏగా ఉన్నపుడు కరీంనగర్ నుండి నీటిని ఈ స్కీముకు తీసుకుపోయి ఒకే టాప్‌తో మొత్తం గ్రామాలన్నింటికీ నీరు పారే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేశారు. రెవ్యూ కమిటీలో కరీం నగర్‌లో జిల్లా రెవ్యూ చేసి మెట్‌పల్లి, సిద్దిపేట నియోజకవర్గ గ్రామాలన్నింటికి ఈ విధంగా త్రాగునీరివ్వాలని నిర్ణయం తీసుకున్నారు. అది మొత్తం కరీంనగర్‌కు

వర్తిస్తుంది. ఇది మెట్పల్లి నుంచి మొదలవుతుంది. ఈ బడ్జెటులో దీనిని తీసుకుని, స్పెషల్ ప్రొవిజన్ పెట్టాలి. మొత్తం కరీం నగర్‌లో ఉన్న 13 నియోజక వర్గాలకు సిద్ది పేట స్కీం ద్వారా అన్ని గ్రామాలకు త్రాగు నీరు ఇచ్చే అవకాశం కల్పించాల్సిందిగా తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

ముఖ్య మంత్రి గారు మొన్న చేవెళ్ల వెళ్లినపుడు అక్కడ ఒక డిగ్రీ కాలేజీని ఇచ్చారు. నేను ముఖ్యమంత్రి గారిని మాకు మెట్పల్లిలో అటువంటి కాలేజీని ఇవ్వవలసిందిగా కోరాను. మా కలీగ్ శశిధర్ రెడ్డి గారి నియోజక వర్గంలో కూడా ఇటువంటి కోరాను. మెట్పల్లి నియోజక వర్గంలో ఒకటి, శశిధర్ రెడ్డి గారి నియోజక వర్గంలో ఒకటి చొప్పున రెండు కాలేజీలను మాకు ఇవ్వవలసిందిగా తమ ద్వారా మనవి చేస్తున్నాను. అలాగే ఒక మహిళా కాలేజీని మెదక్ నియోజక వర్గంలో , మెట్పల్లిలో ఒకటి ఇవ్వవలసిందిగా మనవి చేస్తున్నాను.

ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనార్టీల వెల్ఫేర్ చూసే ఈ ప్రభుత్వం డా . వైఎస్. రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం రెడ్యానాయక్ గారి ద్వారా ఒక అనౌన్స్‌మెంట్ ద్వారా ఎంతమంది ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనార్టీలు హాస్టల్స్‌లో అడ్మిషన్స్ కొరకు వచ్చినా వారందరికీ అడ్మిషన్స్ ఇస్తామని చెప్పారు. అందులో ఎటువంటి డిలే చేయమని చెప్పారు. వారందరికీ అడ్మిషన్స్ ఇచ్చే విధంగా వెంటనే నిర్ణయం తీసుకోవలసిందిగా కోరుతున్నాను. గత ప్రభుత్వం ఉన్నప్పుడు ఈ విధంగా జరగలేదు. ఇది కొత్త ప్రభుత్వం . ఈ ప్రభుత్వం దీనిని వెంటనే చేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

మెట్పల్లి వద్ద దబ్బా చెరువు వద్ద S.R.S.P. రిజర్వాయరును ఏర్పాటు చేసి అక్కడ నుంచి త్రాగు నీటి సదుపాయాన్ని ఇస్తామన్నారు. మెట్‌పల్లి నియోజకవర్గ గ్రామాలన్నింటికి త్రాగునీరు అందుకు గాను తగు చర్యలు తీసుకోవాలని తమ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ప్రజా హితమైన బడ్జెట్‌ను చేసిన ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఇది రైతు రాజ్యం, రామ రాజ్యంగా కొనసాగాలని కోరుకుంటున్నాను. వీకర్ సెక్షన్స్‌ను, రైతులను, ఇతరులను అందరినీ ఆదుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. రైతులకు ఉచితంగా కరెంటు ఇచ్చినందుకు Dr. రాజశేఖరరెడ్డి గారికి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రుణాలను మాఫీ చేయడం గొప్ప విషయం . For the first time, we have seen the Electric consumer going to jail for no fault ఎలక్ట్రిసిటీ డ్యూస్ డీఫాల్ట్ అనో, డ్యూస్ అనో బీదలను జైలుకు పంపిన ప్రభుత్వం కేవలం తెలుగు దేశం ప్రభుత్వమే. లక్షల లక్షలు, కోట్లకు కోట్లు అప్పులు ఉన్నా కానీ జైలుకు ఈ దేశంలో ఎప్పుడూ ఎవరూ పోలేదు. కేవలం ఎలక్ట్రి సిటీ కొరకు, బిల్స్ పే చేయనందుకు చాలామందినీ జైలుకు పంపిన ఘనత టిడిపి ప్రభుత్వానిదే. బషీర్ బాగ్‌లో ఎలక్ట్రిసిటీ చార్జీలను తగ్గించవలసిందిగా ధర్నాలు చేసినప్పుడు జరిగిన సంఘటన గురించి మీకు తెలుసు. గత ప్రభుత్వం మాత్రమే ఆ విధంగా అన్యాయం చేసిందని మీ ద్వారా సభ దృష్టికి తెస్తున్నాను.

రైతులకు కంటిన్యూస్‌గా ఎలక్ట్రిసిటీని సరఫరా చేయాలి. విత్తనాలు సరైన వాటిని ఇవ్వడానికి, గిట్టుబాటు ధర ఇవ్వడానికి మార్కెటింగ్ వ్యవస్థను సరి చేయాలి. ముఖ్యంగా వ్యవసాయ శాఖా మంత్రి గారు ఇక్కడే ఉన్నారు. వారు వ్యవసారు రంగంలో అభివృద్ధి చేస్తామని చెబుతున్నారు. ఫార్మింగ్‌లో సైంటిఫిక్ ఫార్మింగ్ తేవాలి. మెడిసినల్ ప్లాంట్స్, ఎక్కువ ఆదాయం తెచ్చే పంటలు రైతులకై తీసుకు రావాలి. వాటిని రైతులు ఉపయోగించేలా చేసి వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పంథాలో నడిపించి రాష్ట్రాన్ని , రాష్ట్రంలోని రైతులను, వీకర్ సెక్షన్స్ ప్రజలందరినీ అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మళ్లీ ఒకసారి గౌ. రోశయ్య గారికి, డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారికి , ఆయన క్యాబినెట్ కలీగ్స్ అందరినీ అభినందిస్తూ నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను. నమస్కారం .

శ్రీ యు.పురుషోత్తం రెడ్డి(రామన్నపేట్) : అధ్యక్షా, రోశయ్య గారు వారికి ఉన్న విశేషానుభవాన్ని రంగరించి , చాలా కష్టపడి తయారు చేసినటువంటి బడ్జెట్ ఇది. గౌ. రాజశేఖర్ రెడ్డి గారు , ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అన్నింటినీ నెరవేర్చడానికి , తూచా తప్పకుండా ప్రజల అభీష్టం మేరకు తయారు చేసిన బడ్జెట్ ఇది. ఈ బడ్జెట్ వల్ల అన్ని తరగతుల ప్రజలకు ఊరట కలిగింది.

నేను ప్రతిపక్ష నాయకుడు మాజీ ముఖ్యమంత్రి గారి ఉపన్యాసాన్ని ఆసాంతం శ్రద్ధగా విన్నాను. ఆయన 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసిన అశేషానుభవం ఉన్న వ్యక్తి. ఏదో కొంతయినా మార్పు వస్తుందేమోనని, కాలానుగుణంగా వారు మాట్లాడతారని అనుకున్నాను. కానీ ఆయన ఉపన్యాసం విన్న తర్వాత మునుపటికంటే కూడా అధ్వాన్నమైన పరిస్థితిలా అనిపించింది. గౌ. రోశయ్య గారిని గురించి ఆయన మాట్లాడుతూ, ' కళ్లు కనపడవని, నడవలేడనీ, కాళ్లు పోయాయనీ, చెవులు విన రావనీ ' అన్నారు. ఇదాండీ మాట్లాడవలసిన విషయం . దీనికి ఒకటి కావాలి. రాజకీయంలో ఉన్న వాడికి అనుభం కావాలి. బుర్ర పని చేయాలి. తెలివి తేటలు ఉండాలి. వాగ్ధాటి ఉండాలి. ఇవన్నీ
గౌ. రోశయ్య గారిలో ఉన్నాయి. ఆయన చెప్పినవి అంటే మాజీ ముఖ్య మంత్రి చెప్పిన లక్షణాలు ఎవరికి ఉండాలండీ? అవన్నీ బాగా పరిగెత్తగలిగే వారికి. ఎప్పుడు పరిగెత్తాలండీ? అంటే దేనికి పరిగెత్తాలి? జేబులు కొడితే పరిగెత్తాలి. బాగా కాళ్లు పనిచేయడం అంటే 'గోడలు దూకడానికి ' కాళ్లు కావాలి. ఇది రాజకీయాలలో అవసరం లేదు. రాజకీయాలలో మాట్లాడవలసిన పద్ధతి గురించి , వాళ్ల విధానాలు, విధుల గురించి ఏవైనా పొరపాట్లు ఉంటే వాటి గురించి మాట్లాడాలి గానీ వ్యక్తి గతంగా ఈ విధంగా మాట్లాడటం బాగాలేదని మనవి చేస్తున్నాను.

చంద్ర బాబు నాయుడు గారు మాట్లాడుతూ, ఆయన మా ప్రభుత్వం అనుత్పాదక పథకాలు ఏమి చేపట్టింది? ఏమి చేపట్టింది అని పదేపదే పదే పదే అన్నారు. ఆయన చేసినవి అన్నీ ఎక్కువ శాతం అనుత్పాదకమే ఉన్నాయి. ఏ ఒకటో అరో ఏదైనా ఉత్పాదకత ఉంటే ఉండి ఉండవచ్చు. మిగిలినవన్నీ అనుత్పాదకాలే.

అధ్యక్షా మొన్న గవర్నర్‌గారి ప్రసంగంలో ఇది చాలా చక్కగా చెప్పారు. అంటే ' తమకు తాముగా ఏర్పరచుకున్న ఊహాలోకంలో జీవించే ప్రభుత్వంలో తమను విశ్వసించినట్లు చేసే మార్గాలను కూడా ప్రజలు మన్నించడమే ' అనే విషయం కూడా స్పష్టమైంది.

( తెలుగు దేశం పార్టీ నుంచి అంతరాయం )

వినండి చెబుతాను. మేము వాస్తవాలను రాశాం . మేము వేరే రాయలేదు. దాని తదుపరి ' మీ విశ్వాసం అంటే ఎన్నికలలో ప్రజలచే నిరాకరించబడిన వారికి మాత్రమే కాకుండా ఎన్నికలలో గెలుపొందిన వారికి కూడా ఇది గుణ పాఠంగా ఉంటుంది ' అని. ఎంత చక్కగా రాశారండీ, అంత చక్కగా మాట్లాడగలిగే ఆ ధైర్యం మీకుందాండీ? మీ వెనుక వచ్చే వారు మీ అడుగుజాడలలో నడిస్తే మాకు కూడా అదే గతి పడుతుందని అన్నాము. మీరు దానిని గమనించాలి. ఊహాలోకంలో విహరించ వద్దని వారికి ఎన్నోసార్లు మనవి చేసినప్పటికీ పెడచెవిన పెట్టారు. ఇంకోటి ఏమిటంటే ఈ వాళ వారు చాలా సంతోష పడుతున్నారు. ప్రధానమంత్రి గారు మా సంస్కరణలు విషయంలో అవి బాగున్నాయని అన్నారని, ఆయన పొగిడారని సంతోషపడుతున్నారు.

మ1.50

ఎందుకు అన్నారు అనుకుంటున్నారు ప్రధాన మంత్రిగారు, ఎందుకయ్యా అంటే మీ సంస్కరణలవల్ల మేము తొందరగా ప్రభుత్వం మాది వచ్చింది. దానికి మీరే దోహద పడ్డారు.

శ్రీ ఎన్.జనార్ధనరెడ్డి(నాగర్‌కర్నూల్):అధ్యక్షా, ఈ సంస్కరణలు ఇవాళ కొత్తగా వచ్చింది కాదు, శ్రీ రాజీవ్‌గాంధీ ప్రవేశపెట్టిన సంస్కరణలు, శ్రీ పి.వి.నరసింహరావుగారు, ఆ నాడు మన్మోహన్‌సింగ్‌గారు, ఆర్థికశాఖ మంత్రిగా వుండి పెట్టిన సంస్కరణలు. ఈ విధంగా వ్యంగ్యార్థాలతో మాట్లడవద్దు అని గౌరవ పురుషోత్తమరెడ్డిగారికి నేను మనవిచేస్తున్నాను. మన ప్రధాన మంత్రిగారిని కూడా అపహాస్యంపాలుచేసే విధంగా ఇక్కడ మాట్లాడడం మంచిది కాదని నేను మనవిచేస్తున్నాను.

శ్రీ యు. పురుషోత్తమరెడ్డి: అధ్యక్షా, జనార్ధనరెడ్డిగారి బాధను మేము అర్థం చేసుకున్నాము. ఎందుకంటే వారు అతి ముఖ్యమైన శాఖ పంచాయితీరాజ్ శాఖను నిర్వహించారు. ఇప్పుడు వారి రాజ్ పోయింది, పంచాయితీ మిగిలింది. కాబట్టి ప్రతిదానికి పంచాయితీకి తయారు అవుతున్నారు. మీరు ఎంత మంచి వాళ్లు కాకపోతే 6 నెలలు ముందే మాకు ప్రభుత్వాన్ని అప్పగిస్తారండీ . ఇప్పుడు ఎవరెవరి మాట విన్నారు అండీ, జోతిష్యులు, మంత్రగాళ్లు, తంత్రగాళ్లు, కుతంత్రగాళ్లు, వీళ్లు మిమ్మలను ముందస్తు ఎన్నికలు పెట్టించి, మిమ్ములను ముంచి వదలిపెట్టారు. ఒక చిన్న సామెత వున్నది. శకునాలు చెప్పే బల్లి కుడితిలో పడి చచ్చింది అట . ఇంతమంది కలసి మీకు దుర్బోధ చేసి ఎన్నికలు పెట్టించి అంత తొందరగా చంద్రబాబును పంపించారు కదయ్యా. మీరు చేసిన అనుత్పాదక పథకాలు, మీరు పంచింది పాల క్యాన్లు, గీతపారిశ్రామికులకు మోకులు, కమ్మరికి కొలుములు, కుమ్మరికి సారెలు, వడ్రంగికి ఉలి, బాడిత, చేనేత కార్మికులకు మగ్గాలు, ఇవి అన్ని కూడా నాసిరకం, కేవలం పర్సంటేజిలకు కొనిఇస్తే ఒక్కటి కూడా పనికి వచ్చేది కనపడలేదు. ఇవి ఉత్పాదకాల మీరు చెప్పండి. సైకిళ్లు, తరువాత జాతీయ క్రీడలకు వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి బయట వాళ్లను తీసుకొనివచ్చి ఆడించి, ప్రయిజ్‌లు వస్తే వాళ్లుకు పోతాయి, వచ్చినందుకు డబ్బు ఇచ్చి వారిని గౌరవించారు, ఇది అండీ మన జాతీయ క్రీడలు. మన రాష్ట్రానికి తెచ్చిన కీర్తిప్రతిష్టలు, ఆఫ్రోయేషియన్ గేమ్స్ అట, వారికి తినడానికి తిండిలేదు కాని మీసాలకు సంపెంగ నూనె అన్నట్టుగా వుంది. ఈ రకంగా మనం ఆఫ్రోయేషన్ గేమ్స్ పెట్టాము. మీకు పెద్ద, పెద్ద ఆలోచనలు, ఫార్మాలా ఒన్, నేను ఒకసారి సజెస్టు చేశాను. అయ్యా క్యాసినోలు తీసుకొచ్చుకోండి, డబ్బురావాలంటే నైట్ క్లబ్‌లు పెట్టండి, ఏమిటి ఇది అంతా, మన శక్తిసామర్ధ్యాలకు తగినవేనా? మీరు పండుగలు చేశారు, మీ ఆలోచనతో ఎవరు సాటిరారు.ఇంకా వంద సంవత్సరాలలో ఎవరు సాటిరారు. కారణం ఏమంటే పోయిన సంక్రాతికి ముగ్గుల పండుగలు చేశారు. స్త్రీలు ముగ్గులు వేసే వాళ్లు కాబట్టి ముగ్గులు పండుగ పెడితే మన వైపు మొగ్గిపోతారని మనకు ఓట్లు పడతాయని అన్నారు. పతంగుల పండుగ అట ,ఐఎఎస్ ఆఫీసరు కూడా మీ భయానికి, కలెక్టర్లు అందరు పోయి పతంగులు ఎగరవేయడం, విచిత్రంగా వుంది. ఒక నాయకుడ్ని నేను అడిగాను ఏమిటయ్యా అన్నీ ఇప్పుడే పెడుతున్నారు వచ్చే సంవత్సరం ఎట్లా అంటే, ముఖ్యమైన ముగ్గుల పండుగ, పతంగుల పండుగ వచ్చే సంవత్సరం ఏమంటే మా దగ్గర చాలా వున్నాయి మాదగ్గర తక్కువ వున్నాయా విజన్ 2020 రాసుకున్నాము, మాకు అన్ని తెలుసు, చేసింది నాకు చెప్పవయ్యా నేను బయట చెప్పనులే అంటే సంక్రాంతికి అసల్దే ఉంది గొబెమ్మల పండుగ, గొబెమ్మలు పెడతాము పండుగ చేసుకుంటామన్నారు. ఇలాంటి వ్యర్ధమైన పనులు అన్నీ చేసి వీటిని అన్నీటిని కూడా ఉత్పాదకాలు అంటే ఏమి అనాలి మిమ్ములను. ధరలు విపరీతంగా పెరిగాయి. ప్రతిదానికి చార్జీస్ పెంచారు. బస్సు చార్జీలు నాలుగు రెట్లు పెరిగాయి. నీటి తీరువా పెంచారు, వాణిజ్య పన్నులు పెంచారు, మంచినీటిపైన పన్ను, తుదకు వినియోగదారుల పన్ను . నిజాం కాలంలో కట్టిన ధర్మాసుపత్రులకు కూడా చంద్రబాబు హయాంలో యూజర్స్ చార్జీస్ పెట్టారు. మహానుభావులు మిమ్ములను ఎంత శ్లాఘించినా తక్కువే, మీరు అల్పసహాయం చేసి ప్రజల ధనాన్ని అత్యధికంగా లాక్కునటువంటి వాళ్లు, ఎరను వేసి చేపను పట్టినట్లు చేసినటువంటి వాళ్లు అందుకని మీకు సరైన గుణపాఠ దొరికింది. ఒక ముసలమ్మ బస్సు ఎక్కింది, ముసలమ్మ దగ్గరకు కండెక్టరు వచ్చి టిక్కట్లు తీసుకొని డబ్బులు ఇవ్వమని అడిగితే , పాపం సంచీ తీయపోతే సంచిలేదు. ఆయ్యా ఇప్పుడు సంచి వుంది లబోదిబో అని మొత్తుకుంటొంటే ఎవరు మాట్లాడలే దు. ఒక పెద్ద మనిషి లేచి ఏమిటి అయ్యా ఆమె టికెట్టు అంటున్నావు

ఏమైనా బుద్ధి వుందా? ముసలావిడ, పెద్దావిడా ఆమెను ఈ విధంగా ఏడిపిస్తున్నావు, ఏమిటి చెప్పమన్నాడు. కండక్టరు 30 రూపాయలు ఇవ్వమన్నాడు, ఇదిగో తీసుకోమని 30 రూపాయలు ఇచ్చినాడు. అందరూ కూడా గొప్పగా శ్లాఘిస్తుంటే ఆ ముసలమ్మ వెళ్లి ఆయన కాళ్ల మీద పడింది. కాళ్లమీద పడేవరకు అసలు బండారం బయట పడింది ఆ సంచి వారి కాళ్ల మధ్య వుంది ఆమె పైసలు తీసి ఆయన 30 రూపాయలు ఇచ్చాడు. తమరు చేసింది అదే పని. ప్రజల దగ్గర డబ్బులు లాగడం ఏదో చిన్నచిన్నవి చేయడం, సైకిళ్లు ఇస్తున్నాము అది ఇస్తున్నాము చెప్పారు. కరెంటు చార్జీస్ ఇబ్బడిముబ్బడిగా పెంచారు. దేంట్లో పెంచలేదు మీరు, పీడించి, పిప్పి చేసి మీరు అనుకున్నది జరిగిందా, జరగలేదు. ఇంకా మీరు వీడియో కాన్ఫరెన్సులు, ప్రెస్ కాన్ఫరెన్సులు అంటారు అబ్బబ్బ మీ వైభం చెప్పేటటువంటిది కాదు. ఎక్కడ చూసినా మీ ఫోటోలే, ఎక్కడ చూసిన వ్యవహారలే, ఏమి కాన్ఫరెన్సులు ఏమి జరిగింది. లంచాలు విపరీతంగా పోయినాయి. మంత్రులు చెబితే ఎవరు వినలేదు, మీరు అందరూ జీరోలే, నేను ఒకసారి అసెంబ్లీలో ముఖ్యమంత్రిగారికి చెప్పాను, ఆయ్యా నీవు నష్టపడతావు, నీవు ఎవరిని నమ్మడం లేదు, ఎంఎల్ఏలను నమ్మవు, మంత్రులను నమ్మవు. "You are only first among equals. నీవు గుర్తించమని'' చెప్పాను, గుర్తించలేదే?

మ.2.00

ఎమ్.ఎల్.ఎ.కు ఏమైనా విలువ ఉండేదా? బి.జె.పి. వారితోగాని, మీతోగాని దేశం వెలిగిపోతోందట . దేశం వెలిగిపోతోందంటే ఎట్లా వెలిగిపోతోంది? ఒక దీపాన్ని వెలిగిస్తేగాని, ఒక కొంప అంటుకుంటేగాని వెలుగు వస్తుంది. మొత్తం దేశాన్ని తగులబెట్టారు కాబట్టే మీ హయాంలో దేశం వెలిగిపోయింది. ఏది జరిగినా, తిండి ఉన్నా, లేకపోయినా feel good అన్నారు. ఇప్పుడు మీకు ఏది లేకున్నా feel good. కొద్దిరోజులు నిమ్మళంగా ఉండండి. ఏమి ఉన్నా, లేకపోయినా feel good. ఎందుకీ ఆర్భాటం? రావటంతోటే ఒకటే గొడవ ఎందుకు?

(ఈ సందర్భంగా తెలుగుదేశంవైపునుండి గౌరవసభ్యులు ఒకరు ''పదవి ఇంకా రాలేదు'' అని అన్నారు)

శ్రీ యు. పురుషోత్తంరెడ్డి: పదవులగురించి నేను ఎప్పుడో చెప్పాను. పదవులనేవి వాటంతట అవి రావాలి. అవకాశాలు ఒకసారి ఒకరికి, మరొకసారి మరొకరికి వస్తాయి. రాజశేఖరరెడ్డిగారు మా తరపున బాగా కష్టపడ్డారు, తిరిగారు. నిజంగా ఆయన చేసిన కష్టంలో నయాపైసా వంతు కష్టం మేముగాని, మీరుగాని చేయలేదు. ఆయన కష్టం ఫలించింది. ఆయన్ను నాయకుడిగా ఎన్నుకున్నాము. ఎన్నికైన తరువాత మొట్టమొదటిగా ఉచిత విద్యుత్ ఇస్తామన్నారు. ఎన్నికైన వెంటనే, అక్కడే సంతకం పెట్టారు. మీరు చేసిన పని ఏమిటండీ? చంద్రబాబునాయుడుగారు చేసిన పని ఏమిటండీ? రామారావుగారు పెట్టిన మద్య నిషేధాన్ని ఎత్తివేస్తూ ముఖ్యమంత్రి అయిన వెంటనే చంద్రబాబునాయుడు మొట్టమొదటి సంతకం చేశారు. ఈయనకు, ఆయనకు తేడా లేదా? మీకు మాట్లాడటానికి అర్హత లేదు. కొంత కాలం ఓపికపట్టండి. మీరు అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడూ ప్రజలు చూస్తున్నారు అనేవారు, ఇప్పుడు చూడటంలేదా? ఇప్పుడు చూడరా? కొంత కాలం ఓపిక పట్టండి, పనిచేయనీయండి. ఇవి పెద్దపెద్ద మొత్తంతో కూడుకున్న పనులు. రూ.1600 కోట్లు బకాయిలు మాఫీ చేయడమంటే మాటలా? అదేవిధంగా పావలా వడ్డీకి ఇవ్వటం మాటలా? ఇంతేకాక ఇంత తొందరగా ప్రధానమంత్రి స్పందించేట్లుచేసి వారిని రాష్ట్రానికి తీసుకువచ్చి ఆత్మహత్యలు చేసుకున్న ప్రతి కేసుకు వారు రూ.50,000 ఇచ్చేట్లుగా, రూ.1,80,000 టన్నుల బియ్యం ఇచ్చేట్లుగా చేశారు. మనం అడిగినవాటికి అన్నింటికీ దాదాపుగా ప్రధానమంత్రిగారు ఒప్పుకున్నారు. మీరు కొద్ది రోజులు ఓపిక పట్టండి, పనిచేయనీయండి. అప్పుడే పెన్షన్స్ పెంచటం లేదని అంటున్నారు. తెల్లవారే లోపు ఏదైనా జరుగుతుందా? కొంత గడువు ఇచ్చి పనిచేయనీయండి, తరువాత మాట్లాడండి. గత అసెంబ్లీలో చంద్రబాబునాయుడుగారు మాట్లాడితే ''మీరు రాజకీయం చేయవద్దు, మీరు రాజకీయం చేయవద్దు'' అనేవారు. 'రాజకీయం' అనే మాటకు ఇంత చెడు అర్థం ఉందా అని నాకు అర్థంకాలేదు. మీ ఆలోచనలనుబట్టి మీకు ఆ అర్థం స్ఫురించిందేమో నాకు తెలియదు. '' రాజకీయం చేయవద్దు'' అంటే చెడు అర్థం వస్తుంది,

మంచి అర్థం కాదు. ఆ మాటకు మంచి అర్థం ఉంది. పొలిటీషియన్ అంటే రాజనీతి నిపుణుడు, రాజ్య వ్యవహారవేత్త, రాజ్య తంత్రజ్ఞుడు అనే అర్థం ఉంది. "One who is well-versed in the sense of Government." ఆ అర్థం తీసుకోకుండా రాజకీయం చేయవద్దు, రాజకీయం చేయవద్దు అంటున్నారు. 'అరాజకీయం' చేయవద్దు అనండి. మీరు అరాజకీయం చేస్తున్నారు. ఆ అరాజకీయాన్ని మానాలి. రాజకీయంగురించి ఎట్లాపడితే అట్లా మాట్లాడకూడదని నేను మనవిచేస్తున్నాను.

నక్సలైట్ల సమస్య దాదాపు 35 సంవత్సరాలనుండి ఉంది. ఎవరూ దృష్టి పెట్టకుండా, ప్రయత్నం చేయకుండా ఉన్నటువంటి దానిని పరిష్కరించటానికి మా ప్రభుత్వం రాగానే అధికారంలోకి రాగానే వారితో డైలాగ్స్ ప్రారంభించటానికి ప్రయత్నాలు మొదలుపెట్టాము. వారు కూడా ముందుకువచ్చారు. ఇది ఫలప్రదం అవుతుందనే నమ్మకం మాకు ఉంది. ఎంతటి కష్టాలకైనా లోనై ఇక్కడ శాంతిభద్రలను ఏర్పాటుచేయవలసిన అవసరం ఉన్నది. దాని కొరకు కృషిచేస్తున్నందుకు ముఖ్యమంత్రిగారికి, హోంమంత్రిగారికి, మొత్తం కేబినెట్‌కు నా ధన్యవాదాలు. వీటన్నింటికంటే ఎక్కువ, మనకున్న పెద్ద మెనేస్ ఏమిటంటే భూకబ్జాదారులు, ఫ్యాక్షనిస్టులు. దీనిని కూడా రూపుమాపవలసిన అవసరం ఉంది. రోశయ్యగారు ఇక్కడ ఉన్నారు. వారు వినాలి. పాణ్యంలో కొంత ప్రయత్నం జరిగింది. అది ఫలప్రదం అయినది. ఇద్దరు నాయకులను కూర్చోబెట్టి మాట్లాడారు. అదేవిధంగా మాట్లాడే ప్రయత్నం చేయండి. ఎక్కడైతే అది సాధ్యం కాదో అక్కడ ఉక్కుపాదంతో అణచివేయాలి. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బ్రతికే రోజులు రావటం మంచిది కాదు. దానిని రూపుమాపాలి. వీటన్నింటికీ కారణం సినిమాలే. సినిమాల్లో హింస పెచ్చరిల్లుతోంది. హీరో ఒక్కడు ఉంటాడు. వాడు చూడటానికి బక్కగా ఉంటాడు. పెద్దపెద్ద పహిల్వాన్లు 30, 40 మంది వచ్చినప్పటికీ వారిని కాళ్లతో, చేతులతో, వేళ్లతో ఎట్లా కొడతాడో చూడాలి. ఏమిటండీ ఇది? స్త్రీల మీద దౌర్జన్యం చేసినట్లు చూపడం, ఇవన్నీ మంచిదా? చూపించాలా? అశ్లీలమైన మాటలు, పాటలు వినాలా? ఆపలేమా? ప్రభుత్వానికి నియంత్రణచేసే శక్తి ఉందా, లేదా? దీనిని చాలా తీవ్రంగా పరిగణించి చూడాలి. సెన్సార్ బోర్డ్ ఏమి పనిచేస్తుందో నాకు అర్థంకావటంలేదు. ఫ్యామిలీతో వెళ్లి కాసేపు థియేటర్‌లో సినిమా చూసి వద్దామంటే వీలుకావటంలేదు. దీనిపై వెంటనే స్పందించాలి. రాజకీయ నాయకులను దొంగల మాదిరిగా, ముఖ్యమంత్రిని దేశద్రోహిగా, హోంమినిస్టర్‌ను దేశద్రోహిగా చూపిస్తున్నారు. వీరే రైఫిల్స్ సప్లై చేస్తారు, వీరే మందుగుండు సప్లై చేస్తారు, వీరే బ్యాంకులను దోపిడీ చేయిస్తారు. ఎమ్.ఎల్.ఎ.లను ఎట్లా చూపిస్తున్నారో ఇక చెప్పవలసిన పనిలేదు. అసెంబ్లీ వదిలిపెట్టగానే ఎక్కడో వేశ్య ఇంట్లో దూరతాడు. ఇవేనా మనం చేయవలసినది. మనం చూస్తూ, నవ్వుతూ కూర్చుందామా? శాసనసభ అంటే ఏమిటి? ఇది చట్టసభ. మనం ఇక్కడి నిర్ణయాలు తీసుకోవాలి. కఠినంగా వ్యవహరించాలి.

ఈ సమాజంలో మంచి మార్పులు తీసుకురావాలి. ప్రభుత్వ యంత్రాంగం చాలా లోపభూయిష్టంగా ఉన్నది. లంచగొండి ఆఫీసర్స్ చాలామంది తయారయ్యారు. క్రిందినుండి పైవరకు చెదలుపట్టినట్లు అయిపోయారు. దానిని అంతా ప్రక్షాళన చేయాలి. థామస్ ఆల్వా ఎడిసన్ చెప్పినట్లు there is a solution to each problem. ప్రాబ్లం ఉన్నచోట సొల్యూషన్ కూడా ఉంటుంది. మనకు విల్ పవర్ ఉండాలి. రామారావుగారు అనేవారు, "If there is a will, there is a way". మనం అట్లాగే ఉండాలి. మన ఉద్దేశ్యాలు మంచివే అయినప్పటికీ అవి నెరవేరటంలేదు. ఇంకొక సంవత్సరం ఉంది. 2005 నిండటానికి ఒక సంవత్సరం మాత్రమే ఉంది. అప్పటికల్లా నిరక్షరాస్యత నిర్మూలించబడి సంపూర్ణ అక్షరాస్యత వస్తుందట. ఇప్పటికీ సగంకంటే ఎక్కువమంది నిరక్షరాస్యులుగా ఉన్నారు. నేను కావాలంటే తీసుకెళ్లి చూపిస్తాను. మీరు ఎందుకు శ్రద్ధ తీసుకోరు? మనం దానిగురించి ఆలోచించాలి.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: ఇప్పుడే కాంగ్రెస్‌పార్టీ భారతదేశంలోను, ఈ రాష్ట్రంలోను అధికారంలోకి వచ్చిందా?

శ్రీ యు. పురుషోత్తంరెడ్డి: ఎందుకు జనార్ధనరెడ్డిగారూ, నమస్కారం పెడుతున్నారు? ఇంకొక విషయం ఏమిటంటే పోయినసారి మీరు కొన్ని ఫౌండేషన్ స్టోన్స్ వేశారు. శాంక్షన్స్ రాకుండా కొన్నింటికి ఫౌండేషన్ స్టోన్స్ వేశారు. నాబార్డ్ స్కీమ్స్‌కు

శాంక్షన్ రాలేదు. ఈ బ్రిడ్జ్ శాంక్షన్ అయినది, ఈ రోడ్డు శాంక్షన్ అయినదని మీరు పునాదిరాళ్లు వేశారు. మిమ్మల్ని ఏమి చేయాలో మీరే చెప్పండి. మీరే శిక్ష విధించుకోవాలి. గవర్నమెంట్ జి.ఓ. అంటే దానికి ఎంతో శాంక్టిటీ ఉంది. చేతులు ఉన్నాయి కదా అని వ్రాసేయటమేనా? శాంక్షన్ లేకుండా చేస్తారండీ? మీరు హౌసెస్‌గురించి మాట్లాడారు. నావద్ద ఒకటి ఉంది, అది మీకు చూపిస్తాను. పోయినసారి కాంగ్రెస్ ఎమ్.ఎల్.ఎ.లు ఉన్నచోట డి–ఎమ్.ఎల్.ఎ.లు అని పెట్టారు, డిఫీటెడ్ ఎమ్.ఎల్.ఎ.లు అని పెట్టారు. డిఫీటెడ్ ఎమ్.ఎల్.ఎ.లకు మాకంటే ఎక్కువ పవర్స్ ఉండేవి. ఒక డిఫీటెడ్ ఎమ్.ఎల్.ఎ. ఆర్డర్ ఇది, (ఒక కాపీని చూపిస్తూ) మార్చాలని ఉంది. సంతకాలతో సహా ఉన్నాయి. అది మారింది. ఆయనకు 1000 ఇళ్లు ఇస్తే మాకు 500 ఇళ్లు ఇచ్చేవారు. ఆ 500 ఇళ్లను కూడా మార్చేవారు. డి.డి.ఆర్.సి. ఎమ్.ఎల్.ఎ.లు మరియు ఎమ్.పి.లది. అటువంటి డి.డి.ఆర్.సి. హౌసెస్‌లో ఒక్క ఇంటిని కూడా ఎమ్.ఎల్.కు మీరు ఇవ్వకుండా చేశారంటే ఇదెక్కడి ప్రభుత్వం? మీరు చేసిన పని ఏమిటి? వీటన్నింటి పాపం ఫలించదా? మీరందుకనే దెబ్బతిన్నారు. ఇకనైనా అది గుర్తించాలని మనవిచేస్తున్నాను.

మ. 2.10

తరువాత మీ ప్రభుత్వం ఇచ్చిన శాంక్షన్స్ చూస్తే ఎంత లోపభూయిష్టంగా వున్నాయో చెప్పడానికే వీలు లేదు. వీటన్నిటినీ మీరు గమనించవలసిన అవసరముంది. అయ్యా ఫైనాన్స్ మినిస్టర్ గారూ, మీరు అన్నిటికీ చాలా భారీగా కేటాయింపులు చేశారు.చాలా సంతోషం . అయినా సరే. మైనర్ ఇరిగేషన్‌కు మాత్రం నిధులు ఇంకా పెంచవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. ఎందుకంటే మెట్ట ప్రాంతాలలో చిన్న చిన్న నదులు వున్న చోట వాటి నుండి కాలువలు తీయడానికి, అదేవిధంగా బావులు త్రవ్వడానికి, బోర్లు వేయడానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చే విషయం పరిశీలించవలసిన అవసరముందని మనవి చేస్తున్నాను. పేదప్రజానీకానికి మనం కరెంట్ పూరట కలిగించడం సంతోషించదగ్గ పరిణామమే కాని కొత్త కనెక్షన్స్ ఇవ్వడం లేదు. కాబట్టి దానిని కూడా పరిశీలించాల్సిన అవసరముందని మనవి చేస్తున్నాను. నాకు ఈ అవకాశం కల్పించిన అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను. నమస్కారం.

*డా. ఎన్. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, సాధారణంగా పిల్లలు పుట్టగానే ఎవరైనా సరే తల్లి పోలికా లేకపోతే తండ్రి పోలికా అన్న విషయం చెప్పేస్తుంటారు. అదేవిధంగానే మన ఆర్థిక మంత్రి రోశయ్య గారు ప్రవేశపెట్టిన బడ్జెట్ చూసినట్లయితే అన్నీ మా పథకాలే అగుపిస్తున్నాయి తప్ప కొత్తవి ఏమీ లేవు. అందువల్ల ఈ బడ్జెట్ గురించి విమర్శించక తప్పదు. అధ్యక్షా ఒకసారి కాంగ్రెస్ పార్టీ యొక్క మ్యానిఫెస్టోను గుర్తు చేసుకోమని వారిని కోరుతున్నాను. ఎందుకంటే ఐదేళ్లకొకసారి ఎన్నికలప్పుడు తప్ప మిగతా రోజుల్లో వారికి మ్యానిఫెస్టో గుర్తుకు రాదు. అందువల్ల వారు మధ్యలో ఈ మ్యానిఫెస్టోను ముట్టుకునే పాపాన పోరు. అధ్యక్షా, వారి మ్యానిఫెస్టో లోని పేజి 10లో ఒకసారి చూసినట్లయితే " కేరళలో అమలులో వున్న శ్రామిక బ్యాంకు పథకాన్ని మన రాష్ట్రంలో కూడా ప్రవేశపెట్టడానికి కాంగ్రెస్ పార్టీ ఆలోచిస్తున్నది. ఈ పథకం ప్రకారం బ్యాంకు శాఖలు అన్ని గ్రామీణ ప్రాంతాలలో నెలకొల్పబడి వ్యవసాయ కూలీలకు రైతులు చెల్లించవలసినడబ్బును ఈ బ్యాంకు చెల్లించి రైతుల వ్యవసాయోత్పత్తులు అమ్ముడుపోయిన అనంతరం బ్యాంకు ఆ డబ్బును వసూలుచేస్తుంది. ఈ బ్యాంకు చేయూతతో రైతులు వడ్డీవ్యాపారుల కబంధ హస్తాలలో చిక్కుకోకుండా రైతులు బయటపడగలుగుతారు."

అధ్యక్షా మరి దీనిని మీ బడ్జెట్‌లో ఎక్కడైనా పొందుపరిచారా అని అడుగుతున్నాను. అదేవిధంగా చేనేత కార్మికుల గురించి, వారి సంక్షేమం గురించిన ప్రస్తావన ఈ బడ్జెలో లేనే లేదు. మన ఆర్థిక మంత్రి రోశయ్య గారు మన రాష్ట్రంలో చేనేత రంగానికి, చేనేత కార్మికులకు నిలయమైన చీరాల నియోజక వర్గం నుండి గెలిచారు కాని ఆ చేనేత కార్మికుల గురించి బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం చాలా దురదృష్టకరం . చేనేత కారులకు డ్వాక్రా గ్రూపులకు మూడు, నాలుగు శాతం వడ్డీకే రుణాలిస్తామని చెప్పారు. కాని ఆ ప్రస్తావన బడ్జెట్‌లో లేదు. ఇక ప్రతి జిల్లాలోనూ అనేక డిగ్రీ, జూనియర్ కళాశాలలు నెలకొల్పుతామన్నారు. కాని

An asterisk before the name indicates confirmation by the Member.

బడ్జెట్ లో అందుకు తగిన నిధులే లేవు. అదేవిధంగా మహిళాభ్యుదయానికి సంబంధించి వారు ఇచ్చిన వాగ్దానం చూసినట్లయితే "మన సమాజంలో ఒంటరిగా జీవిస్తున్నమహిళలు,, భర్తలను కోల్పోయిన మహిళలు, నిస్సహాయులైన మహిళలకు మొదలైన వారికిజీవించడానికి నిర్ధారిత ఆదాయమార్గాలు లేవు. వీరు ఒకప్పుడు తమ పిల్లల బాధ్యత కూడా తీసుకోవలసివస్తుంది. అలాంటి వారి మౌలిక అవసరాలు తీర్చడం తన బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ భావిస్తున్నది. ఇలాంటి వారికి కిలో బియ్యం రు. 3.50 చొప్పున అందించడానికి కాంగ్రెస్ సంకల్పిస్తున్నది."

అదేవిధంగా అధ్యక్షా, మైనారిటీ సంక్షేమానికి ఈ ప్రభుత్వం కేటాయించిన నిధులు చూసినట్లయితే అవి గణనీయంగా తగ్గిపోయాయి. వీటిని గత బడ్జెట్తో ఒకసారి పోల్చి చూసుకోవలసిందిగా నేను ఆర్థిక మంత్రి గారిని కోరుతున్నాను. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక మొదలు ఆపార్టీ తాము అధికారంలో వచ్చాక తాను చేసిన వాగ్దానాలను, తమ ప్రభుత్వ పని తీరును ప్రతి ఆరు నెలలకొకసారి సమీక్షించుకుంటామని చెప్పడం జరిగింది. వారు అధికారంలోకి రాక మొదలుఆ పార్టీ ఎన్ని హామీలిచ్చిందో వాళ్లకు గుర్తుందా అని అడుగుతున్నాను. మొత్తం 142 హామీలిచ్చారని నేను గుర్తు చేస్తున్నాను అధ్యక్షా. ఇప్పుడు అధికారంలోకి వచ్చారు కాబట్టి ఈ హామీలన్నిటినీ నెరవేర్చడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ప్రజలకువారిచ్చినహామీలు తీర్చకపోతేవారు ఇబ్బందుల్లో పడతారని తెలియజేస్తున్నాను. మీ వార్షిక ప్రణాళిక కేటాయింపులు ఒకసారి చూసినట్లయితే అవి 13,291 కోట్లున్నాయి. అంటే 21 శాతం పెంచామని మీరు చెబుతున్నారు. ఒకసారి గతంలోని వార్షిక ప్రణాళిక మొత్తాన్ని గమనంలోకి తీసుకోవాలని మనవి చేస్తున్నాను. రోశయ్య గారు 1994-95లో ఫైనాన్స్ మినిస్టర్గా వున్నప్పుడు వార్షిక ప్రణాళిక మొత్తంరు.2,453 కోట్లు వుంది. ఇప్పుడు అది 2003-04 నాటికి అది 10,028 కోట్లు అయింది. బడ్జెట్ ఎస్టిమేట్స్‌లో రు.13,291 కోట్లుగా చూపించారు. దీనిలో రు.3000 కోట్లు సేల్స్ ట్యాక్స్ క్రింద అదనంగా చూపించారు.రు. 800 కోట్లు గ్రాంట్-ఇన్ -ఎయిడ్ కింద చూపించారు. ఈ రెండింటి ఔట్‌లే ఎక్కువగా చూపించడానికి ప్రయత్నం చేశారు. కాబట్టి దానిని ఏవిధంగా చేస్తారో చెప్పాలని కోరుతున్నాను. ఒకవేళ సమర్థత పెంచుకున్నా రు.300 లేక రు.400 కోట్లు వస్తుందేమో కాని ఇంత పెద్ద మొత్తం ఏవిధంగా వస్తుందో చెప్పాలని కోరుతున్నాను. అదేవిధంగా మద్యం మీద రు.500 కోట్లు అదనంగా చూపించారు. గతంలో రోశయ్య గారు అధికార ప్రతినిథిగా వున్నప్పుడు చంద్రబాబు ప్రభుత్వం మద్యం అమ్మకాలను ఎంతగానో పెంచుతున్నది. ప్రజల నోళ్లు పగలదీసి మద్యం తాగిస్తారా అని టీవీల్లో మాటాడడం మాకు ఇంకా బాగానే గుర్తుంది.మరి రోశయ్య గారు ఇప్పుడు దీనికి ఏమని సమాధానం చెబుతారు? మెడికల్ అండ్ హెల్త్ డిమాండ్లను ఈ హౌస్‌లో రోశయ్య గారే ప్రవేశపెడతారని కూడా విన్నాము. Ryler tube డ్రిప్ ద్వారా మద్యం తాగిస్తాడేమో? కాని ఆ శాఖకు మాత్రం రోశయ్య గారు ఆవిధంగా చెయ్యవద్దని మనవి చేసున్నాను.

(ట్రెజరీ బెంచెస్ వైపు నుండి అంతరాయం)

అధ్యక్షా, గాదె వెంకటరెడ్డి గారు మాట్లాడుతూ మా పార్టీ చెప్పిందే చేస్తామని చెప్పారు. మీరు బడ్జెట్‌లో చూపించిన మేరకు సేల్స్ ట్యాక్స్ విషయంలో అదనపు ఆదాయం రాకపోతే మీరు చెప్పింది ఏవిధంగా చేస్తారు? వచ్చే సంవత్సరం బడ్జెట్ ప్రవేశపెట్టేటప్పుడు మీ బండారం బయటపడుతుంది. అధ్యక్షా, వార్షిక ప్రణాళిక చూస్తే రవాణా రంగానికిఏడు శాతం నిధులు తగ్గించారు. అలాంటి పరిస్థితుల్లో అభివృద్ధి ఏవిధంగా సాధ్యమౌతుందని నేను అడుగుతున్నాను

(అంతరాయం)

మేము వేసిన రోడ్స్ మీదనే మీరు రోడ్ షోస్ చేశారు. అధ్యక్షా, మేము గ్రామీణ ప్రాంతాల్లో వేసినరోడ్లు ఎలా వున్నాయంటే పురిటి నొప్పులు వచ్చిన మహిళలు సజావుగా ఆసుపత్రికి వెళ్లే పరిస్థితి వుంది. అలాంటిది మీరు బడ్జెట్‌లో ఏడు శాతం తగ్గిస్తే ఇక మిగిలేది కేవలం ఆరు శాతం . ఈ ఆరు శాతం బడ్జెట్‌తో రాబోయే ఐదు సంవత్సరాల తరువాత ఆడవాళ్లు కాదు మగవాళ్లు '' కనే ''

పరిస్థితి వస్తుందేమోకూడా ఆలోచించాలని కోరుతున్నాను. ఇక విద్యుచ్ఛక్తికి మూడు శాతం తగ్గించారు. మెరుగైన విద్యుచ్ఛక్తి ఇస్తామంటున్నారు. ఈ విధంగా మూడు శాతం తగ్గించి మేలైన విద్యుచ్ఛక్తి ఏవిధంగా ఇవ్వగలుగుతారో ఒకసారి ఆలోచించాలని మనవి చేస్తున్నాను.

మ.2.20

పరిశ్రమలు, వెల్ఫేర్ తదితర వాటికి కూడా కేటాయింపులు బాగా తగ్గించారు. ఈ అంకెల కేటాయింపులు కొంచెం ఎక్కువగా కనిపించినా పర్సేంటేజ్ చూస్తే ఈ సంవత్సరం చాలా వరకు తగ్గించారు. గత తొమ్మిది సంవత్సరాలుగా బడ్జెటు బ్రీఫ్‌లో four columns వుండేవి, ఈసారి వీళ్లు fifth column అదనంగా పెట్టారు. 1) Open Market Loans 2) Loans from the Central Government 3) Loans from Autonomous Bodies et. 4) Total వుండేవి, వీళ్లు fifth column క్రింద Special Securites పెట్టారు. ఏ ఏడాదికి ఆ ఏడాది చూపించి వుంటే బాగుండేది, కాని అది ఏడెనిమిది సంవత్సరాలకు చూపించారు. దీని గురించి సవివరంగా తెలియజేయాలని రోశయ్యగారిని కోరుతున్నాను . అధ్యక్షా, ఈనాడు మంత్రిగారు సభకు సమర్పించిన సమాచారం సరైనదిగా లేదు. సమాచారంలో తప్పుంటే అది వారి తప్పా, లేక అధికారం యంత్రాంగం తప్పు చేసిందా? అలా జరిగింటే వారి ఏమి చర్య తీసుకుంటారు? 2003-2004 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ఇన్ బ్రీఫ్, పేజీ నెం .30 లో B.E. ను చూస్తే ఎకనామిక్ సర్వీసెస్, సెక్టోరల్ ఎలోకేషన్స్‌లో అక్కడ వున్నటువంటి సంఖ్యలకు ఇప్పుడున్నటువంటి పద్దులకు పోలికే లేదు. ఆరోజు మేము ఎకనామిక్ సర్వీసెస్‌కు టోటల్‌గా రూ. 30967.67 కోట్లు పెట్టాం, సోషల్ సర్వీసెస్ కు రూ. 11121. 67 కోట్లు, జనరల్ సర్వీసెస్‌కు రూ. 1421.28 కోట్లు పెట్టాం . దీనిని ప్రింట్ చేసినపుడు వీళ్లు మార్చారు, ప్రతి సెక్టారును కూడా మార్చి చూపిస్తున్నారు , ఒక్క సెక్టారు కాదు చాలా సెక్టార్లు వీళ్లు మార్చారు. ఎకనామిక్ సర్వీసెస్ కు రూ. 12850.98 కోట్లు, సోషల్ సర్వీసెస్ కు రూ. 1143 .79 కోట్లు, జనరల్ సర్వీసెస్ కు రూ. 19576.69 కోట్లు పెట్టారు. అసలు B.E. ఎలా మారుతుంది? ఈ సభ ఆమోదించిన B.E. ను ఏవిధంగా మారుస్తారు? రోశయ్యగారు ఈ తప్పును ఎలా సమర్థికుంటారు? దీనికి బాధ్యత వహించి ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాను. 'బి'లో ఈనాడు వచ్చిన వ్యత్యాసం గతంలో ఎప్పుడైనా వచ్చిందా? గతంలో బడ్జెట్ ఎస్టిమేట్స్‌లో ఇంత డిఫరెన్స్ ఎప్పుడెనా కనిపించిందా? రాజీనామా చేయాలంటే రోశయ్యగారు నవ్వుతున్నారు.

అధ్యక్షా, వ్యవసాయానికి సంబంధించి 2003-2004 లో రూ. 655 కోట్లు ఎలోకేట్ చేస్తే దాన్ని 2004-2005 లో రూ. 933 కోట్లకు పెంచామంటున్నారు. కాని అక్కడ చూస్తే ఇంతవరకు సబ్సిడీ విత్తనాలు రాలేదు. గతంలో మేము ఈ సమయానికల్లా మొక్కజొన్నలు, ఆముదాలు, ప్రొద్దు తిరుగుడు, వేరుశనగ వీటన్నింటికీ 50 నుంచి 90 శాతం వరకు సబ్సిడీతో రైతులకు అందజేశాం . మైక్రో న్యూట్రియంట్స్ అయిన జిప్సమ్, జింక్ సల్ఫేట్ లను పూర్తి సబ్సిడీ మీద రైతులకు ఇచ్చాం , కాని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈనాటికి కూడా వాటి జాడ కనిపించడం లేదు . రైతులు ఆందోళనలో వున్నారు, ఈనాడు సబ్సిడీ మీద వారికి విత్తనాలు దొరకని పరిస్థితి వచ్చింది. మొన్న మేము మా జిల్లాలో జిల్లాపరిషత్ మీటింగ్ పెట్టాం, కిష్టారెడ్డిగారు ఇక్కడ మాట్లాడారు . కేవలం పదిహేను శాతం మాత్రమే జిల్లాలో sowing అయింది . ఇప్పుడు వేసిన రూ. 16 కోట్ల విలువైన విత్తనాలు మొలవకుండా పాడైపోయాయని చెప్పారు. వాళ్ల సంగతేంటి? వాళ్లకు విత్తనాలు పూర్తిగా ఉచితంగా ఇస్తారా? ఇవ్వాలని మనవి చేస్తున్నాను. వేరుశనగ విత్తనాలకు సంబంధించి రెండు ఎకరాలున్నా, పది ఎకరాలున్నా కేవలం 60 కేజీల నుంచి 120 కేజీలు ఇస్తున్నారు. ఇంత తక్కువ మొత్తంలో వేరుశనగ విత్తనాలు ఇస్తే ఎలా? మార్కెట్ రేటు కంటె కేవలం రూ. 50 లు మాత్రమే తక్కువ చేసి ఇస్తున్నారు . అధ్యక్షా, ప్రభుత్వం ప్రజలకు alternate finances ఏర్పాటు చేయకుండా అనాలోచితంగా ప్రైవేటు వాళ్లకు సంబంధించే మారటోరియం విధించడం వల్ల రైతాంగం పూర్తిగా ఆందోళనలో వుంది. ఈరోజు సహకార బ్యాంకులు గాని, వాణిజ్య బ్యాంకులు గాని రైతులకు విరివిగా అప్పులు ఇవ్వవలసిన అవసరం వుంది. దీనికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి? రైతులకు మూడు శాతం వడ్డీకే రుణాలు ఇస్తామన్నారు. ఈరోజు రూ. 11200 కోట్లు క్రెడిట్ ప్లాన్ అవుట్‌లే

క్రింద చూపిస్తున్నారు.  మూడు శాతం వడ్డీ క్రింద ఇవ్వాలంటే  రూ. 650 కోట్లు బడ్జెటులో పెట్టవలసిన అవసరం వుంది, కాని కేవలం రూ. 65 కోట్లు మాత్రమే చూపించారు, ఇక ఏవిధంగా మూడు శాతానికి ఇస్తారు?   ఎన్నికల  సమయంలో కేవలం ప్రజలను మభ్యపెట్టడానికే దాన్ని ఒక స్లోగన్‌గా చేసుకుని,  ఎన్ని అబద్ధాలాడైనా ఒక పెళ్లి చేయాలన్నట్లుగా, ఎన్ని అబద్ధాలాడైనా అధికారంలోకి రావాలనే ఉద్దేశ్యంతో అనుచిత వాగ్దానాలు చేశారు.

ఇకపోతే మేఘ మథనం  గురించి చెప్పారు.  వేసిన విత్తనాలు పోయి రైతులు మాదగ్గర ఆందోళనలో వున్నారు.   వ్యవసాయ శాఖా మంత్రిగారు మాజిల్లాకు వచ్చారు.  వచ్చి ఏమి చెప్పారంటే, అడవి ఆముదం, కానుగ చెట్లు పెంచమని చెప్పారు.  ఇక మాజిల్లాలో ఏ పంటలు అవసరం లేదు, మేము ఉంటే ఉంటాం, పోతే పోతాం అన్నట్లుగా చెప్పారు.  మంత్రిగార్కి బాధ్యత లేదా? అక్కడ రైతులు వెలవెల బోతుంటే, విత్తనాలు దొరకక, సబ్సిడీ లేక ఇబ్బందులు పడుతుంటే  ఆముదం చెట్లు, బయో డీజిల్ గురించి మాట్లాడి వచ్చారు.   ఈనాడు అనంతపురం జిల్లాలో  మేఘ మథనం చేస్తామని చెబుతున్నారు, గతంలో ఎక్కడా కూడా మేఘ మథనం సక్సెస్ కాలేదు.  గతంలో మేము మేఘ మథనం కోసం ప్రయత్నిస్తే  మేఘాలే కనిపించకుండా పోయాయి.  మేము వాస్తవాలు చెప్పడానికి వెనకాడం .  అయ్యా మీరు హిమాలయాల నుంచైనా మేఘాలను రప్పించి, మేఘ మథనం చేసి, వర్షాలు కురిపించి రైతులను ఆదుకోండి, దానికి మేము సంతోషిస్తాం .  6,7 తారీఖులలో చేస్తామన్నారు, తేదీ దగ్గర పడుతోంది, తొందరగా ఆ కార్యక్రమాన్ని చేపట్టండి.

అధ్యక్షా, రైతుల ఆత్మహత్యల గురించి ప్రతి ఎన్నికలలో, ప్రతి మీటింగులో వాళ్లు పదేపదే చెప్పడం జరిగింది.  భారత  దేశంలో జరిగిన ఆత్మహత్యలలో  75 శాతం ఈ ఆంధ్రప్రదేశ్‌లోనే జరిగాయన్నారు.   నిన్న మాజిల్లాకు ప్రధానమంత్రి గారిని తీసుకొచ్చారు.  అధ్యక్షా, గతంలో జరిగిన విషయం ఇక్కడ చెప్పదలుచుకున్నాను.  ఆనాడు గంగాపురం అనే గ్రామంలో   వరుసగా నలుగురు రైతులు ఆత్మహత్యల చేసుకున్నారు.  నేను ఒక డాక్టర్ని .  నేను ఆరోజు ఏమి చెప్పానంటే  సైకియాట్రిస్టులను పంపించి ఆ గ్రామంలోని కుటుంబాలకు మనోధైర్యం కల్పించేలా కౌన్సిలింగ్ చేయాలని,  అప్పులున్న రైతులందరికీ కూడా కౌన్సిలింగ్ చేయాలని సూచిస్తే దాన్ని  తప్పు పట్టారు.   కాని వీళ్లు ~~ఈ~~రోజు అదే సైకియాట్రిస్టులను ప్రక్కన కూర్చోబెట్టుకుని టి.వి9 వంటి  ఛానల్స్ ద్వారా రైతులకు  కౌన్సిలింగ్ చేస్తున్నారు.  ఆరోజు నేను కౌన్సిలింగ్ సూచన ఇస్తే ఏమేమో అన్నారు.
మ.2.30

వాళ్లకు ముందు చూపు లేదు,  వెనుక చూపే ఉంది.  అందువల్లనే  రైతుల ఆత్మహత్యలు అతి వేగవంతంగా  ఆంధ్ర రాష్ట్రంలో   దేశంలో జరుగుతున్న వాటిలో సెంట్‌పర్సెంట్ జరుగుతున్నాయంటే దానికి కారణం  కాంగ్రెసు పార్టీ. ముఖ్యమంత్రిగారు ప్రమాణ స్వీకారం జరిగిన నాడు , రేపటి  నుండి ఏ ఒక్క రైతు ఆత్మహత్య చేసుకోకూడదన్నారు.  ఆరోజు, మరుసటి రోజు  ఒక ఆత్మహత్య జరిగింది.   తరువాత నుండి  ఊపందుకొని రాజధాని ఎక్స్‌ప్రెస్‌లా  ఆత్మహత్యలు పెరుగుతున్నాయి.  దీనికి అడ్డుకట్ట వేయలేదు.  రైతుల మనో ధైర్యాన్ని  పెంచడానికి  ప్రతి సభ్యుడు కృషి చేయాలి.  రైతులు బాధపడకుండా  చూడాలి.  గతంలో వేలకు వేలు చనిపోయారని అన్నారు.  రైతుల ఆత్మహత్యలు రోజు రోజుకు వేగంగా పెరుగుతూ రాజధాని ఎక్స్‌ప్రెస్ రైలు లాగా ఢిల్లీ చేరుతుంది. రైతులు  ప్రయివేటు లెండర్ దగ్గరకు వెళ్లి కుటుంబ అవసరాలకు అని చెప్పి  వ్రాయించుకుంటారు. కాని వ్యవసాయానికని ఎవరూ వ్రాయించుకోరు.  నేను చేతులు ఎత్తి దండం పెడుతున్నాను. మీరిచ్చిన జి.ఒ. వల్ల రైతులు మీ పాలసీకి  అర్హులైన వారిని అనర్హులు చేయవద్దని  ఆ సంఖ్యను తగ్గించే ప్రయత్నం  చేయవద్దని కోరుతున్నాను. దానికి సంబంధించి ముగ్గురు అధికారులతో ఒక కమిటీని పెట్టారు.  దానిలో అవినీతి పెరిగే అవకాశముంది. దానిలో ఎమ్‌ఎల్‌ఏలను కాని, మండల ప్రసిడెంట్‌ను కాని,  గ్రామంలో ప్రెసిడెంట్‌ను, జెడ్‌పిటిసి మెంబర్‌ను కాని  సభ్యునిగా పెట్టాలి.  అధికారులు జిఒలను అడ్డం పెట్టుకొని సంఖ్యను తగ్గించి తప్పుడు లెక్కలు వ్రాసే అవకాశం ఉంది.  దానిలో ప్రజాప్రతినిధులకు అవకాశం కల్పించాలి.  టివి ఆన్ చేస్తే హెల్ప్‌లైన్ గురించి వస్తుంది.  సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రిగారు

రాజశేఖర్ రెడ్డిగారు కూర్చుని ఉన్నారు. ఆయన వెనుకకు తిరిగి నారపరెడ్డి డబ్బు ఇస్తాను ఊరికి వెళ్లు . అక్కడ మీ ఆర్‌డిఓ, అందరు అధికారులు వస్తారు. మిగిలి అప్పుల వాళ్లను పిలుస్తారు. యాభైవేల రూపాయలు ఇచ్చి అప్పు మాఫీ చేస్తారు. రు.1 లక్ష తీసుకొని బ్యాంకులో వేసుకొని వ్యవసాయం నిమిత్తం వాడుకోమని చెప్పారు. దానిని ఆంధ్ర రాష్ట్రం అంతా చూసింది. ముఖ్యమంత్రి అయిన తరువాత ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలి. దాని నుండి ఎందుకు వెనుకకు వెళ్లారు? ముఖ్యమంత్రి అయ్యాక వాగ్దానం నిలబెట్టుకోకపోతే ఎలా? కేవలం అధికారం కోసం చేసిన వాగ్దానాలు ఏ విధంగా అమలు చేస్తారనే అనుమానం ప్రజలలో వస్తుంది. హెల్ప్‌లైన్‌లో ఏమి చెప్పారో అది చేయండి. ఆత్మహత్య శరణ్యం అంటున్న రైతు. /పేపర్ క్లిప్పింగ్ చూపించారు/ హెల్ప్‌లైన్ పెట్టకుంటే రైతులు ఈ విధంగా చేసే వారు కాదుకదా. శక్తి ఉంటేనే వాగ్దానాలు చేయండి. శక్తికి మించిన వాగ్దానాలు చేస్తే ఇటువంటి చావులు తప్పవు. హెల్ప్‌లైన్ గురించి రోశయ్యగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. వ్యవసాయం మీద ఆధారపడిన ఆర్టిజాన్స్ గురించి బడ్జెట్‌లో కనపడడం లేదు. మీ పార్టీ వాళ్లు కుబుసం సినిమా అడ్వర్టయిజ్‌మెంట్ వేశారు. పాడైన మగ్గాలు, ముసలి, ముతక వాళ్లను చూపించారు. కార్మికులను, ఆర్టిసాన్స్‌ను చూపించారు. రేపు కాంగ్రెసు ప్రభుత్వం వస్తే వారి స్థితిగతులు మారిపోతాయనుకున్నాను. ఏమో వారి గురించి పట్టించుకున్న పాపానపోలేదు. చేనేత కార్మికులు, వ్యవసాయ ఆర్టిజాన్స్‌ను మరవకూడదు. కమ్మరి, కుమ్మరి, మంగలి, చాకలివారు మన మీద ఏ విధంగా ఆధారపడి బ్రతికారో చూడండని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ జక్కంపూడి రామ మోహన్ రావుః అధ్యక్షా, వారికి రజకులని, నాయిబ్రాహ్మలని పేర్లున్నాయి. మంగలి, చాకలి అనే భాష వాడితే బాగుండదు.

శ్రీ ఎన్.జనార్ధన్ రెడ్డిః అలాగే అంటాను. పొరపాటు ఉంటే క్షమించమని కోరుతున్నాను. నేను తెలంగాణా నుండి వచ్చాను. నాకు ఆ భాష అలవాటు. దానిని కూడా తప్పు పడితే ఎలా? అయ్యా మీ ఈస్ట్ గోదావరి భాష రాదు నాకు. సేద్యపు నీటి రంగానికి వచ్చే సరికి గాలిలో మేడలు కడుతున్నారు. వాటినే పేకమేడలంటారు. నాకు ఒక పేలప్పిండి కథ గుర్తుకు వస్తుంది. ఒకతను పది రూపాయల పేలప్పిండి కొని తినుబండారాలు తయారు చేసి అమ్మితే రు.100 వస్తాయి, మరల ఆ డబ్బుతో పేలప్పిండి కొని తిను బండారాలు తయారు చేసి అమ్మితే రు.1000 లు వస్తాయి. ఆ డబ్బుతో ముందుగా హోటల్ పెట్టి, తరువాత ఒక లాడ్జ్ పెట్టవచ్చునని ఆలోచిస్తూ చెట్టు క్రింద పేలప్పిండి కుండను పెట్టి పడుకున్నాడు. నిదురలో ఆ కుండను తన్నేసరికి పేలప్పిండి అంతా నేలపాలైంది. ఈ రోజు ఈ బడ్జెట్‌లో చూస్తే రు.3 వేల కోట్లు స్టేట్ టాక్సెస్ రావాలి. సుమారు రు.1000 కోట్ల వరకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఎక్స్‌ట్రా రావాలి. రు.500 కోట్లు ఎక్సైజ్ , రు.1000 కోట్లు ఇతరులు రావాలి. బ్యాంకులు, ఆ దేశం, ఈ దేశం అంటున్నారు. ఏది రాకపోతే ఏ పద్దులో కట్ చేస్తారు? అదనంగా పెంచిన ఇరిగేషన్‌కా? ఇప్పటికే తగ్గించిన వెల్ఫేర్‌కా? అనుత్పాదక ఐ టి రంగంలో తగ్గిస్తారా? దేనికి తగ్గిస్తారు? ఆర్థిక శాఖామంత్రిగారు క్లియర్‌గా స్పష్టంగా చెప్పవలసిన అవసరం ఉంది. అదనంగా పన్నులు వేయము అని అన్నారు. ఆ ప్రసక్తే లేదన్నారు. బెల్టు షాపులు ఎత్తి వేస్తామన్నారు. దశల వారీగా మద్య నిషేధం చేస్తామన్నారు. ముఖ్యమంత్రిగారు ప్రమాణస్వీకారం చేసిన తరువాత రేపటి నుండి బెల్టు షాపు ఉండవద్దని అన్నారు. ఇప్పుడు ప్రభుత్వం ఉందో, లేదో వారినే చూసుకోమనండి. ఊరూరికి, ఇంటింటికి బెల్టు షాపులున్నాయి. వాటిని తగ్గించవలసిన బాధ్యత రోశయ్యగారి మీద ఉంది. చెప్పింది చేయాలని మనవి చేస్తున్నాను.
మ 2.40

అధ్యక్షా, గత ప్రభుత్వంలో మేము మంత్రులుగా వున్నప్పుడు కాంగ్రెస్ వారు కృష్ణా జిల్లాకు వెళ్లారు. నల్గొండకు కూడా వచ్చారు. డెల్టాకు నీళ్లు అందిస్తామని అన్నారు. కర్నూలు జిల్లాలలో, మైదుకూరులో పెద్దలందరూ కలసి ఉద్యమాలు

తీసుకువచ్చారు. 854 యఫ్.ఆర్ లెవల్‌కు నీరు వుండాలి. తేకపోతే వాళ్లు ఒప్పుకోమంటారు. ఎక్కడిది అధ్యక్షా? ఇక్కడ కృష్ణా డెల్టాకు వేరే ప్రత్యామ్నాయం లేదు కాబట్టి నీళ్లు ఇవ్వాలని ఆ రోజు మేము చాలా క్లియర్‌గా చెప్పినప్పటికీ రాజకీయం చేశారు. ఈ రోజున లబ్ది పొందారు. దానికి ప్రజలు ఏమంటున్నారో మీరు ఒకసారి ఆలోచించుకోవాలి. ఈ రోజున నీళ్లు రానిదానికి నన్ను ఎందుకు అడుగుతారు, మీ ఎం.ఎల్.ఏ.,లను అడగండి. తెలంగాణా రాష్ట్ర సమితి బలంతో గెలిచిన వీరు ప్రాజెక్టులు పూర్తి చేయడానికి నిజాం నగలు అమ్ముతుందా ఈ మిశ్రమ ప్రభుత్వం. నిధులు వసూలు కాకపోతే, పన్నులు వసూలు కాకపోతే వీళ్లవి కాని నిజాం నగలు అమ్ముతారా? నిజాం నగలు కేంద్ర ప్రభుత్వానివి. తెలంగాణా సంస్కృతి, హైదరాబాద్ సంస్కృతి చిహ్నమని ఆనాడు నిజాం నవాబు నగలు అమ్ముతుంటే కేంద్ర ప్రభుత్వం వాటిని కొనుగోలు చేసింది. ఇప్పుడు కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వుంది కనుక ఆ నగలను తీసుకువచ్చి అమ్మడానికి సిద్ధంగా వున్నారా? లేక హైదరాబాద్ సంస్కృతిని, హైదరాబాదును కూడా అమ్మడానికి సిద్ధంగా వున్నారా అని నేను ఈ టిఆర్‌యస్ భాగస్వాములను అడుగుతున్నాను. Formula I భూములను అమ్ముతామన్నారు. ఈ రోజున మీరు అధికారంలో వుండి లేని భూములను సృష్టించి అమ్ముతామని అంటున్నారు. వాటిని అమ్మి ప్రాజెక్టులు కడతారా మీరు?

అధ్యక్షా, విద్యుచ్ఛక్తి విషయానికి వస్తే 1993-94లో మీరు నిజామాబాద్ నుండి వచ్చారు. ఆనాడు పెద్దలు చిన్నారెడ్డి గారు, కృష్ణారెడ్డి గారు వున్నారు. 5 నిమిషాలు కరెంటు వుంటే అరగంట పోయింది. చేలు ఎండిపోయి, పశువులు మేపుకొన్న పరిస్థితి వచ్చింది. ఇదే శాసనసభలో మేము మొట్టమొదటిసారి అధికారంలోకి వచ్చినప్పుడు కరెంటు మీద ధర్నాలు జరిగినవి కావాలంటే రికార్డ్సును ఒకసారి పరిశీలించినట్లయితే ఎన్నో రోజులు మనం ఎలక్ట్రిసిటీ మీద చర్చించాము. ఈ రోజు ఎందుకు తొందర పడతారు. ఈ రోజున ధర్నాలు, సబ్‌స్టేషన్స్ ముట్టడి, రాస్తారోకోలు ఇవన్నీ ఎందుకు లేవు? మేము మా జిల్లాలో భూత్పూరు దగ్గర 48 గంటలు రాస్తారోకో చేశాము. ఆనాడు మేము ఎవరం శాసన సభ్యులం కాదు. అందరూ వాళ్లే వున్నారు. ముగ్గురు మంత్రులు వున్నారు. మీ తిప్పలు మీరు పడమని ఆ రోజున వారు మాజోలికి రాలేదు. చేలు ఎండిపోతున్నవని ఒక గ్రామస్తుడు ఒక శాసనసభ్యుడిని అడిగితే నా చేలకు దిక్కు లేదు, నీకు ఎక్కడ సాయం చేస్తామని వారు సమాధానమిచ్చినటువంటి పరిస్థితి ఆనాడు వుంది. అటువంటి పరిస్థితి ఎన్నడూ రాకూడదని నేను కోరుకుంటున్నాను. ఆ పరిస్థితి వస్తే మాత్రం రైతులు ఈ రాష్ట్రంలో ఎయిడ్స్ కంటె భయంకరంగా తయారవుతారు. అటువంటి పరిస్థితి ఈ రాష్ట్రంలో రాకుండా చూడమని నేను ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాను. ఇప్పుడే కరెంటు కోత ప్రారంభమై చాలా ఇబ్బందులు ఎదురవుతున్నవి. ఒకవేళ ఇదే గనుక కొనసాగిస్తే ప్రజలు మిమ్ములను క్షమించరు. 400 కె.వి. సబ్ స్టేషన్స్, 220 కె.వి. సబ్ స్టేషన్స్, 132, 11 /33 కె.వి. సబ్ స్టేషన్స్ ఇవన్నీ ఎవరు చేశారు? వీటన్నింటి గురించి మీరు ఈ రోజున బడ్జెట్‌లో రాసుకున్నారు. అవన్నీ మేము చేసినవి కాదా అని అడుగుతున్నాను. ట్రాన్స్‌మిషన్ లాసెస్ అయితే ఈ రోజున మీరు 23.8 నుండి 20.4కు తగ్గిస్తామని అంటున్నారు. మరలా తగ్గిస్తే బడ్జెట్‌లో ఎందుకు అదనంగా పెంచారు. మూడు శాతమంటే చాలా డబ్బు మిగలాలి. అది ఉచిత విద్యుత్‌కు కూడా సరిపోతుంది. మరలా బడ్జెట్‌ను ఎందుకు పెంచారో రోశయ్య గారు చెప్పాలని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈ 9 సంవత్సరాలలో చంద్రబాబు నాయుడి ప్రభుత్వం రైతులకు, మెట్ట సేద్యం చేసుకుంటున్న రైతులకు అండగా నిలిచింది. వారు అడిగినన్ని ట్రాన్స్‌ఫార్మర్లను ఇచ్చింది. సబ్ స్టేషన్స్‌ను కట్టింది. లైన్‌లు వేసింది. పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు పెంచింది. విద్యుత్ ఉత్పాదనను 5 వేల మెగావాట్లకు పెంచింది. చాలా చక్కగా కరెంట్ ఇచ్చి కరెంటు పోయినా, వచ్చినా గడియారం చూసుకునే పరిస్థితి ఆనాడు వుంది. అది కంటిన్యూ చేస్తే చాలు, అదనంగా మేము ఏమీ కోరడం లేదు. దానిసే కంటిన్యూ చేయండి. ఈ రోజున పిపిఏ.ల గురించి చూస్తే అవన్నీ ఎక్కడికి పోయాయి. వాళ్ల పార్లమెంటు సభ్యులు వున్నందుకా వాటి మాటే మర్చిపోయి, వాటి గురించి మాట్లాడడం లేదు. ఇక్కడ కూర్చొని రోల్‌బ్యాక్, రోల్‌బ్యాక్ అని మా చెవులు పోయేలా అరిచారు. పురుషోత్తం రెడ్డి గారు విద్యుచ్ఛక్తి రేట్లు ఎక్కడా లేని విధంగా పెరిగాయని అన్నారు. తగ్గిస్తే వద్దంటామా, తగ్గిస్తే మాకు కూడా సంతోషం. మీరు కూడా రోల్‌బ్యాక్ అనే మాట ఇచ్చారు. మొన్న జరిగిన ఐదు రోజుల సమావేశంలో రోల్‌బ్యాక్ చేయమని నేను

ముఖ్యమంత్రిగారిని వేడుకున్నాను. మీరు అసెంబ్లీలో మాట ఇచ్చారు, దయచేసి నిలుపుకోమని కోరుతున్నాను. ఇప్పుడు మీకు ఒక మంచి సలహాను ఇవ్వబోతున్నాను. మీరు తొందరపడవద్దు. పంచాయితీ రాజ్, రూరల్ డెవలప్‌మెంట్స్‌లో రోడ్లు అన్నింటికీ కట్ చేశారు. వారు ఇస్తామంటున్న ఉచిత విద్యుత్‌ను నేను శంకించడం లేదు. ఈ సభ్యసమాజంలో శుభ్రమైన త్రాగునీటిని ఇవ్వలేని పరిస్థితి వుంది. గతంలో చంద్రబాబు నాయుడి గారి మంత్రివర్గంలో దాదాపు మూడువేల కోట్లు ఖర్చు పెట్టడం జరిగిందని విజ్ఞప్తి చేస్తున్నాను. డ్రింకింగ్ వాటర్‌కి ఎక్కువ నిధులు కేటాయించవలసిన అవసరమున్నదని మనవి చేస్తున్నాను. 35,40 సంవత్సరములు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాలలో ఏ ఒక్క వూరిలోనూ మూరెడు సిమెంటు రోడ్డు వేయలేదు. పనికి ఆహార పథకం క్రింద రోడ్లు వేసిన ఘనత ఎవరిది? ఇది తెలుగుదేశం ప్రభుత్వానిది కాదా అని అడుగుతున్నాను. దానిని కూడా మీరు బనాయిస్తున్నారు. గ్రామ గ్రామానికి రోడ్లు వేశాము. ఆనాడు పియంజియస్‌వై., నిధులతో గాని, నాబార్డు నిధులతో గాని, ఇతరత్రా నిధులతో మేము పక్కా రోడ్లను వేశాము. స్కూల్ బిల్డింగ్స్‌ను కట్టాము. గ్రామీణ ప్రాంతాలలో వాటర్ షెడ్స్ పెట్టాము. నీరు-మీరు అంటే వీళ్లు బనాయిస్తున్నారు. నీరు-మీరు అంటే వారికి అర్థం కాకపోతే, ఎక్స్‌పర్ట్స్‌ను పంపిస్తాము. టెక్నికల్‌గా ఆ పథకం మంచిది అవునో, కాదో తెలుసుకొని వారిని అర్థం చేసుకోమని చెప్పండి. మన రాష్ట్రంలో గత 4,5 సంవత్సరాలుగా వర్షాలు లేనందున ఆ పథకం నిర్వీర్యమైనది కాని, వర్షాలు పడినట్లయితే దాని ఫలితాలను మనం ఈ రోజున చూడగలిగేవారిమి. జూలై మాసంలో వర్షాలు పడతాయని అంటున్నారు. వర్షాలు పడినట్లయితే నీరు-మీరు పథకం యొక్క ప్రభావాన్ని మీరు కూడా చూస్తారని మనవి చేసుకుంటున్నాను. ఇక్కడ వున్న పంచాయితీ రాజ్ శాఖామంత్రి గారితో నేను మనవి చేసేదేమిటంటే కాంగ్రెస్ పార్టీ వారు అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుపలేదు. కోఆపరేటివ్ సంఘాలకు ఎన్నికలు పెడితే మేము వద్దనడం లేదు. కాని పంచాయితీలకు ఎన్నికలు పెట్టమని మీకు మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఈ రోజున మహిళా సాధికారత భారతదేశంలోనే ఎక్కడా లేని విధంగా 4.75 లక్షల మహిళా గ్రూపులు రూపాయలు బ్యాంకులలో పెట్టి 65,70 లక్షల మంది సభ్యులను ఏర్పరచడం జరిగింది. మహిళలలో చైతన్యాన్ని తీసుకొని వచ్చి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచి వారికి కూడా అధికారం వుందని తెలియజేసింది తెలుగుదేశం ప్రభుత్వం. ఈ మహిళా గ్రూపులను నిర్వీర్యం చేయకుండా, అటువంటి ప్రయత్నాన్ని విరమించుకోమని కోరుతున్నాను.

మ.2.50

అధ్యక్షా, మహిళా గ్రూపులకు ట్రైనింగ్ ఇవ్వండి. వాళ్ల జీవితం లోపల వెలుగును నింపండి. 25 వేల రూపాయలు డ్వాక్రా గ్రూప్స్‌కి ఇస్తామని చెప్పారు. కాని ఎక్కడా ఈ బడ్జెట్‌లో చూపించలేదు. మీకు ఇవ్వవలసిన బాధ్యత ఉందని మనవి చేస్తున్నాను. దీపం అంటే అవహేళన చేస్తున్నారు. ఎం.ఎల్.ఎ గా నాకు రెండు ఎల్.పి.జి గ్యాస్ కనెక్షన్లు మీరు ఇచ్చారు. ఎల్.పి.జి గ్యాస్ అంటే పెద్ద పెద్ద ఇళ్లలో, చదువుకున్న వారి ఇళ్లలో, డబ్బు ఉన్న ఇళ్లలో ఉండేవి, కాని మేము పూరి గుడిసెల వారికి కూడా కనెక్షన్లు ఇచ్చి వాళ్ల జీవితాలు బాగుపరచి, వాళ్ల ఆరోగ్యాలను బాగుచేసాము.

(అంతరాయం)

جناب این۔ جناردھن ریڈی ۔ ادھیکشا میرے دوست اکبر الدین اویسی صاحب ابھی بولے کہ بینارٹیز کو کتنا بھی پیسہ دو لیکن یہ گجرات کے واقعات کو غیر ضروری طور پر ہماری پارٹی پر ڈال رہے ہیں ۔ سارے ملک میں ایک ہی ریاست میں ہماری ایک گورنمنٹ تھی اور ہمارا ایک ہی کھیا منتری تھا اُس وقت ہمارے چیف منسٹر' نریندر مودی کو استعفی دینے کے لئے کہے تھے ۔ کانگریس کا کوئی چیف منسٹر کیا نریندر مودی سے Resign کا مطالبہ کیا ؟

---

(అంతరాయం)

MR. SPEAKER: Let him complete.

డా.ఎన్. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, మైనారిటీ సోదరీమణులు గోద్రా సంఘటనపై మమ్మల్ని తప్పుగ్గా అర్థం చేసుకున్నారు. వాళ్లు సరిగ్గా అర్థం చేసుకొని ఉంటే ఈ రోజు ఈ పరిస్థితి ఉండేది కాదు. మైనారిటీలకు మేము చాలా డబ్బు ఖర్చు పెట్టాము. వారికి షాదీ ఖానాలు ఏర్పాటు చేశాం, మసీదుల నిర్మాణం చేయించాం, మసీదుల రిపేర్లు చేయించాం, మైనరిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ నిధులిప్పించాం. మైనారిటీలను ఆర్థికంగా ముందుకు తీసుకురావాలి. వాళ్ళు ఏమి అడుగుతారు? ఏదో సైకిల్ ట్యూబ్స్ రిపేర్ చేయడానికి షాపులు పెట్టుకోవడం కోసం నిధులు కేటాయిస్తే వారు పెట్టుకొని జీవనం సాగిస్తారు. అదే విధంగా బి.సి, ఎస్.సి, ఎస్.టి వెల్ఫేర్‌కు చాలా తగ్గించారు. దయచేసి ఈ విషయాన్ని ప్రభుత్వం ఆలోచించాలి. బి.సి , ఎస్.సి, ఎస్.టిలకు అన్యాయం చెయ్యొద్దని మనవి చేస్తున్నాను. వాళ్లు చాలా ఆందోళనలో ఉన్నారు. ప్రైవేట్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో చదివే బి.సి, ఎస్.సి, ఎస్.టి విద్యార్థులకు మేము గతంలో స్కాలర్‌షిప్పులిప్పించాము.

(అంతరాయం)

MR. SPEAKER: Please conclude.

డా.ఎన్. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, ఇంకా 45 నిమిషాలు ఉంది.

మిస్టర్ స్పీకర్: 5 గంటలకు గోదావరి ట్రెయిన్ ఉంది.

డా.ఎన్. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, యువకులకు కేటాయించిన 5 వందల కోట్ల ప్యాకేజ్ ఎక్కడికి పోయింది? ఆ ప్యాకేజ్‌లో లక్షల ఉద్యోగాలు అన్నారు, అవి బడ్జెట్‌లో ఎక్కడ చూపించారు. అది రోశయ్య గారు వివరించాలని కోరుతున్నాను. పట్టణాభివృద్ధిలో మేము చేపట్టిన కార్యక్రమాలే చూపించారు. ఈనాడు దేశంలో పెద్ద ఎత్తున గ్రామ గ్రామం తిరిగి బాల కార్మిక నిర్మూలనకు పనిచేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడని మనవి చేస్తున్నాను. హైదరాబాద్ పట్టణానికి కొంత దూరంలో సంఘీ స్పిన్నింగ్ మిల్‌కి సంబంధించిన వ్యాన్ ఒకటి ఒక యాక్సిడెంట్ అయింది. అందులో బాల కార్మికులు ఉన్నారు, ఒకరు చనిపోయారు. ఆ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకె ళ్లినా ఏ మాత్రం స్పందించ లేదు. కార్మిక శాఖామాత్యులు అయితే నోటీసులు పంపించాం, ఇంతవరకు జవాబు రాలేదని చెబుతున్నారు. మీ వాళ్లు అయితే ఒకటీ, వేరే వాళ్లయితే ఒకటీనా! ఈనాడు ప్రపంచంలో పెద్ద ఎత్తున బాల కార్మికులను వినియోగించుకున్న ఈ పరిస్థితిని చూస్తే సిగ్గుగా ఉంది.

(అంతరాయం)

అధ్యక్షా, ఆ విషయం అడుగుతుంటే మమ్మల్ని బ్లాక్‌మెయిల్ చేసే పరిస్థితికి వచ్చింది. ఈనాడు ప్రజల సమస్యలను అసెంబ్లీలో చర్చించడానికి వీలు లేకుండా ఉంది. ఇదెక్కడి ప్రజాస్వామ్యం అండి? అసెంబ్లీ, జుడీషియల్, ఎగ్జిక్యూటీవ్ ఇవన్నీ ప్రధానమైనటువంటివి, వీటిని సరైన పంథాలో పనిచేయాలని మనవి చేస్తున్నాను. ఇంత చర్చ జరిగినా కూడా పేపర్లలో ఒక్క ముక్క కూడా రావడం లేదు. ఇక వైద్య విషయంలో బడ్జెట్ తగ్గించారు. ప్రతి ఒక్కరికి ఏమి తెలుసో ఏమో, పురుషోత్తం రెడ్డి గారు చాలా పెద్ద మనిషి, యూజర్ ఛార్జెస్ అంటే భూతం లాగ చూపిస్తున్నారు. మీరు హాస్పటల్స్‌కి వెళ్లండి, అక్కడి పరిస్థితులు ఎలా ఉన్నాయో చూస్తారు. మీరేమో బడ్జెట్‌లో తగ్గించారు.

శ్రీ యు. పురుషోత్తం రెడ్డి: అధ్యక్షా, యూజర్ ఛార్జెస్ మీద వారు ఎంత సంపాదించారో చెప్పమనండి. వారు ఎంత కలెక్ట్ చేశారు? కేవలం 18 కోట్ల కోసం నానా హింసలు పెట్టారు. ఇప్పుడేమో కొంప మునిగిందని చెపుతున్నారు.

డా. ఎన్. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, వారు 18 కోట్లని అంటున్నారు. నేను మంత్రిగా ఉన్నప్పుడు యూజర్ ఛార్జెస్ ఇంట్రొడ్యూస్ చేసాం. పేద వాళ్ల దగ్గర నుండి వసూలు చెయ్యొద్దని మేము క్లాజస్ పెట్టాం. ఈనాడు షాద్‌నగర్‌లో ఇంజక్షన్ ఇచ్చేందుకు హాస్పిటల్‌లో సూదులు లేవు , ఒక్క రూపాయి ఉంటుంది బయట తెచ్చుకోండని చెబుతున్నారు. మేము చక్కగా 13 వందల కోట్ల రూపాయలతో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేశాము. దానిని సక్రమంగా యూజ్ చేసుకోవలసిన అవసరం ఉంది.

(అంతరాయం)

అధ్యక్షా, ఈ వైద్య సేవల విషయంలో ముఖ్యంగా హెచ్.ఐ.వి ఎయిడ్స్ గురించి లోగో నా దగ్గర ఎప్పుడూ ఉంటుంది. We have to lay emphasis for eradication of Aids. This is a freightful disease. There are countries where 60-70 per cent of people died on account of Aids. I have visited some countries where the entire youth vanished. That should not happen in our State. The Chief Minister should take serious interest. దీనిపై బాగా అవగాహన వచ్చే విధంగా ప్రతి సభ్యుడు శ్రద్ధ తీసుకోవాలని, దీనిని కంట్రోల్ చేయవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను.

మ.3.00

అధ్యక్షా, రహదారుల విషయంలో చాలా బడ్జెట్ తగ్గించారు. మేము వేసిన రోడ్లను రిపేర్ చేసే పరిస్థితులలో లేరు. గుంటలు పడిన రోడ్లను బాగు చేసే ఆలోచనలో లేరు. అదే విధంగా ఇండస్ట్రీస్ విషయంలో రాష్ట్రాన్ని ఆకర్షించాలని బాంబే వెళ్లారు. ఇక్కడేమో ల్యాండ్ ఇస్తే తప్పు పట్టారు. అక్కడికి వెళ్లి చిన్న రాహేజా లేక పెద్ద రాహేజా ఎవరి ఆతిథ్యం తీసుకున్నారు? పెట్టుబడుల కోసం ఈనాడు బాంబే వెళ్లారు. ఇక్కడ కడప జిల్లాలో ఉన్నటువంటి జువారి సిమెంట్ ఫ్యాక్టరీ దగ్గర మేనేజ్‌మెంట్ సమ్మె చేస్తుంటే వాళ్ల దగ్గరకు వచ్చి మాట్లాడే పరిస్థితి లేదు. ముఖ్యమంత్రి ఇంటి దగ్గర సెటిల్‌మెంట్ చేస్తున్నారు. ఇంక డిపార్ట్‌మెంట్ ఎందుకు, మంత్రి ఎందుకు?

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, వారి ప్రసంగానికి అడ్డం రావలని కాదు, ఒక చిన్న క్లారిఫికేషన్ అడుగుదామని లేచాను. చిన్న రాజన్, పెద్ద రాజన్ అని వారు అంటున్నారు. ఆ మాట మీదే నిలబడి వారు రుజువు చేస్తారా అని అడుగుతున్నాను. ఒక బాధ్యత కలిగినటువంటి సభ్యులుగా, మాజీ మంత్రులై ఉండి, మాట్లాడేటప్పుడు ప్రతి మాట బాధ్యతతో మాట్లాడాలని మనవి చేస్తున్నాను. ప్రత్యేకంగా శాసనసభలో మీద మాట్లాడుతున్నప్పుడు బాధ్యతో మాట్లాడాలి. ఎన్నో సార్లు రామకృష్ణుడు గారు కూడా చెప్పారు. వారే కాదు, నేనైనా సరే ఎవరైనా సరే సభా సాంప్రదాయాలు పాటించాలని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ ఇ. దయాకర్ రావు: మీరు కూడా మాట్లాడెటప్పుడు అలాగే మాట్లాడండి.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, దయాకర్ రావు గారు లాగ అందరూ మాట్లాడితే ఈ సభ ఏ విధంగా ఉంటుందో మరి!

(అంతరాయం)

అధ్యక్షా, నేను మీ అనుమతితో మాట్లాడుతున్నాను. వారు ఎప్పుడు మాట్లాడాలన్నా మాకు అభ్యంతరం లేదు. జనార్ధన రెడ్డి గారికి ఇచ్చే అవకాశం చంద్రబాబు నాయుడు గారు దయాకర్ రావు గారికి ఇచ్చినా మాకు అభ్యంతరం లేదు. మరొకసారి దయాకర్ రావు గారిని అవకాశం తీసుకోమనండి.

(అంతరాయం)

అధ్యక్షా, నేను మీ పర్మిషన్‌తో మాట్లాడుతున్నాను. జనార్ధన రెడ్డి గారు చాలా చక్కగా మాట్లాడుతున్నారు, వారి స్పీడ్‌ను తగ్గించడానికో , వారి ఫ్లోను తగ్గించడానికో నేను లెగవలేదు. వారు చాలా స్పెసిఫిక్‌గా మాట్లాడారు. వారు చేసినటువంటి ఆరోపణను నిలబడి రుజువు చేస్తారా? అని మీ ద్వారా అడుగుతున్నాను.

DR. N. JANARDHAN REDDY: I am very happy. I am thankful to him. ముఖ్యమంత్రి గారు బాంబే వెళ్లినప్పుడు ఎక్కడ ఆధిపత్యం స్వీకరించారో చెప్పమనండి.

MR. SPEAKER: Almost 55 minutes అయ్యింది.

డా.ఎన్. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, ఒకటి నాకు అర్థం కాలేదు. కాంట్రాక్ట్ మ్యారేజెస్‌కి భారతదేశంలో వీలు ఉందా? నేను లాయర్‌ని కాను, డాక్టర్‌ని. టి.ఆర్.ఎస్ వాళ్లు కాంగ్రెస్ వాళ్లు ఇక్కడ వాళ్లు మ్యారేజ్ చేసుకున్నారు. చట్ట ప్రకారం చేసుకున్నారా? ఎట్లా చేసుకున్నారో, మేరేజ్ చేసుకున్నారు.

(అంతరాయం)

కాపురం చేస్తే ఒక సంవత్సరం తరువాత పిల్లాడు పుడతాడు. ఇక్కడ అయిదు నెలలని, ఆరు నెలలని అంటున్నారు. ప్రత్యేక తెలంగాణా అని టి.ఆర్.ఎస్ వాళ్లు అంటున్నారు.

(అంతరాయం)

I am not yielding .

(అంతరాయం)

MR. SPEAKER: Let him complete.

(అంతరాయం)

డా.ఎన్. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, ఈ రాష్ట్రంలో .......

(అంతరాయం)

This is very bad.

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ కూర్చోండి.

డా.ఎన్. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, నేను అమర్యాదగా మాట్లాడడం లేదు. కాంగ్రెస్, టి.ఆర్.ఎస్ పొత్తు గురించి మాట్లాడుతున్నాను.

(అంతరాయం)

మా ఉద్దేశ్యం అది కాదు. మా ఉద్దేశ్యం మంత్రి పదవుల మీద ......

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ కూర్చోండి.

డా.ఎన్. జనార్ధన రెడ్డి: అధ్యక్షా, నిర్ణయాలేమో ఢిల్లీలో తీసుకుంటున్నారు. తెలంగాణా, కాంగ్రెస్ నేతలు గంటల తరబడి చర్చలు జరిపి 47 సీట్లు ఇస్తే, 26 గెలుచుకున్నారు. కోస్తా ప్రజలు మంత్రి వర్గ కేటాయింపులో 46 శాతం ఉండాలని వారి యొక్క వాదన. పేపర్లలో కూడా ప్రకటనలు చేస్తున్నారు. రాష్ట్రంలో ఆరు నెలలలో తెలంగాణా వస్తుందని అంటున్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉంది కాంగ్రెస్, తెలంగాణా.

(అంతరాయం)

అధ్యక్షా, కుక్క తోకను ఆడించాలి కాని తోక కుక్కను ఆడించకూడదు. ఈనాడు పరిస్థితి ఆ విధంగా ఉంది.

(అంతరాయం)

అధ్యక్షా, మరొక విషయం.

(అంతరాయం)

అధ్యక్షా, అర్థం కాకపోతే మరొకసారి చెబుతాను.

మ.3.10

ఇవ్వాళ సూటిగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. రాజశేఖర రెడ్డి గారిని ప్రశ్నిస్తున్నాను. ఇవ్వాళ ఈ ఆంధ్ర రాష్ట్రం అయోమయంలో ఉంది. ఒకవైపు హోమ్ మినిస్టర్ దగ్గర ఫైల్ కదిలిపోయింది అంటున్నారు. ఒక వైపు తెలంగాణా 6 నెలల్లో వస్తుంది, మూడు నెలల్లో వస్తుంది అంటున్నారు. ఇవ్వాళ హైదరాబాదులో ఉన్న పరిస్థితి చెబుతున్నాను. కుబుసం సినిమాలో పాట గుర్తుకు వచ్చింది. తాపీ మేస్త్రీకి పని పోయింది. ఇళ్లు కట్టే వానికి కూలి పోయింది. కంకర కొట్టే వానికి పని పోయింది. వర్షాలు లేక నిన్నా, మొన్నా ఈ చుట్టుపక్కల ఉన్న మహబూబ్‌నగర్, మెదక్, నల్గొండ, వరంగల్ జిల్లాల నుంచి హైదరాబాదు పట్టణానికి పని కోసం తట్ట నెత్తిన పెట్టుకుని వస్తే ఆ తట్టకు పని లేకుండా పోయింది. వడ్రంగికి పని లేకుండా పోయింది. ఇవ్వాళ హైదరాబాదు పట్టణంలో ఉన్న వారికి పని పోయి దీనావస్థలో ఉన్నారు. ఈ అయోమయానికి బ్రేక్ ఇవ్వవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి గారు ఇదే సభలో చెప్పాలి. వారి స్ట్రాటజీ చెప్పాలి. వారు ఈ ప్రజలకు వివరించవలసిన అవసరం ఉంది. లేకపోతే ప్రజలు పస్తులతో చచ్చిపోయే పరిస్థితి వచ్చింది. కుబుసం సినిమాలో దృశ్యాలకు కాంగ్రెస్ పార్టీ వారు ఒక అడ్వర్టయిజ్‌మెంట్ ఇచ్చారు. వారిని ఒకసారి మళ్లీ చూసుకోమని చెబుతున్నాను. ఎక్కడకు పోవాలా అని దిక్కు తోచక అయోమయ పరిస్థితిలో అన్ని రకాల కూలీలు ఉన్నారు.

610 జి.ఒ అన్నారు. ఆ 610 జి.ఓ 6 గురు మంత్రులతో పోయింది. 60 వేల మంది ఉద్యోగాలు పోయాయి. 6 గురికి నిరుద్యోగం పోయింది.

(అంతరాయం)

శ్రీ కె. నగేష్:– అధ్యక్షా, మేము ఉదయం నుంచి చూస్తున్నాము. టిడిపి వారు టిఆర్ఎస్ మీద పడి ఏడ్చి, కాంగ్రెస్ వారిని రెచ్చగొట్టి, కాంగ్రెస్ వారితో లబ్ధి పొందాలి అనుకుంటున్నారు. మాకు ఎలాంటి సందేహం లేదు. రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణా వస్తుంది. చంద్రశేఖర రావు గారి నాయకత్వంలో తెలంగాణా తీసుకువచ్చే సత్తా ఉంది. మీరు భయపడవలసిన అవసరం లేదు. మీరు కుక్క తోక పట్టుకుని గోదావరి జలాలు ఈదలేకపోయారు. అందుకే దెబ్బ తిని ఆ స్థానానికి పోయారు. రాష్ట్రానికి ఎప్పుడు ఏ రకంగా తీసుకు రావాలో మాకు తెలుసు. సోనియా గాంధీ గారు, ప్రధాన మంత్రి గారు, ప్రెసిడెంట్ గారు ఒక కృత నిశ్చయంతో, ఒక మంచి మనసుతో ఉన్నారు. తెలంగాణా ప్రజలకు ఎక్కడ ఏ సమయంలో న్యాయం చేయాలో వారు దానిని చేయడానికి సిద్ధంగా ఉన్నారు. దానిని యాక్సెప్ట్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. మీరు లేనిపోని ఆశలు పెట్టుకుంటే అవి నెరవేరవు. మా కె.సి.ఆర్ చెప్పినట్లు తెలంగాణాలో మీ పార్టీ సింగిల్ డిజిట్‌కు పడిపోయింది. రేపు తెలంగాణా అన్ని జిల్లాల్లో జీరో డిజిట్‌లో టిడిపి వారు ఉంటారు. టిడిపి వారికి చెప్పుకునే నాయకుడు కరవై తెలంగాణాలో దిక్కు తోచని పరిస్థితిలోకి పోతారు. తెలంగాణాలో ఉండాలనుకుంటే ఈ రకంగా ఉండకూడదు. ఆంధ్రకి వెళ్లాలనుకుంటే ఈ రకంగా మాట్లాడండి అని చెబుతున్నాను.

డా. ఎన్. జనార్ధన్‌రెడ్డి:– అధ్యక్షా, ఇక్కడ చూస్తుంటే నిజంగానే కుక్కని తోక ఆడిస్తున్నట్లుగా ఉంది. వారు కాంగ్రెస్‌లో విలీనం అయితే మాకు ఏమీ అభ్యంతరం లేదు. ఇప్పుడు దానికి సమయం ఎప్పుడో నిర్ణయిస్తే మేము కూడా వస్తాము. మీరు విందులు ఇస్తే ఆ విందులో పాల్గొనడానికి తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉన్నాము. మా నినాదం సమైక్య ఆంధ్ర. దానిలో మాకు ఎలాంటి డీవియేషన్ లేదు. దానికి మేము కట్టుబడి ఉన్నాము. దాని నుంచి వెనుకకు పోయే ప్రసక్తి లేదు.

(అంతరాయం)

మీరు ఊరికే వాచ్‌డాగ్స్‌గా ఉన్నాము అని వర్ణిస్తున్నారు.

శ్రీ జె. రామ్మోహన రావు:– అధ్యక్షా, వారు చిన రాజన్‌లు, పెదరాజన్‌లు అంటే భరించాము. లాస్ట్‌లో ఏదైనా ఉంటే క్లారిఫికేషన్ లో మాట్లాడుకోవచ్చు. కాని తెలుగు నిఘంటువులో ఎక్కడా లేదు. ప్రతి రెండు సెకన్లకు అధ్యచ్చా, అధ్యచ్చా అంటుంటే వినలేక చచ్చిపోతున్నాము. తెలంగాణా మిత్రులు అనేక మంది స్పష్టంగా చెబుతున్నారు. ఈయన అధ్యచ్చా, అధ్యచ్చా అంటున్నారు. స్పీకర్ సార్ అనమనండి.

డా. జి చిన్నా రెడ్డి:– అధ్యక్షా, ఇవ్వాళ జనార్ధన రెడ్డి గారు ---

మిస్టర్ స్పీకర్:– చాలా బాగా మాట్లాడారు.

డా. జి. చిన్నా రెడ్డి:– చాలా బాగా మాట్లాడారు. చాలా బాగా ప్రిపేర్ అయి వచ్చారు. దానికి నా కాంప్లిమెంట్. వారు గొప్ప సమైక్య వాదిగా మాట్లాడుతున్నారు. 1969 యాజిటేషన్‌లో జనార్ధన్ రెడ్డి గారు ఎన్ని బస్‌లు తగులబెట్టారో చెప్పమని కోరుతున్నాను. జనార్ధన రెడ్డి గారు ఆనాడు తెలంగాణా కావాలంటూ యాజిటేషన్ చేశారు. వారి పెళ్లి ఆహ్వాన పత్రికలో జై తెలంగాణా అని రాసుకున్నారా, లేదా? జ్ఞాపకం చేసుకోమని కోరుతున్నాను. ఆనాడు తెలంగాణా ప్రత్యేక రాష్ట్రం కావాలని పోరాటం చేసిన వ్యక్తి ఈనాడు ఎందుకు పదవి గురించి సమైక్య వాదిగా అయ్యారు? ఇవ్వాళ ఒక్కటే అడుగుతున్నాను. కాంగ్రెస్,

టి.ఆర్.ఎస్ పొత్తు చేస్తున్నాయి. అదేదో కంట్రాక్ట్ మ్యారేజ్ కాని, అరేంజ్డ్ మ్యారేజ్ కాని లేకపోతే ఏ మ్యారేజ్ అయినా కావచ్చు. ఇవ్వాళ టి.డి.పి ఆ కంట్రాక్ మ్యారేజ్‌తో చావుదెబ్బ తిన్నదా, లేదా? మీరు కేవలం 107 స్థానాలలో 11 స్థానాలు గెలిచారు. మా పొత్తు ఇంకా కొంచెం సరిగా అయి ఉంటే మూడు స్థానాలు లేకుండా ఉండేవి. జనార్ధన రెడ్డి గారు ఈ సభలో లేకుండా ఉండే వారు. అందుచేత మర్చిపోవద్దు. తెలంగాణా రావడం ఖాయం. ఇంకా మీరు పగటి కలలు కంటున్నారు. చంద్రబాబు నాయుడు గారి సహవాసం వదిలి మిగతా టిడిపి నాయకులు ఏ రకంగా చేరుతున్నారో మీరు కూడా సమయం చూసుకుని వచ్చేయండి. బాగుపడతారు. లేకపోతే ఇదే ఆఖరి అవకాశం.

డా. ఎన్. జనార్ధన రెడ్డి:- అధ్యక్షా, చిన్నా రెడ్డి గారంటే నాకు చాలా గౌరవం ఉంది. ఇప్పుడు ఆ మంత్రి గారు చెప్పారు. అధ్యక్షా, అనమని. స్పీకర్ సర్ అంటాను. నేను అధ్యక్షా అనే అంటున్నాను. నా భాష అంతే. అది కూడా తప్పు పడితే ఎట్లా? ఇదేమి న్యాయం? నా భాష ఆయనకు అర్థం కాకపోతే నేనేం చేయాలి? మీరు చాలా గ్రాంధికాలు మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రి గారు నిఘంటువు చూసుకుని వచ్చారు మొన్న. నేను మాట్లాడింది మంచిగా అనిపించకపోతే నేనేం చేయను. అయ్యా మాది పాలమూరు భాష.

శ్రీ జె. రామ్మోహన రావు:- అధ్యక్షా,

(అంతరాయం)

డా. ఎన్. జనార్ధన రెడ్డి:- ఐ యామ్ నాట్ ఈల్డింగ్ సర్.

మిస్టర్ స్పీకర్:- హి ఈజ్ నాట్ ఈల్డింగ్. కూర్చోండి.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి:- చిన్నా రెడ్డి గారు ఇప్పుడు మాట్లాడారు కానీ, వారి స్టాండ్ ఏమిటో ముఖ్యమంత్రి గారిని చెప్పమనండి. వారి పర్మిషన్ తీసుకుని మాట్లాడుతున్నారా? వారి పర్మిషన్ లేకుండా మాట్లాడుతున్నారా? ఆనాడు 1956 లో ఆంధ్ర రాష్ట్రం వచ్చింది. ఆరోజు 1968 లో కేవలం విద్యార్థులుగా ఉన్నాము. 12 ఏళ్లు అయింది. ఆనాడు ఉన్న తెలంగాణ పరిస్థితులు, ఈ నాడు తెలంగాణా ఉన్న పరిస్థితులు ఒక్కటేనా? ఆనాడు ఉన్న హైదరాబాదు, ఈనాడు ఉన్న హైదరాబాదు ఒక్కటేనా? అలాగే ఆనాడు ఉన్న కరీంనగర్, ఈనాడు ఉన్న కరీంనగర్ ఒక్కటేనా? ఆనాడు జూరాల ప్రాజెక్టు మహబూబ్‌నగర్‌లో ఉందా? కల్వకుర్తి పనులు నడుస్తున్నాయా? ఈనాడు పెద్ద రాష్ట్రంగా ఉన్నప్పుడే తెలంగాణ బ్యాక్‌వర్డ్‌నెస్ పోయి అభివృద్ధి చెందుతుంది. ప్రాజెక్టులు కూడా పూర్తి చేసుకున్నాము. అది అర్థం చేసుకోమని మనవి చేస్తున్నాను. 11 సీట్లకు పడిపోయాయి అన్నారు. 1994 లో కాంగ్రెస్ గెలిచింది ఎన్ని? అధ్యక్షుల వారు ఒకటి, రెడ్యానాయక్ గారు ఒకటి. హైదరాబాదు కాకుండా గెలిచినవి రెండు సీట్లు. అది ఒకసారి మర్చిపోకండి చిన్నా రెడ్డి గారు. చరిత్ర పునరావృతం అవుతుంది. నేను ప్రిపేర్ అయి వచ్చాను అన్నారు. నేను ప్రతిపక్షంలోకి వచ్చిన తరువాత ఇంకా ఎక్కువ ప్రిపేర్ కావలసిన బాధ్యత నా మీద ఉంది. మిమ్ములను సక్రమంగా నడిపించవలసిన బాధ్యత నా మీద ఉంది. దేవుడు దయతలచాడు. ఎందుకంటే మొత్తం ఒక్క పార్టీవాళ్లే రెండోసారి గెలిస్తే నాశనం చేస్తారని భగవంతుడు నన్ను మీకు అడ్డం పడమని గెలిపించి పంపించాడని మనవి చేస్తున్నాను.

వాచ్ డాగ్స్, వాచ్ డాగ్స్ అని కె.సి.ఆర్ అంటూ ఉంటాడు. నాకు అర్థం కాక ముఖ్యమంత్రి గారి నిఘంటువు తీసి చూశాను. ''కాపలా కుక్కలు '' అని ఉంది. దీనికి ఇన్ని కుక్కల కాపలా ఏమి అవసరం? బోర్డర్ చుట్టూ తిరిగేది లేదు. క్యాబినెట్‌లో చర్చించుకోవడానికి ఏ ఒకరినో గట్టివారిని చూసుకుని పెట్టుకుంటే సరిపోయేది కదా? దానికి అల్లుడు ఎందుకు? ఇవ్వాళ నాకు కుడా గౌరవం. మా అల్లుడంటే. నా దగ్గరకు కుడా చాలా సార్లు వచ్చిపోయేవారు.

(అంతరాయం)

అధ్యక్షా, ఇప్పుడు నా సోదరుడు కె.సిఆర్ ఇంకొకటి చెబుతున్నారు. ఆస్తుల పంపకాలు అంటే మేధావులను తయారు చేయాలా? మేథావులు అనాలా, మేధావులు అనాలా నాకు తెలియక అడుగుతున్నాను. మళ్లీ రామ్మోహన రావు గారు నా భాషను తప్పు పట్టగలరు. నాది తెలంగాణా భాష, పక్కా పాలమూరు భాష. నాకు అర్థం కావడం లేదు.
ము.3.20

అధ్యక్షా, మేము సుబ్బిరామిరెడ్డిని ఎడ్వయిజర్‌గా వేశాము.

మిష్టర్ స్పీకర్: ఇప్పటికే గంటా పది నిమిషాలు మాట్లాడారు. త్వరగా పూర్తి చేయండి.

డాక్టర్ యన్. జనార్ధనరెడ్డి: పూర్తి చేస్తాను అధ్యక్షా. మమ్ములను కూడా మాట్లాడనీయండి. నేను యింతకాలం మంత్రిగా వున్నాను. ఇప్పుడు ప్రతిపక్షంలో మాట్లాడే అవకాశం ప్రజలు యిచ్చారు. నా కాన్‌స్టిట్యుయెన్సీ ప్రజలు కూడా చూస్తున్నారు, నాకు మాట్లాడే అవకాశం యివ్వండి.

( పై నుండి దేవుడు తథాస్తు అంటాడు అని ఒక టిఆర్‌యస్ సభ్యుని కామెంట్)

ఇక్కడ అనుభవం సంపాదించాక మరలా అటువైపు కూర్చునే అవకాశం తప్పక వస్తుంది. మీ పార్టీనే వుండదు. అప్పటికి అడ్రెస్ లేకుండా పోతారు. మేము సలహాదారులుగా సుబ్బిరామిరెడ్డి లాంటి వ్యక్తులను పెట్టుకున్నాము. వారు నాణ్యతను పెంచడానికి చాలా ప్రయత్నం చేశారు. ఇప్పుడు ప్రభుత్వం సలహాదారులను వేసింది. సి.సి. రెడ్డి విదేశీ పెట్టుబడుల విషయంలో సలహాదారు. వీరంతా ఎవరు అధ్యక్షా? ఈయన ముఖ్యమంత్రికి సమీప బంధువు. సోమయాజులుగారు, ఆర్థిక వ్యవహారాల విధానాల అమలు నిపుణులు. వీరు ముఖ్యమంత్రిగారి ఛార్టర్డ్ ఎకౌంటెంట్ అధ్యక్షా. సి.యస్. రావు గారు ఐటి అడ్వయిజర్. హసన్ గారు ఇండస్ట్రియల్ అడ్వయిజర్. ఢిల్లీలో ముఖ్యమంత్రికి స్నేహితుడు. కె.వి.బి. రామచంద్రరావు రాజకీయ సలహాదారు అధ్యక్షా. వారు ముఖ్యమంత్రిగారికి మంచి ఫ్రెండ్, గైడ్ అండ్ ఫిలాసఫర్, డాక్టర్, కలెక్టర్ అంతా ఆయనే. Saxena అడ్వకేట్ ఆన్ రికార్డ్, ఢిల్లీలో వున్నారు అధ్యక్షా. బెరైటిస్ కేసులో అప్పుడున్న అడ్వకేట్. ఈ రాష్ట్రం వై.యస్. రాజశేఖరరెడ్డిగారి ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీయా? ఇంక ఎవరూ ఎక్స్‌పర్ట్స్ లేరా? ఇంతకంటే మంచి సలహాలు యిచ్చేవారు ఈ దేశంలో లేరా? రోశయ్యగారు ఆర్థికమంత్రిగా వున్నారు. వీరు సీజన్డ్ పొలిటీషియన్. మంచి వాగ్ధాటి గల వ్యక్తి.

*శ్రీ యన్. రఘువీరారెడ్డి: సలహాదారులను ముఖ్యమంత్రిగారు నియమించుకోవడానికి, వారికి వున్న అచంచలమైన అధికారాలను ఎవరూ ప్రశ్నించజాలరు. ఎవరిని సలహాదారులుగా నియమించుకోవాలనేది ముఖ్యమంత్రిగారి విచక్షణకు సంబంధించిన విషయం . ఎవరిని నియమించాలనే దానికి కూడా మీ సలహా తీసుకోవాలా? మీ లాంటి సలహాదారులే చంద్రబాబునాయుడు గారిని ముంచారు. ఇక్కడ అటువంటి పరిస్థితి లేదు. సలహాదార్లుగా ముఖ్యమంత్రిగారు నియమించిన వ్యక్తులు ఆయా రంగాల్లో నిష్ణాతులు. వారితో ముఖ్యమంత్రిగారికి పరిచయం వుండి వుండవచ్చును. సలహాదారులను నియమించేటప్పుడు పని చక్కగా చేయగలరు అనే కాన్‌ఫిడెన్స్ వుంటేనే నియమిస్తారు. దారినబోయే దానయ్యనో, ఎల్లయ్యనో, పుల్లయ్యనో ఎవరూ నియమించరు. ఈనాడు ఈ రాష్ట్రాన్ని సమర్థవంతంగా అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడం కోసం

* An asterisk before the name indicates confirmation by the Member.

సలహాలు యివ్వడం కోసం నిపుణులను నియామకం చేశారు. ఎందుకు అంత అడ్వాన్స్ అవుతున్నారు 50 రోజుల్లోనే? నాలుగు సంవత్సరాల తరువాత, లేదా మూడు సంవత్సరాల తరువాత వారి సలహాలు సరిగా లేకపోతేనో, వాళ్లు మిస్‌లీడ్ చేస్తేనో, వారు ఏరంగంలో అయినా రాష్ట్రానికి నష్టంవాటిల్లజేస్తే , అప్పుడు మాట్లాడాలి. ఎందుకు అంత తొందరపడతారు జనార్ధనరెడ్డిగారు. సలహాదారుల నియామకాన్ని తప్పుపట్టవలసిన అవసరం లేదు. సలహాదార్లు ముఖ్యమంత్రిగారికి పరిచయం వున్న వారు కావచ్చు. వారు అన్ని అర్హతలు కలవారు. దేశంలోని వారిని, రాష్ట్రంలోని వారినే పెట్టుకున్నారు. ఏ ప్రపంచబ్యాంక్ వారినో, లేదా తెల్లతోలు వున్న వారినో, తెల్లతోలు వున్న వారు విమానాశ్రయానికి వస్తే వారి బూట్లు తుడుస్తారే, వారినో పెట్టుకోలేదు. ఈ రాష్ట్రాభివృద్ధి కోసం ,అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోగల సమర్ధులనే ఈనాడు నియమించడం జరిగింది. దాన్ని ప్రశ్నించే అధికారం వీరికి లేదు.

డాక్టర్ యన్. జనార్ధనరెడ్డి: ఈ రాష్ట్రంలో మేము కూడా శాసనసభ్యులము అధ్యక్షా. రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన అంశాలను మాట్లాడే హక్కు మాకు లేదా? ముఖ్యమంత్రిగారు స్వంతంగా ఎంతమంది ఎడ్వయిజర్స్‌ను అయినా పెట్టుకుంటారు. ఎలక్షన్స్ సందర్భంగా సి. సి. రెడ్డిని పెట్టుకుంటే మేము ఏమయినా అన్నామా? ఆ రోజు మేము ఏమీ అనలేదు. ఈ రోజు అంటున్నాము. మన చుట్టూ వున్న వారిని పెట్టుకుంటే ఎట్లా? ప్రజలు హర్షించాలి కదా. రోశయ్య గారు సీజన్డ్ పొలిటీషియన్.

మిస్టర్ స్పీకర్ : త్వరగా ముగించండి.

డాక్టర్ యన్. జనార్ధనరెడ్డి: ఫైనాన్స్ మినిస్టర్ గారు మంచి వాక్చాతుర్యం వున్న వ్యక్తి. నాకు వారంటే ఎనలేని గౌరవం . నేను వస్తే నవ్వుతూ సంతోషంగా ఆహ్వానిస్తారు. వారు ఎన్నెన్నో హామీలు – 142 హామీలు – యిచ్చారు. రోశయ్య గారు ఫైనాన్స్ మినిస్టర్ అంటే జమాకర్చులు పకడ్బందీగా వుంటాయని అనుకున్నాను. కానీ వారి చేతిలో పటుత్వం కనిపించలేదు. ముఖ్యమంత్రి మెప్పు కోసం తెచ్చిపెట్టుకున్న కోపం అప్పుడప్పుడు ప్రదర్శిస్తూ , హాశ్య నటన చేస్తున్నందుకు వారిని చూస్తే జాలి వేస్తోంది.

( డాక్టర్ జి. చెన్నారెడ్డి నుండి ఇంటరప్షన్స్ )

1979లో చెన్నారెడ్డి ముఖ్యమంత్రిగా వుండగా రోశయ్యగారు కౌన్సిల్‌లో చాలా చక్కగా మాట్లాడారు. కట్టలు కట్టలు ఫైళ్లు స్పీకర్ ముందు పెడ్తే అదీ, యిదీ అంటూ మాట్లాడారు. మరునాడు పొద్దునే రాజ్‌భవన్‌కు వెళ్లి ప్రమాణ స్వీకారం చేసి హోం మినిస్టర్ అయినారు. చిన్నారెడ్డికి ఆ కిటుకులు తెలుస్తే, వారికి కూడా మంత్రిపదవి వస్తుంది. జిల్లాలో అందరూ ఎదురు చూస్తున్నారు. రోశయ్యగారు వారికి సలహాలు, కిటుకులు చెబుతే బాగుంటుందని మనవి చేస్తున్నాను. 1978లో ఇప్పటి ముఖ్యమంత్రి కాంగ్రెస్ –ఐ – నుండి గెలిచారా? తరువాత కాంగ్రెస్ – ఐ– లో కలిశారా? వెంగళరావు ముఖ్యమంత్రిగా వుండగా – పేపర్‌లో చదివాము – ఇందిరాం గాంధీ గారు అధికారం కోల్పోయి ఆంధ్రప్రదేశ్‌కు వస్తే ఆమె బట్టలు మార్చుకోవడానికి కూడా గెస్ట్ హౌస్ యివ్వని పరిస్థితి ఆనాడు పార్టీలో వుంది. అటువంటిది ఈనాడు ' ఇందిరమ్మ రాజ్యం ' అని ఎందుకు చెబుతున్నారు? ఇది ప్రజలను మోసం చేయడం కాదా? మీకు ఆమె మీద ఎంత ప్రేమ వుందో ప్రజలకు తెలియదా? రెడ్డి కాంగ్రెస్‌లో మీరు కూడా వున్నారు రోశయ్య గారూ.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, జనార్దనరెడ్డిగారికి పాపం యిప్పటికే యివ్వవలసిన సమయం కంటే ఎక్కువ సమయం ఉదారంగా యిచ్చినట్లున్నారు. వారికి చాలా అలుపు వచ్చినట్లుగా వుంది. వారికి కొన్ని విషయాలు బహుశా జ్ఞాపకం వుండకపోవచ్చు. నేను హోంమంత్రిని అయినానని ఏదేదో అన్నారు. నేను ఏ మంత్రినో అప్పటి విషయాలు కొందరికి తెలిసి వుండవు. జనానికి గుర్తున్న విషయాలు చెప్పు జనార్దనరెడ్డీ. మరీ పాత విషయాలు, మర్చిపోయినవి ఎందుకు చెబుతావు? లేటెస్ట్‌గా జరిగినవి ఒక మాట చెప్పు. వైస్రాయ్ హోటల్‌లో బాబు నాయకత్వంలో మీరంతా వుండి తెలుగుదేశం పార్టీ

వ్యవస్థాపకుడైన యన్. టి. రామారావు గారు వస్తే ఆయన నెత్తిన చెప్పులు వేసి తరిమికొట్టారు. ఇప్పుడేమో యన్. టి. రామారావు ఫోటో ఒకటి పెట్టి పొద్దున లేవగానే ఒకసారి, ఎన్ని సార్లు కుర్చీలో కూర్చుంటే అన్నిసార్లు దండలు వేసి, దండాలు పెడుతున్నారు. ఇదంతా చెప్పవయ్యా. పాతవి ఎందుకు చెబుతావు? స్వర్గీయ యన్.టి. రామారావు గారి ధర్మపత్ని లక్ష్మీపార్వతి కనబడినప్పుడల్లా పాదాభివందనాలు చేశారు. వీరా మాట్లాడేది? మరొక విషయం, జనార్దనరెడ్డి గారి పెళ్లి శుభలేఖల్లో'' జై తెలంగాణా'' అంటూ ప్రింట్ చేయించారు. ఇప్పుడు కట్టుతప్పి, శృతి, రాగం తప్పి ఏమేమి పాటలు పాడుతున్నావు? ఇప్పుడు ఇలా ఎందుకు మాట్లాడుతున్నావు?

**మ.3.30**

అధ్యక్షా, రోశయ్యగారు పెద్ద మనిషి అయినాడు. వయస్సు వచ్చింది. పొరపాటున గత విషయాలు మరచిపోయి ఉంటారనుకుని నేను చెప్పాను. అది వాస్తవం కాదా? అవన్నీ మరచిపోయారేమో గుర్తు పెట్టుకోమని చెపుతున్నాను. విజయభాస్కరరెడ్డిగారి మీద చెప్పులు వేసింది ఎవరు, పి.వి. నరసింహారావు మీద చెప్పులు వేసింది ఎవరు? అది మీ నాయకుడు కాదా? మీ నాయకుడి ప్రోదల్బం కాదా .....

(శ్రీ కె. రోశయ్య లేచి మాట్లాడబోతుండగా )

I am not yielding. ఇక మన ముఖ్యమంత్రిగారి గురించి చెప్పాలి. ఆయన అనునిత్యం అసమ్మతివాదిగా ఉన్న సంగతి తెలియదా? చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఆ స్థానంలో కూర్చొనే చెప్పాడు, నన్ను దింపడానికి 300 మందిని మత కలహాల పేరుతో చంపారు అని. ఆ పరిస్థితులను ఒకసారి జ్ఞాపకం చేసుకోమని చెపుతున్నాను. గురివింద గింజ సామెతలాగా ఉంది.

అధ్యక్షా, పోలీసు శాఖకు 1400 కోట్ల రూ.ల ప్రజా ధనం కేటాయించారు. ఇప్పుడే రాములుగారు మాట్లాడుతూ తగ్గించేశారని చెప్పారు. అది వారికి వీరికే తెలుసు. అధ్యక్షా, నిన్న, మొన్నటి సంఘటనలు చూస్తుంటే ఇక్కడకు మేము పట్టిగా వచ్చి సమయాన్ని వృధా చేయాలనే ఆలోచన ఏనాడూ లేదు. మా పార్టీ కార్యకర్తలను, మా కార్యకర్తలకు చెందిన ఆస్థులను రక్షించుకోవాలనే తపనతో మమ్మల్ని అసెంబ్లీలో ఆ విధంగా వ్యవహరించడానికి దారి తీసింది తప్ప ఇంకొకటి కాదు. దానిని అర్థం చేసుకోమని చెపుతున్నాను. నేను అనంతపురం వెళ్లాను. అక్కడకు పోతే, ఫోన్ వచ్చింది గుత్తికి వెళ్లండి అని. గుత్తికి వెళ్లితే అక్కడ వడ్డె శ్రీరాములు అనే అతన్ని హాస్పిటల్‌లో పెట్టారు. అతని చిన్నాన్న అప్పు తీసుకున్నాడంట. దాంతో అతనికి చెందిన ఎడ్లను తీసుకొని పోతుంటే, ఎందుకు తీసుకోపోతావని ఈ శ్రీరాములు అడిగితే ఎలక్షన్‌లో మీరు తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసినారని చెప్పి అతన్ని కాళ్లు విరగ్గొట్టారంట. అక్కడి నుండి పామిడికి పోయాము. దాని గురించి ఇక్కడ మనం చాలాసార్లు చర్చించుకున్నాము. వసుంధరాదేవికి చెందిన థియేటర్ మీద దాడులు జరిగాయి. కొడికొండ ఊరులో కూడా ధ్వంసం చేశారు, తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసినారని చెప్పి. అంతే కాదు అధ్యక్షా, ఇవన్నీ తెలుగుదేశం పార్టీ వాళ్ల మీదే అనుకున్నాము. మొన్న మనం శ్రీలక్ష్మి కేసు కూడా చూశాం . ఈ రోజు ఒక పత్రికలో కూడా వచ్చింది అరణ్య రోధన అని. పోలీసుల మీద ఫిర్యాదు చేయడానికి కలెక్టరును కలవడానికి వెళ్లితే కలవనీయలేదని వాళ్లం విషం తాగి చనిపోయిన విషయం మీరు అర్థం చేసుకోవాలి. ప్రభుత్వం ఏ విధంగా ఉందో చూడమని కోరుతున్నాను.

అధ్యక్షా, ఈరోజు ముఖ్యమంత్రిగారు అనుకుంటున్నారు నా జీవిత ధ్యేయం నెరవేరింది, సి. ఎం. ను అయ్యాను అని. ఈవేళ అతన్ని చూస్తుంటే ఒక మహాత్మ గాంధీ మాదిరిగా, గౌతమ బుద్ధుని మాదిరిగా, శ్రీ రామకృష్ణ పరమహంస మాదిరిగా హౌజ్‌లో కూర్చొంటున్నారు. తాను ఒక సెయింట్ మాదిరిగా ఉండాలనుకుంటున్నారు. ధర్మం నాలుగు పాదాలతో నడిపిస్తున్నాను అనుకుంటున్నారు. శ్రీ లక్ష్మి సంఘటన గురించి హౌజ్‌లో డిస్కస్ చేస్తుంటే ఆయన నవ్వుతూ ఉన్నాడని టి.వి. లో చూసిన ప్రజలు

చెప్పుకుంటున్నారు. అదే విధంగా గిరీష్ సంఘీ ఫ్యాక్టరీలోని బాలకార్మికుల సంఘటన గురించి చెపితే, law will take its own course of action అన్నారు. అనంతపురం జిల్లా సంఘటనల గురించి చెపుతూ ఉంటే మౌన ముద్ర వహిస్తున్నాడు. తెలంగాణా గురించి అడిగితే అదంతా అధిష్టానం చూసుకుంటుంది అంటున్నారు. ఇక్కడ అయోమయంగా ఉన్నారు. హైదరాబాద్‌లో మాత్రం చాలా అయోమయం అయింది. ఈరోజున మీకు ఈ రాష్ట్రాన్ని పరిపాలించే మంచి అవకాశం వచ్చింది. మంచిగా పరిపాలన చేయమని చెపుతున్నాను. ఆయన బియ్యం రెడ్డి అన్నారు. నేనేమి బాధ పడలేదు. నా బాధ అంతా ఒకటే ఈ రాష్ట్రంలో ఫ్యాక్షనిజం పెరిగిపోకూడదు, ఆయన ఫ్యాక్షన్ రెడ్డిగా మిగిలిపోకూడదనేదే నా యొక్క ఆకాంక్ష అని తెలుపుతున్నాను.

ఈరోజున అధ్యక్షా, రాజీవ్ పల్లెబాట అంటూ మొదలుపెట్టారు. అది పల్లెకు బాట కాదు, ఈనాడు రాజీవ్ పల్లెబాట ఎక్కడకు పోతున్నది? ఈరోజున సోనియా గాంధీ ఫోటోలు వేస్తున్నారు. భారతదేశంలోని ఎం.పి.లందరూ వేయాలా? వేసే అధికారం ఎక్కడ ఉంది? ప్రధానమంత్రిని, ప్రెసిడెంట్‌ను వదిలిపెట్టి ఆమె ఫోటోలు వేసుకోవడం ఏమిటి? అది కూడా గవర్నమెంట్ డబ్బుతో. ఈ రాజీవ్ పల్లె బాట చూస్తుంటే, నేను కిలో మీటరుతో సహా అన్ని లెక్కలు వేశాను. 3101 రోజులు పడుతుంది, అంటే 103 నెలలు అంటే 8 సంవత్సరాల నాలుగు నెలలు పడుతుంది. ...

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : జనార్దనరెడ్డిగారూ, ఒకటి అర్థం చేసుకోవాలి. సోనియా గాంధీగారి ఫోటోను పార్టీ అధ్యక్షురాలిగా కాకుండా, ఒక నేషనల్ కోఆర్డినేషన్ కమిటీకి ఛైర్‌పర్సన్‌గా ఉన్నందుకు, ఆమెకు క్యాబినెట్ ర్యాంక్ ఉన్నందుకు ఫోటోలు పెడుతున్నాము. It is a cabinet rank. Don't forget it. పార్టీ అధ్యక్షురాలి హోదాలో ఆమె ఫోటోలు పెట్టడం లేదనే విషయం తెలుసుకోవడం మంచిది.

డా.ఎన్. జనార్దనరెడ్డి : చాలా సంతోషం . కోఆర్డినేషన్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా అంటే ఆమె ప్రధానమంత్రి కంటే ఉచ్ఛ స్థానంలో ఉందా? ఎట్లాగనయ్యా మీరు సమర్థించుకుంటున్నారు. ప్రభుత్వ ధనాన్ని పబ్లిసిటీకి వాడవద్దని కోరుకుంటున్నాను.

శ్రీ జక్కంపూడి రామ్మోహన్ రావు : వారి పార్టీ అధ్యక్షులు స్వర్గస్తులయ్యాక, స్వర్గస్థులను చేసింది ఎవరో తెలుసు, ఎన్నిసార్లు రామారావుగారి ఫోటోలు వేసుకోవడం లేదూ? నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు అన్ని రాష్ట్రాల్లోనూ, జాతీయ స్థాయి పత్రికల్లోనూ వేసుకున్నారు. కొంచెం కామన్ సెన్స్ ఉండాలి.

డా.ఎన్. జనార్దన రెడ్డి : అధ్యక్షా, మాజీ ముఖ్యమంత్రిగా ఎన్.టి. రామారావు ఫోటోలను మేము వేయలేదు. మా పార్టీ తరపున వేసుకున్నాము. అడిగే హక్కు మీకెవరికీ లేదు. దానిని గుర్తుంచుకోండయ్యా !

అధ్యక్షా, ఇకపోతే ఉచిత విద్యుత్ అన్నారు. గుంటూరులో ఒక సర్క్యులర్ ఇచ్చారు. ప్రతి గ్రామ పంచాయితీని 5,10 వేల రూ.లు కట్టమని చెప్పారు. ఆ అధికారం ఎవరు ఇచ్చారు? గ్రామ పంచాయితీలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలన్నప్పుడు అది మీ బాధ్యత. గ్రామ పంచాయితీలే ఉచిత విద్యుత్‌కా డబ్బు విరాళం ఇవ్వాలనుకొన్నప్పుడు మీరు ఎందుకు, ప్రభుత్వం ఎందుకు? ఈవేళ రైతుకు మారటోరియం కాదు, అది మరణ శాసనం కాకూడదు అని చెపుతున్నాను.

శ్రీ జె.సి. దివాకర్ రెడ్డి : ఉచిత విద్యుత్ ఇవ్వడం అనేటటువంటిది కేవలం రైతులకే తప్ప, మున్సిపాల్టీలకు, గ్రామ పంచాయితీలకు కాదు. అది ఆయన తెలుసుకుంటే మంచిది. ఎందుకంటే వారు కూడా కొంత కాలం పాటు పంచాయితీరాజ్ మినిస్టర్‌గా పనిచేశారు.

డా.ఎన్. జనార్దన రెడ్డి : అధ్యక్షా, గుంటూరు జిల్లా పంచాయితీ అధికారి ఒక సర్క్యులర్ జారీ చేశారు. అందులో ఏముందంటే -- ఇందుమూలంగా గ్రామ పంచాయితీల కార్యదర్శులకు, సర్పంచులకు తెలియచేయడం ఏమనగా గ్రామ పంచాయితీల నిధుల నుండి ఉచిత విద్యుత్ పథకం కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధికి విరాళంగా పూర్వపు గ్రామ పంచాయితీలు 10 వేల రూ.లు, అప్రకటిత గ్రామ పంచాయితీలు 5 వేల రూ.లు గ్రామ పంచాయితీ సాధారణ ఖర్చుల కింద గ్రామ పంచాయితీ తీర్మానం ద్వారా చెల్లించుటకు అనుమతించడమయినది........

మిస్టర్ స్పీకర్ : దానిని నాకు పంపండి.

(సంబంధిత కాగితాలను డా.ఎన్. జనార్దనరెడ్డి గౌరవ సభాపతికి అందచేశారు )

డా.ఎన్. జనార్దన్‌రెడ్డి : మంత్రిగారిని దానిని ఒకసారి చూడమని చెప్పండి.

మ. 3.40

ముగ్గురు మినిస్టర్లు మాట్లాడేరు అధ్యక్షా.

ఒక బల్బుకి కరెంటు ఇస్తామని అన్నారు. ఇంటింటికి కరెంటు అన్నారు. ఎక్కడికి పోయింది? ఏమయ్యాయి మీరు చెప్పినవి?

MR.SPEAKER: Janardhana Reddy Garu, you have to conlude.

శ్రీ ఎన్. జనార్దనరెడ్డి : అధ్యక్షా, తెలంగాణా ఏర్పడే వరకూ నేను ఏ పదవీ తీసుకోను అన్నాడు మా చంద్రశేఖరరావు గారు. తెలంగాణాకి ద్రోహం చేస్తే రాళ్లు పెట్టి కొట్టమన్నాడు. మరిప్పుడు 610 జీవో అవసరం లేదంటున్నాడు. ఆ జీవో ద్వారా ఇంటింటికీ ఉద్యోగాలు వస్తాయన్నాడు అప్పట్లో. మరిప్పుడు ఆ జీవో అవసరం లేదంటే ఎట్లా ఇస్తారు ఆ ఉద్యోగాలు?

నేనడుగుతున్నాను, రాష్ట్రంలో ఒక ప్రభుత్వం ఉందా రెండు ప్రభుత్వాలున్నాయా? వాళ్లు టిఆరెస్ ప్రభుత్వం నడుస్తోందని, మీరు కాంగ్రెసు ప్రభుత్వం నడుస్తోందని అంటున్నారు. చంద్రశేఖర రావు గారు మా జిల్లాకు వచ్చాడు. టిఆరెస్ వాళ్లు ఆల్మట్టి ఎత్తు పెంచాలని, ఎత్తు పెంచితే సాగు నీరు వస్తుందని అంటున్నారు. వాళ్లు ఎత్తు పెంచుతున్నా రన్నారు. ఈరోజు పరిస్థితి ఏమిటంటే, శ్రీశైలంలో సాగరులో నీళ్లు రాకుండా ఉంటే, ఆల్మట్టి ఎత్తు పెంచాలని అంటున్నారు. దానికి కాంగ్రెసు మద్దతు నిస్తుందా? ఈ మిశ్రమ ప్రభుత్వం దానిని అమలు చేస్తుందా? వివరించాల్సిన అవసరం ఉంది.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : అధ్యక్షా, ఉదయం ఒక ప్రశ్న వచ్చింది, మీకు గుర్తుండే వుంటుంది. గిడ్డంగుల విషయం వచ్చినపుడు కొంతమంది సభ్యులు ప్రసంగించారు. వాళ్లేమైనా సి.ఎం. రిలీఫ్ ఫండ్‌కి విరాళా లిచ్చారా అంటే అవునండి, రూ.50 లక్షలు ఇచ్చారన్నారు. ఉచిత కరెంటుకు విరాళాలు ఇవ్వడంలో తప్పేమైనా ఉందా? వాళ్ల వద్ద సర్‌ప్లస్‌గా నిధులున్నాయి. ఇస్తే తప్పేమిటి? వాళ్లు యాభయ్యేసి లక్షలు, కోటి కోటి రూపాయలు సి.ఎం. ఫండుకి ఇవ్వవచ్చా. వీరిస్తే దీనిలో తప్పేమిటి? Yes, it is right. తప్పేమీ లేదు.

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి : సొమ్మొకడిది, సోకొకడిది. ఉచిత విద్యుత్తు నిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చారు. మేము మొత్తం గ్రామ పంచాయతీల నుంచి వసూలు చేసుకుంటాము, తప్పేమిటి అంటే ఎట్లా?

అధ్యక్షా, 'జన్మభూమి' రద్దు అన్నారు. ప్రజలలో దాని ద్వారా చైతన్యం వచ్చింది. 'జన్మభూమి' ఒక స్ఫూర్తి. దాని ద్వారా పల్లెల ఎల్లలు తెలియని అధికారులకు వాటిని చూపించాము. గ్రామ సమస్యలను దీని ద్వారా పరిష్కరించే అవకాశం వచ్చింది. ప్రజల ద్వారా గెలిచిన ప్రజాప్రతినిధులు గ్రామాలకు పోయే అవకాశం వచ్చింది. ' జన్మభూమి', 'పల్లెబాట' ల రిజల్ట్స్ ఆరు నెలల్లో చూస్తారు. తొందర పడకండి.

అధ్యక్షా, ఫైనల్‌గా నేను కోరేది, వర్షాలు పడకపోతే కరువు వచ్చే పరిస్థితి ఉంది. మంచినీటి కొరత వచ్చే అవకాశం ఉంది. ప్రభుత్వానికి ఇబ్బంది ఉంటే కంటింజెన్సీ ప్లాను ఏదైనా తయారు చేసి, బడ్జెటులో పెట్టి చెప్పాలి. ఈ బడ్జెటులో అతి తక్కువగా కేటాయించారు మంచినీటికి. ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను.

పెద్దలు మా రోశయ్య గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. చాలా విషయాలు మీ దృష్టి కి తెచ్చాము. వాటన్నింటికీ సమాధానాలు చెప్పండి. ఒక బల్బుకు ఉచిత కరెంటు త్వరలో ఇచ్చే ఏర్పాటు చేయండి. నిధుల విషయం చెప్పండి. కరెంటు కూడా ఇవ్వాలి. ఈవేళ రూ.1244 కోట్లు మాఫీ అంటున్నారు. అది బడ్జెటులో చూపించలేదు. ఉచిత విద్యుత్తు బడ్జెటులో చూపించలేదు. అలాగే నాన్‌ప్లానులో రూ.4 వేల కోట్లు మీరు తగ్గించి చూపిస్తున్నారు. ఏ విధంగా చేస్తారు?

అధ్యక్షా, మీకు తెలుసు, అనంతపురం జిల్లా ఎక్కువగా కరువుకు గురయ్యే ప్రాంతం. అక్కడ భూమి ఎర్రగా ఉంటుంది. వేరుసెనగ తప్ప ఏం పండ దక్కడ. సకాలంలో వర్షాలు పడకపోతే రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అటువంటి జిల్లాకు ప్రధాన మంత్రిని తీసుకుపోతామని చెప్పారు. కాని వారిని అక్కడకు కాకుండా కర్నూలుకు తీసుకుపోయారు. మరి ముఖ్యమంత్రి గారికి అనంతపురానికి తీసుకుపోయేటంత సమర్థత లేదా? లేక తెలుగుదేశం కార్యకర్తలపై జరిగిన దాడులకు భయపడి తీసుకుపోలేదా అని సూటిగా ప్రశ్నిస్తున్నాను.

నాకీ అవకాశం ఇచ్చి నందుకు ధన్యవాదాలు.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, మైకు దొరికింది కదా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎట్లా? విషయాలు తెలుసుకోవాలి. ప్రధాన మంత్రి గారు రావాలని, ఈ రాష్ట్రంలో డిస్ట్రెస్ విపరీతంగా ఉందని, మేము చేపట్టిన కార్యక్రమాలకు మీ చేదోడు కావాలని, మీరు పర్సనల్‌గా రావాలని కోరడానికి 15 రోజుల క్రితం ముఖ్యమంత్రిగారు మమ్మల్నందరినీ ఢిల్లీకి తీసుకుపోయి, ప్రధాన మంత్రి గారిని రిక్వెస్టు చేశారు. ఆయన వస్తామన్నారు. తర్వాత మేము అనంతపురం తీసుకువెళ్లాలని ప్రపోజల్ పెట్టాము. దానికి వారు ఒప్పుకున్నారు. కాకపోతే కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఏ.సి. హెలికాప్టరు ఒక గంట కంటే ఎక్కువ పోదని, సాంకేతిక కారణాలతో, బెంగుళూరులో వాళ్ల విమానం టైము వంటి ఏదో ఇబ్బందుల వల్ల అలా జరిగింది. బెంగుళూరు వచ్చి వుంటే అనంతపురం వచ్చివుండేవారు. హైదరాబాదు వచ్చేరు కాబట్టి కుదరలేదు. సాంకేతికమైన కారణాల వల్ల పోలేదు.

అక్కడ తెలుగుదేశం వారూ హత్య కావించ బడుతున్నారు, కాంగ్రెసు వారూ హత్య కావించబడుతున్నారు. దీనిని మేము ఖండిస్తున్నాము. నలుగురు కాంగ్రెసు కార్యకర్తలు ఈ రోజు హత్య కావించబడ్డారు. ఇది అందరికీ బాధాకరమే. గతంలో వందల తలకాయలు ఎగిరిపోయాయి. రక్తం ఏరులై పారింది. ఇంకా ఆ పారలు అలాగే ఉన్నాయి. వర్షం వచ్చినా భూమిలో ఇంకే పరిస్థితి

లేదు. We have more concern. ప్రధాన మంత్రి గారు అక్కడకు వచ్చినప్పటికీ ఈ రాష్ట్రానికి సంబంధించిన రైతాంగం సమస్యల మీద బాగా స్పందించారు. ప్రధాన మంత్రి గారికి రాష్ట్రం తరపున, కాంగ్రెసు ప్రభుత్వం తరపున, ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. మీ వెంట మేముంటామని వారు చెప్పారు. దానిని కూడా తప్పుగా మట్లాడితే మంచిది కాదు.

శ్రీ ఎన్. జనార్దన రెడ్డి : అధ్యక్షా, సాంకేతిక కారణా లంటున్నారు. అనంతపురం బెంగుళూరుకు చాలా దగ్గర. అక్కడే పుట్టపర్తి ఏర్‌పోర్టు కూడా ఉంది. మా భయం ఏమిటంటే, రేపు ఈ బడ్జెటు ప్రారంభంలో ఉందని, సాంకేతిక కారణాలు చెప్పి, డబ్బులు రాలేదని ఏమైనా గోల్‌మాల్ చేస్తారా?

శ్రీ జి. చిన్నారెడ్డి(వనపర్తి) : అధ్యక్షా, అనంతపురం జిల్లా కరువు జిల్లా. అలాంటి కరువు జిల్లాకు ప్రధాన మంత్రి గారిని ఎందుకు తీసుకుపోలేదు అనేటటువంటి మాట గౌరవ సభ్యులు జనార్దన రెడ్డి గారు చెప్పారు.

మ 3 .50

అనంతపూర్ తరువాత రెండవ కరువు జిల్లా రాష్ట్రంలో మహబూబ్‌నగర్ జిల్లా . అలాంటి జిల్లాకు ప్రధానమంత్రిగారు వస్తే, బాధ్యత కలిగిన సభ్యులుగా వారు ఎందుకు నిన్న రాలేదు ? నేను అడుగుతున్నాను, ఏదో మాట్లాడడానికి, చెప్పడానికి, రాజకీయంగా బురద చల్లడానికి ప్రయత్నం చేయవద్దు . దయచేసి విషయాలు గమనించి మాట్లాడాలని కోరుతున్నాను .

డా ఎన్ జనార్థన రెడ్డి ః సార్, నిన్న మీ దగ్గరకు కూడా వస్తే మీరు ఏమన్నారు ? ఈ రోజు వైండింగ్ ఉంటుంది అన్నారు . నాకు వైండింగ్‌పకు పార్టీ ఆదేశించింది . వారికి తెలుసో తెలియదో, నేను కూడా మాపార్టీ తరఫున వెళ్లాను . మహబూబ్ నగర్ జిల్లా నుండి సెపరేట్‌గా మెమొరాండం ఇచ్చామని గౌరవ చిన్నారెడ్డిగారికి నేను మనవిచేస్తున్నాను .

శ్రీ కె రోశయ్య ః అధ్యక్షా, 2004-5 సంవత్సరానికి బడ్జెట్ ప్రపోజల్స్ మీద 8 మంది పెద్దలు మాట్లాడారు . సర్వ శ్రీ చంద్రబాబు నాయుడు, ప్రతిపక్ష నాయకుడు, నోముల నర్సింహయ్య, గాదె వెంకట రెడ్డి, చాడా వెంకట రెడ్డి, జి కిషన్ రెడ్డి, కొమిరెడ్డి రాములు, వి పురుషోత్తమరెడ్డి, ఎన్ జనార్థన రెడ్డిగారు , ఎం ఐ ఎం నుండి యువకుడు అక్బరుద్దీన్ ఒవైసీ, టిఆర్ఎస్ నుండి శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి, గోవింద నాయక్ గార్లు మాట్లాడడం జరిగింది . ఇంక సమయం ఉండి మరికొందరు మాట్లాడి ఉంటే వారి ఆలోచనలు తెలుసుకునే దానికి అవకాశం కలిగి వుండేది . పేరు నోట్ చేసుకోవడంలో పొరబాటు జరిగి ఉంటే మన్నించాలని కోరుతున్నాను . వాంఛితంగా ఎవరి పేరు మెన్షన్ చేయకపోవడం కాదు . మాట్లాడినవారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను . చాలా శ్రమచేసి, మంచి విషయాలు సేకరించి, మంచి సూచనలు, విమర్శలు చేశారు . విమర్శలు తప్పనిసరి . దానిని జీర్ణం చేసుకోలేని, ప్రశంశలు మాత్రమే కావాలని కోరుకోవడం నా పద్ధతి కాదు . రెండు సహృదయంతో తీసుకుని నా పొరబాట్లు ఏమైనా ఉంటే సరిచేసుకోడానికి ప్రయత్నం చేస్తాము తప్ప ఇందులో భేషజం, అడ్డగోలు వ్యవహారం చేసేదానికి ప్రయత్నం చేయను . ఈ ప్రభుత్వం ఏ పరిస్థితిలో ఈ బాధ్యతలు స్వీకరించిందో ఒకసారి మనవిచేస్తాను . రాష్ట్రం ఆర్థికంగా అనేకమైన తీవ్రమైన ఒడిదుడుకులకు లోనవుతోంది . ఆర్థిక రంగంలో వ్యయ నిర్వహణ, క్రమశిక్షణ దారితప్పి, ఓవర్‌డ్రాఫ్ట్ లేని రోజులు చాలా తక్కువగా ఉండే విధంగా నడుస్తున్న రోజులలో ఈ ప్రభుత్వానికి వచ్చాము . ఎన్నికలలో మేము వూహించిన దానికంటే ప్రజలు అఖండమైన తోడ్పాటు ఇచ్చి , 9 సంవత్సరాలు పరిపాలన చేసిన పార్టీని కాదని కాంగ్రెస్‌పార్టీకి మరల అవకాశం కలిగించారు . అవకాశం కలిగించడానికి ప్రజలు ఏమి ఆలోచించారో మా విశ్లేషణ ప్రకారంగా కాంగ్రెస్‌పార్టీ పరిపాలనా పద్ధతులు, నిర్వహణ, ఆర్థికరంగం నిర్వహణలో కాంగ్రెస్‌కు వున్న నైపుణ్యం, ట్రాక్ రికార్డు . వీటికి తోడు ప్రజలు ఎదుర్కొంటున్న ఈతిబాధలు దృష్టిలో పెట్టుకుని, కాంగ్రెస్‌పార్టీ ప్రజలకు అనేకమైన వాగ్దానాలు చేసింది . బడ్జెట్ ప్రసంగం అనేది సులువుగా

చాలా ఈజీ టాస్క్ అని నేను భావించడంలేదు . ఇది కష్టమైన, క్లిష్టమైన ఎక్సర్‌సైజ్ . ఇందులో కూడా ప్రత్యేకమైన పరిస్థితిలో తీగమీద తర్ఫీదు లేకుండా నడవడం ఎంత కష్టమో , ఈ బడ్జెట్‌ను ఎక్సర్‌సైజ్ చేయడం కూడా కష్టం కలిగించే పనే . నేను ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో వున్న అధికారులందరికీ పేరు పేరున ధన్యవాదాలు చెబుతున్నాను . కనీసం రెండు నెలలు ప్రీ బడ్జెట్ ఎక్సర్‌సైజ్ చేయాలి . ఒక్కొక్క డిపార్ట్‌మెంట్‌ను మీ పెర్‌ఫామెన్స్ ఏమిటి, గత సంవత్సరం ఎలొకేషన్ ఏమిటి ? ఎంత ఖర్చు చేశారు? ఎంత చేయాలి మంచి, చెడు ఏమిటి ఈ సంవత్సరం అవసరాలు ఏమిటి అని, అన్ని డిపార్ట్‌మెంట్స్‌తో మంతనాలు చేసి మన దగ్గర వున్న ఆదాయం ప్రకారం దేనికి ఎంత కేటాయించగలుగుతాము అని చూడవలసి ఉంటుంది . మీకు తెలుసు ఎన్నికలు అయిన తరువాత మే 14వ తేదీన రాజశేఖర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు . మేము మంత్రులుగా 22వ తేదీ ప్రమాణస్వీకారం చేశాము . తరువాత మాకున్న వ్యవధి చాలా తక్కువ . అయినా రాత్రింబగళ్లు అధికారులతో పనిచేయించి , మేము పనిచేసి సాధ్యమయినంతవరకు, సాధ్యమయిన మేజర్ డిపార్ట్‌మెంట్స్‌ను పిలిచి మాట్లాడి , ప్రత్యేకంగా రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌తో మాట్లాడవలసిన మాటలు మాట్లాడి ఆదాయ వనరులు పెంచుకునే దానికి ప్రయత్నం చేసి ఉన్నంతవరకు గుడ్డిలో మెల్ల మాదిరిగా ఉంది తప్ప అద్భుతమైన బడ్జెట్ అని నేను ప్రసంగంలో ఎక్కడా చెప్పలేదు . ఇప్పుడు చెప్పలేను . పట్టపగలే చుక్కలు మొలిపిస్తాను, రాష్ట్రంలో ఎక్కడా చీకటి అంటూ లేకుండా చిరువెన్నెల దీపాలు వెలిగిస్తాను అని ఎక్కడా చెప్పలేదు . అది సాధ్యం కాదు . ఉన్నంతవరకు ఎక్సర్‌సైజ్ చేశాము . మా మొట్టమొదటి ప్రయత్నం వచ్చి అనుత్పాదక వ్యయం కొంతవరకు తగ్గించడానికి ప్రయత్నం చేశాను . ఏమి చేశారు అనేది బహుశా గౌరవసభ్యులు ఇప్పుడు అర్థం చేసుకుంటారు . శాలరీ ఉంటుంది . దానికి కావలసిన డబ్బు ప్రొవైడ్ చేయకుండా ఉండడానికి వీలులేదు . నాన్ శాలరీ ఎక్స్‌పెండిచర్ ఉంటుంది . వాటికి సంవత్సరం వారీగా, బాబుగారు కూడా 9 ఏండ్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు ఒకసారి జ్ఞాపకం చేసుకోవాలి . గత సంవత్సరం నాన్ శాలరీ బిల్ మీద రు 1000 కోట్లు ఖర్చు ఉంటే దానిపై సుమారు 10 శాతం వరకు పెంచుతారు . ఈసారి చేసిన మొదటిచర్య నాన్‌శాలరీ బిలుల్లో ఒక్కపైసా కూడా పెంచకుండా కంటిన్యూ చేశాము . అన్ని డిపార్ట్‌మెంట్స్‌కు చెప్పాము . దయచేసి నాన్ శాలరీ ఎక్స్‌పెండిచర్ కంటైన్ చేసుకోవాలంటే చాలా సంతోషంగా అన్ని డిపార్ట్‌మెంట్స్ పరిస్థితి అర్థం చేసుకుని అంగీకరించారు ఉన్నంతలో కేటాయింపులు చేయడంలో కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల సందర్భంలో ఆనవాయితీగా వస్తున్న మా సంప్రదాయంతో , విశ్వాసంతో రాష్ట్ర అభివృద్ధికి దోహదపడే కార్యక్రమాలు ఇవి అనే భావనతో ఉండడం, వ్యవసాయం, ఇరిగేషన్, విద్యుత్ ఉత్పాదన, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బిల్డింగులు, వైద్యానికి, ఇవన్నీ తగిన మోతాదులో నిధులు కేటాయించుతూ, మరొకవైపు సంక్షేమ కార్యక్రమాల మోతాదుకు తగినట్లు జాగ్రత్త చేసుకుంటూ సమతుల్యం చేసుకోవలసిన అవసరం ఏర్పడింది . ప్రజలకు చూస్తే ఇది 2004-05 బడ్జెట్ అని చెప్పాల్సివచ్చినా, టెక్నికల్‌గా వస్తే ఇది 8 మాసాలు మాత్రమే . మిగిలిన నాలుగు మాసాలకు రామకృష్ణుడుగారు వోటాన్ అకౌంట్ బడ్జెట్ గవర్నరుగారి ఆర్డినెన్స్ ద్వారాజారీ చేయించారు . ఎన్నికలు కాగానే కొత్తగా బాధ్యతలు చేపట్టి గతంలో చేసిన నిర్వాహకాలు సర్దుబాటు చేసుకుంటూ ఇంటిని చక్కదిద్దుకోవలసిన అవసరం ఏర్పడింది . మీకు తెలియంది కాదు . మామూలుగా ఇల్లు చక్కగా నిర్వహించినా కొత్తగా ఎవరన్నా గృహప్రవేశం చేస్తే, సున్నం, రంగులు వేసుకుని, చిన్న చిన్న రిపేర్లు , డోర్ కర్టెన్లు మార్చుకోవడం అలవాటు . అలాకాకుండా ఇంటి నిర్వహణ సరిగా, సవ్యంగా చేయకుండా నానా భీభత్సం చేసి , ఎన్ని కలు వస్తున్నాయి, తరువాత ఎవరు వస్తారో మనకెందుకు వచ్చింది ? అని ఆనాడు వ్యవహరించిన వాళ్లు ఉంటే, ఆ ఇంటిని సరిచేసుకోవడం ఎంత కష్టమో ఒకసారి ఆలోచించాలి . ఇరిగేషన్‌కు సంబంధించి నెగ్లెక్ట్ చేయబడింది . గత 9 సంవత్సరాలుగా ఇరిగేషన్ పద్దులు క్రింద కేటాయింపులు చూపారు తప్ప తగిన ఖర్చు లేదు . ఇరిగేషన్ మీద ఖర్చు చేయలేదు అనడంలేదు . రు 9000 కోట్ల వరకు ఖర్చుపెట్టామని వారు పదే పదే చెప్పారు . ఇక పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేయలేకపోయారు . ఇది దృష్టిలో పెట్టుకుని టైం బౌండ్ ప్రోగ్రాంగా ఆన్ గోయింగ్ ప్రాజెక్టులను ఐడెంటిఫై చేసి కొద్దిపాటి శ్రద్ధ తీసుకుని తోడ్పాటు ఇవ్వగలిగితే ఆర్థికంగా కాన్‌సన్‌ట్రేట్ చేయగలిగితే 7, 8 ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేసుకోవచ్చు అనే భావనతో సర్వశక్తులు కూడగట్టుకుని వాటిని పూర్తిచేద్దామన తలంపుతో రెండు మూడు సంవత్సరాలలో ఒకటి తరువాత ఒకటిగా పూర్తి చేసుకునే దానికి ప్రాధాన్యత ఇస్తున్నాము .

సా.4.00

రాష్ట్రం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అనేకమైన ఇరిగేషన్ ప్రాజక్ట్‌లు వున్నాయి. వాటికి అన్నిటికీ సంబంధించి 5 ఇయర్ ప్రోగ్రామ్ పెట్టుకున్నాము. ఈ దేశం స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ పంచవర్ష ప్రణాళికలు పెట్టుకుని ఏ విధంగా ముందడుగు వేస్తోందో, ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చెందుతోందో, అట్లాగే రాష్ట్రంలో కూడా మేము ఆలోచన చేసాము. మనం కూడా ప్రజలు మనకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుందాము, ఈ 5 ఏళ్ల కాలంలో సర్వ శక్తులూ కూడగట్టి మనం ఇరిగేషన్ రంగంలో అభివృద్ధి సాధిద్దాము అని అనుకున్నాము.

అధ్యక్షా, నాగార్జునసాగర్ ప్రాజక్ట్ రాకముందు, నేను యువకుడిగా వున్నపుడు ఆ ప్రాంతంలో తిరిగేవాడిని. హైస్కూల్‌లో చదువుకునే రోజులలో నాగార్జునసాగర్ అనే పేరు పెట్టిన ఆ ప్రాజక్ట్‌ను అప్పుడు నందికొండ ప్రాజక్ట్ అనేవారు. అప్పుడు గుంటూరు జిల్లాలో ఎత్తిపోతల పథకం వుండేది. మేము విద్యార్థులుగా అక్కడకు వెళితే, 13, 14 కిలోమీటర్ల దూరం వెళ్లాలంటే దారి వుండేది కాదు. అటువంటి ప్రాంతాలలో భూములలో బల్లులు గుడ్లు పెడుతూ వుండేవి, పల్లేరు కాయలు పండుతూ వుండేవి. భూమి చాలా చౌకగా వుండేది. అట్లాగే నల్గొండ జిల్లాలో కూడా. కాని సాగర్ ప్రాజక్ట్ అక్కడ నిర్మాణం చేసిన తరువాత, రెండు వైపులా కలిపి 23.45 లక్షల ఎకరాల భూమి సాగులోకి వచ్చి ఈనాడు ఆ భూములలో బంగారు పంట పండుతోందా లేదా అనేది చూడండి.

ఎవరు అంగీకరించినా, అంగీకరించకపోయినా మా విశ్వాసం – ఎక్కడైతే నీరు ఇవ్వగలుగుతామో, బీడు భూములు కూడా బంగారు భూములుగా మారతాయి, పంట వస్తుంది, రైతులకు ఉపయోగపడడమే కాకుండా, రైతు చుట్టూ పరిభ్రమించే వృత్తుల వారందరూ కూడా సుఖపడతారు, అంతేకాక, ఆ ప్రాంతమంతా సస్యశ్యామలం అవుతుంది, సంపద పెరుగుతుంది, సంపదను వీధులలో చూడగలుగుతాము అనే భావనతో పనిచేసే వారమే కాక, చూచిన వారం కూడా. ఇక్కడ వుండే వారికి ఎవరికి తెలియదు కనుక. నల్గొండ జిల్లాలో మిర్యాలగూడ, కోదాడ ప్రాంతాలలో సాగర్ ప్రాజక్ట్ రాకముందు ఎట్లా వుండేది, సాగర్ వచ్చిన తరువాత ఈ రోజున వీధులలో సంపద చూడగలుగుతున్నారా లేదా అనేది ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను.

గుంటూరు జిల్లా వైపు, ప్రకాశం జిల్లావైపు చాలా పేదరికం వుండేది. ఈ రోజున ఒక నూతనమైన వికాశాన్ని చూడగలుగుతున్నాము. ఈ రీత్యా ఆలోచన వున్నవారం కాబట్టి ఇరిగేషన్ ప్రాజక్ట్‌లకు ప్రాధాన్యతనివ్వాలనే భావనతో, ఈ బడ్జెట్‌లో కొన్ని ఇబ్బందులు వున్నా సర్దుబాటు చేయడం కష్టమైనా, ఇరిగేషన్‌కు పెద్ద పీట వేసాము. పెద్ద పీట వేసి, రాబోయే కాలంలో ఆ రంగాన్ని ముందుకు తీసుకువెళదామని అనుకుంటున్నాము.

ప్రొవైడ్ చేసిన డబ్బులు ఖర్చు పెట్టగలుగుతామా అనె ఒక ఆలోచన కూడా లేకపోలేదు. ఒకరిద్దరు మిత్రులు అన్నారు, డబ్బు కేటాయించగానే సరిపోదు, ఇల్లు అలకగానే పండగ కాదు అన్నారు. వాస్తవం. ఇల్లు అలుకగానే పండుగ అవుతుందని అనుకునేవాడిని కాదు నేను. ఇల్లు అలికి ముగ్గు వేయడం ఒక భాగం, ఆ తరువాత పండుగ సంబరంగా, బాగా జరుపుకోవడం చాలా బాధ్యతతో కూడిన కార్యక్రమం. అట్లాగే కేటాయింపు చేసినంత మాత్రాన ప్రాజక్ట్‌లు అయిపోతాయి, ఖర్చు చేయగలుగుతాము అని అనుకోవడం లేదు.

బడ్జెట్ కేటాయింపులు ఒక వైపున చేస్తూ, ఎక్సర్‌సైజ్‌లు చేస్తూ, మరొకవైపున డిపార్ట్‌మెంట్‌ను గేరప్ చేసి, ఈ సంవత్సరం ఇంత డబ్బును ఇస్తాము, మీరు దానిని ఖర్చు చేయడానికి తగినంత శక్తిని సముపార్జించుకోవాలి, మీరు రెడీగా వుండాలి, మీరు

ఈ ఖర్చును బుక్ చేయడానికి తయారు కావాలి, కేవలం బడ్జెట్‌లో పెట్టేసి చివరికి చేతులు ఎత్తేసి ఖర్చు పెట్టలేకపోతున్నామనే మాట అనకూడదనే ఉద్దేశ్యంతోనే సకలమైన ప్రయత్నాలూ చేస్తున్నాము.

ఏ దేశం కాని, రాష్ట్రం కాని వార్షిక ప్రణాళికల మీద ఖర్చు పెడుతూ వుంటే, ఆ మొత్తాదు పెరుగుతూ వుంటే అది అభివృద్ధి చెందుతూ వున్నట్లు. కాని కేవలం కాగితాల మీదే మొత్తాదును చూపించి సంవత్సర కాలంలో మొత్తాదును తగ్గించి 6 అంగుళాలు కొయ్యడమా, 2 అడుగులు కొయ్యడమా అని ఎంతసేపూ కోత, కోత, కోత అని తెలియకుండా కోత కోస్తూ వుంటే, ఆ రాష్ట్రం అభివృద్ధి చెందదు. ఊరికే మాటలు చెప్పడం కాదు, నేను అంకెలతో కూడా రుజువు చేయడానికి తయారుగా వున్నాను.

1989-90లో ఆ నాడు ఎన్నికలు జరిగి 1989 డిసెంబర్ 12 నాడు తెలుగుదేశం నుంచి పగ్గాలు కాంగ్రెస్ పార్టీ చేతికి వచ్చాయి. అప్పటి నుంచీ మార్చి 31వ తేదీ వరకూ వున్న కాలం 3 మాసాలు. అయినప్పటికీ, ఆ సంవత్సరం 1300 కోట్లు అప్రూవ్డ్ అవుట్‌లే. వార్షిక ప్రణాళికలో ఖర్చు పెట్టింది రు.1304.47 కోట్లు. దయచేసి నేను ఒకటి మనవి చేస్తున్నాను. మాకు వున్న టైమ్ 3 మాసాలు. అయినప్పటికీ బడ్జెట్ అలొకేషన్‌లో తక్కువ లేకుండా వుండాలనే ఉద్దేశ్యంతో 1990-91లో కాంగ్రెస్ పార్టీ రు.1321 కోట్లు వార్షిక ప్రణాళిక మీద ....

శ్రీ ఇ.దయాకర రావు : అధ్యక్షా, ఒక్క నిమిషం ....

MR.SPEAKER: I will give you in clarifications.

శ్రీ ఇ.దయాకర రావు : సర్, నేను లెక్కల జోలికి వెళ్లడంలేదు, బడ్జెట్ మీద రిప్లయ్ ఇచ్చే సందర్భాలలో, 9 సంవత్సరాల మా ప్రభుత్వ హయాంలో, ముఖ్యమంత్రిగారు ఇక్కడ వుండేవారు. ఇంత మంది ప్రతిపక్ష నాయకులు, సభ్యులు అనేక సలహాలూ, సూచనలూ ఇచ్చారు. అందువల్ల ఇప్పుడు ముఖ్యమంత్రిగారు కూడా వుంటే బాగుండేది. మంచి మంచి పాయింట్స్ వున్నాయి. వారు కూడా వినాలి, రిప్లయ్ ఇచ్చేటపుడు వారు కూడా వుంటే బాగుంటుంది.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, చర్చల సరళి చూసి ఎన్ని గంటలు అవుతుందో అనే భావనతో వారు వేరే కార్యక్రమంలో వున్నారు. రిప్లయ్ చెప్పబోయే ముందు కబురు పెట్టమన్నారు, కబురు పెట్టాము. Most probably he is on the way. మీరు చెప్పిన మాటలు కాని, నేను చెప్పే మాటలు కాని, వారికి నోట్స్ వెళుతుంది, వారు అర్థం చేసుకుంటారు, వారు రావడానికి దారిలో వున్నారు. కాని సభను నిర్లక్ష్యం చేసి వెళ్లాలనే కారణం పెట్టుకోలేదు.

1990-91లో రు.1323 కోట్లు అప్రూవ్డ్ ప్లాన్ సైజ్. ఖర్చు పెట్టింది రు.1465 కోట్ల 52 లక్షల 65000. అంటే బడ్జెట్ అప్రూవల్ కంటే ఎక్కువ ఖర్చు పెట్టాము. అట్లాగే 1991-93లో రు.1410 కోట్లు అప్రూవ్డ్ ప్లాన్ సైజ్, ఖర్చు పెట్టింది రు.1561 కోట్ల 86 లక్షల 4000. 1992-93లో 8వ ప్లాన్ ఫస్ట్ ఇయర్ రు.1675 కోట్లు అప్రూవ్డ్ ప్లాన్ సైజ్, ఖర్చు పెట్టింది రు.2364 కోట్ల 3 లక్షల 87,000. 1993-94లో రు.1851 కోట్లు అప్రూవ్డ్ ప్లాన్ సైజ్, ఖర్చు పెట్టింది రు.2867 కోట్ల 46 లక్షల 11,000. 1994-95లో రు.2170 కోట్లు అప్రూవ్డ్ ప్లాన్ సైజ్, ఖర్చు పెట్టింది రు.2453 కోట్ల 46 లక్షల 75000. 1995-96లో రు.3159 కోట్లు, ఖర్చు పెట్టింది రు.2869 కోట్ల 37 లక్షల 093. అంటే, వారు అప్పటికే వచ్చేసారు. తరువాత కూడా 9వ ప్లాన్ తీసుకుంటే......

శ్రీ కె.సుబ్బారాయుడు : అధ్యక్షా, ...

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, ఇది మంచి పద్ధతి కాదు. నేను చెప్పే అంకెలను కాంట్రాడిక్ట్ చేసే మాటైతే చెప్పండి.

శ్రీ కె.సుబ్బారాయుడు : అధ్యక్షా, నేను అడిగేది వేరే ఉద్దేశ్యంతో కాదు. 1989 నుంచి 1994 వరకూ వారు రూలింగ్‌లో వుండి అన్ని సార్లూ బడ్జెట్‌లో కేటాయించిన దాని కన్నా ఎక్కువే ఖర్చు పెట్టారు, మరి 1994లో ఎందుకు కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది ? ఈ రోజున మేము ఏదో చేయలేదని అంటున్నారు, 1994లో మీరు ఎందుకు ఓడిపోయారో చెబితే బాగుంటుంది. ఆ లెక్కలు చెబుతున్నారు కాబట్టి అది కూడా చెబితే బాగుంటుంది.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, స్నేహితుడు సుబ్బారాయుడు గారు మంచి ప్రశ్న వేసారు, ఇన్ని పనులు చేసిన తరువాత కూడా ఎందుకు ఓడిపోయారని. దానికి సమాధానం నేను చెప్పలేను కాని, 9 ఏళ్లు మంచి పనులు చేసిన తరువాత, ప్రజలంతా బ్రహ్మరథం పట్టిన తరువాత, మీరు 'ఢాం' అని ఎందుకు పడ్డారో ఆ కారణమే, వేరే కారణం ఏమి చెప్పను ? 9 ఏళ్లు పగలే చుక్కలు మొలిపించారు, ఈ దేశంలో ఆయన గారి కంటే మహా నాయకుడు ఎవరూ లేరని ప్రపంచంలోని, దేశంలోని పత్రికలన్నీ వ్రాసాయని చెప్పారు కదా, మరి మీరు ఎందుకు ఓడిపోయారు ?

అధ్యక్షా, నా రిక్వస్ట్ ఏమిటంటే, నేను చాలా సాఫీగా మీ ముందర వీలైనంత వరకు అన్ని వివరాలనూ వుంచుతాను, మరొకసారి ఆలోచించండి, మాకు సలహాలు ఇవ్వండి, మార్గదర్శకత్వం నెరపండి, మీకు కూడా బాధ్యత వుందని చెప్పడానికే కాని, విమర్శలు చేయడానికి కాదు.
సా.4.10

1997-98, 9వ ప్లాన్ మొదటి సంవత్సరంలో 3,585.5 కోట్లు అప్రూవ్డ్ ప్లాన్ సైజ్ అయితే, ఖర్చు పెట్టింది రు.3,604.19 కోట్లు. ఇది అదనంగా కొద్దిగా ఖర్చు పెట్టింది. 1999-2000లో రు.5,491.51 కోట్లు అప్రూవ్డ్ ప్లాన్ సైజ్, ఖర్చు పెట్టింది 4,528.52 కోట్లు. 2000-2001లో రు.7,708 కోట్లు అప్రూవ్డ్ ప్లాన్ సైజ్, ఖర్చు పెట్టింది 6,717.11 కోట్లు. 2001-2002లో రు.8,378 కోట్లు అప్రూవ్డ్ ప్లాన్ సైజ్, ఖర్చు పెట్టింది 7,968,94,84,000 . 2002-2003లో రు.10,100 కోట్లు అప్రూవ్డ్ ప్లాన్ సైజ్, ఖర్చు పెట్టింది 8,314,86,86,000 ,2003-04లో రు.10,970,45,74,000 ప్రొవిజినల్‌గా అక్చ్యువల్ అకౌంట్స్ రాలేదు. ఇప్పటివరకూ ప్రొవిజనల్ అకౌంట్స్ ప్రకారంగా రు.9,688,54,24,000. ఎందుకు మనవిచేస్తున్నానంటే, ఆన్యువల్ ప్లాన్ మీద ఖర్చు పెట్టారు. ప్లాన్ మీద ఖర్చు పెడితే రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుంది. నాన్‌ప్లాన్ క్రింద పెట్టినప్పుడు అది చెడువాటి క్రిందకు వస్తుందితప్ప నిజమయిన బలం కాదనే విశ్వాసం ఉంది.
మేము పరిపాలన చేసిన రోజుల్లో అప్రూవ్డ్ ప్లాన్‌లో .....

(అంతరాయం )

శ్రీ వై. రామకృష్ణుడు(తుని): ఆర్థిక శాఖామాత్యులు మాట్లాడుతూ, 1993-94కన్నా 1994-95 ఎక్స్‌పెండిచర్ తక్కువగా ఉంది. రోశయ్యగారు మాట్లాడుతూ, 1994-95లో తెలుగుదేశం ప్రభుత్వం ఉందంటున్నారు. 1994 డిసెంబర్‌లో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చింది. బడ్జట్ ప్రవేశపెట్టింది వారే. 9 నెలలు వారే ఉన్నారు. మేము వచ్చి మూడు, నాలుగు నెలలయ్యిందిఅని వారు అంటున్నారు. అది ఆ రోజు వర్తించాలి. 1994-95లో వారి పరిపాలన తరువాత మేము అప్పుడు డిసెంబర్‌లో అధికారానికి వచ్చాము. డిసెంబర్ నుండి మార్చ్ అంటే అప్పుడు కూడా ఇదే పరిస్థితి అనుకోవాలి. 1994-95లో

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినట్లుగా కనబడుతోందంటే 1993-94కన్నా 1994-95 ఎందుకు అలా ఉందో ఒక్కసారి ఫిగర్స్ ఎక్స్‌ప్లేన్ చేయాలి.

శ్రీ కె. రోశయ్య: మా మిత్రులు రామకృష్ణుడుగారు నేను చెప్పిన అంకెలు తప్పు విన్నారో, లేక సరిగ్గా నోట్ చేసుకోలేదో తెలియదు. 1994-95లో రు.2,170కోట్లు అప్రూవ్డ్ ప్లాన్ సైజ్ అయితే ఖర్చు ఎక్కువ పెట్టింది రు.2,453,46,75,000.

(ఈసంధర్భంగా శ్రీ కె. రామకృష్ణుడుగారు తమ వద్ద ఉన్న పుస్తకాన్ని చూపించారు. )

వారు చూపించిన పుస్తకం ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌కి సంబంధించింది కాదు. నా దగ్గర ఉన్నది చూడమనండి . అథారిటేటివ్‌గా ఆర్థిక శాఖామంత్రి ఇచ్చింది చెప్పాను. ప్రణాళిలో ఏమి ఖర్చు పెట్టిని రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. అంతేకాకుండా మరొక మాట చెప్పాలని అనుకుంటున్నాను. రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహణలోతరచూ ఓవర్‌డ్రాఫ్ట్‌కి వెళ్లడం ఆరోగ్యకరమయిన లక్షణం కాదు. కాంగ్రెస్ పార్టీ 1989 నుండి 1994 వరకూ పరిపాలన చేసిన కాలంలో రామకృష్ణుడుగారు ఎన్నిసార్లో భూతద్ధం పెట్టి చూసి ఉంటారో , మేము అప్పుడు ఓవర్‌డ్రాఫ్ట్‌కి వెళ్లిన మాట ఒక్క రోజుయినా ఉందా? కానీ వీరి పరిపాలనలో అంటే రామకృష్ణుడుగారు ఆర్థిక శాఖామాత్యులుగా చంద్రబాబునాయుడిగారి నేతృత్వంలో పని చేసినప్పుడు 1999-2000లో మొత్తం ఫిగర్స్ నావద్ద లేవు. ఉన్నంతవరకూ వివరిస్తాను. సంవత్సరంలో 292 రోజులూ మనం ఓ.డి మీద బ్రతికాము. 2000-2001లో295 రోజులు మన స్పీడ్ పెరిగింది, శక్తి కూడా పెరిగింది. ( పనులు చేశామువని తెలుగు దేశం పార్టీ నుండి కొందరు సభ్యులు అనసాగారు ) చేయకుండా పోవడం ఏమిటి? చాలా పనులు చేశారు. 2001-2002లో సంవత్సరానికి 365రోజులు సెలవు దినం వస్తే కూడా ఆ సెలవు దినాలను కూడా అలా పెట్టారా అంటే 336 రోజులూ ఓ.డి. పెట్టి ప్రభుత్వం బ్రతికింది అంటే ఇది నా మాట కాదు. కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఏమి చెప్పారో అదే చదివాను. రాష్ట్రం నిర్వహణ అంటే ఈ విధంగానా? 2002-03లో కొంచెం తగ్గింది. 96 రోజులు. తరువాత 2003-04లో కొంచెం స్పీడ్ పెరిగి 181 రోజులకి వచ్చింది. ఎక్కడికి పోతున్నామో చూడాలి. ఉదయమే ఎంతో మంది సభ్యులు 50 రోజులు అయిందనీ ఏమి చేశారని బల్ల గుద్ది అడిగారు. వాటన్నింటికి సమాధానం 51 రోజుల్లో ఒక్క క్షణంకాలం పాటూ ఓ.డికి వెళ్లకుండా ఆర్థికవ్యయాలు నిర్వహించగలిగాము. బహుశా బాబుగారు ఒక్క మాట అనవచ్చు. మీ గొప్పతనం ఏమీ లేదని వారనవచ్చు. నాకు అభ్యంతరం లేదు. మంచి ఏమున్నా అది వారిని షేర్ చేసుకోమనండి. నాకు అభ్యంతరం లేదు. మంచి చేసి అప్పగిస్తే, మంచి చేశారని అంటారు. చెడగొట్టి అప్పగిస్తే ఇబ్బంది అయిందని అంటాము. కాబట్టి ఇప్పుడు ఓ.డి. లేకుండా కొద్దిగా మా ట్రాక్ రికార్డ్ గురించి చూడమంటున్నాను. ఆన్యుల్ ప్లాన్ ఇంప్లిమెంటేషన్‌లో, ఆర్థిక వ్యయ నిర్వహణలో ఒక్క మాట పడకుండా వ్యవహారాలు చేశాము. ఆస్థులు ఏమిటంటే, మేము రాష్ట్రాన్ని పరిపాలించిన రోజుల్లో ప్రతి రూపాయికీ రు.1.1 పైసా ఆస్థి ఉండింది. క్రమక్రమంగా తగ్గిపోతున్నది. నిన్న ఇచ్చిన బడ్జెట్ ప్రసంగంలో ఒక్కరూపాయి అప్పుకి 63 పైసలకి వచ్చింది. లెటెస్ట్‌గా విచారించాను. 63 పైసలకి ఇంకొక 20 పైసలు పోయింది. రుపాయి 43 పైసలకి వచ్చింది. ఆర్థిక వ్యవహారాల నిర్ణయంలో ఇది సరయిన పద్ధతిఅని అంగికరిస్తారా? కాదు. ఇంతకుముందు చంద్రబాబునాయుడుగారు కొన్ని అంకెలు సవరించారు. ఈ అంకెలు తప్పని చెప్పారు. అది కరెక్ట్ కాదు. కాకపోతే దానిని అన్వయించుకోవడంలో వ్యత్యాసం ఉంది. సాంఘిక సంక్షేమ శాఖలో as per budget in brief, రు.837.89 కోట్లయితే, as per budget speech రు.860.54 కోట్లు. తేడా రు.22.65 కోట్లు. బాబుగారు అడిగినదానికి సమాధానం ఇది. The scheme of welfare for aged, infants, destitutes, pension to poor widows, promotion of inter-caste marriages, rehabilitation of beggers and Social Welfare Secretariat Department which are not particularly relates to SCs but cover under Social Welfare Demand."దానికి రు.22.65 కోట్లు, దానికి కలిపినందువల్ల ఆ వ్యత్యాసం వచ్చింది. ట్రైబల్ వెల్ఫేర్‌కి సంబంధించి as per budget in brief రు.546.76 కోట్లు. As per the budget speech రు.544.50 కోట్లు, తేడా రు.2.26 కోట్లు. The hospitals and dispensaries in tribal areas under the control of the Director of Health classified under major heads - 2225,

welfare of SCs, STs and OBs figured under Medical and Health but not under Tribal Welfare Demand." అందువల్ల క్లాసిఫికేషన్స్‌లో రు.2.26 కోట్లు వచ్చింది. బి.సి. వెల్ఫేర్‌లో ఒక్కటే రు.53.00 లక్షలు తేడా వచ్చింది. The expenditure for BC Welfare Secretariat Department and welfare of denotified tribal areas are included in the BC Welfare Demand. అంతకన్నా దీనిలో వేరే వ్యత్యాసం లేదు. మరొక్కమాట, ఇందాక మిత్రులు మాట్లాడుతూ కొన్ని సలహాలు ఇచ్చారు. జనర్ధనరెడ్డిగారు చెప్పారు. వారు చివరగా మాట్లాడారు కాబట్టి వారు మాట్లాడింది ఫ్రెష్‌గా మైండ్‌లో ఉంది. మద్యపాన నిషేధం గురించి ప్రస్తావించారు. ఒక్కసారి వెనక్కి తిరిగి చూడాలని కోరుతున్నాను. 1989-94 వరకూ కాంగ్రెస్ పార్టీ పరిపాలన చేసినప్పుడు 1993లో విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నెల్లూరు జిల్లాలో దూమగుంటఅనే గ్రామంలో రోశమ్మఅనే మహిళ నాయకత్వంలో సారా నిషేధం ప్రారంభమయినది. అది ఉధృతం అవుతోంది. అప్పుడు స్వర్గీయ ఎన్.టి.రామారావు, పాపం ఆ ఉద్యమంలో చేరి రైలు ఎక్కి నెల్లూరు జిల్లాలో జండా మీద గాంధి బొమ్మ వేసి తెల్లజండా పట్టుకొని విశాఖపట్టణం వరకూ ప్రయాణం చేసి ప్రతీ స్టేషన్లో మూడు, నాలుగు గంటలు దిగి బండి ఆలస్యంగా పోయింది.....

( అంతరాయం )

జనార్ధనరెడ్డిగారు చెప్పవద్దని అంటున్నారు.
సా.4.20

జనార్ధనరెడ్డి గారూ, మీరు రెండు గంటలపాటు, బాబుగారు రెండు గంటల పాటు ఉపన్యాసం చెప్పారు. ఇద్దరు కలిపి నాలుగు గంటల పాటు మాట్లాడారు. నేను కనీసం 40 నిమిషాల పాటైనా మాట్లడవద్దా ? నేను చెప్పకపోతే చెప్పలేదని అంటారు. మీరు ఉపన్యాసం చేస్తుంటే శ్రద్ధగా విన్నాను. నేను 20 నిమిషాలే మాట్లాడాను. అప్పుడే మీకు అలుపు వచ్చిందా? అలుపు వస్తే దయచేసి శాంతించండి. ఫర్వాలేదు.

(అంతరాయం)

I have got a right to reply. వీరు చెప్పిన ఉపన్యాసాన్ని సావధానంగా విన్నాను. దయచేసి మీరూ వినండి. వినే ఓపికలేకపోతే ఎట్లా? మీరు వద్దంటే కూర్చోడానికా నేను ఇక్కడకు వచ్చింది. ప్రభుత్వంలో మేము ఉన్నాము. బడ్జెటు ప్రజెంట్ చేశాము. దానిని డిఫెండ్ చేసుకొని సభ అమోదం పొందాల్సిన బాధ్యత మాపై ఉంది. నీవు వద్దంటే ఉండి, కూర్చో అంటే కూర్చొని లేవమంటే లేవడానికి మేమిక్కడకు రాలేదు.

(అంతరాయం )

మద్యపాన నిషేధం ఉద్యమం ఆ రకంగా ప్రారంభమయింది. తెలుగుదేశం పార్టీ పోయిన ఎన్నికల్లో మద్యపాన నిషేధం అమలు చేస్తాము, మాకు ఓటు వేయండి, ముఖ్యంగా మహిళా కుటుంబాలు సర్వనాశనమౌతున్నాయని, మీ భర్తలు, పిల్లలు సర్వనాశనం అవుతున్నారని, మాకు ఓటు వేయండని చెప్పారు.

(అంతరాయం )

నేను చెప్పింది, 1989-94వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. మీరు వినకుండా జంప్ అయితే ఎట్లా ? విజయభాస్కరరెడ్డి గారు 1994లో ఉన్నారా? నేను చెప్పేది ఓపికగా వినండి. ఆనాటి ప్రభుత్వం మద్య నిషేధ ఉద్యమాన్ని దృష్టిలో పెట్టుకొని స్టడీ చేయడానికి గాను క్యాబినెట్ సబ్ కమిటి అధ్యక్షునిగా నన్ను నియమించారు. నేను దేశంలోని అనేక రాష్ట్రాలు తిరిగి వచ్చాను. మొన్నటి వరకు బాబు గారే ముఖ్యమంత్రి గా ఉన్నారు. నేను ఇచ్చిన రిపోర్టు పేజీలు మారవు, రికార్డులు మారవు, టైపింగ్ మారదు, అక్షరాలు మారవు కాబట్టి ఒక పర్యాయం చదువుకోవాలని కోరుతున్నాను. ఆనాడు మా రిపోర్టులో సంపూర్ణ మద్య పాన నిషేధం at one stretch సాధ్యం కాదని చెప్పాను. ఈ దేశంలో ఉన్న ఏ రాష్ట్రంలో నూ సాధ్యం కాదు. స్వాతంత్ర్యం వచ్చిన 1947 ఆగస్టు 15వ తేదీ అర్ధ రాత్రి నుండి మహాత్మాగాంధీ గారు పుట్టిన గుజరాత్ రాష్ట్రంలో సంపూర్ణ మద్య నిషేధం అమల్లో ఉంది. అక్కడ ప్రజలు కూడా సక్రమంగా అమలు చేయడం లేదు. Stage after stage లో మద్య నిషేధాన్ని అమలు చేయాలని 1994లో మేము నివేదిక ఇచ్చాము. దాని ప్రకారం కాంగ్రెస్ పార్టీ నడుచుకొంటుంది. మీరలా కాకుండా, సంపూర్ణ మద్యపాన నిషేధం పెడతామని అన్నారు. ప్రజలను నమ్మించారు. వారి ఓట్లు పొంది అధికారంలోకి వచ్చారు. వచ్చిన తరువాత స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు, మొన్న రాజశేఖరరెడ్డి గారు ప్రమాణ స్వీకారం రోజునే ఉచిత విద్యుత్ ఫైలుపై సంతకం చేసిన మాదిరిగానే ఆనాడు ఎన్.టి.రామారావు గారు సంపూర్ణ మద్య నిషేధం ఫైలుపై సంతకం చేశారు. ఆయన కొంచెం ప్రాక్టికల్గా ఆలోచించి, ఎవరైనా అనారోగ్య పీడితులు ఉంటే, డా. నాగం జనార్ధనరెడ్డి గారి లాంటి డాక్టర్ ఎవరైనా సర్టిఫై చేస్తే త్రాగ డానికి పర్మిషన్ ఇచ్చారు. దానికి హెల్త్ పర్మిట్ అని చెప్పారు. రామారావు గార్ని ఏ విధంగా పదవీచ్యుతుణ్ణి చేసింది, ఆ విషయాల జోలికి నేను వెళ్లను. రాజకీయాలు, లేనిపోని వేడి పుడుతుంది. చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం ఏర్పడింది. హెల్త్ పర్మి ట్ తప్ప, మళ్లీ పరిపూర్ణంగా ఉండాలని సంపూర్ణంగా ఉండాలని, హెల్త్ పర్మిట్ ఏమిటని రద్దు చేస్తే చాలా సంతోష పడ్డాను. నేను త్రాగడం నేర్చుకొన్న వాడిని కాను. మద్యం వాసన కూడా చూడలేదు. ఒక్క గ్లాస్ కూడా త్రాగినవాడిని కాను. ఔరా! ఈ దేశంలో ఒక ఆదర్శవంతమైన నాయకుడు ఉన్నాడని నేను అనుకొన్నాను. చెప్పిన మాటకు కట్టుబడ్డ నాయకుడు ఉన్నాడని అనుకొన్నాము. కొన్ని రోజులయ్యే సరికి ఒకసారి శాసన సభలో 245 మంది పేర్లు పెట్టి, వీరు సారా లారీ, ట్యాంకర్లను లను అక్రమంగా రాష్ట్రంలోకి తెచ్చి అమ్మడం జరుగుతోందని అన్నారు. ఆనాడు నేను అనుకొన్నాను. వీరి తల తీస్తాడని, బంధువులనైనా లెఖ్ఖ చేయడని, శాసనసభ వేదికపై ముఖ్యమంత్రి గా నేర స్థుల జాబితా పెట్టాడు, కాబట్టి వీరిని వదలడని అనుకొన్నాను. మరో మూడు మాసాలయ్యే సరికి, లాభంలేదు మనం ఏమీ చేయలేము, మద్య నిషేధం ఎత్తి వేస్తామని, షాపులకు మాత్రమే పర్మిషన్ ఇస్తామన్నారు. బార్ లను బార్లుగా తెరిచారు. త్రాగుడు కోసం జిల్లాల్లో అధికార్లు ఇంత ఆదాయం సంపాదించాలని టార్గెట్ పెట్టారు. మీ ప్రభుత్వం, గత ఎన్నికల తేదీలు వచ్చాక కూడా, 28 మందిని టార్గెట్ ఎఛీవ్ చేయలేదని సస్పెండ్ చేశారు. టార్గెట్స్కి సరిపడ త్రాగడం లేదని డిస్కోథెక్స్కి పర్మిషన్ ఇచ్చారు. రాత్రి ఒంటి గంట వరకు తెరిచి ఉంచండి, ప్రజలకు కిక్కు రావాలి, మరో గ్లాస్ త్రాగాలి అని డిస్కోలకు పర్మిషన్ ఇచ్చారు.

(అంతరాయం)

ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు గారు 1.9.95 న ఏమి చెప్పారు. 2.10.95న, 1.3.96న,19.3.96న 28.3.96న, 27.4.96న, 29.4.96న, 1.5.96న 21.9.96న ఏమి చెప్పారో నా దగ్గర క్యాలండర్ ఉంది. బాబుగారూ పంపమంటారా? ఆ విషయాలన్ని మీరు మర్చేపోతే చెపుతాను. అందువల్ల.....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- అధ్యక్షా, 1995వ సంవత్సరంలో జరిగిన విషయాలను రోశయ్య గారు చెపుతున్నారు. నాకు అభ్యంతరం లేదు. 1994-95వ సంవత్సరంలోఅధికారంలోకి వచ్చినప్పుడు, సంపూర్ణ మద్య నిషేధం విషయమై సిన్సియర్గా ప్రయత్నం చేసిన మాట వాస్తవం. ఇది సాధ్యం కాదని మేము ఆ రోజు ప్రజల్లో డిబేట్ పెట్టి ప్రొహిబిషన్ని లిఫ్ట్ చే శాము. విజయభాస్కరరెడ్డి గారి ప్రభుత్వంలో, ఒక కమిటికి ఛైర్మన్గా రోశయ్యగారు ఉండి దేశమంతా తిరిగారు. సంపూర్ణ మద్య

నిషేధం అసాధ్యమనే ఒక నిర్ణయానికి వచ్చి రిపోర్టు ఇచ్చారు. 1999 ఎన్నికల్లో ప్రొహిబిషన్ లిఫ్ట్ చేసిన తరువాత ఎన్నికలకు వెళ్లాము, ప్రజల మ్యాండేట్ తీసుకొన్నాము. మొన్న 2004సంవత్సరంలో కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో 'రాష్ట్రంలో ఉన్న మద్యం బెల్ట్ షాపులనుతీసివేసే విధంగా కాంగ్రెస్ ఆదేశాలు జారీ చేస్తుందని, మద్యపాన దురాచారానికి వ్యతిరేకంగా తీవ్రస్థాయిలో ప్రజా ఉద్యమం నిర్వహించేందుకు దశల వారిగా మద్య నిషేధం పెట్టడానికి కృషి చేస్తుందని' చెప్పారు. మీ చిత్తశుద్ధిని ఎందుకు శంకించాల్సి వస్తోందంటే, మద్య నిషేధాన్ని దశల వారిగా పెడతామని అంటున్నారు. 1994నాటి అనుభావాలు చెప్పారు. 1995-96వ సంవత్సరంలో చేసిన దానిని క్రిటిసైజ్ చేస్తున్నారు. అది మీ చరిత్ర. 45 రోజుల ముందు జరిగిన ఎన్నికల మ్యానిఫెస్టోలో మద్యనిషేధం గురించి ఊరురా తిరిగి ప్రచారం చేసి, ఈ రోజు బడ్జెటులో రూ. 500కొట్లు అదనంగా ఎక్సైజ్ ద్వారా ఆదాయం సంపాదిస్తామని చెపుతున్నారు. ప్రొద్దున ఒక సందర్భంలో మాట్లాడుతూ, ఈ షాప్స్‌ని టైటెన్ చేస్తామని, పిల్‌ఫరేజ్ టైటెన్ చేస్తామని అంటున్నారు. మీరు ఈ విధంగా వాస్తవాలకు విరుద్ధంగా మాట్లాడితే ప్రజలు నమ్మరు. గత చరిత్ర చెప్పి ఏదో దూషించుకొంటున్నారు. కాలయాపన చేయాలని అనుకొంటున్నారు. మేము కన్‌స్ట్రక్టీవ్‌గా చేశాము. మీరు 40 పేజీల ప్రసంగం చేయాలనుకొని అందులో పది పేజీల పాటు మమ్మల్ని విమర్శించాలని పెట్టుకొన్నారు. మేము చాలా సజషన్స్ ఇచ్చాము. ప్లాన్, నాన్ ప్లాన్ విషయం ఒక myth. లాస్ట్ ఇయర్ రివైజ్డ్ బడ్జెట్ ఎస్టిమెట్ రూ. 51వేలకోట్లు. ఈ రోజు మీరు చెప్పింది, ప్లాన్, నాన్ ప్లాన్ లో రూ.51140. ఎక్కడ తగ్గించారు. 5వేల కోట్ల రూపాయలు రెవెన్యూ పెంచినట్లు చూపించారు. 5వేలకోట్ల రూపాయల్లో, నాలుగువేల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం రిసోర్సుగా పెంచుకొన్నారు. వెయ్యి కోట్ల రూపాయలు కేంద్రం నుండి వస్తుందని అన్నారు. అది రాదు. నాన్ ప్లాన్‌లో ఏదైతె ఇంతకు ముందు చెప్పారో, సాలరీస్ కాకుండా, తతిమాది అంతా అన్నారు. సర్వీసెస్‌లో రూ. 4500 కోట్లు కట్ చేశారు. మీరు పెన్షన్ ఇస్తామని ఊరూరా చెప్పారు. అది కూడా మేము దశల వారీగా ఇస్తామన్నారు. ఈ రోజు ప్లాన్, నాన్ ప్లాన్ గురించి మాట్లాడుతున్నారు. ప్లాన్ ఎక్స్‌పెండీచర్ ఎంతో పర్‌ఫెక్ట్‌గా ఉంటుంది. నాన్ ప్లాన్ ఎక్సపెండీచర్ అంతా అన్ పర్‌ఫెక్ట్ ఎక్స్‌పెండీచర్. కరెక్టుగా రాదు. ప్లాన్‌గానీ, నాన్ ప్లాన్ గానీ గవరమెంట్‌కి కావాల్సిన విధంగా, అటు, ఇటు ఫిగర్స్ మారుస్తూ ఉంటారు. ప్లాన్‌లో సాలరీస్ ఉన్నాయి. మేమూ 9 సంవత్సరాలు ప్రిపేర్ చేశాము. మేము అధికారంలో ఉన్నప్పుడు ఉన్న అధికారులే మీకు ఇప్పుడు ప్రిపేర్ చేసి ఇస్తున్నారు. క్రొత్త వారు రావడం లేదు కదా. దయచేసి ఫిగర్స్ మాట్లాడే కంటే చిత్తశుద్ధితో ట్రై చేయండి.

సా. 4.30

అధ్యక్షా, నేను ఇందాక చెప్పిన విధంగా ప్రాక్టికల్ ఇన్ఫర్మేషన్ ఇద్దామనుకున్నానే గానీ పొలిటికల్ ఉపన్యాసం చేయడం కాదు. రెండవ విషయం, నేను చెప్పినటువంటి అంకెలు కరెక్టే. అలాగే, నేను ఇంకోటి చెబుతాను. ప్లాన్, నాన్ ప్లాన్ అనేవి వారి క్లాసిఫికేషన్‌కు వదలి పెడతాను. ఈ 5 సంవత్సరాలలో పనిచేసిన అధికారులు కొంతమందైనా అప్పుడు పని చేశారు. అప్పుడు ఆ ఐదేళ్ల పీరియడ్‌లో ఓవర్ డ్రాఫ్ట్ ఒక్క రోజు కూడా లేకుండా నిర్వహించిన మాట వాస్తవమా కాదా? మీరు దయచేసి చెప్పండి , మిగతాది ఏమీ అడగను. మీరు 332 రోజులూ ఓవర్ డ్రాఫ్ట్ తీసుకుని కాలక్షేపం చేసిన మాట వాస్తవమా కాదా? అందువల్ల నేను ఒక మాట చెబుతున్నాను. ఇవన్నీ కూడా మీరు మాట్లాడటం కాయన్‌కు ఒక వైపు ఉన్న పిక్చరును ప్రొజెక్టు చేశారు. అవును అధ్యక్షా. రెండవ వైపు పిక్చరును చెప్పుకోవాల్సిన అవకాశం ఉండాలా అక్కర్లేదా? ఎంతసేపూ నేను మీరు చెప్పింది విని సరే అని ఆమోదించండని ఏదో బలం ఉంది కదా అని ఆమోదింప చేయడానికి రాలేదు. నేను చర్చకు వచ్చాను. దానికి సమాధానం చెప్పవలసిన గురుతర బాధ్యతను గుర్తు పెట్టుకొని చెబుతున్నాను.

నేను ఇందాక మనవి చేశాను. మద్యపాన నిషేధం గురించి వారు ఒక మాట అన్నారు. మాది కన్సిస్టివ్ వే, ఇన్‌కన్సిస్టెన్సీ లేదు. దయచేసి అర్థం చేసుకోండి. 1994 సంవత్సరంలో నేను ఇచ్చిన నివేదికలో కూడా చెప్పాను. అప్పుడు క్యాబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్‌గా – ఇది ఒకసారి చెప్పడానికి సాధ్యం కాదు. గుజరాత్‌లో అమలు కాలేదు. దేశంలో ఎక్కడా

అమలు కాలేదు.  కానీ ఇది సమాజానికి హితమైనది.  ఇది కావాలంటే కొన్నేళ్లపాటు సంవత్సరానికి 200 కోట్ల రూపాయల చొప్పున ప్రజల మధ్య ప్రచారం కోసం ఖర్చు పెట్టారు.

అధ్యక్షా, స్వర్గీయ వావిలాల గోపాలకృష్ణయ్య గారి నేతృత్వంలో మద్యపానం వల్ల ప్రజలకు వచ్చే అనర్థాలను గురించి చెప్పవలసిందిగా ఒక కమిటీ వేశాము.  ప్రచారం చేయమని చెప్పాము.  ఆ విధంగా కొన్ని ఏళ్లు ప్రచారం చేసిన తర్వాత సమాజంలో మార్పు వస్తే ... ఇక్కడ సిగరెట్‌లు ఎన్ని వస్తున్నాయి.  ప్రతి సిగరెట్ మీదా "Smoking is injurious to Health" అని ఉంటుంది. అయినా కొంత మంది త్రాగుతూనే ఉన్నారు.  కానీ క్రమంగా సిగరెట్స్ త్రాగడం తగ్గిందా లేదా?

అధ్యక్షా, జనార్ధన రెడ్డి గారికి ఏదైనా టానిక్ ఇవ్వాలి.  ఆయనకు శోషొచ్చేట్లు ఉంది.  ఎలా పాపం . కూర్చోలేనంతగా ఉన్నారు.  జనార్ధన రెడ్డి గారూ ఇందాక మీరు మాట్లాడినప్పుడు మీకు కాంప్లిమెట్ చేశాను.  మీరు ఇవ్వాళ చాలా చక్కగా మాట్లాడారని అన్నాను.  దాన్నయినా రెసిప్రోకేట్ చేయడం లేకుండా ఇదేమిటండీ?

డా. ఎన్. జనార్దన్ రెడ్డి : అధ్యక్షా, ఆ రోజు గొట్టాలు పెట్టి త్రాగిస్తామని అన్నారు.  అది కూడా చెప్పండి. .

శ్రీ కె. రోశయ్య : వెరీ గుడ్.  బాబు గారు నన్నేమీ అనకూడదు.  జనార్ధన రెడ్డిగారు ఆ మాట చెప్పారు.  అక్కడ మీరు చెప్పారు అంటున్నారు.  నేను ఆయన కోసం చెబుతున్నాను.  నాకోసం, సభ కోసం కాదు.

అధ్యక్షా, నేను ఏమి చెప్పానంటే ,  నేను ట్రెయిన్‌లో వెడుతున్నాను.  నా స్నేహితుడొకతను అగుపించాడు.  అతను మాట్లాడుతూ చంద్ర బాబు గారు టార్గెట్ పెట్టి ఎఛీవ్ చేయాలని అన్నారని చెప్పారు.  ఐఎమ్ఎఫ్ఎల్ అమ్మే డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఒక నాయకుడు ఇందులో ఉన్నారు.  పేరు చెప్పడం గౌరవం కాదు.  ఆయన ఇక్కడ లేరు.  ట్రెయిన్‌లో కనపడిన అతను నాకు చిన్నప్పటి నుంచి తెలిసిన వారు.  ఆయన ఒక మాటన్నారు.  ' రోశయ్యా నీవు లా అబైండింగ్ సిటిజన్‌వా కాదా ' అన్నాడు.  నేను ' మోస్ట్ లా అబైండింగ్ సిటిజన్‌నే . ఏమిటి విషయం ' అన్నాను.  మరి ప్రభుత్వం ఒక జి.ఓ ఇచ్చింది కదా? మనకు టార్గెట్ పెట్టి ఇంత అమ్మాలి అంటున్నారు.  మీరు సహకరించకపోతే ఎలా ' అన్నారు .  నేను ' సహకారం అంటే ఏమిటి ' అన్నాను.  అప్పుడు అతను, మీ అందరూ కూడా కొంచెం నేర్చుకోవాలి, నాకు వయసు పెరిగింది అంటే కుదరదు ' అన్నాడు.  అంటే నేను ఈ వయస్సులో ఇంకా ఏమి నేర్చుకుంటాను , నన్ను వదలెయ్యి ' అని చెప్పాను.  అప్పుడతను ' నిన్ను చస్తే వదలి పెట్టే పని లేదు.  నువ్వు ఏ సందులోనో, గొందులోనో కాలి నడకన వెళ్లేప్పుడైనా, ఎక్కడైనా కనపడితే మాకు ప్రయివేట్ ఆర్మీ ఉంది.  కాళ్లూ చేతులూ కట్టి జీపులో పడేసి , ఊరు బయట చెట్టుకు కట్టేసి , జబ్బు చేసిన పశువులకు గొట్టంతో పోసినట్లు నీకు సీసాతో పోస్తాం ' అన్నాడు.  ఈ విషయాలను ఎప్పుడో జనార్దన్ రెడ్డి విన్నాడు.  అది గుర్తుకు తెచ్చుకోవాలని కోరుతున్నారు.

( అంతరాయం )

రెండు సార్లు కాదు 20 సార్లు చెప్పవలసి వస్తుంది కోరుకుంటే.  నీవు కోరుకుంటే చెప్పకుండా ఎలాగయ్యా?

డా. ఎన్. జనార్దన్ రెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు ఆ బడ్జెటు కంటే మద్యపానం పై తగ్గిస్తే ఆ మాట మాట్లాడాలి.  ఎక్కువ చేస్తే అప్పుడు గొట్టాలు, కాళ్లు చేతులు కట్టిపడేయడం కంటే ఇంకా ఏది అదనంగా చేస్తారో అని ఒక సలహా ఇచ్చాను.  వారు కూడా గతంలో మెడికల్ అండ్ హెల్త్ మినిష్టర్‌గా ఉన్నారు.  ఎవరికీ ఏ బాధ లేకుండా మీరు ఇప్పుడు రూల్స్ మార్చి రైల్స్‌లో

డైరెక్ట్‌గా డ్రిప్ పెట్టి , 24 గంటలూ  తాగుమంటారేమోనని భయంవేసి నేను చెప్పాను.  మీరు ఇప్పుడు మళ్లీ అదనంగా ఆ గొట్టం వేయడానికి, ఈ  రూ. 500 కోట్లు అదనంగా  ఉంది.  మరి, మద్యపాన నిషేధం అమలు ఈ సంవత్సరానికి లేనట్లే కదా? అందుచేతనే రూ. 500 కోట్లు పెంచుతున్నారు.  అంచెలంచెలుగా వాళ్లు మానిఫెస్టో లో పెట్టిన దానిని డీవియేట్ చేసినట్లు కాదా? ఎందుకు మీరు నా మీద పడతారు?  నేను మీకు దణ్ణం పెడతాను. నా మీద పడతారెందుకు?

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నేను వారి మీద పడటమా?  నేను నీ మీద పడే ఓపిక ఉన్నవాణ్ణి కాను.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : జనార్దన రెడ్డి గారు భయపడిపోతున్నారు. ఆయన భయమేమిటంటే – హోల్‌సేల్ డీలర్సుతో ఇప్పుడు బలవంతంగా రోశయ్య గారు పడుకోబెట్టి తాగించి డబ్బులు కలెక్టు చేస్తారని, జనార్దన రెడ్డి గారు భయపడిపోతున్నారు.  ఐదు వందల కోట్లు ఆ ఉద్దేశంతోనే పెట్టారని భయపడుతున్నారు.

శ్రీ కె. రోశయ్య : జనార్దన రెడ్డి గారు, సభ్యులందరితో నేను హామీ ఇస్తున్నాను.  అలాంటి ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదు. వారికి తెలిసిన విషయం మాకు తెలియదు.  ఏదో గొట్టం వేసి, సీసా లేకుండా సారా పోయడం తెలియదు.  అది వారికి తెలుసు. వారికే వదలిపెడుతున్నాను.  ఒక పాయింటు ఏమిటంటే, వారొక మాట అడిగేరు.  ఆదాయం ఎలా పెంచుతారని.  ఎక్సైజు డిపార్టుమెంటులో ఖజానాకు రావలసింది రాకుండా దారి మళ్లి కొన్ని వేల కోట్ల రూపాయలు సాలీనా వెళ్లిపోతోందా లేదా?  అది చెప్పమనండి.  దానిని దారిలోకి తెద్దామనుకున్నాను.  మీరు ఏం పేర్లు పెట్టినా, నాన్ డ్యూటీ పెయిడ్ అని, డ్యూటీ పెయిడ్ అని ఏదైనా అనండి.  అలా పోతూవుంటే, దానిని టైటెన్ చేసి, నేను ఎక్సైజు డిపార్టుమెంటు వారిని పిలిచి, వారితో మాట్లాడేను. ఏమిటి ఈ ఆదాయం కొరకు ఎలా టాక్సెస్ పెంచాలని, త్రాగుడును ప్రోత్సహిస్తామని గాని కాదు.  కొత్తగా బారు షాపులను పెట్టి, డిస్కోథెక్‌లకు తోడుగా క్యాబరే డాన్సులు పెడతానని నేనేం చెప్పలేదు.  నేను చెప్పిందల్లా  ప్రక్కదారి పట్టిపోతున్న డబ్బును ఒక ప్రయత్నంతో అంతా తీసుకురాలేము.  కనీసం సంవత్సరానికి 500 కోట్ల రూపాయలు అడిషనల్‌గా ఆదాయం తీసుకురావాలని చెప్పాము.  బెల్టుషాపులు రద్దు చేస్తామని చెప్పాము.  వెంటనే ఆర్డర్సు ఇచ్చాము.  స్ట్రీమ్‌లైను చేసి, ఎక్సైజు పాలసీకి సంబంధించినంత వరకూ నేను మరల చెబుతున్నాను, అందరూ కూడా ఆలోచించాలి.  ఎన్నికలలో మీరు గాని, నేను గాని, మరొకరు గాని రెండు మాటలు చెప్పవచ్చు గాని, ఇది మద్యపానం విషయం అమలులో సాధ్యమని మీరనుకుంటున్నారా? కొంత ఇదైనా సమాజానికి తోడ్పాటు ఇచ్చే కార్యక్రమం అవుతుందేమోనని భావిస్తున్నాం.  అంతేకాకుండా మేఘ మధనం అని కూడా చెప్పాము.

( శ్రీ ఎన్. జనార్దన రెడ్డి నుంచి అంతరాయం)

నాకు నీ ఉపన్యాసం బాగా నచ్చింది.  నీవు మనిషివి నచ్చేవు.

**MR. SPEAKER:** (Addressing Dr. N. Janardhan Reddy) That is a complement for you.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, మొత్తం అమ్మకాలు ఏవైతే ప్రక్కదారి పడుతున్నాయో ఆ డబ్బును పెంచుకుంటున్నా మంటున్నారు.  నిజంగా కోట్లాది రూపాయల డబ్బు ప్రజలు సారా మీద వెచ్చిస్తున్నారు.  సామాన్యులు ఖర్చు పెడుతున్న డబ్బు పక్కదారి పడుతున్నది.  దీనిని కూడా చట్టబద్ధం చేస్తారా?  చట్టబద్ధం చేస్తే చాలా డబ్బు మీకు వస్తుంది.  మీరు ఐఎంఎఫ్ఎల్ మీద పక్కదారి పడుతున్న డబ్బును చట్టబద్ధం చేసి, డబ్బు పెంచుకుంటామని చెప్పారు.  అలాగే సారా మీద కూడా చేస్తే బాగుంటుంది.

నిజంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు కోట్లాది రూపాయలు సారా మీద ఖర్చు పెడుతున్నారు. ఆ విధంగా ప్రక్కదారి పడుతున్న డబ్బును గురించి మీ అభిప్రాయం ఏమిటి? దానిని ప్రక్కదారి పట్టకుండా చేస్తారా?

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నాకు ఒక అరగంట టైము ఇస్తే, without inturruptions మీ అందరినీ ప్రార్థిస్తున్నాను. I would like to complete.
సా.4.40

హోం డిపార్టుమెంటుకు సంబంధించి అక్బరుద్దీన్ మరొక ఇద్దరు కూడా ప్రశ్న వేశారు. ఈ రాష్ట్రంలో నక్సలైట్సుతో చర్చలు జరుపుతున్నాము సమస్య పరిష్కారం కోసం మార్గం అనేషిస్తున్నాము పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి ప్రభుత్వం ప్రకటిస్తూ , హోం డిపార్టుమెంటుకు బడ్జెటు ఎందుకు పెంచారని? 2003-04లో బ డ్జెటు ఎస్టిమేట్సులో 1343 కోట్ల 54 లక్షల రూపాయల వుంది, 2004-05లో 1568 కోట్ల 85 లక్షల రూపాయలు వుంది, ఇన్‌క్రీ జ్ 225 కోట్ల 31 లక్షల రూపాయలు బాగుంటే హోం డిపార్టుమెంటుకు ఎందుకు ఇచ్చారని. చాలా జన్యుయిన్ డౌటు ఉన్నటువంటి మిత్రులు కూడా మాట్లాడారు. ఇన్‌క్రీజ్ యాలకేషన్ తగ్గదు అంటే, శాలరీస్ వచ్చే సరికి 2003-04లో బడ్జెటు ఎస్టిమేట్ 254 కోట్ల రూపాయలు, 2004-05 సరికి వాళ్ల శాలరీస్ బిల్లు 1056 కోట్ల రూపాయలు అయినది. దానిలో ఇ న్‌క్రీజ్ 102 కోట్ల రూపాయలు ఉన్నది. Normal increase is given. Basic and D.A. increase is taken at 11%, which is common to all departments. నాన్ శాలరీస్‌లో 2003-04లో 220 కోట్ల రూపాయలు వుంది. 2004-05లో 293 కోట్ల రూపాయలు వున్నది. ఇన్‌క్రీజ్ 73 కోట్ల రూపాయలు వున్నది. దీనికి ఇందాక చెప్పాను కదా నాన్ శాలరీస్ బిల్లులో ఇన్‌క్రీజ్ లేకుండా చేస్తానని, హోం డిపార్టుమెంటు ఎందుకు పర్మిషన్ ఇచ్చారు. దీనికి ఓన్లీ ఎలక్షన్ ఎక్స్పెండించర్ 60 కోట్ల రూపాయలు అయినది, మీరు ఉన్నా, మేము ఉన్నా, ఎవరు ఉన్నా ప్రభుత్వం తరుపున ఖర్చు పెట్టవలసిందే. ఆనరోరియం హోం గార్డ్సుకి పెంచడం జరిగింది. అది 9 కోట్ల రూపాయలు అయినది, అలాగే payment to contract employees in fire services department is Rs.4 crores. ఇవి అన్నీకూడా కలిపితే ఈ 73కోట్ల రూపాయలు అదనంగా వచ్చింది. మోడరైజేషన్ ఆఫ్ పోలీస్ ఫోర్సు క్రింద గవర్నమెంటు ఆఫ్ ఇండియా 75 శాతం గ్రాంటు, 25 శాతం లోను క్రింద ఇస్తారు. వాళ్లు 2003-04లో 41 కోట్ల రూపాయల ఇచ్చారు. ఈ సంవత్సరం మేము ఇంకా అదనంగా ఇస్తాము అని అంటే 75 శాతం వచ్చేది పోగొట్టుకోవడం ఎందుకని బడ్జెటు ఎస్టిమేట్సు 2004-05లో 96 కోట్ల రూపాయలు పెట్టాము. అంటే పోయిన సంవత్సరం కంటే 55 కోట్ల రూపాయల అదనంగా పెట్టాము. మొత్తం మీద ఈ అదనపు డబ్బు పోలీస్ ఫోర్సు పెంచేదానికి కాని లేకపోతే వారికి ఆయుధాలు ఇచ్చేదానికి కాదు. ఇవి అన్నీ నార్మల్‌గా పోయిన సంవత్సరం ఉన్నటువంటి రీతిలోనే ఉన్నాయి. అదనంగా ఇచ్చే డబ్బు ఏ కారణాలతో ఇచ్చామో నేను ఇప్పుడే వివరించాను. అన్నిటి కంటే ముఖ్యంగా మేము ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తిచేసే దానికి పెద్ద ప్లాన్ పెట్టుకున్నాము. చాలామందికి బయట లోపల కూడా ఒక సందేహం వుంది. ఇంత మాసివ్ ప్రొగ్రామ్ పెట్టుకున్నారు నిధులు ఎక్కడ నుంచి వస్తాయి అని . ఇప్పటికే స్టేట్ ఇన్‌డెటెడ్ వుంది అనే మాట అందరం అంగీకరిస్తున్నాము. వడ్డీ భారంగా తయారు అయినది మాట వాస్తవం, దీంట్లో రెండు అభిప్రాయలు లేవు. మొన్న అదే చెప్పాను, ఇప్పుడు అదే చెబుతున్నాను, రేపు అదే చెబుతాను. అయినప్పటికి కొన్ని ప్రాధమికమైన అవసరాలు తీర్చే కార్యక్రమాల కోసం అప్పుతేక తప్పదు. నేను ప్రతిపక్షంలో ఉన్న రోజులలో చంద్రబాబు అప్పులు చేసే తీరుపైన విమర్శచేసే ప్రతి సందర్భంలో చేప్పాము. గతంలో మేము కూడ అప్పు చేశాము. 1956 నవంబరు 1తేదీ ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. 1995 మార్చి 31 వరకు కూడా ఎందరు ముఖ్యమంత్రులు పనిచేసినా దానిలో 7 సంవత్సరాలు ఎన్.టి.రామారావు పిరియడ్‌తో కలిపి మొత్తం స్టేట్ డెట్ 11,670 కోట్ల 99 లక్షల రూపాయలు వున్నది. అలాంటింది ఆ 11,670 కోట్ల 99 లక్షల రూపాయల్లో 713 కోట్ల రూపాయలు కోస్తా తీరంలో మే 9,10 తేదీల్లో 1990 లో నానా బీభత్స కాండ జరిగి అసలు మానవ సంచారమే సాధ్యంకాదని డెల్టా అంతా పగిలిపోయి డ్రైనేజి అంతా సర్వనాశనం అయిపోయాయి. పవర్ సెక్టార్ అంతా చిన్నాభిన్నమైపోయి తిరిగి వ్యవసాయం చేయలేమని భయపడి అటువంటి రోజుల్లో 713 కోట్ల రూపాయలు ప్రపంచ

బ్యాంకు దగ్గర ఆ నాడు డాక్టర్ చెన్నారెడ్డి నాయకత్వంలో అప్పు తెస్తే అప్పుడు తెలుగుదేశం పార్టీ నాయకులు దానిని అప్పు తెచ్చి మీరు డెల్టాను మీరు పునర్నిర్మాణం చేస్తారా ఇది కూడా ఒక పనేనా అని చెప్పిన మాట నిక్షిప్తమై ప్రింటింగ్ కూడా అయినది. అయినా నేను అంటున్నాను ఎన్.టి. రామారావుగారి 7 సంవత్సరాలుతో కలిపి 29 సంవత్సరాల పాలన కాలంలో ఆ నాటి అవసరాలు వేరు, బాబుగారు మీరు వినకపోతే మళ్లీ వెనక్కుపోతే తప్పువస్తుంది. ఈరోజు మన కాంటెంప్లేటు చేస్తున్న ప్రోగ్రామ్స్ వేరు, మనకు ఉన్నటువంటి ఆదాయంలోనే, పిండి కొలది రొట్టె అనుకుంటామే తప్ప పిండి అప్పుతెద్దామని ఆలోచన అప్పుడు పెద్దగా ఉండేది కాదు. ప్రపంచ బ్యాంకు అడ్రసు అప్పుడు మనకు అంతా బాగా తెలియదు, కొద్దికొద్దిగా తెలుస్తుంది. అందువల్ల అందరం కూడా కలిపి 11,670 కోట్ల 99 లక్షల రూపాయలు అప్పు చేశారు. వడ్డీ క్రింద 1,034 కోట్ల రూపాయలు 94-95 బడ్జెటులో ప్రవైడ్ చేయడం జరిగింది. ఆ అంకెను శాసన సభ రికార్డ్సులో వుంది చూడండి. రోశయ్య అందరిని గొరిగేస్తున్నాడు, అతనది ఎటుతిరిగి బోడుగుండు, ఈ రాష్ట్రాన్ని గొరిగి వేస్తున్నాడు. ఒక వెయ్యికోట్ల రూపాయలు వడ్డీయా అని నిందించిన మిత్రులు ఉన్నారు. ఏమైనా దర్మిలా వచ్చినటువంటి బాబుగారి నాయకత్వంలో ప్రభుత్వం 46 వేల కోట్ల రూపాయలు అదనంగా అప్పు తెచ్చింది. అది కాక మాకు ఉన్నటువంటి వ్యత్యాసం ఒకటే తెచ్చిన అప్పుని ఉత్పాదన కోసం దోహదపడే కార్యక్రమాల కోసం కాకుండా అనేక ఇతరత్రా కార్యక్రమాల కోసం ఖర్చు పెట్టారు. దానిని వ్యతిరేకిస్తూ వచ్చాము ప్రతిసారి కూడా అప్పుతేకూడదని మొండి వాదన కాదు. అప్పుతేవచ్చు కాని తెచ్చేది పరిమితంగా తేవాలి. అసరాలకు సరిగా అంచనా వేసుకొని తేవాలి. తెచ్చిన డబ్బుని పప్పుకూడు తినడానికి కాకుండా ఉత్పాదనకు దోహదపడే రకంగా ఖర్చు పెట్టాలి అనేది మేము కన్‌స్టెంట్‌గా చెబితే ఇవాళ అదే చెబుతున్నాశే. మేము ఆలోచన చేసే విధానంలో ఆ నాటి పరిస్థితులు వేరు ఇవాళ వేరు, అంతర్జాతీయ రంగంలో కూడా అనేక సంస్థల ముందుకు వస్తున్నాయి. స్పెసిఫిక్ ప్రోగ్రామ్స్‌లో ఇరిగేషన్ సెక్టార్‌కు సాయం కావాలంటే డబ్బు ఇచ్చే దానికి ముందుకు వస్తునటువంటి వారు ఉన్నారు. ఆ నాడు వడ్డీ రేటు చాలా ఎక్కువ ఉండేది. ఇవాళ అదృష్టవశాత్తు వడ్డీ రేట్లు అంతర్జాతీయంగా, దేశీయంగా తగ్గాయి. దేశంలో అనేక ఆర్థిక సంస్థలు పెద్దపెద్ద కంపెనీలు వారు టర్న్ కీ బేసిస్ పై నెగోషియేట్ చేస్తున్నారు. అందువల్ల ఇరిగేషన్ ప్రాజెక్టులని టైమ్ బౌండ్‌గా పూర్తి చేయాలంటే అప్పులు తీసుకురాకుండా మేము.................................

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:అధ్యక్షా, చాలా ముఖ్యమైన పాయింట్ , చాలా రోజులుగా మీరు చెబుతున్నారు. అప్పు తీసుకొచ్చి అనుత్పాదకంపైన ఎక్కువ ఖర్చు పెట్టారు. మేము తీసుకొచ్చిన ప్రతి రూపాయి ఒన్లీ ప్రొడక్టివిటీ యాక్టివిటికి పెట్టబోతున్నామని చెబుతున్నారు. ప్రభుత్వం మీ చేతుల్లోకి వచ్చింది. ఆ రోజుల్లో మాకు ఏమి చెప్పారు? మీరు ఇచ్చిన వరల్డు బ్యాంకు కండిషనాలటీస్, వరల్డు బ్యాంక్ జీతగాళ్లు అది ఇది మాట్లాడినారు. వరల్డుబ్యాంకు కండిషినాలిటిస్-- every document is available for you. మేము తీసుకొచ్చిన అప్పులు ఇప్పుడు ప్రభుత్వ రికార్డ్సు కదా, గవర్నమెంటు వెళ్లిపోగానే అన్ని రికార్డ్సు తీసుకుని మేము రాలేదు. అయితే రికార్డ్సు అన్నీ మీ దగ్గర ఉన్నాయి. వైట్ పేపర్ పబ్లిష్ చేయండి, ఒకసారి దీని మీద చర్చ అయిపోవాలి. మేము తీసుకొచ్చిన ఏ రూపాయి ఎక్కడ ఖర్చు పెట్టాము. నిజంగా దీంట్లో ఏది అనుత్పాదకపైన ఏది ఉత్పాదకపైన ఏది అసలు, దీనికి డిఫినెషన్ ఏమిటి? మేము హ్యూమన్ రిసోర్సెస్ డెవెలప్‌మెంటు కోసం ప్రాధాన్యత ఇచ్చాము. ఇన్ ఎడిషన్ టు దట్ అన్ని జరుగుతున్నటువంటి ప్రాజెక్టులు మీద కాకుండా హ్యూమన్ రిసోర్సెస్‌పైన ఖర్చుపెట్టాము. ఎడ్యుకేషన్, హెల్తు These are all world wide recognized standards.హ్యూమన్ రిసోర్సెస్ లేకుండా మీరు మిగతా కార్యక్రమాలు తీసుకున్నా డెవలప్‌మెంటు అనేది కంట్రీలో జరగలేదు. This is a standard economic theory. కనుక రాష్ట్ర ప్రజానీకానికి మాకు అందరికి తెలియాలి. మేము తీసుకొచ్చిన డబ్బులలో మీరు అంటున్న అనుఉత్పాదకత అని కంపేరిజన్ ఒక స్టేట్‌మెంటు ఇచ్చి వైట్ పేపర్ పెట్టండి. దాని పైన చర్చ అనేది కరెక్టుగా జరుగుతుంది మీకు భవిష్యత్తులో కూడా ఒక గైడ్‌లైన్‌గా వుంటుంది. నిజంగా ఏదన్నా పొరపాటు చేసి అనుఉత్పాదకంగా చాలా డబ్బు వేస్టుగా చేసి వుంటే దానిని తప్పనిసరిగా మేము అంగీకరిస్తాము. ఇది వేస్టుగా ఇంత కంటే బెటర్‌వే మీరు చేయమనిచెప్పి మేము రిక్వెస్టు కూడా చేస్తాము. You kindly enlighten us. మన దేశంలో ఇది ఒకటే స్టేటు లేదు. మీకు మిత్రులుగా ఉన్న పశ్చిమ బెంగాల్ రాష్ట్రం వున్నది, ఎనీ స్టేట్ వుంటే మీరు తీసుకోండి, ఆ

రాష్ట్రాలలో తీసుకున్న అప్పులలో కూడా, వాళ్ల గ్రాంట్సు ఎన్ని తెచ్చారు?మేము తీసుకొచ్చిన అప్పులలో ఎక్స్‌టర్నల్‌గా ఏవిధమైన వడ్డీ రేట్లకు తీసుకొచ్చాము. అదే విధంగా, ఎక్సటర్నల్ అసిస్టెంటులో ఎంత పర్సంటేజి, గ్రాంట్సు మేము తీసుకొచ్చాము. ఏ విధమైన దీంట్లో లాభం ఎంత? ఆ విధమైన కార్యక్రమాలలో మీరు ఆ విధమైన కార్యక్రమాలలో మీరు ఆ విధమైన వడ్డీ రేట్లకు తీసుకురాగల్గుతారు, ఇవి అన్నీ ఒకసారిచెప్పండి. ఎక్స్‌క్లూజివ్‌లీ ఫైనాన్సు మినిష్టర్‌గారు కావాలంటే ఒక సెషన్ అంతా మనం డిస్‌కషన్ చేద్దాము. మీరు ఒక వైట్ పేపర్ పెట్టండి దానిపైన సోదట్ ఇది ఒక గైడ్ లైన్ మీకు ఉంటుంది. మాకు దీని పైన ఎన్‌లైటన్ కావాలి . మేము ఎక్కడ పెట్టినాము అనుత్పాదకంగా, మీరు ఏదో ఒకటి,రెండు చూపెట్టి నేషనల్ గేమ్స్ పెట్టారు, 56 కోట్లు , వంద కోట్లు, 20 కోట్ల రూపాయలు, కొన్ని వాటిని మాత్రం చూపించుకుంటూ ఇది మేము పెట్టినారని చెప్పి ఎగ్జాంపుల్స్ చెబుతున్నారు. Kindly publish a white paper. మేము రిక్వెస్టు చేస్తున్నాము.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, వైట్ పేపర్ అవసరమైనప్పుడు తప్పకుండా అవసరాన్నిబట్టి ఇస్తాము దానికి ఏముంది. మొన్న బడ్జెటు మీద మేము బాధ్యతలు తీసుకొని చాలామంది చెప్పారు. తెలుగుదేశం పార్టీ వైట్ పేపర్ ఇచ్చింది మీరు ఎందుకు ఇవ్వరండని, ఆలోచించాము వైట్ పేపర్ మళ్లీ ఈకాగితాలు అన్నీ చెడగొట్టడం అవసరమా? అయిపోందేదో ఏదో అయిపోయింది బడ్జెటులో ఎటూ మాట్లాడ వచ్చు కదా అని అనుకున్నాము.

సా.4.50

దేవేందర్‌గౌడ్ గారు వైట్ పేపర్ కావాలన్నారు. వైట్ పేపర్ , రూల్ పేపర్ అక్కరలేదు. ఉదాహరణకు సైకిల్స్ పంచారు. ఎంతకు కొన్నారు? సైకిల్ ఉత్పాదనకు దారితీస్తుందా? హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ వెలుగు పథకం క్రింద ఎంత ఖర్చు పెట్టారు? జన్మభూమి క్రింద ఎంత ఖర్చు పెట్టారు? చేయూత, ముందడుగు, దీపం, వెలుగు, ఇంకుడుగుంతలు, వన సంరక్షణ, జల సంరక్షణ, గోపాల మిత్ర, సుబ్బలక్ష్మి మిత్ర ఎన్ని ప్రోగ్రామ్స్? ఇవన్నీ ఉత్పాదనకు దారి తీస్తాయా? ఇది సరైన పద్ధతి కాదు.

(శ్రీ టి.దేవేందర్ గౌడ్‌గారు తనకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వమని స్పీకర్‌గారిని కోరారు)

అయామ్ నాట్ ఈల్డింగ్. చాలా లిబరల్‌గా కూర్చున్నాను. నాలుగు గంటలు వాయించి పెట్టారు. ఏదైనా ఉంటే వేరే సందర్భంలో మాట్లాడవచ్చు. దేవేందర్‌గౌడ్ గారికి నాకు రాజకీయ విభేదాలు ఉండవచ్చు కాని మేమిద్దరం మిత్రులం . కాగితాలు పంపిస్తాను చూడవయ్యా అన్నాను. కాని ఆయన నాకు వద్దన్నారు. మాకున్న పరిస్థితులలో ఈ కార్యక్రమం చూస్తున్నాము. ప్రతి ఇద్దరిలో ఒక విషయం మీద రెండు భిన్నమైన అభిప్రాయాలు ఉండే అవకాశం ఉంది. ఉత్పాదకత ఎంత? ఉత్పాదకత గురించి వేరు వేరు నిర్వచనాలు ఉండవచ్చు. మాకు తోచిన పద్ధతిలో చేస్తున్నాము. అత్యంత ప్రాధాన్యత గల వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇవ్వడం, దీని మీద చాలా అభిప్రాయాలున్నాయి. ఈ పథకాన్ని అమలు చేసి వెనుకడుగు వేసిన రాష్ట్రాలున్నాయి. వెనుకడుగు వేసి ముందుకు వస్తున్న రాష్ట్రాలున్నాయి. ఒక్కొక్కరికి , ఒక్కొక్క ప్రాధాన్యతలుంటాయి. అవసరమైన భావనలో ఆర్థిక తోడ్పాటు అదనంగా ఇచ్చి ఉచిత విద్యుత్ వ్యవసాయ రంగానికి ఇవ్వాలని అనుకున్నాము. ఇంతకు ముందు కొంతమంది మాట్లాడుతూ చెప్పారు. ఉచిత విద్యుత్ అంటే మా దృష్టిలో సుమారు 22 లక్షల పై చిలుకు ఉన్న విద్యుత్ పంపు సెట్స్ పాత బకాయిలు రద్దు. అప్పటి నుండి ఉన్న బకాయిలను లెక్క వేసి రద్దు చేయడం . రాష్ట్రంలో సుమారుగా 1,39,000 మంది అనాథరైజ్డ్‌గా విద్యుత్‌ను వాడుకుంటున్నారు. ఇటీవల కొంతమంది ఉచితంగా విద్యుత్ అంటే డైరెక్ట్‌గా లైన్ మీద కొక్కెము వేసి తీసుకోవచ్చని కాదు. కాని అనేక మంది ఆ విధంగా వాడుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వ విధానాన్ని స్పష్టం చేయదలచుకున్నాను. ఏటి మీదుగా రైలులో వెళుతుంటే పైసలు వేస్తారు. అది ఎందుకు వేస్తారో తెలియదు. కాని డబ్బులున్నా చిల్లర వేస్తారు. ఏటిలో డబ్బు వేసేటప్పుడు కూడా పది పైసలు, ఇరవై పైసలు అని ఎంచి వేయమన్నారు. ఉచిత విద్యుత్ అంటే లెక్కా పత్రాలు లేకుండా పరిశ్రమలకు, డొమెస్టిక్ అవసరాలకు కొక్కెలు వేస్తూ ఉంటే ట్రాన్స్‌ఫార్మర్స్ బద్దలౌతాయి. మీటర్లు తగలపడిపోతాయి. దానికి తయారుగా లేము. 22లక్షల 39 వేల పంపు సెట్టుకు విద్యుత్ ఇస్తామని చెప్పాము. దానికి అదనంగా భవిష్యత్తులో హార్స్

పవర్‌కు తత్కాల్ స్కీమ్ గురించి సంవత్సరానికి యాభై వేల రూపాయల పంపుసెట్లు ఇవ్వడానికి రెడీగా ఉన్నాము. అనాథరైజ్డ్‌గా ఉన్న వాటిని తొలగించి క్రమ పద్ధతిలో ఎప్పటికప్పుడు ట్రాన్స్‌ఫార్మర్లను , లైన్సును దృష్టిలో పెట్టుకొని అనార్గనైజ్డ్ పోల్స్‌ను ఆర్గనైజేషన్‌లో పెడతాము. మూడు నాలుగు రోజులుగా విద్యుత్ వాడకం పెరిగింది. కొన్ని పవర్ స్టేషన్ ట్రిప్ అయ్యాయి. అందువల్ల విద్యుత్ కోత వచ్చింది. వాడకంలో గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి చాలా వ్యత్యాసం వచ్చింది. అధ్యక్షా, లాస్ట్ ఇయర్ జూలై 1 న ఉన్న వాడకం కంటే ఈ సంవత్సరం జూలై 1న 24.7 శాతానికి అధికంగా విద్యుత్ వినియోగం పెరిగింది. ట్రాన్స్‌మిషన్ కార్పోరేషన్ ఇచ్చిన లెక్క ప్రకారం పీక్ డిమాండ్ మార్నింగ్, ఈవినింగ్ చూస్తే గత సంవత్సరం జూలై 1 కంటే ఈ సంవత్సరం జూలై 1 న 29.1 శాతం అదనంగా పెరిగింది. లాస్ ఆఫ్ జనరేషన్ వల్ల కూడా కొన్ని పవర్ స్టేషన్స్ ట్రిప్ అయ్యాయి. అవి రెక్టిఫై అయ్యాయి. చంద్రబాబుగారు ముఖ్యమంత్రిగా పని చేసినప్పుడు జలాశయాలలో నీరు లేకపోతే ఏమి చేస్తాము? అని అన్నారు. పవర్ సెక్టారును సవ్యంగా చేయడానికి ఎన్‌టిపిసి నుండి తీసుకుంటున్నాము. పరిస్థితులు మెరుగు అవుతాయి. లేటెస్ట్ ఇన్ఫర్మేషన్ ప్రకారం పాడై పోయిన జనరేటర్ సెట్స్ రెక్టిఫై అయ్యాయి.

ఈ ప్రభుత్వం రైట్ ఫర్ ఇన్ఫర్మేషన్ బిల్ తీసుకురావాలనుకుంటున్నాము. ఇది చాలా రాష్ట్రాలలో చర్చ జరిగి సమాచార హక్కుకు అవకాశం కల్పిస్తూ బిల్ వచ్చింది. గతంలో తొమ్మిది సంవత్సరాలు పరిపాలన చేసిన పెద్దలు రైట్ ఫర్ ఇన్ఫర్మేషన్ తెస్తామని అన్నారు. అది ఎప్పుడూ వెలుగు చూడలేదు. రాబోయే కొద్ది మాసాలలో దేశంలో ఏ ఏ రాష్ట్రాలలో సమాచార హక్కును చేశాయో వాటిని క్రోడీకరించి ఉత్తమమైన రీతిలో ఆ చట్టాన్ని శాసనసభ ముందు ప్రవేశపెట్టాలని ఆలోచన చేస్తున్నాము.

మిత్రులు అక్బరుద్దీన్ గారు మాట్లాడుతూ మైనారిటీ బడ్జెట్ గురించి చెప్పారు. మీ కోరికలకు తగ్గట్టుగా చూపించలేకపోయాము. అంతకు మించి ఖర్చు చేయము, ఇవ్వలేమని కాదు. మైనారిటీల పట్ల సదభిప్రాయం ఉంది. వారి అవసరాన్ని గుర్తించి బడ్జెట్‌లో ప్రొవిజన్ మాత్రమే కాకుండా అవసరాన్ని బట్టి అదనంగా నిధులను కూడా రిలీజ్ చేస్తాము. పి.జనార్థన్ రెడ్డిగారు మాట్లాడుతూ కార్పోరేషన్‌కు ఇచ్చే బడ్జెట్‌లో కొంత తక్కువ చూపించారని అన్నారు. కొన్ని ప్రియారిటీస్ సెక్టార్లలో పెద్ద మొత్తం పెంచవలసి వచ్చినందున కొన్ని చోట్ల నామినల్‌గా పెంచాము. కొన్ని చోట్ల రు.10 తగ్గించాము. సిటీ అవసరాలకు కృష్ణా జలాలు తీసుకువచ్చే కార్యక్రమం గతంలో ప్రారంభమైంది. అది మార్చిలో పూర్తి అవుతుందని అనుకున్నారు. దానిని వేగ వంతం చేయడానికి , జంట నగరాల దాహార్తిని తీర్చడానికి సర్వ విధాల ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను. మిగిలిన కొన్ని కొన్ని సమస్యలు ఇతర డిపార్ట్‌మెంట్స్ తాలూకూ ఒక చోట స్కూల్ అని, ఒక చోట జూనియర్ కాలేజి అని చెప్పారు. ఇండివిడ్యువల్‌గా ఉన్న వాటిని డిపార్ట్‌మెంట్సు నుండి సమాధానం తెప్పించి తెలియపరుస్తాను. ఈ బడ్జెట్ కష్టతరమైన ఎక్సరసైజ్ అయినప్పటికి ఉన్నంతలో చేయగలిగినంత చేశాము. ఇంతకంటే బెటర్ ఎక్సరసైజ్ చేస్తామంటే చేయలేరని విధానం కాదు. రెండు , మూడు ఫ్యాక్టర్సు ఉన్నాయి. గాడి తప్పిన ఆర్థిక రంగ నిర్వహణ వ్యవహారాలను గాడిలో పెట్టడం .
సా. 5.00

రెండవది ఫిస్కల్ డెఫిసిట్. అధ్యక్షా, ఈ ఫిస్కల్ డెఫిషిట్ అనేది ప్రతి సంవత్సరంపెరుగుతూ వచ్చింది.1993-94లో నేను ఆర్థిక మంత్రిగా వున్నప్పుడు రు.238 కోట్ల మిగులు బడ్జెట్‌ను ప్రవేశపెట్టాను. తరువాత ఈ తొమ్మిది సంవత్సరాల కాలంలో మిగులు రాకపోయినా కనీసం లోటు పరిమితంగా కాకుండా అపరిమితంగా పెరిగిపోయి అది మూడు వేల కోట్లకు చేరుకున్న సందర్భాలున్నాయి. రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలోని ఈ ప్రభుత్వం ఫస్ట్ స్టేజ్‌లో లోటును అదుపు చేయాలని, సెకండ్ స్టేజ్‌లో ఆ లోటును తగ్గించుకుంటూ వెళ్లాలని థర్డ్ స్టేజ్‌లో మిగులు సాధించాలన్న లక్ష్యంతో వుంది. భగవంతుడు అనుకూలిస్తే, పరిస్థితులు కలిసొస్తే మీలాంటి మిత్రులు సహకరిస్తే త్వరలో సర్‌ప్లస్ బడ్జెట్ కూడా ప్రవేశపెట్టాలన్న ఆలోచన ప్రభుత్వానికి వుంది. అలాగే ప్లాన్‌మీద పెడుతున్నఎక్స్‌పెండిచర్‌ను తప్పనిసరిగా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు తగిన మోతాదులో ఖర్చుపెడుతూవస్తున్నాయి. అదేవిధంగా అప్రూవ్‌డ్ ప్లాన్స్‌మీద నే ఖర్చు పెడుతూ వచ్చాయి. ఇప్పుడూ మనకు వున్న

మొత్తాదులోనే రాబోయే ఈ ఎనిమిది నెలల కాలంలోదీనిని పూర్తి చేయడానికి, ఖర్చు పెట్టడానికి ప్రయత్నం చేస్తాము.ఈ ఫిస్కల్ డెఫిసిట్ అనేది మన దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ వుంది. అందుకు మన రాష్ట్రం ఏమీ ఎక్సెప్షన్ కాదు. మన రాష్ట్రంలో కూడా గతంలోనూ వుంది. ఇప్పుడూ వుంది. అయితే వున్నంతలో సర్దుబాటు చేసుకుంటూ ఫిస్కల్ డెఫిసిట్‌ను శృతి మించకుండా, రామకృష్ణుడు గారిలెవెల్ దాటకుండా అట్లాగే కంట్రోల్ చేయడానికి ప్రయత్నం చేశాము. ఇన్ని ఇబ్బందులు పెట్టుకొని కొత్త పన్నులు కేకుండా ఎలా చేశారని అడుగుతున్నారు. పన్నులు వేయటమనేది ఉబలాటంతో కూడుకున్న పని. తగిలించటం చాలా ఈజీ. కాని మోసేవారిపైన కనికరం చూపాలి.పన్నుల విషయంలో మనం ప్రజలకు సరియైన అవగాహన కలిగించాలి. మనం పన్నులు విధించేటప్పుడు ప్రజలు భరించే శక్తిని కూడా చూడవలసిన అవసరముంది. అధ్యక్షా, 1939లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో రాజగోపాలాచారి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు ఈ దేశంలో సేల్స్‌ట్యాక్స్ చట్టాన్ని మొట్టమొదటిసారిగా ఇంట్రడ్యూస్ చేశారు. అప్పుడు నూటికి పావలా చొప్పున ట్యాక్స్ వేశారు. మద్య నిషేధం అమలు చేస్తున్నందునఖజానాలో లోటు ఏర్పడింది కనుక ఆ లోటును భర్తీ చేయడానికి వందకు పావలా చొప్పున ట్యాక్స్ వేస్తున్నామని చెబుతున్న సందర్భంలో వారు ఒక మహత్తర సందేశాన్ని ఈ దేశానికి ఇచ్చారు. ప్రభుత్వాలకు పన్ను వేసే హక్కు వున్నప్పటికీ దాన్ని తేనెటీగ మకరందాన్ని ఆఘ్రాణించే రీతిలో వ్యవహరించాలన్నారు. తేనెటీగ ఒక పువ్వుపై వాలి తనకు కావలసినంత మకరందం మొత్తం ఆ పువ్వు నుంచే ఆఘ్రాణించదు. కేవలం ఆ పువ్వు కళావిహీనం కానంతమేరకు మాత్రమే ఆఘ్రాణించి ఎగిరిపోయి వేరే పువ్వు వద్దకు వెళ్లి పోతుంది. ఈ విధంగా చేయడానికి ఆ తేనెటీగ ఏ యూనివర్సిలోనూ చదువుకోలేదు. అందుకోసం పీ హెచ్ డీ చేయలేదు.అది దాని లక్షణం .ప్రకృతి దానికి ఆవిధంగా నేర్పింది. అదే పద్ధతిలో ప్రభుత్వాలు కూడా అనుసరించవలసిన అవసరముందని చెప్పేవారు. పన్నులు వేసే హక్కు ప్రభుత్వాలకున్నా ప్రజలు మోయగలిగినంత మేరకే ఆ పన్నులను వేయాలి తప్ప మోయలేనిభారాన్ని వాళ్లపై వేయకూడదని చెప్పేవారు. ఈ సభలో రాజగోపాలాచారి గారి గురించి ఎంత మందికి తెలుసు?ఏదో నేను,ఎమ్.సత్యనారాయణ రావు గారు రత్నాకర రావులాంటివాళ్లం సీనియర్స్ మి కనుక మాలాంటి వాళ్లకు తెలుసు.

నేను ఆయన దగ్గర చదువుకోవడం మాత్రమే కాకుండా ట్యాక్సేషన్ లాంటి పద్ధతులను, ఇంకా ఎన్నో విషయాలను ఆయన నోటి వెంట స్వయంగా వినే సదవకాశం కలిగింది. పన్నులు అంటే ఏదో తగిలిద్దాం అనే ధోరణితో కాకుండా రాష్ట్ర ప్రభుత్వ అవసరాలను ఎప్పటికప్పుడు సక్రమంగా మదింపు వేసుకుంటూ దుబారాను అరికట్టుకుంటూ వున్నంతలో కాపురాన్ని సర్దుకుందాం అనే పద్ధతిలో అనాటి పరిపాలకులు వ్యవహరించేవారు.ఉదాహరణకు గతంలో పరిపాలన చేసిన వారుఎంతో ముందుచూపుతో వ్యవహరించి అప్పుడు శ్రీశైలం పవర్ ప్రాజెక్టును నిర్మించడం జరిగింది. 900 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టు అది. నీలం సంజీవరెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు నిర్మించిన ప్రాజెక్టు అది. అనాడు రాష్ట్రానికి అంత అవసరం లేదు. కాని ఈ రాష్ట్ర భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఎంతో ముందుచూపుతో ఆ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టడం జరిగింది. ఆనాడు వరల్డ్ బ్యాంక్ అడ్రెస్ తెలియదు. ఐ ఎమ్ ఎఫ్ అంటే ఏంటో తెలియదు.అప్పిచ్చే వారెవరూ తెలియదు. మరి ఆ ప్రాజెక్టును వున్న కొద్దిపాటి మిగులుతోనే అప్పట్లో చేపట్టడం జరిగింది. ఆ తరువాత వంశధార స్టేజ్ వన్, పోచంపాడు స్టేజ్‌వన్ అండ్ టు ఈ విధంగానే పూర్తి చేయడం జరిగింది. స్టేజ్ త్రీకి వచ్చేసరికి వరల్డ్ బ్యాంకు కు వెళ్లడం జరిగింది. ఇప్పుడు వాళ్లు కాని మము కాని వరల్డ్ బ్యాంకుకు వెళ్లే పరిస్థితి ఏర్పడింది. మనం ఖర్చు పెట్టబోయే ప్రతి రూపాయికి కూడా ఫలితం వచ్చే విధంగాఆలోచించి అభివృద్ధిని సాధించాలనే ఆచారం గతంనుండీమాకు ఆనవాయితీగా వస్తోంది. అలాంటి గత ప్రభుత్వాల సంస్కృతి, సాంప్రదాయాలకు మేమువారసులం కాబట్టే ఆ దిశలో ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న తలంపుతో ఈ బడ్జెట్‌ను రూపొందించాము.రాబోయే కాలంలో ఈ రాష్ట్రానికి మరీ మెరుగైన సంపూర్ణమైన ఫుల్ ఇయర్ బడ్జెట్‌ను జనార్ధన రెడ్డి గారుగాని, దేవేందర్ గౌడ్ గారుగాని, యనమల రామకృష్ణుడు గారు గాని అందరూ మెచ్చుకునేలా బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరుగుతుంది.నేను చెప్పిన ఈ నాలుగు మాటలతో ఈ బడ్జెట్ ను సభ ఆమోదించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎన్. జనార్ధన రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు కూడా వచ్చారు. కాబట్టి ఒక విషయం స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. ఈ సమైక్యాంధ్ర రాష్ట్రంగురించి ముఖ్యమంత్రి గారు స్పష్టమైన హామీ ఇవ్వాలని సవినయంగా మనవి చేస్తున్నాను. ఎందుకంటే తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు వల్లప్రజలు ఆందోళన చెందుతున్నారు. తాపీ మేస్త్రీలకు, వడ్రంగులకు, కూలీలకు పనులు దొరకడం లేదు.ఈ విషయం గురించి ముఖ్యమంత్రి గారు క్లారిఫై చేయాలని కోరుతున్నాను. అదేవిధంగా బడ్జెట్ ఎస్టిమేట్స్ గురించి రోశయ్య గారు చెప్పింది ఒక విధంగా వుంది. మా రామకృష్ణుడు గారి దగ్గర వున్న పుస్తకంలో వేరే విధంగా వుంది. దీని గురించి రోశయ్య గారు చెప్పాలని కోరుతున్నాను. కుక్క తోకను ఆడిస్తుందా, లేక తోకనే కుక్కను ఆడిస్తుం దా అన్న విషయం ప్రజలు తేలుస్తారు కాని ఈ డిఫరెంట్‌గా వున్న ఫిగర్స్ గురించి చెప్పండి.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, విజ్ఞానవంతులైన జనార్ధన రెడ్డి గారికి కుక్క తోకను ఆడిస్తుందా లేక తోకనే కుక్కను ఆడిస్తుందా అన్న డౌట్ వస్తే నేను సమాధానం చెప్పలేను కాని ఈ ఫిగర్స్ విషయంలో ఏమైనా వేరియేషన్స్ వస్తే నేను దాని గురించి వారికి ప్రత్యేకంగా చెబుతాను. ఇప్పుడు నా వద్ద సమాచారం రెడీగాలేదు. కాబట్టిI will take from you. I will reconsile. ఇక ఈ రాష్ట్రమంతా ఆందోళనగా వున్నారన్నారు. ఆ విషయాన్ని వేరే సందర్భంలో మాట్లాడుకుందాము. ఇప్పు మనం బడ్జెట్ ఆమోదించే పనికి మాత్రమే పరిమితమైతే బాగుంటుంది.

శ్రీ టి. దేవేందర్ గౌడ్(మేడ్చల్)ః అధ్యక్షా, ఈ ఉచిత విద్యుత్ గురించి నేను ఎక్కువగా డీటెయిల్స్‌లోకి పోవడం లేదు కాని మీరు ఫ్రీ పవర్ కింద పాత బకాయిలను ఎత్తి వేశారు. అదేవిధంగా కొత్తగా అదనంగా ఫ్రీ పవర్ ఇస్తామని చెప్పారు. దానికి గాను రు.400 కోట్ల పైచిలుకు ఖర్చవుతుందని మనకు తెలుసు. పైగా ఒక బల్బ్ ఉపయోగించే వారికి కూడా ఫ్రీపవర్ అంటున్నారు. Anything if the Government wants to give either to the farmer or to the consumer, we have to make a provision for that. మీరు అటువంటిదేమీ ఈ బడ్జెట్‌లో ప్రొవిజన్ పెట్టలేదు. అందువల్ల ఫ్రీ పవర్ గురించి ఫీల్డ్ లెవెల్‌లో ఒక కన్‌ఫ్యూజన్ వుంది. దీనిని ఏ విధంగా ఇస్తారోనన్న అనుమానాలున్నాయి. దీని వల్ల బిల్లు కట్టనవసరం లేదనే అభిప్రాయంతో కొంతమంది బిల్లులే కట్టడం లేదు. దానితో మంత్లీ డిమాండ్ 10/15 కోట్లు తక్కువగా వస్తున్నదని ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంటు వాళ్లు చెబుతున్నారు . మీరేమో చాలా ఉత్సాహంగా వున్నారు. మీరు తెలివైన వారు కాబట్టి దీనిని ఏదోవిధంగా చేస్తారనుకోండి. కాని ఇలాంటి పరిస్థితుల్లో వచ్చే ఆరు నెలల్లో కాని లేకపోతే ఒక సంవత్సరం లోపలఈ సెక్టార్ మొత్తం కొలాప్స్ అయిపోయే ప్రమాదముంది. దీని గురించి మాకున్న అనుమానాలు తీర్చాలని కోరుతున్నాను.

సా.5.10

పవర్ సెక్టారును సరైన పద్ధతిలో హ్యాండిల్ చేయకపోతే వచ్చే సంవత్సరంలో ఇది చాలా దీనావస్థలో వుంటుందన్నది మా అనుమానం . మీరు చేసిన ప్రామిస్ మేరకన్నా బడ్జెటులో ప్రొవిజను లేకుండా గాలికి వదలేస్తే ఈ విద్యుత్ రంగం తనుకు తానుగా రికవరీ చేసుకునే పరిస్థితిలో లేదు. ఏదైనా సరే మనం గవర్నమెంటు తరపున సపోర్ట్ చేస్తే తప్ప అది మనజాలదు. ఆల్ రెడీ ప్రతి సంవత్సరం 18 శాతానికి పైగా గ్రోత్ రేటు పవర్ కన్‌జమ్షన్ లో వుంది. పెరుగుతున్న దానికి సరైన ప్రొవిజన్స్ పెట్టలేని పరిస్థితుల్లో ప్రభుత్వాలున్నాయి, దానికి అప్పులు తెచ్చుకుని చేసే పరిస్థితి వుంది. ఆల్‌రెడీ మీరు కొన్ని ప్రకటనలు చేసి వున్నారు, వీటికి బడ్జెటులో సరైన ప్రొవిజన్స్ పెట్టలేకపోతున్నారు . ఫైనల్‌గా ఈ విద్యుత్ సెక్టారును అలాగే వదలేస్తే తనంతట తానే రికవరీ చేసుకుంటుందనే ఉద్దేశ్యం మీకున్నట్లు కనబడుతోంది. అది రికవరీ చేసుకోజాలదు, అది కొలాప్స్ అవుతుందని మేము అంటున్నాం, కనుక దానికోసం ఏమైనా చేయదలుచుకున్నారా? మీరు ఇచ్చిన 142 హామీల గురించి మేము చెప్పాం, దానికి తగ్గ ట్టుగా ఆరు నెలలో ఇది చేస్తాం, వన్ ఇయర్‌లో అది చేస్తాం, రెండేళ్లలో చేస్తామని ఆరోజు మీరు చెప్పారు. ఆవిధంగా ఈ ఆరు నెలల్లో మీరు అమలు చేయగల హామీలకు బడ్జెటులో ప్రొవిజను ఏమీ లేదు. కావాలంటే అది నేను చదివి వినిపిస్తాను. దేని దేని కోసం మీరు చెప్పారో వివరిస్తాను. కనుక వాటి పరిస్థితి ఏమిటి? అసలు చేస్తారా, చేయదలుచుకోలేదా? లేకపోతే మేము పోస్ట్‌పోన్

చేయదలుచుకున్నాం, లేకపోతే మళ్లీ ఎలక్షన్స్ వచ్చినపుడు చేయదలుచుకున్నాం అని చెబుతారా? దయచేసి ఈ విష యాల గురించి రోశయ్యగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, బడ్జెటులో ప్రొవిజన్స్ లేవనే మాట వారన్నారు. The Government has made an allocation of Rs. 1820.56 crores in the Annual Plan of 2004-05 under the Head of Assistance towards tariff subsidy on account of the orders issued by the APERC. Rs. 1303.25 crores has been provided in the Budget towards regular subsidy as per the tariff orders of APERC for the year 2004-05. Rs.318.459 crores has be provided towards additional subsidies for supply of free power to agricultural consumers in the categories of LT-V and HT-IV excluding HT - IV A i.e. Government Lift Irrigation from 14-05-2004 to 31-03-2005 including Rescos. Another subsidy of Rs. 51.37 crores has been provided towards compensation for loss of revenue on account of free power to agricultural consumers from 01-04-2004 to 13-05-2004. Rs.56.58 crores has been provided towards sur-charge on agricultural arrears from 01-04-2004 to 31-03-2005 as per the consent of the APERC. Agricultural arrears accumulated upto 31-03-2004 if Rs. 1244.30 crores. A token provision of Rs. 29.506 crores has been provided in the budget against the agricultural arrears of Rs. 1244.30 crores. రూ. 1944 కోట్లుంటే రూ. 29 కోట్లు ఎలా సరిపోతుందన్నారు. అధ్యక్షా, ఇవన్నీ కూడా రఫ్ ఎస్టిమేట్స్ .

డా. ఎన్ . జనార్థన్ రెడ్డిః కొత్తగా కనెక్షన్స్ తీసుకున్న రైతులకు కరెంట్ ఫ్రీగా ఇవ్వరా?

శ్రీ కె. రోశయ్యః అధ్యక్షా, ఈ హెడ్ క్రింద టోకెన్ ప్రొవిజన్‌గా రూ. 29 కోట్లు మాత్రమే పెట్టాం . బడ్జెటు ప్రజెంటేషన్ ముందు తగినంత వ్యవధి లేకపోవడం వల్ల, కావలసిన నిధులు లేకపోవడంతో టోకెన్ ప్రొవిజన్స్ పెట్టాం . వారికి కూడా తెలుసు, బడ్జెటులో టెక్నికల్‌గా ఏదో కొంత ప్రొవిజను పెట్టిన తర్వాత అవసరాన్ని బట్టి మరొక చోట నుంచి సర్దుబాటు చేయడం గాని, అద నంగా ఆదాయాన్ని తీసుకరావడం గాని జరుగుతుంది. బడ్జెటు కు sanctity ఏమంటే, టెక్నికల్‌గా ఒక ప్రొవిజను వుండాలి. ఆ ప్రొవిజను పెట్టాం, ప్రొవిజనులో పెట్టింది కొద్ది మాత్రమే అయినప్పటికీ during the course of the year, అవసరాన్ని బట్టి తగిన మొత్తాలు కల్పిస్తాం .

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః అధ్యక్షా, లాస్ట్ ఇయర్ బడ్జెటు ప్రొవిజను పెట్టడమే గాకుండా ఫైనల్‌గా ఎలక్ట్రిసిటీ కి ఎంత ఇచ్చాం గవర్నమెంటు తరపున? What is the figure? ఈ సంవత్సరం మీరు పెట్టిన ప్రొవిజన్స్ ఏమాత్రం సరిపోవు. మీరు రూ. 1249 కోట్ల మేరకు విద్యుత్ బకాయిలు మాఫీ చేసి కేవలం రూ. 29 కోట్లు మాత్రమే ఇప్పుడు బడ్జెటులో పెట్టారు. ఈ రూ. 1200 కోట్లకు రూ. 1200 కోట్లు బడ్జెటులో ప్రొవిజను పెట్టకపోతే ఆ సెక్టారు ఏమవుతుందో ఒకసారి ఆలోచించండి. ఇప్పుడు టోకెన్ ప్రొవిజను క్రింద రూ. 20 కోట్లు పెట్టాం, మిగతాది భవిష్యత్తులో ఎలా అవసరమనుకుంటే అలా ఎక్కడి నుంచైనా, ఎవరి దగ్గరి నుంచైనా తెస్తామన్నారు. అనేక ప్రాజెక్టులకు సంబంధించి నిధులు ఎక్కడి నుంచి తీసుకొస్తారు? ఈరోజు వరకు రూ. 5వేల కోట్ల డెఫిసిట్ చూపిస్తున్నారు various Heads లో . ఏదో రకంగా మోబలైజ్ చేస్తామంటున్నారు మీరు. ఇంతకు ముందు మాట్లాడుతూ, సెంట్రల్ నుంచి రూ. 1000 కోట్ల వరకు డెవల్యూషన్ వస్తుందని చెప్పారు. For this there is a Formula. ఈ ఫార్ములా ఎప్పుడూ కూడా 24 గంటలూ మన అవసరాన్ని బట్టి మారదు. దేశంలో అన్ని రాష్ట్రాలకు కూడా పర్టి క్యులర్ ఫార్ములాలోనే డెవల్యూషన్ వస్తుంది. ఆ ఫార్ములా కాదని ప్రత్యేకంగా మీకేమైనా ఇస్తామని చెప్పారా? ఈ రూ. 1000 కోట్లను డెఫిసిట్ క్రింద చూపిస్తున్నారు, అదే విధంగా మరో రూ. 3, 4 వేల కోట్లు కూడా వుంది. మీరేమో పన్నులు వేయడం లేదంటూ తేనెటీగ కథ బ్రహ్మాండంగా చెప్పారు. మాకు సంతోషం, ఆవిధంగా ప్రజలను ఇబ్బంది పెట్టకుండా పన్నులు వేయవద్దని మేము కూడా కోరుతున్నాం . ఏదీ వేయకుండా రూ. 5వేల కోట్లు మోబలైజ్ చేస్తామంటున్నారు. ఆల్‌రెడీ మీరు ప్రాజెక్టులకు గాని , వివిధ రంగాలకు సంబంధించి గాని రూ. 5వేల కోట్ల డెఫిసిట్ అక్కడ వుండనే వుండగా, పవర్ సెక్టార్‌కు ఇక

ఎక్కడి నుంచి తెస్తారు? వాళ్లు రూ. 1800 కోట్లు అంటున్నారు గాని, నా నాలెడ్జ్ ప్రకారం రూ. 2300 కోట్లు అయితే తప్ప అది సరిపోదు. మీరు చెప్పిన దాని బట్టి అది రూ. 3వేల కోట్లు దాటుతుందనే అనుమానం కూడా మాకుంది. కాకపోతే ఆరు నెలల తర్వాత వాస్తవం తెలుస్తుంది. ఇందులో పాత బకాయిల మాఫీకి సంబంధించి రూ. 1200 కోట్ల డెఫిసిట్ వుంది, మీరేమో దానికి బడ్జెటులో రూ. 29 కోట్ల ప్రొవిజను పెడుతున్నారు. వీటన్నింటి మూలంగా రేపు పవర్ సెక్టార్ కొలాప్స్ అవుతుంది . హైడ్రో పవర్ జనరేషన్‌కు సంబంధించి ఇప్పుడు ప్రాబ్లం వుంది. ఇప్పటికీ సరైన వర్షాలు లేవు, చీపెస్ట్ అయిన హైడల్ పవర్‌ను జనరేట్ చేసి ఇచ్చే పరిస్థితి కనబడడం లేదు. ఏదైనా థర్మల్ పవర్‌నే తీసుకరావాలి, otherwise, you have to purchase outside. ఇప్పుడు ఎన్‌టిపిసి నుంచి, అవుట్‌సైడ్ నుంచి తీసుకొస్తామంటున్నారు, దానికి ఇంకొక రూ. 500 కోట్ల నుంచి రూ. 1000 కోట్ల వరకు భవిష్యత్తులో కావాలి. రూ. 1000 కోట్ల వరకు అడిషనల్‌గా అవసరం వుంది. వీటన్నింటికీ మీరు బడ్జెటులో ప్రొవిజను పెట్టలేదు, ఎక్కడి నుంచి తీసుకొస్తారు నిధులు? మా భయమల్లా దూరదృష్టి లేకుండా అనవసరమైన పాపులిస్టిక్ స్కీముల అమలు పేరుతో అత్యంత ప్రధానమైన ఈ పవర్ సెక్టారును కొలాప్స్ చేస్తారేమోనని. కావున ఈ సెక్టారుకు సంబంధించి సరైన ప్రొవిజన్స్ బడ్జెటులో పెడితే బాగుంటుందని మా రిక్వెస్ట్ .

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, దేవేందర్ గౌడ్ గారు చెప్పిన దానికి కొంత యాడింగ్ చేస్తున్నాను. మంత్రిగారు నాలుగైదు విషయాలకు సంబంధించి క్లారిటీ ఇవ్వవలసిన అవసరం వుంది. అప్పులకు సంబంధించి 2001-2002 బడ్జెట్ ఇన్ బ్రీఫ్ లెక్కల ప్రకారం రూ. 35999 కోట్లు వుంది, 'కాగ్' చెప్పిన లెక్కల ప్రకారం రూ. 47439 కోట్లుంది. ప్రపంచ బ్యాంకు అప్పులు చూస్తే రూ. 49465కోట్లు చూపించారు వాళ్లు . ఈ వేరియేషన్ ఎందుకు వచ్చింది. ఇప్పుడే దేవేందర్ గౌడ్‌గారు చెప్పారు, మా లెక్కలు ఎక్కడ తప్పు జరిగాయో చెప్పండి, మాకు సంబంధించినంత వరకు ఒక వైట్ పేపర్ ఇవ్వమన్నారు. నేను కూడా ప్రభుత్వానిన కోరేదేమంటే, లెక్కలోనే తప్పు వుందా, లేకపోతే అప్పు తెచ్చిన చోటే దొరకడం లేదా? దీనిపై సవివరమైన క్లారిటీ ఇవ్వడానికి ఒక వైట్ పేపర్ రిలీజ్ చేయాలి లేకపోతే ఇది ఒక గుదిబండ అవుతుంది, శాపం అవుతుంది, అది నిర్ణయించాల్సింది మీరు. ఇది ప్రజలకు తెలియజేయవలసిన అవసరం వుంది.
సా.5.20

రెండవ అంశం ఏమంటే అగ్రికల్చర్ సెక్టార్‌కు ప్రాధాన్యం ఇస్తామని అంటున్నారు. ఇప్పటికే ఫెర్టిలైజర్స్‌కు సంబంధించి ఎన్.కె.పి. 2002-03లో 16.73% నుండి 2003-04కు వచ్చేసరికి 11.46%కు పడిపోయింది. ఈ పోషక పదార్థాలు, మైక్రో న్యూట్రియెంట్స్‌కు సంబంధించి రైతాంగానికి వ్యవసాయ పెట్టుబడి పెరగకుండా ఇది సాధ్యపడుతుందా? వ్యవసాయరంగాన్ని అభివృద్ధిచేయటం సాధ్యపడుతుందా? ఈ విషయంలో మీరు ఏమి ఆలోచిస్తున్నారు? పెస్టిసైడ్స్ విషయానికొస్తే పంటలు అనేక విధాలుగా నాశనం అవుతున్నాయి. రైతులు ఏమీ కొనుగోలుచేయలేకపోతున్నారు. 2002-03 సంవత్సరంలో 3400 టన్నుల పెస్టిసైడ్స్ వాడితే 2003-04కు వచ్చేసరికి 1,880 టన్నులు మాత్రమే వాడారు. దాదాపు సగానికి కొద్దిగా మాత్రమే పెరిగింది. రైతాంగం ఈరకంగా శక్తి లేకుండా ఉంటే ఏమిచేయాలని ఆలోచిస్తున్నారు? ఎంప్లాయ్‌మెంట్ గ్రోత్ రేటుకు సంబంధించి ఆంధ్రప్రదేశ 0.35% ఉండగా, ఆల్ ఇండియా లెవెల్లో 1.07% ఉన్నట్లుగా మన ఆర్థిక సర్వేలే తెలుపుతున్నాయి. ఎంప్లాయ్‌మెంట్ పర్సంటేజ్ పెరగటం కోసం ఏ రకమైన చర్యలు తీసుకోబోతున్నారు? ఏవిధంగా ఉపాధి కల్పించాలని చూస్తున్నారు?

ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో పి.పి.ఎ.లను సవరించకుండా విద్యుత్ రంగాన్ని ఏవిధంగా రక్షిస్తారు? నేను బడ్జెట్ స్పీచ్‌లో చెప్పాను, ఉదయం కూడా చెప్పాను. మహారాష్ట్రలోని ధబోల్ పవర్ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఒక్క పి.పి.ఎ.తోటే మునిగిపోయి కోర్టుదాకా వెళ్లటం జరిగింది. ఆ రాష్ట్ర ప్రభుత్వ వాదన సరైనదేనని న్యాయస్థానం కూడా తెలియచేసింది. మీరు పి.పి.ఎ.లను సవరించకుండా, ఇప్పుడు ఉన్న ఎనర్జీ లాసెస్‌ను తగ్గించకుండా, ఎనర్జీ ఆడిట్ చేయకుండా, థర్డ్ పార్టీ పర్చేజెస్ తగ్గించకుండా, జెన్‌కోకు రూ.1000 కోట్లు పెట్టుబడి పెట్టి ఏదో ఒక పద్ధతిలో ప్రొడక్షన్ పెంచేట్లు చేస్తే తప్ప ఈ సెక్టార్ బాగుపడదని మీరు

భావిస్తున్నార్చా? మీరు ఇచ్చిన రూ.1600 కోట్లు అందరూ ఆహ్వానిస్తున్నారు. భారాలు వేసివేసి ఇటువైపు వచ్చినవారు ఎంత బాధపడినా ప్రజలు మాత్రం హర్షిస్తున్నారు. నేను పైన చెప్పిన పనులు చేస్తేనే విద్యుత్ సంస్థ నిలబడుతుంది. దానికి మీరు పూనుకుంటారా, లేదా? ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు కాబట్టి ఒక విషయం ప్రస్తావించదలచాను. రైతుల ట్రాన్స్‌ఫార్మర్స్ ఓవర్‌లోడ్ అయి ఉన్నాయి. సబ్ స్టేషన్స్ కొన్ని ఓవర్‌లోడ్ అయి ఉన్నాయి. ఏదో ఒక నిర్దిష్టమైన పద్ధతిలో దీనిని సరిచేయాలి. ఉచిత కరెంట్ 5 సంవత్సరాలు ఇచ్చి తీరాలి. రైతుల విద్యుత్ వాడకాన్ని ఏవిధంగా రెగ్యులరైజ్ చేస్తారు, ఏవిధంగా కరెంట్ నిరంతరాయంగా సరఫరా చేస్తారో తెలియచెప్పాలి.

పట్టణాల అభివృద్ధికి సంబంధించి 32 మునిసిపాలిటీల కోసమని వారు అన్నారు. మీరు మరో 10 పెంచుతామని అన్నారు. డి.ఎఫ్.ఐ.డి. షరతులను ఒప్పుకుంటారా? వారు చెప్పినట్లుగా గుడిసెలు తీసివేయాలి, త్రాగునీటిని ప్రైవేటువారికి ఇవ్వాలి, అనేక రంగాలలో సంస్కరణలు తీసుకురావాలి, టాక్సేషన్ పెంచాలి అనేటువంటి విధానాలకు సిద్ధపడుతున్నారా? సిద్ధపడేట్లయితే, మేము కూడా వారి దారిలోనే పోతామని చెప్పేట్లయితే చెప్పండి. వారేమో ఎప్పుడు మీరు కూడా వారిలాగే అవుతారా అని చూస్తున్నారు. షరతులతో కూడనటువంటి పద్ధతుల్లో తీసుకురావటానికి అవకాశం ఉంది. మీరేమి చేయబోతున్నారో చెప్పాలి.

బి.సి. వెల్ఫేర్‌కు సంబంధించి, చేనేత కార్మికులకు సంబంధించి అపెరల్ పార్క్‌లు, టెక్స్‌టైల్ పార్క్‌లు పేర్లతో నోరు తిరగని పేర్లు పెట్టాడు ఆ పెద్ద మనిషి . అందుకే అటువైపు వెళ్లి కూర్చున్నాడు. వాటిపైన మాత్రమే ఆధారపడితే చేనేత కార్మికులు బ్రతుకుతారని అనుకుంటున్నారా? మీరేమి చేయబోతున్నారు? చేనేత కార్మికులకు ప్రభుత్వం తరపునుండి ప్రత్యేకంగా ఎటువంటి సహాయం చేస్తే బాగుంటుందని మీరు ఆలోచిస్తున్నారు? గీత కార్మికుల వృత్తి మొత్తం సర్వ నాశనం అయినది. కల్లు నీరా చేయటానికో, తాటికల్లు చేయటానికో వీలుంది. ప్రభుత్వం అటువైపు ఆలోచించి ఆ వృత్తిని ఆదుకోవటానికి ప్రయత్నించబోతున్నదా, లేదా? గొర్రెల పెంపకందారులకు మందులు లేవు. వారు రూ.86 కోట్లు కేటాయించి అందులో రూ.6 కోట్లు మాత్రమే ఇచ్చి మిగిలిన రూ.80 కోట్లకు మొండిచెయ్యి చూపించి ఇటువైపు వచ్చారు. మీరు వారి సంగతి అసలే మర్చిపోయారు. ఏమి చేయబోతున్నారో చెప్పాలి. క్లారిటీ రావాలి. చేతి వృత్తులను ప్రోత్సహించటానికి లాలూప్రసాద్‌యాదవ్‌గారు రైల్వేల్లో మొత్తం మట్టి వస్తువులను వాడాలని పెడితే ఆ డిపార్ట్‌మెంట్ అంతా కుండలుచేసే వారి చుట్టూ తిరుగుతోంది. చేతి వృత్తులవారికి సంబంధించిన కమోడిటీస్, వారి ఉత్పత్తులను వాడుకోవటానికి ప్రభుత్వం వైపునుండి ఏదైనా ప్రతిపాదన ఉన్నదా? ఉంటే ఏరకంగా చేయాలనుకుంటున్నారు?

సోదరుడు ఒవైసీగారు ఉదయమే చెప్పారు. మైనారిటీస్ కార్పొరేషన్ పెంట్రుకవాసి మాత్రంగా కూడా ఎవరికీ ఉపయోగపడటంలేదు. 1991 జనాభా లెక్కల ప్రకారం మైనారిటీలు 75 లక్షలమంది ఉంటే ప్రస్తుతం వారి సంఖ్య ఒక కోటివరకు ఉంటుంది. మైనారిటీలలో చదువు వచ్చినవారు అతి తక్కువ. లో లిట్రసీ రేటు వారిలోనే ఉన్నది. లిట్రసీలో వారు గిరిజనులతో సమానంగా ఉన్నారు. మీరు వీరిని కేటగరైజ్ చేయండి. పట్టణాలలో రెండు, మూడు రకాలైనవారు ఉన్నారు. స్లమ్స్‌లో ఉండేవారు ఉన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్నవారు ఉన్నారు. వారి కొరకు ఏరకమైన వెల్ఫేర్ మెజర్స్ తీసుకుంటారు? మైనారిటీస్ కార్పొరేషన్‌కు జీవం పోస్తారా? రోష్ని , రోష్ని అని రోసి ఇటువైపుకు వచ్చారు. మీరు రోష్ని, రోష్ని అని అనవలసిన పనిలేదు. మైనారిటీస్ కోసం ఏమి చేస్తారో దయచేసి చెప్పండి.

రిటైర్డ్ ఉద్యోగులు మీ మీద ఆశపెట్టుకున్నారు. మీరేదో చేస్తారని చూస్తున్నారు. ఆర్థికమంత్రిగారు పెద్దమనిషి . పెన్షన్ ఫిక్స్ చేయండి. ''ఎదరు అమావాస్యదాకా ఆగయ్యా పెద్ద రొట్టె చేసి పెడతా'' అంటే కాదు. ఫిక్సేషన్ చిన్నగా చేయండి. కాని దానికి ముందుగా మీరు రీజనబుల్‌గా పెంచాల్సింది పెంచుతారా, లేదా? వారు మిమ్మల్ని గెలిపించటానికి దోహదపడ్డారు. ఉద్యోగులకు

సంబంధించి మీరేమి చేస్తారు? వ్యవసాయ కార్మికులకు ఎన్నో ఇబ్బందులు ఉన్నాయి. వైద్యానికి సంబంధించిన కేటాయింపులు ఏమైనా పెంచాతారా? ఇది కేటగారికల్‌గా చెప్పండి. వారనేది వారు అంటారు. చెట్టు దిగి ఉన్నారు కాబట్టి వారుఅంటారు.

డా. ఎన్. జనార్ధనరెడ్డి: బెంగాల్ విషయం కూడా చెప్పమనండి.

శ్రీ నోముల నరసింహయ్య: ఆగవయ్యా. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లు అవుతుంది. నువ్వు బెంగాల్ జోలికి పోకు. ఒక్కసారికే ఇటువైపుకు వచ్చావు. నాగం జనార్ధనరెడ్డిగారూ, నువ్వంటే నాకు గౌరవం ఎక్కువ. కొద్దిగా ఓపిక పట్టు. ఈ పరిస్థితుల్లో ప్రాధాన్యం ఉన్నటువంటివి ఏవిదంగా చేస్తారో కేట గారికల్‌గా చెప్పండి. ఖచ్చితంగా వారి నోటికి తాళం పడాలి. ఈ విషయాలను తెలియచేయాలని తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, మొట్టమొదటగా వారు ఈ బడ్జెట్ అంకెలలోని వ్యత్యాసం గురించి అడిగారు. వారు చెప్పిన discrepancies లాస్ట్ ఇయర్ బడ్జెట్‌లోని డెట్ ఫిగర్స్‌లో, బడ్జెట్ ఇన్ బ్రీఫ్, కరెంట్ ఇయర్ బడ్జెట్‌లో ఉన్నాయని చెప్పారు. Mr. Speaker, Sir, the outstanding debt shown in the last year's Budget in Brief is only the public debt i.e. outstanding loans from the Government of India. The internal debts shown in the Budget Estimates - 2004-05 includes the outstanding debt of PF and Small Savings Loans in the public account. The total budgeted expenditure as shown in the Budget Brief in Budget for the year 2003 is different from the total expenditure in the Annual Financial Statement in the Budget page 26. The total expenditure Rs. 51142.49 crores shown in the Budget Brieft page 3 as same as the total expenditure of Rs. 51142.49 crores as shown in Volume 49. The budget referred to by the Member is total receipts including the public debt of Rs. 63.37 crores.

సా 5.30

అధ్యక్షా, ఇది రెండవ మాట. వారు చేనేత గురించి అడిగారు. చేనేత పరిశ్రమ గురించి .....

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

శ్రీ నాగం జనార్ధన రెడ్డి : అధ్యక్షా, మేము 2004 B.E. గురించి అడిగాము.

శ్రీ కె. రోశయ్య : నేను మీకు చెబుతానని చెప్పాను. నా దగ్గర ప్రస్తుతం సమాచారం లేదు కాబట్టి మీకు నేను పంపిస్తాను. అధ్యక్షా, హేండ్‌లూమ్ వీవర్స్‌కు సంబంధించినంతవరకు ఈ రాష్ట్రంలో వ్యవసాయం తరువాత హెచ్చు మంది ఆధారపడి జీవిస్తున్న రంగం ఇది. ఈ రంగంపై ప్రభుత్వానికి ప్రత్యేక శ్రద్ధ వుందని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రి గారు జూన్ 8,9 తారీఖులలో ఢిల్లీ వెళ్లినప్పుడు ప్రధాన మంత్రిగారిని కలిసి ఈ మాట చెప్పారు. ప్రత్యేకంగా హేండ్‌లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ మినిష్టరు వాఘేలాగారిని కలిసినప్పుడు వారిని రిక్వెస్ట్ చేయడం జరిగింది. అదే విధంగా ఫైనాన్స్ మినిష్టరు గారికి కూడా చెప్పాము. హేండ్‌లూమ్ ఇండస్ట్రీ గురించి చాలా తీవ్రమైనటువంటి కాన్‌సెన్‌ట్రేషన్‌తో వున్నాము. వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ చేసే సదుపాయం కావాలి. సొసైటీలో వున్న మెంబర్లే కాకుండా సొసైటీ నాన్ మెంబర్లు 75 శాతం వున్నారు. వాళ్ల దగ్గర బట్ట వుంది కాని మార్కెటింగ్ లేదు. ఆప్కోను రివైజ్ చేయడమా? ఆప్కో రూల్స్ ప్రకారం నాన్ మెంబర్స్‌ను తీసుకొనడానికి వీలు లేదు. వారి సరుకు కొనడానికి వీలు లేదు. దాని గురించి తీవ్రంగా ఆలోచిస్తున్నాము. ఒక హైపవర్ కమిటీని ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి గారు ప్రకటన చేశారు.అతి త్వరలోనే ఏర్పాటు చేస్తాము. నోముల నర్సింహయ్య గారు, మిగిలిన మిత్రులు చెప్పిన అనేకమైనటువంటి ఆలోచనలు మా మనస్సులలో కూడా వున్నాయి. అయితే 50 రోజుల టైం లోపల ఇవన్నీ సర్దుబాటు చేయడానికి ఎవరికీ కూడా సాధ్యం కాదు. మెల్ల మెల్లగా వున్నంతలో చేస్తాము. మా ఆలోచన కూడా చేయాలని వుందనే మాట

చాలా స్పష్టంగా సభకు నిర్దిష్టంగా చెబుతున్నాను. హేండ్‌లూమ్ ఇండస్ట్రీని ఆదుకోవాలనే ఆలోచన వుంది. అంతేగాకుండా వారి సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పది కోట్ల రూపాయలను గతంలో కంటె అదనంగా ఇవ్వడం జరిగింది.

అధ్యక్షా, ఇక రెండవ విషయం ఎలక్ట్రిసిటీకి సంబంధించినది. దీనిపై దేవేందర్ గౌడ్ గారు ఆందోళన వెలిబుచ్చారు. ఈ కార్యక్రమాలన్నీ బెట్టి ఈ రంగాన్ని ఎలా చేస్తారని నోముల నర్సింహయ్య గారు అడిగారు. నేను మనవి చేసేదేమిటంటే 1989-94 వరకు కూడా ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు వుంది. అప్పుడు ఇంకా సంస్కరణలు రాలేదు. 1989 నుండి 1994 వరకు ఈ భారత దేశంలో వున్న ఎలక్ట్రిసిటీ బోర్డులన్నింటిలోకి ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రిసిటీ బోర్డు నెంబర్ 1 గా వుంది. అప్పట్లో నెట్ ఎసెట్స్ మీద మూడు శాతం గ్రాస్ రిటర్న్స్ వుండేవి. గతంలో ఐదు సంవత్సరములు కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన చేసిన కాలంలో ఒక్క సంవత్సరం కూడా సగటున 4 శాతం కంటె రిటర్న్స్ తక్కువ రాలేదు. మూడు శాతం రావలసింది నాలుగు శాతం వచ్చింది. అంతేకాకుండా డిశెంబరు 12, 1994లో జరిగిన ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీపైన ఆగ్రహాన్ని వెలిబుచ్చి తెలుగుదేశం పార్టీకి అధికారాన్ని అప్పగించారు. ఆనాడు ఆ్కఖిఉఆ 8,699 లక్షల లాభంతో నడుస్తుంది. టారిఫ్ చాలా తక్కువగా వుండేది. అగ్రికల్చర్ టారిఫ్ కూడా హార్స్ పవర్‌కి 50,75,100 రూపాయలకు మించి వుండేది కాదు. ఇదంతా ఎలా సాధ్యమంటే దీనిలో ఎటువంటి గారడీ లేదు కాని ఎఫీషియన్సీ మీద ఆధారపడి వుంది. ఇప్పుడు కూడ ఆ 24.1 శాతం వరకు టి అండ్ డి లాసెస్ వున్నాయి. వాటిని మేము చేపట్టబోయే కార్యక్రమాల ద్వారా ఇమ్మేడియట్‌గా 20 శాతం వరకు తీసుకొని రావాలి. దాని వలన 400 కోట్ల రూపాయల వరకు ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చు. అంతేగాకుండా ఆ్కఖఇ వారు ఇచ్చిన టారిఫ్ ఆర్డర్‌లో వారు ఇచ్చిన ఆర్డర్ ప్రకారంగా సబ్సిడీ అదనంగా 56 కోట్ల రూపాయలు ఈ సంవత్సరానికి ఇవ్వాలని అన్నారు. అంతవరకే క్యాలిక్యులేట్ చేశారు. అయినా కూడా గవర్నమెంటు 80 కోట్ల రూపాయల వరకు పెట్టడం జరిగింది. లాస్ట్ ఇయర్ బడ్జెట్‌లో ఎంత వుందని మిత్రులు దేవేందర్ గౌడ్ గారు అడిగారు. లాస్ట్ ఇయర్ 2,175 కోట్లు వుంది ్ౌా ఠీజీజీఛిజ 1,509 ఛిటౌట్టఱ టారిఫ్ సబ్సిడీ గురించి ఆ్కఖఇ ఈ సంవత్సరం కరెంట్ బడ్జెట్ ఎస్టిమేట్స్ ప్రకారంగా 2004-05లో 2,283 కోట్ల రూపాయలు ప్రొవైడ్ చేశాము. దీనిలో బ్రేకప్ చూస్తే టారిఫ్ సబ్సిడీ 1,820 కోట్ల రూపాయలు ఉ్కఅ క్రింద 1,020 కోట్లు ట్టు ౌజ్టఛ్చ ఇటౌఠిజీటజ్ఛిు జౌట్టఛ్చి ఆ్కఈఖ 136 కోట్లు, ్కఖ పై 17 కోట్లు గత సంవత్సరంలో వుంది. నోముల నర్సింహయ్య గారు ఒక మాట అడిగారు, నేను మొదటే చెప్పవలసింది మరచిపోయినందున ఇప్పుడు చెబుతున్నాను. వారు ్కఅల సంగతి ఏమిటని అడిగారు. మీరు ్కఅలు రివైజ్ చేయకుండా గతంలో వున్నవన్నీ, గుజరాత్‌లో జరిగిన ఉదాహరణలు కాకుండా ్కఅ లు అలాగే వుంచి ఈ టారిఫ్‌లు తగ్గించకుండా ప్రజల మీద భారం మోపి మీరు ఏమి చేయబోతున్నారు, ఈ రంగాన్ని ఎలా సంస్కరించబోతున్నారని అడిగారు. మేము మొట్టమొదట ఎన్నికల సమయంలో చెప్పడమే కాదు, మాకు వున్న ఆలోచన ఏమిటంటే గతంలో వున్న పవర్ పర్చేజ్ అగ్రిమెంట్స్ చేసుకోవడంలో ఉదారంగా డెవలపర్స్‌తో వ్యవహరించడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఉదాహరణకు ఆ్కఔ తో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ జరిగింది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గారు వచ్చిన తరువాత 1,2 సార్లు వారిని పిలిపించి, మాట్లాడి కొద్ది మోతాదులోనైనా అల్టిమేట్ టారిఫ్ ఇన్వెస్ట్‌మెంట్ పెంచినా అల్టిమేట్ టారిఫ్ మనం ఎప్పుడో చేయవలసిన టారిఫ్‌ను తగ్గించమని వారితో నెగోషియేషన్స్ చేశాము. అలాగే ప్రభుత్వం కంటిన్యుటీ వుంది కాబట్టి వారి కాలంలో ఈ టారిఫ్‌లకు సంబంధించి భారంగా వుందని భావించి ప్రజల నుండి వస్తున్న విమర్శల వలన గాని లేక కంప్ట్రోలర్ అండ్ ఆడిట్ జనరల్ పాస్ చేసిన రిమార్కులను దృష్టిలో పెట్టుకొని వారి నేతృత్వంలో వున్న కాలంలో ఈ టారిఫ్‌ను రెడ్యూస్ చేయాలని లీగల్‌గా ట్రాన్స్‌మిషన్ కార్పోరేషన్‌ను ప్రారంభించమని నోటీసు ఇచ్చింది. దాని పైన డెవలపర్స్ కోర్టుకు వెళ్లడం జరిగింది. వ్యవహారంలో కొన్ని లీగల్ లిటిగేషన్స్ వున్నాయి. మేము చెప్పేదేమిటంటే ఇది ప్రజలకు అదనపు భారంగా వుంది. టారిఫ్ ఎక్కువగా వుంది కాబట్టి దానిని తగ్గించుకోవలసిన అవసరముంది. ఈ టారిఫ్‌ను తగ్గించుకోవలసిందిగా ఎన్నికల ముందు చెప్పాము, ఇప్పుడు ఈ రోజు కూడా చెబుతున్నాము. ఖీజీజీట జీట ౌఱ ఛ్ౌఝఝజ్టీఝ్ఞ. ఇది ఎలా సాధించాలి. ఒకవైపు ట్రాన్స్‌కోకు వాళ్లు నోటీసులు ఇచ్చి వున్నారు. అది లీగల్‌గా సాగుతుంది. దానిమీద లీగల్ ఒపీనియన్స్ వున్నాయి. అవి మాత్రమే కాకుండా మేము ఇంకా వున్న సావకాశాలు ఏమిటి అని ఆలోచిస్తున్నాము. చంద్రబాబు నాయుడు గారు బిపియల్ వారితో

మాట్లాడి టారిఫ్ తగ్గించినట్లుగా వారితో మాట్లాడి తగ్గించడమా, ఎట్లా చేయడమా అనేది మేము సీరియస్‌గా, జాగ్రత్తగా ఆలోచిస్తున్నాము. పవర్ పర్చేజ్ అగ్రిమెంట్‌లో కొంత రివిజన్ జరిగి ప్రజల మీద టారిఫ్ రూపంలో పడుతున్న భారాన్ని తగ్గించుకోవాలి అల్టిమేట్‌గా రాష్ట్రానికి భారాన్ని తగ్గించేదానికి మేము ప్రయత్నం చేస్తున్నాము. దీనిలో రెండు అభిప్రాయాలు లేవనే మాట కూడా మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ ః ఇప్పుడు చాలా మంది సభ్యులకు డౌట్స్ వున్నాయి. డిపార్ట్‌మెంటల్ డౌట్స్ మొత్తం డిమాండ్స్‌లో రెయిజ్ చేయవచ్చు. స్పెసిఫిక్‌గా బడ్జెట్ మీద డౌట్స్ వుంటే అడగండి. గ్ఫ్ ఛ్ప్బ్ఱ్జు జ్ఞ్ ఞ్ఞ: ఇంకొక అనౌన్స్‌మెంట్ ఏమిటంటే ఇప్పుడు నాన్ అఫీషియల్ బిజినెస్ లిస్ట్ అయిపోయింది అలాగే వచ్చే వారానికి కంటిన్యూ అవుతుంది.

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి ః అధ్యక్షా, ఇప్పుడు దానికి ఏమీ అభ్యంతరం లేదు. మేము లేచేసరికి టైం వస్తుంది, మేము లేచేసరికి అన్నీ వస్తాయి. ఇది చాలా బాధాకరంగా వుంది. ఎందుకంటే ఇప్పుడు ....

మిస్టర్ స్పీకర్ ః దయచేసి కంటిన్యూ చేయండి.

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి ః అధ్యక్షా, నిన్న నేను దాదాపు నా బడ్జెట్ ప్రసంగంలో అనేక విషయాలు చెప్పాను. ఆర్థిక శాఖా మంత్రి గారు చెప్పిన సమాధానంలో సరైన సమాధానం రానటువంటివి కూడా వున్నాయి. అందువలన క్లారిఫికేషన్స్ అడగవలసిన బాధ్యత నాపైన వుంది. ప్రధానంగా నేను చెప్పేది ఏమిటంటే ఎలక్ట్రిసిటీకి సంబంధించి మంత్రిగారు చాలా చక్కగా వివరాలు పొందుపరచారు. దానిలో కూడా కొన్ని సమస్యలు వున్నాయి. చాలా ఉద్యోగాలు ఖాళీగా వున్నాయి. అవన్నీ భర్తీ చేయకుండా మ్యాచింగ్ మెటీరియల్ అన్నీ సమకూర్చకుండా ఇది రెగ్యులరైజ్ అవుతుందని నేను భావించడం లేదు. ఎందుకంటే క్రింది లెవెల్ నుండి చూస్తున్నాము. ట్రాన్స్‌ఫార్మర్స్ దగ్గర నుండి, యల్.టి. లైన్స్ దగ్గర నుండి అనేక సందర్భాలలో గందరగోళాలు అక్కడ వున్నాయి. అందువలన దానికి సంబంధించి వాటిని రెక్టిఫై చేయకుండా పెద్ద ఎక్సర్‌సైజ్ చేయాలి. డీటైల్డ్‌గా పోవాలి. దానికి సంబంధించి కేటాయింపులు లేవు. ఈ సందర్భంగా నేను మీద్వారా అడుగుతున్నదేమంటే మంత్రిగారు కేటాయింపులు చేస్తారా? దానికి సంబంధించి హామీ ఇస్తారా? అందువలన ఆ రకమైన కేటాయింపులు లేకుండా మాట వరసకి చేస్తామంటే సరైన పద్ధతి కాదని నేను అభిప్రాయ పడుతున్నాను.

సా.5.40

అదే విధంగా పవర్ ప్రాజెక్ట్స్ ఎగ్రీమెంట్స్‌కు సంబంధించి గవర్నర్ గారిప్రసంగంలో ఇదే సభలో తప్పకుండా సమీక్షిస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. వాటిని సమీక్షించి డొమెస్టిక్ కంజమ్షన్‌కు సంబంధించి పెంచిన బిల్ తగ్గించే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. పబ్లిక్ సెక్టార్‌కు సంబంధించి గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్స్‌లో వున్న కాంట్రాక్ట్ బేసిస్ ఉద్యోగులు బజారున పడి ఎంతో ఆవేదనతో వున్నారు. విద్య, వైద్యం, ఐసియస్, మొదలైన రంగాల్లో వున్న కాంట్రాక్ట్ వర్కర్స్ విషయంలో ప్రభుత్వ వైఖరి ఏమిటో చెప్పాలి. ముఖ్యంగా పబ్లిక్ సెక్టార్‌లోని షుగర్ ఫ్యాక్టరీలను అమ్మి వేశారు. ఇంకా కొన్ని అమ్మవలసి వుంది. ఇటువంటి విషయాలలో ప్రభుత్వ వైఖరి స్పష్టంగా లేకపోతే ప్రభుత్వం పట్ల అనుమానం వస్తుంది. ఈ విషయంలో క్లారిటీ కావాలి. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టానికి సంబంధించి కోటి వరాల క్రింద 30 లక్షల రేషన్ కార్డులు అదనంగా యిచ్చినట్లుగా గత ప్రభుత్వం చెప్పింది. అర్హులైన వారికి కార్డులు లేవు. డీలర్ల దగ్గర, దళారుల దగ్గర కార్డులు వున్నాయి. దీనిపై సిస్టమేటిక్‌గా ఆలోచన చేయనట్లయితే , క్రింది స్థాయిలోని పేదవారికి, ప్రభుత్వానికి మధ్య అగాధం ఏర్పడుతుంది. అందువల్ల సక్రమమైన పంపిణీ వ్యవస్థను రూపొందించవలసిందిగా , దీని గురించి చెప్పవలసిందిగా అడుగుతున్నాను. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌లో మార్పు తెచ్చి చేస్తారా అని అడుగుతున్నాను. కోటి వరాల క్రింద గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలను యిస్తానని చెప్పింది.

ఎగ్రీమెంట్స్ అయినాయి. జాయింట్ కలెక్టర్స్, కలెక్టర్స్‌తో మాట్లాడడం కూడా అయింది. కోటి వరాలు యిస్తామన్న ప్రభుత్వం పోయింది. ఇళ్ల స్థలాల విషయంలో ఈ ప్రభుత్వం ఆలోచన ఏమిటి? బిపియల్ క్రింద వున్న వారికి ఏ విధంగా యివ్వదలచారు? ఈ విషయంలో ప్రభుత్వం స్పష్టమైన వైఖరితో ముందుకు రావాలి. పంచాయతీరాజ్‌కి సంబంధించి క్లియర్‌కట్‌గా అధికారాలు యిచ్చామని చెబుతున్నారు. వారు చెప్పారు, వీరు చెబుతున్నారు. స్థానిక సంస్థలను పరిపుష్టం చేయడం కోసం వీరి దగ్గర ఆలోచన వుంటే క్లియర్‌గా ఆన్సర్ చేస్తే బాగుంటుంది.

శ్రీ కె. రోశయ్య: వెంకటరెడ్డి గారు రెండు, మూడు ప్రధానమైన విషయాలు చెప్పారు. కంట్రాక్ట్ ఎంప్లాయీస్, యన్‌యంఆర్స్, ఈ రకంగా రకరకాల పేర్లతో వున్న ఉద్యోగుల విషయంలో , వారు ఆందోళనతో వున్నందున ఏమి చేస్తారని అడిగారు. చాలా డీప్‌గా స్టడీ చేసి నిర్ణయం తీసుకోవలసి వుంది. శాలరీస్ బిల్ ఇప్పటికే ఎక్కువగా వుంది. కాంట్రాక్ట్ డాక్టర్స్, కాంట్రాక్ట్ లెక్చరర్స్, యన్‌యంఆర్స్ వున్నారు. ఏదో ఒక సెక్టార్‌లో కొద్ది మంది వున్నారని మనం ఒక నిర్ణయం తీసుకోలేము. ఫిగర్స్ కలెక్ట్ చేస్తున్నాము. ప్రభుత్వం థరోగా డిస్కషన్ చేసి ఫైనాన్షియల్ కమిట్‌మెంట్, లీగల్ యింప్లికేషన్స్ ఏమి వుంటాయో , ఎట్లా చేయాలో ఆలోచన చేస్తాము. ఇళ్ల స్థలాలను గురించి చెప్పారు. ఇది ప్రయారిటీ ఐటమ్. తప్పకుండా దారిద్ర్యరేఖకు దిగువన వున్న వారికి ఇళ్ల స్థలాలు యివ్వడానికి ఈ ప్రభుత్వం కట్టుబడి వుంది. తప్పకుండా ఇళ్ల స్థలాలు యిస్తాము. రేషన్ కార్డులకు సంబంధించినంతవరకు కోటి వరాలు కార్యక్రమం క్రింద 30 లక్షల వరకు కొత్తగా కార్డులు యిచ్చారు. అంతే కాకుండా అర్హులు కాని వారికి కార్డులు యిచ్చారనే ఆరోపణలు వున్నాయి. వీటిని ఎలా స్ట్రీమ్‌లైన్ చేయాలనేది జాగ్రత్తగా ఆలోచిస్తున్నాము. అర్హులైన వారికి కార్డులు లేకుండా అన్యాయం జరగకూడదు. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్‌లో డీలర్స్ దగ్గర కట్టలు కట్టలు, ఒక్కొక్కరి దగ్గర వంద, రెండు వందలు, మూడు వందలు కార్డులు వుంటున్నాయి. ఇలా ఎలా వుంటున్నాయనేది డీప్‌గా స్టడీ చేయవలసిన అవసరం వుంది. పంచాయతీరాజ్‌కు సంబంధించి డిమాండ్ వచ్చినప్పుడు పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు వివరణ యిస్తారు.

శ్రీమతి డి. కె. అరుణ: వృద్ధాప్యపు పెన్షన్స్, వితంతు పెన్షన్స్ ఎక్కువ చేసే విషయం చెప్పవలసిందిగా కోరుతున్నాను. పెన్షన్స్ ఎక్కువ వస్తాయని వృద్ధులు ఎదురు చూస్తున్నారు. పేదవారిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. రేషన్ కార్డులకు సంబంధించి 35 లక్షల రేషన్ కార్డులను రికాల్ చేసి అర్హులైన వారికి యివ్వాలి. కార్డ్స్ విషయంలో చాలా అక్రమాలు జరిగాయి. పేదలైన వారికి ఎవరికీ రేషన్ కార్డులు రాలేదు. ఇళ్లున్న వారికి, ఉద్యోగస్థులకు, వ్యాపారస్థులకు వచ్చాయి. రేషన్ కార్డుల విషయంలో ఖచ్చితమైన నిర్ణయం తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

SRI AKBERUDDIN OWAISI: Speaker Sir, in my Budget Speech, I have requested the Hon'ble Finance Minister about a few things. With regard to the allocation of funds to the Minorities Finance Corporation, last year an amount of Rs.59.7 crores was allotted by the Telugu Desam Government. Now it has been reduced to Rs.39 crores. The Hon'ble Finance Minister in his reply has said that as and when needed, he will increase the allocation. Sir, I have the Congress Manifesto with me. It says

"Establishment of one ITI, Polytechnic, and Residential School for Minorities, as far as possible, in each District of Andhra Pradesh.

Special measures will be taken to provide employment to youth among minorities through A.P.Minorities Finance Corporation by additional allocations in Budget; and it will not only release margin money but also take steps to release loans by the banks to the beneficiaries.

To provide equal opportunities to Minority women, the Congress Party assures to constitute a separate Minority Women Welfare Corporation for their upliftment and improvement of educational, economical and social conditions; and create employment opportunities.

Allotment of houses for minorities should be according to their population in respective areas.

The Congress will activate the Minority Institutions to encourage Minorities to take up entrepreneurship and provide them necessary help for improving the levels of education. These institutions will provide vocational training to the Minorities."

The Hon'ble Finance Minister has said that as and when needed, he will increase the allocation to the minorities. I want to know as to whether was this a need then and not now or is this the need now or is this the Five Year Plan or will this be implemented in the next Budget or in this same Budget? Sir, we had requested for a special package for the development of old city. Is the Government serious enough to come up with some Development package for the old city? Also we have requested for direct loaning. With regard to housing, we request that depending upon the population of minorities, housing scheme be implemented.

Sir, coming to allocation pertaining to MCH, an amount of Rs.50 crores has been reduced from the last Budget. We would like to know as to whether the Finance Minister will enhance the said amount or will he make the same Budget allocation. Sir, we have also requested for a separate Head of Account for Muslim minorities girls in the field of education. We would like to know as to whether the Government is serious enough in considering the same.

Sir, the previous TDP Government has constituted the Pay Revision Commission six months back for the employees working in the State Government. It may take another one year for the submission of the Report. We would like to know as to whether the Government will announce some interim relief to the Government employees.

With regard to the revival of Regional Boards, I wanted to make you a small request. Sir, in the last Assembly, I was listening to your speech. You were speaking as a Member of the Congress Party about the backwardness of Andhra Pradesh. You as a senior Member of the Congress Party had demanded for the revival of Regional Boards for all the three regions. Sir your demand was a rightful demand. But the then Telugu Desam Government did not agree to it. Sir, now you are the Speaker of the House. You do not belong to any party. Therefore, you can give a direction to the Treasury Benches for the revival of the Regional Boards.

Coming to the Six Point Formula, we would like to know the stand of the Government on this. We would like to know as to whether the Government is going to implement G.O.Ms.No.610. We need a clarification from the Government side.

Sir, the gentleman's agreement clearly says that if the Chief Minister is from the region other than the Telangana region, then the Deputy Chief Minister should be from the Telangana region. Is the Congress Government going to have the Deputy Chief Minister from Telangana? I am sorry. But the Telangana Rashtra Samithi has also forgotten this and they did not seek the appointment of the Deputy Chief Minister from Telangana. Sir, in my Budget Speech, I have also requested for immediate relief for the Telangana people by announcing a special package of Rs.2000 crores. We would like to know as to whether the Government is going to announce in this regard.

సా.5.50

جناب اکبرالدین اویسی ۔ میں صاف اور واضح انداز میں کہنا چاہتا ہوں کہ مجلس اتحادالمسلمین پوری طریقہ سے پورے اعتماد کے ساتھ کانگریس کا ساتھ دیا اور کانگریس کو تائید کرنے کیلئے سارے آندھرا پردیش کے مسلمانوں سے اپیل کی کے سیکولر پارٹیوں کو ووٹ دیں۔ کمیونسٹ پارٹی کا بھی ڈیمانڈ ہیکہ اقلیتوں کے ساتھ انصاف کیا جائے۔ انیس محی الدین لڑکے کے تعلق سے ہوم منسٹر صاحب نے ہمکو تیقن دینے کے باوجود بھی پولیس خلاف میں جاتی ہے ۔ کیا گورنمنٹ کا اڈمسٹریشن پر گرفت نہیں ہے یا اڈمنسٹریٹرس سن نہیں رہے ہیں ۔ ہم دوستی بھی کھل کرتے ہیں اور قوم و ملت کے مفاد میں دشمنی بھی کھل کرتے ہیں۔

---

MR.SPEAKER: As far as your request is concerned, I have to say that the Speaker does not give any direction on policy matters which the Governemnt decides.

SRI K.ROSAIAH: I would like to answer my young friend, Sri Akbaruddin Owaisi. Apart from the Budget allocations we will give additional support to Minorities Welfare Corporation. It is a promise. There is no question of going back.

Secondly, about the package of Rs.2000 crores for development of Telangana, in the Budget speech you have seen my exercise. You have seen deficit. At this point of time I don't think you will expect a promise from me.

Thirdly, about Regional Development Boards. We will consider it. Definitely it is a point worth considering. We will consider it.

Sir, some honourable member raised the issue about Pay Revision Commission. We are requesting P.R.C. to give report as early as possible and we will try to obtain the final report to take expeditious action.

SRI AKBARUDDIN OWAISI: What about M.C.H. and QQUDA?

శ్రీ పి. శశిధర్ రెడ్డి(మెదక్): బడ్జెట్‌లో వ్యవసాయానికి, రైతులకు సంబంధించి చక్కటి అంశాలను పొందుపరచారు. ఉచిత విద్యుత్, విద్యుత్ బకాయిల రద్దు వంటి అంశాలను పొందుపరచారు. ఎనిమిది నెలల క్రితం పే రివిజన్ కమిషనవ్ వేశారు. అది క్యాబినెట్ అప్రూవల్ అయి వచ్చేవరకు రెండు సంవత్సరాలు పడుతుంది. అందువల్ల ఆలోపల రాష్ట్ర వ్యాప్తంగా వున్న ఎంప్లాయీస్‌కు యింటిరిం రిలీఫ్ యిచ్చే ఆలోచన వుందా? రాష్ట్ర వ్యాప్తంగా వున్న మైనారిటీస్‌కు అంటే ముస్లిమ్స్‌కే కాకుండా క్రిస్టియన్స్, జైన్స్, సిఖ్స్, వీరందరికీ ఉద్యోగాలకు సంబంధించి ఐదు శాతం ప్రత్యేక రిజర్వేషన్ యిచ్చే ఆలోచన వుందా?

శ్రీ జి. కిషన్ రెడ్డి: వెనుకబడిన వర్గాలకు గత సంవత్సరం బడ్జెట్‌లో రు. 403 కోట్లు కేటాయించగా ఈ బడ్జెట్‌లో రు. 267 కోట్లకు తగ్గించారు. మైనారిటీస్ కార్పొరేషన్‌కు నిధులను పెంచుతామని హామీ యిచ్చారు. వెనుకబడిన వర్గాలకు పెంచడం కోసం హామీ యివ్వవలసిందిగా కోరుతున్నాను. మునిసిపల్ కార్పొరేషన్ విషయం క్లియర్‌గా చెప్పలేదు. మున్సిపల్ కార్పొరేషన్స్ మీద ఒత్తిడి పెరుగుతున్న విషయం గతంలో కూడా చెప్పాను. జనాభా పెరుగుతోంది, అపార్ట్‌మెంట్స్ పెరుగుతున్నాయి. తగ్గించిన రు. 50 కోట్లు పెంచుతామని హామీ యివ్వండి. కృష్ణా వాటర్ సెకండ్ ఫేజ్‌లో 45 యంజిడి వాటర్ యిచ్చే ఊసే బడ్జెట్‌లో లేదు. ఆ విషయం కూడా చెప్పాలి. ఖాయిలా పడిన పరిశ్రమలను బేషరతుగా యిస్తామన్నారు. అందుకు బడ్జెటరీ సపోర్ట్ ఏ రకంగా యిస్తారు? యువతకు కొలేటరల్ సెక్యూరిటీ లేకుండా గవర్నమెంట్ తరఫున మార్జిన్ మనీ యివ్వడం కోసం రు. 500 కోట్లు కమిట్‌మెంట్ యిచ్చారు. ఎట్లా ప్లానింగ్ చేస్తారు? ఖాళీగా వున్న 2 లక్షల 50 వేల ఉద్యోగాలను భర్తీ చేయడం కోసం ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన ప్రయత్నం చేస్తుందని అన్నారు. అందుకు ఈ బడ్జెట్‌లో ప్రొవిజన్ పెట్టారా? లేదా తరువాత సప్లిమెంటరీ బడ్జెట్ యిస్తారా? బ్యాక్‌వార్డ్ క్లాసెస్ గురించి చెప్పారు. నిధుల విషయంలో క్లారిటీ కావాలి.

శ్రీ జె. కృష్ణారావు: రైతులకు కరెంట్ బకాయిలు మాఫీ చేయడమే కాకుండా ఉచిత కరెంట్ యివ్వడం వల్ల కొంత ఊరటగా వుంది. గత పది సంవత్సరాల నుండి అఫిషియల్‌గా వున్న కనెక్షన్‌కు , డబ్బు కట్టిన తరువాత కూడా మెటీరియల్, ట్రాన్స్‌ఫార్మర్స్ లేక నానా యిబ్బందులుపడుతున్నారు. కరెంట్ వుంటే తప్ప బోరు బావుల నుండి నీరు తోడే పరిస్థితి లేదు. కట్టెలు పాతి వైర్స్ వేసుకుంటే, వాటిని తీసుకుపోవడం వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అదనంగా రు. 100 కోట్లో, రు. 200 కోట్లో బడ్జెట్ పెడితే, కావాలని అడిగిన రైతులకు మెటీరియల్ లభిస్తుంది. 8 సంవత్సరాల క్రితం జీవో నంబర్ 98 తెచ్చారు.

శ్రీశైలం ముంపు గ్రామాలకు చెందిన ప్రజలకు ఉద్యోగాలు యివ్వడంకోసం ఆ జీవో తెచ్చారు. తరువాత కర్నూల్ జిల్లాలోని 300 లేక 400 మందికి ఉద్యోగాలు కల్పించారు. పాలమూరు, కొల్లాపూర్ మొదలైన వెనుకబడిన మండలాలలో 300 దాకా విలేజ్ సెక్రటరీ పోస్టులు ఖాళీగా వున్నాయి. ఆ జీవోను యింప్లిమెంట్ చేసి అక్కడి పేద కుటుంబాల వారికి న్యాయం చేయాలి. 25 సంవత్సరాల క్రితం శ్రీశైలం ప్రాజెక్టు క్రింద ముంపుకు గురైన గ్రామాల ప్రజలు ఆయా గ్రామాలను వొదిలిపెట్టి వెళ్లిపోయారు. వారి కాంపెన్‌జేషన్‌కు సంబంధించి లోక్ అదాలత్‌లో జడ్జిమెంట్ వచ్చినా , గత ప్రభుత్వం ఒక్క పైసా కూడా నష్టపరిహారం చెల్లించలేదు. లోక్ అదాలత్ జడ్జిమెంట్ ప్రకారం రైతులకు అదనంగా మరొక రు. 5 కోట్లు యివ్వాలని కోరుతున్నాను. భారీ సేద్యపు నీటి రంగానికి అధికంగా రు. 6 వేల కోట్ల నిధులను యిచ్చి ప్రాజెక్టులను చేపట్టినందుకు ఈ ప్రభుత్వానికి నా అభినందనలు. మా పాలమూరు జిల్లాలో అన్నీ లిఫ్ట్ యిరిగేషన్ స్కీమ్స్. తెలుగుగంగ ప్రాజెక్టు వస్తే పైన గ్రావిటీపై పారడం కోసం 170 టియంసి వాటర్ రిజర్వ్ కాబడింది. 25 టియంసి వాటర్ పారాలంటే కూడా మెకానికల్ ప్రాబ్లమ్స్, కరెంట్ ప్రాబ్లమ్స్ వస్తాయి. వేల కోట్ల రూపాయలు వృధా పోతాయి. అందువల్ల సఫిషియంట్ కెపాసిటీ గల రిజర్వాయర్స్ కట్టవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి(బాపట్ల): అధ్యక్షా, బలహీన వర్గాలకు సంబంధించిన వ్యవహారం . ఇళ్ల స్థలాలకు సంబంధించి చాలా సంవత్సరాలుగా కొన్ని వందల యిళ్లస్థలాలు దళితులకు, బలహీనవర్గాలకు యిచ్చి వున్నారు. ఇంతవరకు వారు ఇళ్లు కట్టలేదు. కారణం లెవెలింగ్ ఆఫ్ హౌస్ సైట్స్. వారు ఇళ్లస్థలాలు లెవెల్ చేయకపోతే యిళ్లు కట్టడం కష్టం . కాంగ్రెస్ ప్రభుత్వం వుండగా లెవెలింగ్ ఆఫ్ హౌస్ సైట్స్ కొరకు ఫౌండేషన్ స్టేజ్‌లో డబ్బు యిచ్చేవారు. తరువాత వచ్చిన ప్రభుత్వం రాను రాను తీసివేసిందనే విషయం జ్ఞాపకం చేస్తున్నాను. వందల, వేల సంఖ్యలో యిళ్ల స్థలాలు వున్నాయి. వాటి విషయం పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. కోస్టల్ బెల్ట్‌లో సైక్లోన్ ప్రోన్ ఏరియాస్‌లో ఇళ్లు కట్టే కార్యక్రమం ఒకటి వుంది. ఇర్రెస్పెక్టివ్ ఆఫ్ క్యాస్ట్ కట్టించే కార్యక్రమం కోస్తా ఏరియాలో వుంది. సన్న, చిన్నకారు రైతులు 20 సెంట్స్, 40 సెంట్స్ స్థలంలో కూరగాయలు, పూలు పండించే వారు వున్నారు. వారి మోటర్స్ నడవడం కోసం డీజిల్, కిరోసిన్ సబ్సిడీకి యివ్వవలసిందిగా కోరుతున్నాను.
సా 6.00

నాల్గవ విషయం ఉంది. రోశయ్య గారి కాన్‌స్టిట్యుయన్సీలో కూడా ఉన్నాయి. అందరి కాన్‌స్టిట్యుయన్సీస్‌లో ఉన్నాయి. ఇక్కడ చెప్పిన విషయాలు ఆలోచించమని కోరుతున్నాను. 1977 లో సైక్లోన్ వచ్చినప్పుడు సైక్లోన్ ప్రోన్ ఏరియాస్‌లో ప్రభుత్వం చాలా ఇళ్లు రు.4,500 ల చొప్పున కట్టినవి ఈనాడు ఉండడానికి వీలు లేని పరిస్థితులలో ఉన్నాయి. రూఫ్స్ కూడా పడిపోయి వేరే చోట ఉంటున్నారు. ఈ నాలుగు ప్రధాన విషయాలు బడుగు, బలహీన, పేద వర్గాలకు సంబంధించినవి. ఎక్కువ కాస్ట్ కాదు. వేల కోట్లు, వందల కోట్లు కాదు. వేలాదిమందికి సహాయం చేసిన వారం అవుతాము. ఈ విషయాలను రోశయ్య గారు పరిశీలించి అంగీకరించవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- సత్యనారాయణ రెడ్డి గారూ ఒక్కటే ప్రశ్న అడగండి. మళ్లీ పాటలు పాడవద్దు.

*(సభలో నవ్వులు)*

•శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి:- అధ్యక్షా, నేను రోశయ్య గారు ప్రవేశపెట్టిన బడ్జెటు మీద డిపార్టుమెంటుల వారీగా డిమాండ్స్ పైన చర్చ జరిగినప్పుడు నేను మిగతా విషయాలు మాట్లాడతాను. కాని ఇక్కడ మాట మాటకు మా టి.ఆర్.ఎస్. ప్రస్తావన తెచ్చి మాట్లాడుతున్నారు. ఉప ముఖ్యమంత్రి పదవి ఎందుకు అడగలేదు? ఇది పెద్దమనుషుల ఒప్పందంలో ఉంది కదా

• An asterisk before the name indicated confirmation by the Member.

అని ఒకాయన దెప్పి పొడుస్తున్నారు. ప్రాంతీయ బోర్డులు వస్తున్నాయా అని జనార్ధన రెడ్డి గారు ఛాలెంజ్ చేస్తున్నారు. అవి వస్తున్నాయి అంటే మాట్లాడబోము అని వారు అంటున్నారు. మీరు నిజంగా తెలంగాణా మీద ప్రేమతో అంటున్నారా? ఈ తెలంగాణా వచ్చే క్రమంలో కలసి వచ్చే వారిని కలుపుకోవాలన్న మా వ్యూహాత్మకమైన పద్ధతిపై మీకు కళ్లు మండి మా మధ్య చిచ్చు పెట్టాలని అంటున్నారా? ప్రాంతీయ బోర్డులు మాట అయితే మేము ఒప్పుకోవడం లేదు. తప్పక తెలంగాణా రాష్ట్రం ఏర్పడితేనే మాకు ఉండే సమస్యలు అన్నీ పరిష్కారం అవుతాయి. అయితే 610 జిఓను మర్చిపోలేదు. కోరుకున్న అసలు లక్ష్యం సమీపించే ఈ తరుణంలో చిల్లరవాటికి ఇప్పుడే రోడ్డుకు ఎక్కడం ఎందుకు?

*(టిడిపి సభ్యుల నుంచి ఇది చిల్లర వ్యవహారమా)*

ఆగండి. తెలంగాణా రాష్ట్రం ఏర్పడే దానికంటే 610 జీ.ఓ తక్కువే. తెలంగాణా రాష్ట్రం అసలు లక్ష్యం.

మిస్టర్ స్పీకర్:- సత్యనారాయణ రెడ్డి గారు. ప్రశ్న అడగండి.

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి:- అధ్యక్షా, పొద్దున మీరు లేరు. నిజామ్ నగల గురించి దేవేందర్ గౌడ్ గారు అన్నారు. మేము తెలంగాణా వచ్చిన తరువాత నిజామ్ నగలు బరాబర్ అమ్ముతాము. తెలుగాణా డెవలప్‌మెంట్ కోసం ఖర్చు పెడతాము. ఆంధ్రప్రదేశ్‌లో ఖర్చు పెడతామని అనడం లేదు. అది ఈ మూడు కోట్ల ప్రజల ఆస్థి.

పేదలకు మూడు ఎకరాల భూమి ఇచ్చే విషయం ఏమయింది అంటున్నారు? పేదవారికి మూడు వేల ఎకరాల భూమి ఇస్తాము. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గారు ఉన్నప్పుడు రెండు వేల ఎకరాలు కార్ల రేసులకు ఇచ్చారు. వెయ్యి ఎకరాల భూమి గోల్ఫ్ ఆటలకు ఇస్తామన్నారు. ఆ మూడు వేల ఎకరాల భూమి అమ్మితే హైదరాబాద్ చుట్టుపక్కల పరిసరాలలోవి భూములు అమ్మితే తెలంగాణాలోని 5 లక్షల కుటుంబాలకు మూడు, మూడు ఎకరాల చొప్పున భూమి ఖరీదు చేసి ఇవ్వవచ్చు. మా ప్రయారిటీస్ అవి. మేము తెలంగాణా వచ్చాక చేస్తాము అన్నాము.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- త్వరగా ప్రశ్న అడగండి.

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి:- నేను ఎక్కువ టైమ్ తీసుకోను. మధ్యలో డిస్టర్బ్ చేయకండి.. జనార్ధన రెడ్డి గారు నవ్వుతూ చూసినప్పుడు ఎంతో ఆనందంగా ఉంటారు. మొహం చూడడానికి మంచిగా అనిపిస్తారు. వారికి కోపం వచ్చినప్పుడు చూడాలంటే ఒక్కొక్కరు ఉచ్చ పోసుకుంటారా అనిపిస్తుంది. అయ్యాఅధ్యక్షా! మీకు దణ్ణం పెడతాను. జనార్ధన రెడ్డి గారు అసెంబ్లీకి వచ్చినప్పుడు నవ్వుకుంటూ ఉండే మాస్క్ వారికి పెడితే బాగుంటుందేమో. మీరే ఆలోచించండి.

డా. ఎన్. జనార్ధన రెడ్డి:- అధ్యక్షా, వారు నా పేరు తీసారు. నాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- పేరు తీసారు కనుక ఇవ్వమంటే ప్రతిసారి మీకు అవకాశం ఇవ్వలేను. నేను ఎలౌ చేయను. పేరు తీయగానే మైక్ ఎట్లా వస్తుంది? You are not allowed.

(అంతరాయం)

డా. ఎన్. జనార్ధన రెడ్డి:- ఫార్ములా వన్ కొరకు ఇచ్చిన భూములు కేంద్ర ప్రభుత్వం ఆస్థి. అక్కడ ఆయన మంత్రి అయి ఉన్నాడు. అది ఎట్లా అమ్ముతారు? నీరు మా తెలంగాణా హక్కు, మేము అమ్ముతాము అంటున్నారు. పుట్టుకతోనే వచ్చింది కె.సిఆర్‌కు నీరికీ ప్రజలను మోసం చేసే విధానం.

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ కన్‌క్లూడ్. ఆల్‌రెడీ 6.00 గంటలయింది.

డా. ఎన్. జనార్ధన రెడ్డి:- వారేమో మూడు ప్రాంతీయ బోర్డులు వస్తాయి అంటున్నారు. మళ్లీ టి.ఆర్.ఎస్ కాదు అంటున్నారు. రెండు పార్టీల మిశ్రమ ప్రభుత్వం. ఏ విధంగానో రోశయ్య గారు చెప్పాలి. రెండు పార్టీల మీద కంట్రోలు లేదా? నేను ఇంతకు ముందే చెప్పాను. తోక కుక్కను ఆడిస్తున్నట్లు ఉంది. కుక్క తోకను ఆడిస్తున్నట్లుగా లేదు.

శ్రీ ఇ. దయాకర రావు:- అధ్యక్షా, నేను గంట నుంచి చేతులు ఎత్తి అడుగుతున్నాను. నాకు అవకాశం ఇవ్వండి. 30 వ తేదీన కో ఆపరేటివ్ రిబేట్ టైమ్ అయిపోయింది. మళ్లీ వన్ మంత్ కాని, టూ మంత్స్ కాని రైతులకు ఇవ్వాలి. పెట్టుబడి సీజన్ ఉంది. 3 మంత్స్ మళ్లీ రిబేట్ ఇస్తారా? ఆలోచన ఉందా?

కులవృత్తులకు సంబంధించిన ఇంకో విషయం కూడా ఉంది. యాదవ సంఘాలకు, గౌడ సంఘాలకు లక్ష లక్ష రూపాయలు గతంలో ఇవ్వడం జరిగింది. భూములు కొనడానికి, చెట్లు పెంచడానికి ఇచ్చారు. బడ్జెటులో కులవృత్తుల గురించి చెప్పలేదు. నర్సింహయ్య గారు కూడా అడిగారు. లక్ష రూపాయలు ఇచ్చే ఆలోచన ప్రభుత్వంలో ఉందా? గతంలో 12 నెలలకు గతంలో డ్వాక్రా గ్రూప్స్‌కు రు.12 వేల స్కీమ్ ఉంది. ఇప్పుడు 6 నెలలు ఉన్న వాటికి రు.25 వేలు ఇస్తామని కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారంలో చెప్పారు. దానిని బడ్జెటులో చెప్పలేదు. దానిని గురించి చెప్పాలని విజ్ఞప్తి చేస్తున్నాను. విత్తనాల రిబేటు ఏమీ చెప్పలేదు. వాస్తవంగా రైతులకు పత్తి విత్తనాలకు బి-2 అన్న విత్తనానికి ఎకరానికి రు.1600 ల చొప్పున ఈ తెలంగాణా జిల్లాల్లో ఎక్కువ శాతం పెట్టారు. బస్తాకు రు.1600 లు చొప్పునఅక్కడా, ఇక్కడా పెట్టుబడి తెచ్చి పెట్టారు. మొలక పోయింది. మీరు లోనింగ్ ఇస్తాము అని బ్యాంకులతో, కో ఆపరేటివ్ వారితో మాట్లాడారు. ఎక్కడా కూడా రైతుల లోనింగ్ సంగతి చెప్పలేదు. దయచేసి ప్రభుత్వం విత్తనాలు ఫ్రీగా ఇచ్చే ఏర్పాటు చేస్తుందా? కరెంటు విషయంలో చాలా మంది చెప్పారు. రోశయ్య గారు దాని గురించి జవాబు చెప్పలేదు. ట్రాన్స్‌ఫార్మర్స్ మీద 50 శాతం అనాథరైజ్డ్ కనెక్షన్స్ ఉన్నాయి. దానికి రు1000 లు, 2000 లు డిడిలు కట్టి ఉన్నారు. మీరేమో ఆథరైజ్డ్ వాటికే ఇస్తాము, తతిమ్మా వాటికి ఇవ్వము, తీసి వేస్తాము అంటున్నారు. దాని విషయంలో కూడా గ్యారంటీ ఇవ్వలేదు. ట్రాన్స్‌ఫార్మర్స్ కూడా ఇంతకు ముందు పెద్దలు అడిగారు. ట్రాన్స్‌ఫార్మర్స్ 45 డేస్ నుంచి ఇవ్వడం లేదు. దాని కోసం సపరేట్‌గా ట్రాన్స్‌ఫార్మర్స్ ఏర్పాటు చేస్తారా? లక్ష ఉద్యోగాలు ఇస్తాము అని ఎన్నికల ప్రచారంలో చెప్పారు. లక్ష ఉద్యోగాల గురించి కూడా బడ్జెటులో ఒక్క మాట రాలేదు. 60 వేల బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేస్తాము అన్నారు. వాటిని గురించి కూడా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- స్పీకర్ సర్. స్మాల్ క్లారిఫికేషన్. జనరల్ సర్వీసెస్ కు రు.28,900 కోట్లు ఫైనాన్స్ మినిస్టర్ గారు పెట్టారు. లాస్ట్ టైమ్ ఆర్.ఇ ఉంటే ఇప్పుడు రు.27,384 కోట్లు మాత్రమే ప్రొవిజన్ పెట్టారు. ఇప్పుడు ఆల్‌రెడీ పెన్షనర్స్‌కు మీరు డి.ఏ ఇస్తాము అని ఒప్పుకున్నారు. ఎరియర్స్ రు.220 కోట్లు ఇవ్వాలి. మళ్లీ రు.70 నుంచి 80 కోట్ల వరకు ఫ్రెష్‌గా ఇవ్వవలసిన అవసరం ఏర్పడింది. ఉన్న దానిని తగ్గించి మీరు ఈ సర్వీసెస్‌లో ఏ విధంగా ఇవ్వదలచుకున్నారో చెప్పాలి. మేము పి.ఆర్.సి వేశాము. పి.ఆర్.సి లో ఐ.ఆర్ ఇస్తున్నారా? లేకపోతే ఈ సంవత్సరం లోపల దానిని కూడా ఇస్తున్నారా? అది కూడా అడగదలచుకున్నాము.

సా.6.10

అధ్యక్షా, మా పీరియెడ్‌లో బి.సి వెల్ఫేర్‌కి 308 కోట్లు కేటాయించాం. మీరు బి.సి. వెల్ఫేర్‌కి 266 కోట్లు కేటాయించి బి.సిల మీద కక్ష కట్టినట్లుగా బడ్జెట్ ప్రొవిజన్‌లో తగ్గించారు. ఇది ఒకసారి ఆలోచించాలి. బి.సి మినిస్టర్ పదవిని కనీసం వాళ్లకు కేటాయించలేదు, పనికి రాని మినిస్టర్ అన్నట్లుగా ఉన్నారు. టి.ఆర్.ఎస్‌లో ఒక బి.సికి ఇద్దామన్నా దొరక లేదు. వాళ్ల పరిస్థితి ఆ విధంగా ఉంది. ఈ సంకీర్ణ ప్రభుత్వం బి.సిల మీద కక్ష సాధించే ప్రయత్నం చేస్తున్నారు. దేనికి ఈ విధంగా బడ్జెట్‌లో తగ్గించారు, దానికి ఏమి చేయదలచుకున్నారు? స్కాలర్‌షిప్స్ తగ్గిస్తారా! హాస్టల్స్ మూసివేస్తారా! ఏమి చేయదలచుకున్నారు? ఇందాక మిత్రులు మైనారిటీ వెల్ఫేర్ గురించి మాట్లాడుతూ మీ ప్రభుత్వం

جناب ٹی۔ دیویندر گوڑ ۔ اکبر الدین صاحب سے کہا تھا کہ ہماری گورنمنٹ نے مائناریٹیز کے لئے جو فنڈ دیا تھا اس کے مساوی دینے کے لئے حکومت سے پوچھئے اور ہماری حکومت میں اقلیتوں کیلئے جو بھی چیزیں دیئے تھے اُس کیلئے پوچھئے ' لیکن یہ سب باتیں آپ نے حکومت سے نہیں پوچھا۔ ایک آدمی غلطی کرتا ہے تو اُس کی سزا دوسرے کو نہیں دی جاتی یہ غلط بات ہے ہم ضرور مسلمان بھائیوں کو سمجھائیں گے اور ہم سے جو غلطیاں ہوئیں ہیں اُس کو سدھار لیں گے۔ آپ نے کہا کہ سارے مسلمانوں نے کانگریس کو ووٹ ڈال کر اقتدار دلایا۔ آپ اس نئی حکومت سے پوچھئے کہ جو بجٹ اقلیتوں کو دیا گیا ہے اُس کا پورا پورا استعمال کریں۔ آپ ہمکو ساتھ لے کر چلیں ہم بھی ضرور آپ کا ساتھ دیں گے۔

---

అధ్యక్షా, అదే విధంగా పవర్ సెక్టార్‌లో ఏ.పి.ఎస్.ఇ.బి గురించి చెప్పారు. 89-94 లో సర్ప్లస్ ఉందని చెప్పారు, ఈరోజు ఉన్న కన్జంప్షన్ ఏమిటి, ఆ రోజు ఉన్న కన్జంప్షన్ ఏమిటి? పవర్ లాసెస్‌ను కంట్రోల్ చేసి వచ్చిన సెక్టార్‌ను ఇంప్రూవ్ చేస్తామని చెబుతున్నారు. భారతదేశంలో ఏ.పి నెం.1 గా ఉంది. లాసెస్ 38 పర్సెంటేజ్ నుండి 23 పర్సెంటేజ్ చేసింది ఆంధ్రప్రదేశ్ ఒక్కటే ! దానికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇన్సెంటీవ్స్ ఇచ్చారు. ఆరు వందల కోట్లలో ఆల్‌రడీ నాలుగు వందల కోట్లు ప్రామిస్ చేసి 280 కోట్ల రూపాయలు గ్రాంట్ ఇచ్చిన సంగతి మరచిపోవద్దు. రోశయ్య గారు ఇంతకంటే బాగా చేస్తే వారిని తప్పకుండా మెచ్చుకుంటామని మనవి చేస్తున్నాను.

جناب اسپیکر صاحب ۔ جناب اکبر الدین صاحب کیا آپ کو کچھ کہنا ہے ؟

جناب اکبرالدین اویسی۔ دیویندر گوڑ صاحب نے کہا کہ ہمارا ساتھ دیجئے۔ ہم برابر سیکولر پارٹیوں کا ساتھ دیں گے لیکن آپ بی۔جے۔پی کیساتھ ہیں اس لئے ساتھ دینے کا سوال ہی پیدا نہیں ہوتا ' ہاں اگر آپ بی۔جی۔پی کا ساتھ چھوڑ دیں گے تب ضرور ہم آپکا ساتھ دیں گے۔

---

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, అన్ని విషయాలు గుర్తుపెట్టుకోలేను కాబట్టి ఒకటి రెండు విషయాలు చెబుతాను. మిగతా వాటికి తరువాత డిపార్ట్‌మెంట్స్ వచ్చినప్పుడు వాళ్ల దగ్గర నుండి కన్‌సర్న్‌డ్ మినిస్టర్ తో జవాబు చెప్పిస్తాను. ఇప్పుడు రెండుమూడు ప్రధాన విషయాలు చెబుతాను. బి.సి వెల్ఫేర్‌కు సంబంధించినంతవరకు 2003-2004లో 205 కోట్ల 80 లక్షలు కేటాయించారు, 2004-2005లో 267 కోట్ల 25 లక్షలు మాకు చేతనైనంతవరకు బడ్జెట్‌లో ప్రొవిజన్ పెట్టాము. మాకు వారి మీద

ఏ మాత్రం కక్ష లేదు, ఎటువంటి కోపం లేదని మీ ద్వారా మనవి చేస్తున్నాను. దేవేందర్ గౌడ్ గారు ఒక్క విషయం గుర్తు పెట్టుకోవాలి. రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో వాళ్లు 309 కోట్ల 94 లక్షలకు పెంచారు, దాని తరువాత కోటి వరాల పేరుతో 125 కోట్ల 89 లక్షలు ఖర్చు పెట్టారు. కోటి వరాలు ఇచ్చేటప్పుడు బడ్జెట్ ఎస్టిమేట్స్‌లో ఎక్కడా చెప్ప లేదు. బహుశ ఎన్నికలు వస్తాయని వారు ఊహించి ఉండరు. ఎన్నికల గురించి తిరుపతిలో అనుకొని కోటి వరాల పేరుతో కోట్లు కోట్లు గుమ్మరిస్తామని చెప్పారు తప్ప బడ్జెట్ ప్రొవిజన్‌లో 2003-2004లో 257 కోట్ల 80 లక్షలు మాత్రమే వారు కేటాయిస్తే 267 కోట్ల 27 లక్షలు మేము కేటాయించాము. అంటే వారికి కోపం ఉన్నట్లా, మాకు కోపం ఉన్నట్లా దయచేసి అర్థం చేసుకోవాలని మనవి చేస్తున్నాను.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ టి.దేవేందర్ గౌడ్‌చే అంతరాయం)

అధ్యక్షా, జనరల్ సర్వీసెస్‌లో వారు ఫిగర్ ఎక్కడ నుండి కోట్ చేసారో కాని అది కరెక్ట్ కాదు. వాల్యూమ్ 1/1, పేజ్ 30-31లో ఒకసారి చూడాలని వారికి మనవి చేస్తున్నాను. జనరల్ సర్వీసెస్‌కి 12,054 కోట్ల నుండి 13,568 కోట్లకు పెంచాం తప్ప తగ్గించలేదు. అలాగే, ట్విన్ సిటీస్‌లో కృష్ణా వాటర్‌కి ఈ సంవత్సరం బడ్జెట్‌లో 119 కోట్ల 59 లక్షలు కేటాయించాం. అదే విధంగా పెన్షనర్స్‌కి సంబంధించి ధర్మంగా ......................

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, బడ్జెట్ ఇన్ బ్రీఫ్ 2004-2005, పేజ్ 42లో జనరల్ సర్వీసెస్ గురించి ఇచ్చారు, ఒక సారి చూడాలని మనవి చేస్తున్నాను. జనరల్ సర్వీసెస్ లాస్ట్ ఇయర్ రివైజ్డ్ ఎస్టిమేట్స్ వచ్చి 28 వేల 809 కోట్లు, ఈసారి 24 వేల 387 కోట్లు అంటే 4500 కోట్లు తగ్గింది. That is what I am saying. క్లియర్‌గా ఈ బుక్‌లో ఉంది. 42 పేజ్‌లో చూడండి.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, జనరల్ ఎకనామిక్ సర్వీసెస్‌కి సంబంధించినంతవరకు 2003-2004లో 418 కోట్ల 89 లక్షలు, ఈ సంవత్సరం అది 378 కోట్ల 23 లక్షలకు మారింది. Deduction is due to deletion of EAP. వరల్డ్ బ్యాంక్ ఎయిడెడ్ ప్రాజెక్ట్ i.e., ఐ.టి ప్రాజెక్ట్ వల్ల 110 కోట్లు తగ్గింది, మొత్తం మీద అలకేషన్ తగ్గ లేదు. జన్మభూమి allocation is also deleted. మిగిలినవి ఏమైనా ఉంటే గౌరవసభ్యులకు రాసి పంపిస్తాను. మరొకసారి అందరూ ఈ బడ్జెట్‌ను ఆమోదించవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER: Now, the House is adjourned to meet again at 08.30 AM on Monday, the 5th July, 2004.)

(The House then adjourned at 6.16 PM to meet again at 08.30 AM on Monday, the 5th July, 2004.)